# ప్రజా విముక్తి


మార్క్స్-అంబేద్కర్ ... 9
మే డే ... 14
ప్రత్యేక హోదా ... 17
సోవియట్‌లో విద్య ... 20
కర్ణాటక ఎన్నికలు ... 24
అమరులు ... 26
సింగరేణి ... 35
కాళేశ్వరం ప్రాజెక్టు ... 37
ఇసుక మాఫియా ... 40
పోరాట వార్తలు ... 42
ప్రకటనలు ... 46



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు), తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార పత్రిక

సంపుటి: 2 సంచిక: 1 జులై 2017-మే 2018


## ప్రాపంచిక జ్ఞానాన్ని చిరకాల జ్ఞాపకంగా వెలిగించిన మార్క్స్ జీవితం భవిష్యత్ చరిత్రకు దిక్సూచి

కారల్ మార్క్స్ 1818 మే 5వ తేదీన జర్మనీ దేశపు రైన్‌లాండ్ ప్రాంతంలోని ట్రయర్ నగరంలో జన్మించాడు. 1883 మార్చి 14న మరణించాడు. మార్క్స్ జీవించిన కాలం చిన్నదే. గత కాలాన్నీ, వర్తమానాన్ని లోతుగా విశ్లేషిస్తూ చేసిన అధ్యయనంతో భవిష్యత్‌కు నూతన బాటలు వేయగలిగాడు. మార్క్స్ రూపొందించిన సిద్ధాంతాలు, నిర్మించిన పార్టీ, ఉద్యమ కార్యాచరణ మార్క్సిజంగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి వెలుగొందుతుంది.



మార్క్స్ పూర్తి పేరు కారల్ హెన్రిచ్ మార్క్స్. తల్లి హెన్రీ ప్రెస్ బర్గ్. తండ్రి హెన్రీ మార్క్స్. మార్క్స్‌కు తండ్రి వద్ద ప్రేమ పూర్వక సాన్నిహిత్యం ఉండేది. మార్క్స్ విద్యాభ్యాసం ట్రియర్ జిమ్నాసియంలో 1830లో ప్రారంభమయ్యింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జోహాన్ విటెన్‌బా మార్క్స్‌కు చరిత్రను, తత్వశాస్త్రాన్ని చెప్పేవాడు. మరొక ఉపాధ్యాయుడు జోహన్ స్టెయినింగర్ భౌతికవాది. గణితాన్ని, భౌతికశాస్త్రాన్ని చెప్పాడు. అక్కడే మార్క్స్‌కు తిరుగుబాటు భావాలు స్థిరపడ్డాయి. సమాజం కోసం బతకాలనే సంకల్పం తిష్టవేసినకాలం కూడా అది. మానవజాతికి ఎక్కువ సేవ చేసే వృత్తి ఎంచుకోవాలని నిర్ణయమైన దప్పుడే. తర్వాత కాలంలో మార్క్స్ ప్రజల మేధావిగా, శాస్త్రవేత్తగా ఎదిగాడు.

మార్క్స్ జీవితం విజ్ఞానదాయకం. స్కూలు జీవితంలోనే తెలివిగల విద్యార్థి. ప్రాచీన సాహిత్యం, జర్మన్ భాష, చరిత్ర పాఠాలలో ప్రతిభతో పాటు గణితంలో అమోఘ ప్రజ్ఞను చూపాడు. ఒక వ్యాసంలో **"ప్రజలందరి మేలుకోరి పని చేస్తూ ఆ క్రమంలో అభివృద్ధి చెందిన వారినే చరిత్ర మహానుభావులుగా గుర్తిస్తుంది"** అని వృత్తి ఎంపికలో తన భావాల్ని రాసి మెరిపించాడు. ఈ మాటలకు నూరు శాతం కట్టుబడిన మహానుభావుడు మార్క్స్. ప్రకృతి పరిణామ వాదాన్ని శాస్త్రీయంగా ఆవిష్కరించినవాడు చార్లెస్ డార్విన్, మానవ సమాజ పరిణామ చరిత్రను శాస్త్రీయంగా ఆవిష్కరించినవాడు కారల్ మార్క్స్.

1839లో "డెమక్రటిస్-ఎపిక్యురస్ ప్రకృతి తత్వాల మధ్య వ్యత్యాసం" అన్న అంశంపై తన డాక్టరేట్ పరిశోధన ప్రారంభించాడు. వారి భౌతికవాద దృక్పథంను లోతుగా అర్థం చేసుకుని విశ్లేషించాడు. తన థీసిస్‌ను అభివృద్ధి నిరోధక సిద్ధాంత వేత్తలు తిష్ట వేసియున్న బెర్లిన్ యూనివర్సిటీకి సమర్పించడం అప్రతిష్టగా భావించి జేనా యూనివర్సిటీకి సమర్పించాడు. ఎంత అధ్యయనం వుందో అంత మేధాశక్తి, నిశిత దృష్టి ఉందని ప్రశంసలందుకున్నాడు. 24 సంవత్సరాల వయస్సుకే (1841కే) సునిశితమైన తాత్విక చిత్తశుద్ధి, పదునైన వాక్చాతుర్యంతో మధ్య యుగాల మత రాజకీయాలకు చివరి దెబ్బ

**మార్క్స్ ద్వి శత జన్మదిన ప్రత్యేక సంచిక**

కొడతాడనీ, రూసో, వాల్టేర్, హాల్బక్, లెసింగ్, హైనా, హెగెల్ వీరందరూ డాక్టర్ మార్క్స్‌లో వున్నారని మిత్రులు యువ హెగెలియన్లు నమ్మారు.

మార్క్స్ దృష్టిలో వినోదమంటే సాహిత్య పఠనమే. పలువురు ప్రముఖ సాహిత్య వేత్తలకన్నా ఎక్కువ సాహిత్య జ్ఞానం ఉందతనికి. అన్ని తరాల మహా కవులు, రచయితలు అందరూ ఆయనకి ఇష్టమే. జర్మన్ సాహిత్యం గురించి ఆయనకు పూర్తి అవగాహన ఉంది. మధ్యయుగాల కవులను కూడా అధ్యయనం చేశాడు. ఫ్రెంచ్ సాహిత్యం, ఇంగ్లీష్ సాహిత్యం విస్తృతంగానే అధ్యయనం చేశాడు.

## మార్క్స్, ఎంగెల్స్-మార్క్సిజం

వర్గ సమాజంలో నిష్పాక్షిక సామాజిక శాస్త్రం ఉండదు. తత్వశాస్త్రం, అర్థశాస్త్రం, సోషలిజంలలో మహా పండితులు చేసిన బోధనలకు సూటి అయిన తక్షణమైన కొనసాగింపుగానే మార్క్స్ సిద్ధాంతం ఆవిర్భవించింది. మానవజాతిలో అగ్రశ్రేణికి చెందిన భావుకులు ఇదివరకే లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలను ఇవ్వడంలోనే మార్క్స్ ప్రతిభ ఉన్నది. మార్క్సిస్టు సిద్ధాంతం సర్వశక్తి వంతమైనది. అది సత్యమైనది. సమగ్రమైనది, సముచితమైనది. మూఢనమ్మకాలు, అభివృద్ధి నిరోధకత్వం, రాజీవిధానం లేని పరిపూర్ణమైన ప్రపంచ దృక్పథం మానవులకు సమకూర్చుతుంది. జర్మన్ తత్వశాస్త్రంలోనూ, ఇంగ్లీషు అర్థశాస్త్రంలోనూ, ఫ్రెంచి సోషలిజంలోనూ వ్యక్తమయిన విధంగా 19వ శతాబ్దంలో మానవాళి సృజించిన దానిలో ఉత్తమమైన దానికి న్యాయమైన వారసురాలు.

**మార్క్సిజం యొక్క మూడు మూలాధారాలు, మూడు అంశీ భూతములు గురించి లెనిన్ చెప్పాడు.** ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక పురోగమనం ఫలితంగా గొప్ప ఆవిష్కరణలు జరిగాయి. అందులో జీవకణాన్ని కనుగొనడం, శక్తి నిత్యత్వ నియమం, జీవ పరిణామ సిద్ధాంతం చాలా ప్రాముఖ్యతగలవి. భౌతికవాదానికి కావలసిన శాస్త్రీయ నిరూపణకు తోడ్పడ్డాయి.

అలాగే ఆనాటికి అభివృద్ధి చెందిన సాంప్రదాయక జర్మన్ తత్వశాస్త్రం, సాంప్రదాయక బ్రిటిష్ అర్థశాస్త్రం, ఫ్రెంచి ఊహాజనిత సోషలిజం మార్క్స్, ఎంగెల్స్ మార్క్సిజం ఆవిష్కరణకు కావలసిన భూమికను అందించాయి. మార్క్స్ బోధనలలోని ముఖ్యాంశాలను గురించి కామ్రేడ్ లెనిన్ 1914లో రచించారు అందులో భౌతికవాద తత్వశాస్త్రం, గతితర్కం, చారిత్రక భౌతికవాద దృక్పథం, వర్గపోరాటం, మార్క్స్ ఆర్థిక సిద్ధాంతం, సోషలిజం, కార్మికవర్గ పోరాటం ఎత్తుగడలు అర్థం చేసుకోవడం ద్వారా మార్క్సిస్టు సిద్ధాంత అవగాహన–ఆచరణలు తెలుస్తాయి.

వర్గ చైతన్యం విప్లవానికి ఎరువులాంటిది అని మార్క్స్ అభిప్రాయం. జర్మన్ కార్మికవర్గం, యూరోపియన్ కార్మికవర్గానికి సిద్ధాంత కర్తని, ఇంగ్లీషు కార్మికవర్గం ఆర్థికవేత్తని, ఫ్రెంచ్ కార్మికవర్గం రాజకీయ వేత్తని రాశాడు. తర్వాత రోజుల్లో ఈ మూడు ధోరణుల సమ్మేళనమే 'మార్క్సిజం' అని ఏంగెల్స్ అన్నాడు.

మార్క్స్ 18వ శతాబ్దపు భౌతికవాదంతోనే ఆగిపోలేదు. ఇంకా ముందుకు తీసుకు వెళ్ళాడు. జర్మన్ సాంప్రదాయక తత్వశాస్త్రం సాధించిన విజయాలతో, ముఖ్యంగా హెగెల్ గతితర్క సిద్ధాంతంలో పరిపుష్టం చేసాడు. అది ఫొయెర్‌బాఖ్ భౌతికవాదానికి దారితీసింది. మానవుని ఇష్టాలతో నిమిత్తం లేకుండా స్వతంత్రంగా ఉనికిలో ఉన్న ప్రకృతిని అతని జ్ఞానం ఏవిధంగా ప్రతిబింబిస్తుందో అలాగే మానవుని సామాజిక (మతతత్వ, రాజకీయ) జ్ఞానం సమాజపు ఆర్థిక వ్యవస్థను ప్రతిబింబిస్తుంది. రాజకీయ సంస్థలు ఆర్థిక పునాది మీద నిర్మింపబడిన ఉపరి నిర్మాణం.

మార్క్స్, ఎంగెల్స్ తాత్విక భౌతికవాదాన్ని అత్యంత దృఢ నిశ్చయంతో సమర్థించారు. ఎంగెల్స్ రచించిన "లుడ్విగ్ పాయిర్‌బాఖ్," "యాంటీ డ్యూరింగ్" అనే రచనల్లో వారి అభిప్రాయాలు అత్యంత స్పష్టంగానూ, విపులంగానూ ఉన్నాయి. "కమ్యూనిస్టు ప్రణాళిక" లాగనే వర్గ చైతన్యం కలిగిన ప్రతీకార్మికుడు చదవాల్సిన పాఠ్యగ్రంథాలు. మార్క్స్ తత్వశాస్త్రం మానవజాతికి, అందులోనూ ముఖ్యంగా కార్మిక వర్గానికి శక్తివంతమైన జ్ఞాన సాధనను సమకూర్చిన పరిపూర్ణమైన తాత్విక భౌతికవాదమే.

హెగెల్ తాత్విక ప్రభావంలో యువ హెగెలియన్‌గా వున్న మార్క్స్‌ను ఫ్యూయర్‌భా రాసిన 'క్రైస్తవ మత సారాంశం' గ్రంథం బాగా ఆకర్షించింది. హెగెల్ తత్వశాస్త్రంలోని కొన్ని అంశాలను విమర్శనాత్మకంగా మెరుగుపరచిన ఫ్యూయర్‌భా ప్రపంచ అంతస్సారాన్ని మతం, హెగెల్ భావవాదం గ్రహించలేదని ఖచ్చితంగా తేల్చి చెప్పాడు. 'మనిషి ఉనికికి మూలం ప్రకృతి మాత్రమే' అన్న భౌతికవాదాన్ని విశ్వసించడంతోపాటు "దేవున్ని, మతాన్ని మనిషే సృష్టించాడన్న" ఫ్యూయర్‌భా తర్కంలోని నిజాన్ని గుర్తించిన మార్క్స్, మనిషిని సామాజిక జీవిగా చూడకుండా ప్రాణం వున్న పదార్థంగానే చూసిన పరిమితి కారణంగా ఫ్యూయర్‌భా సమాజాన్ని, చరిత్రను విస్మరించాడని కూడా అర్థం చేసుకున్నాడు. ఈ రకమైన విమర్శనాత్మక దృష్టి, సమగ్ర అవగాహన మార్క్స్‌లో పరిపక్వం కావడానికి రాజకీయ కార్యకలాపాలు దోహదం చేశాయి. ప్రసిద్ధ సోషలిస్టు సిద్ధాంత వేత్తలు చార్లెస్ ఫోరియర్, సైంట్ సైమన్, రాబర్ట్ ఓవెన్‌ల రచనలు చదివాడు. వారంతా పెట్టుబడిదారీ సమాజంలోని దురన్యాయాలనూ, దౌర్భాగ్య లక్షణాలనూ, కుళ్లును విమర్శించి ఎండగట్టి దోపిడీ పీడనలు లేని సుహృద్భావ మానవ సమాజ స్థాపనకు కలలు కన్నారు. వారి సిద్ధాంతాలకు శాస్త్రీయ ప్రాతిపదిక లేదనీ, వారు కార్మిక శక్తినీ, వర్గపోరాట అవసరాన్ని గుర్తించకుండా, పాలకులు, యజమానులు దయాదాక్షిణ్యాలను ప్రదర్శించాలని కోరుకున్నారని వారు చేప్పే మార్గాలు పరిష్కారానికి పనికి రావని మార్క్స్ గుర్తించాడు.

**సమగ్రత కోసం ముందుగా గతితర్కం అంటే ఏమిటో తెలుసుకుందాం**

"బాహ్య ప్రపంచంలోనూ మానవ చింతనలోనూ జరిగే చలనం యొక్క సాధారణ నియమాలను వివరించే శాస్త్రం గతితర్కం"– మార్క్స్.

వస్తువు యొక్క పరిపూర్ణం, ప్రగాఢం, అత్యంత సమగ్రం అయిన అభివృద్ధిని చేప్పే సిద్ధాంతం, నిత్యం అభివృద్ధి చెందే పదార్థ ప్రతిబింబాన్ని ప్రదర్శించే మానవ విజ్ఞాన సాపేక్షత సిద్ధాంతం. ప్రకృతి యొక్క క్రమ విధానం గతితార్కికమే. ఏదీ అంతిమం కాదు. పరమం కాదు. పవిత్రం కాదు. ప్రతిదానిలోని పరివర్తనా లక్షణాన్ని

బైటపెడుతుంది. ఉనికిలోకి రావడం, అంతరించిపోతూ ఉండడం అనే నిరంతరాయ క్రమం, నిమ్న దశనుండి ఉన్నత దశకు ఆరోహణక్రమంగా ఉంటుంది.

గతితర్కంలో జ్ఞాన సిద్ధాంతం ఇమిడి ఉంది. జ్ఞాన సిద్ధాంతం తన విషయ వస్తువును, పరిజ్ఞానం యొక్క ఆవిర్భావాన్ని, అభివృద్ధిని, జ్ఞానేతరమై పరిజ్ఞానంగా పరివర్తన చెందడాన్ని అధ్యయనం చేసి సాధారణ ధర్మాలను వివరించడంలో చారిత్రక దృష్టిని ప్రదర్శించాలి. సరళరేఖలో కాకుండా మరచుట్టలాగ సర్పిలాకృతులలో కొనసాగే అభివృద్ధి, పరిమాణం గుణంగా మారడం, ఈ చలన క్రమం పరస్పరాశ్రయం, అత్యంత సన్నిహితమైన, అభేద్యమైన సంబంధం, ఏకరీతిగా వుండే సార్వత్రిక చలన క్రమాన్ని సమకూర్చే సంబంధం, ఈ చలన క్రమం నిర్దిష్టమైన నియమాలను అనుసరిస్తుంది.

గతితార్కిక భావన వస్తువు ఆంతర్యాన్ని, ఇతర వస్తువులతో దానికి గల సంబంధాన్ని తెలియజేస్తుంది. వస్తుజాలం అభివృద్ధిని, చలనాన్ని, పరస్పర సంబంధంలో ప్రభావాన్ని అంతర్గతమైన, ఆవశ్యకమైన స్వయం చలనంగా చూడాలి. చలనానికి అంతర్గతం ప్రధానం. అది వైరుధ్య శీలతలోనే ఉంటుంది. అదే అభివృద్ధికి కూడా కారణం అదే మూలకారణం కూడా. పరస్పర సంబంధం, ప్రభావాలు సెకండరీ మాత్రమే. అసంఖ్యాక పద్ధతులు, గుణాత్మకంగా భిన్నత్వంతో ఉంటాయి. వస్తువు మరో వస్తువుగా మారడం అన్నీ అంతర్గత చలన ఫలితం. ఆఖరుకు బహిర్ చలనం, యాంత్రిక చలనం కూడా అంతర్గత చలనశీలత ఫలితమే. అంతర్గత కారణాలు మార్పుకు పునాది అని చెబుతుంది.

జర్మన్ తత్వవేత్త హెగెల్ గతితర్కాన్ని అభివృద్ధి చేసాడు. అయితే అది భావవాదపరమైనది. మార్క్స్ ఏంగెల్సులు మానవ విజ్ఞాన చరిత్రలో పాజిటివ్ జ్ఞానాంశాలను సమ్మిళితం చేసి-హెగెల్ గతితర్కంలోని హేతుబద్ధ అంశాలను విమర్శనాత్మకంగా స్వీకరించి, మహత్తరమైన గతితార్కిక, చారిత్రక భౌతికవాదాన్ని రూపొందించారు. సామాజిక అస్థిత్వం నుండే సామాజిక చైతన్యం పుట్టిందని మానవ సామాజిక జీవితానికి భౌతికవాదాన్ని వర్తింపజేసి నిరూపించాడు మార్క్స్.

ఆదిమానవుడు మొట్టమొదటి శ్రమ సాధనాలయిన రాతి ఆయుధాలను (అవి ఎంత మొరటువి అయినప్పటికి) తయారు చేయడం నేర్చుకోవడంతో శ్రమ, ఉత్పత్తి మొదలయ్యాయి. శ్రమ మానవుణ్ణి సంఘజీవిని చేసింది. అంతేకాదు, అది అతడి శారీరక, మానసిక శక్తి అభివృద్ధిలో అత్యంత కీలకమైన పాత్ర నిర్వహించింది. అందువల్లనే ఏంగెల్స్ "ఒక అర్థంలో చెప్పాలంటే మానవుణ్ణి సృష్టించింది శ్రమే"నని అన్నాడు.

"ప్రకృతి పట్ల మానవుడు క్రియాశీలంగా వ్యవహరించే విధానాన్ని, తన జీవితంలోని సూటి ఉత్పత్తి విధానాన్ని సాంకేతిక శాస్త్రం బహిర్గతం చేస్తూ, తద్వారా మానవుని సామాజిక సంబంధాలు రూపొందే విధానాన్ని, ఆ సంబంధాల నుండి ఉత్పన్నమయ్యే మానసిక భావనలనూ బహిర్గతం చేస్తుంది." (పెట్టుబడి" 1వ సంపుటి) **"మానవుల అస్థిత్వాన్ని నిర్ణయించేది వారి చైతన్యం కాదు. తద్విరుద్ధంగా వారి సామాజిక అస్థిత్వమే వారి చైతన్యాన్ని నిర్ణయిస్తుంది"** అన్నారు.

శ్రమ చేసే క్రమంలోనే సామాజిక ఆచరణ క్రమంలోనే మానవుడు చైతన్యం గల జీవిగా మారాడు. మానవ చైతన్యం అభివృద్ధి చెందింది. జ్ఞానం సామాజిక కార్యాచరణ ఫలితం. ప్రధానంగా సామాజికోత్పత్తికి సంబంధించిన ఆచరణ ఫలితం. జ్ఞానం యొక్క సామాజిక స్వభావాన్ని, ఆచరణతో దానికున్న విడదీయరాని అనుబంధాన్ని గుర్తించడమన్న విజ్ఞాన సిద్ధాంత విశిష్ట లక్షణం.

**గతితార్కిక చారిత్రక భౌతికవాద దృక్పథం**

"మార్క్స్ సైద్ధాంతిక కృషిలో చరిత్ర గురించిన భౌతికవాద దృక్పథంను ఒక ప్రధాన ఆవిష్కరణ" అని ఏంగెల్స్ చెప్పాడు. "మార్క్స్తత్వం భౌతికవాదం. భౌతికవాదాన్ని ఆయన గతితర్కం ద్వారా మరింత ప్రగాఢం చేసి అభివృద్ధి పరిచాడు. భౌతికవాదాన్ని మానవ సమాజానికి అన్వయించడం ద్వారానూ, సమాజంలోని ఆర్థిక పునాదిపైనే మొత్తం సమాజంలోని రాజకీయ, సైద్ధాంతిక ఉపరితల నిర్మాణం ఆధారపడుతుందని తెలియ జెప్పడం ద్వారానూ మార్క్స్ చారిత్రక భౌతికవాదాన్ని అభివృద్ధి చేసాడు" అని లెనిన్ అన్నాడు.

గతితార్కిక చారిత్రక భౌతికవాద ప్రాపంచిక దృక్పథం అనేది విభిన్న వస్తువులలోని విరుద్ధాంశాలను పరిశీలించడం, వాటి గమనాన్ని విశ్లేషించడం ద్వారా వైరుధ్యాలను పరిష్కరించే పద్ధతులను బోధిస్తుంది.

బ్రస్సెల్స్ తిరిగి వచ్చిన మార్క్స్, ఏంగెల్స్ ఇద్దరూ కృషి చేసి 'జర్మన్ ఐడియాలజీ' అనే సిద్ధాంత చర్చా గ్రంథాన్ని రచించారు. తొలిసారిగా గతితార్కిక చారిత్రక భౌతికవాదానికి సమగ్రమైన, క్రమబద్ధమయిన మూలసూత్రాలు రూపొందించారు. హెగెల్ గతితార్కాన్నీ, ఫ్యూయర్‌భా భౌతికవాదాన్ని అభివృద్ధి చేసి గతితార్కిక భౌతికవాదాన్ని రూపొందించి సామాజిక చరిత్రకు అన్వయించి చారిత్రకంగా శాస్త్రీయ సిద్ధాంతాన్ని రూపొందించారు. "సిద్ధాంతాన్ని, విప్లవ కార్యాచరణను మేళవించి ప్రపంచాన్ని మార్చాలి" అన్నాడు మార్క్స్. ఈ విషయమే మార్క్స్ ప్రత్యేకతగా స్వీకరించి చరిత్ర పొడవునా తన జ్ఞానంగా నిలుపుకుంది.

**కమ్యూనిస్టు ప్రణాళిక రచన**

యూరప్ దేశాల పరిస్థితి గురించి బాగా తెలిసిన మార్క్స్, ఏంగెల్సులు దాని వర్గ స్వభావాన్ని పూర్తిగా గ్రహించారు. '1847లో లీగ్ ఆఫ్ జస్టిస్' ఆహ్వానం మేరకు అందులో చేరారు. దాని పునర్వ్యవస్థీకరణకూ, కార్మికవర్గ పార్టీ స్థాపనకు ఎంతో కృషి చేశారు. సరికొత్త దృక్పథానికీ, విజ్ఞానానికి అనుగుణంగా కేంద్రీకృత ప్రజాస్వామిక నిర్మాణ సూత్రాలను రూపొందించారు. దానికి కమ్యూనిస్టు లీగ్‌గా పేరు ప్రతిపాదించడంతో పాటు "ప్రపంచ కార్మికులారా, ఏకంకండి" అనే అంతర్జాతీయ స్వభావంతో కూడిన నినాదాన్నిచ్చారు. 1847 జూన్‌లో లండన్‌లో కమ్యూనిస్టు లీగ్ ప్రథమ మహాసభ జరిగింది. కానీ మార్క్స్ తిండికి కూడా లేని ఆర్థిక ఇబ్బందుల వలన హాజరు కాలేదు. అయితే ఆ పేరు, నినాదం ఆమోదం పొంది ఒక కార్మికవర్గ పార్టీ ఏర్పాటుకు పునాదులు పడ్డాయి. అదే సంవత్సరం నవంబర్ 29న ప్రారంభమైన అంతర్జాతీయ మహాసభ ఎనిమిది రాత్రులు జరిగింది. ప్రతినిధులు పగలు శ్రమ చేసి రాత్రి సభలకొచ్చారు. నిబంధనావళి, సిద్ధాంత సూత్రాలు ఏకగ్రీవంగా ఆమోదించడంతో పాటు ఒక ప్రణాళికను రూపొందించమని మార్క్స్, ఏంగెల్సులను

మహాసభ కోరింది. 1848 ఫిబ్రవరిలో 23 పేజీల చిన్న సాదా పుస్తకం 'కమ్యూనిస్టు ప్రణాళిక' వెలువడింది. మానవ సమాజ చరిత్రలో మున్నెన్నడూ, తర్వాత కూడా అంత మహత్తర ప్రభావం వేసిన పుస్తకం కానరాలేదు. కమ్యూనిజాన్ని అప్పటికే ఐరోపాలోని రాజ్యాలు ఒక శక్తిగా అంగీకరించాయి.

### ప్రతి వర్గపోరాటం ఒక రాజకీయ పోరాటమే

"కమ్యూనిస్టు ప్రణాళిక"లో "ఇంతవరకు నడిచిన చరిత్ర అంతా వర్గ పోరాటాల చరిత్ర" అని మార్క్స్ అన్నాడు. ఆదిమ సమాజం మినహా అని తర్వాత ఏంగెల్స్ చేర్చాడు. బానిస-బానిస యజమాని, భూస్వామి-భూదాసుడు, పెట్టుబడిదారుడు-కార్మికుడు ఒక్క ముక్కలో చెప్పాలంటే పీడకుడు-పీడితుడు. నిరంతరం ఒకరికి వ్యతిరేకంగా మరొకరు ఘర్షణ పడుతూనే ఉన్నారు. ఫ్యూడల్ సమాజపు శిథిలాల నుండి ఆవిర్భవించిన ఆధునిక బూర్జువా సమాజం వర్గ వైషమ్యాలను అంతమొందించ లేదు. పైగా పాతవాటి స్థానే కొత్త వర్గాలనూ, కొత్త హింస పరిస్థితులనూ, పోరాటం యొక్క కొత్త రూపాలనూ స్థాపించింది. మొత్తం సమాజం రెండు మహత్తర శత్రు శిబిరాలుగా, రెండు వర్గాలుగా చీలిపోతూ ఉంది. వర్గ పోరాటమే చోదక శక్తి అని జరిగిన ఘటనల నుండి స్పష్టమవుతున్నది.

"ఈనాడు బూర్జువా వర్గాన్ని ముఖా ముఖి ఎదిరించి నిలబడే వర్గాలన్నింటిలోనూ ఒక్క శ్రామిక వర్గం మాత్రమే అసలైన విప్లవకర వర్గం. ఇతర వర్గాలు ఆధునిక పరిశ్రమ సమక్షంలో క్షీణించిపోయి చిట్ట చివరకు అదృశ్యమైపోతాయి."

శ్రామికవర్గ దృక్పథం పురోగామి దృక్పథం. అందుకు అనుగుణంగా మారే ఇతర వర్గాల ప్రజలు తమతమ స్వంతవర్గ దృక్పథాలను పరిత్యజించాల్సి ఉంటుంది. ప్రతివర్గ పోరాటం ఒక రాజకీయ పోరాటమే.

1857-58 ఆర్థిక సంక్షోభం అనంతరం అమెరికా, యూరప్ విప్లవాలు ఉవ్వెత్తున లేచాయి. మొత్తం పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ కంపించిపోయింది. మార్క్స్ చెప్పిన జోస్యం నిజమయింది. సంక్షోభాలకు ఈ వ్యవస్థే మూలమని స్పష్టం అయింది. 1861-65 అమెరికా అంతర్యుద్ధం, 1863-64 ఆస్ట్రియా పాలనకు వ్యతిరేకంగా పోలెండ్‌లో ప్రజావెల్లువ, రష్యాలో వచ్చిన తీవ్రమైన మార్పులు, ఇటలీ సంఘటనలు ఇలానే ఎన్నో పోరాటాలు ప్రపంచ పరిణామాలలో చోటు చేసుకున్నాయి. ఇదే కాలంలో ముందుకొచ్చిన సంస్కరణవాదాన్ని (లాసెల్లియనిజం) ఓడించారు. పోలెండ్ ప్రజల సమస్యకు అంతర్జాతీయ దృక్పథంతో జర్మనీ కార్మికులు, ఇంగ్లీషు, ఫ్రెంచి కార్మికులు అందించిన సహకారం వెనుక మార్క్స్ చేసిన విశ్లేషణ, రాజకీయ ప్రచారం ఉన్నాయి.

మార్క్స్ ప్రోత్సాహంతో పెంపొందిన ఐరోపా కార్మికవర్గ మహోద్యమం ఒక అంతర్జాతీయ కార్మికసంస్థ స్థాపనకు అవసరమైన ప్రాతిపదికను సృష్టించింది. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, పోలెండ్, ఇటలీ, స్విట్జర్లాండ్ కార్మికులు, ప్రవాసులైన ప్రజాస్వామిక వాదులు, వందలాది మంది 1864 సెప్టెంబరు 28 సాయంత్రం సైంట్ మార్టిన్ హాల్‌లో సమావేశమయ్యారు. కార్మికవర్గ ప్రయోజనాలను కాపాడేందుకై ఒక అంతర్జాతీయ కార్మిక సంఘాన్ని నెలకొల్పాలనే నిర్ణయాన్ని సమావేశం ఎంతో ఉత్సాహంగా ఆమోదించింది. ఆ విధంగా మొదటి ఇంటర్నేషనల్ ఆవిర్భవించింది.

ఇంటర్నేషనల్ మొదటి దశలో మార్క్సిస్టు దృక్పథం పెద్దగా ప్రాచుర్యానికి రాలేదు. ఆనాటి కార్మికవర్గ పరిపక్వతకు తగిన స్థాయిలో శాస్త్రీయ కమ్యూనిజం సూత్రాలను రూపొందించడం కూడా తేలికయిన పనికాదు. అలాంటి పని మార్క్స్ భుజాల పైనే పడింది. ప్రౌధన్, బ్లాంక్విలు వర్గపోరాటం అవసరం గుర్తించ లేదు. ఆర్థికవాదం, సంస్కరణవాదం, అరాచకవాదం వీరి విధానాలుగా ఉన్నాయి. ఈ విధంగా అంతర్జాతీయ కార్మికోద్యమంలోని వివిధ వర్గాలు సిద్ధాంత పరంగా అస్తవ్యస్తంగానూ, నిర్మాణ రీత్యా ఏకీకృతం కాకుండానూ ఉన్నాయి. చైతన్యం అంటే సామాజికాభివృద్ధికి సంబంధించినది అట్టి చైతన్యంతో కూడిన రాజకీయ సంస్థ కార్మికవర్గ పార్టీ అన్నాడు మార్క్స్. అంతర్జాతీయ కార్మికోద్యమ ప్రగతికి అది నిదర్శనం. విప్లవ కార్మికవర్గాలకి స్వభావ సిద్ధమైన లక్షణాలు రెండు 1.వర్గ సౌహార్ద్రత, 2. కార్మికవర్గ అంతర్జాతీయత. దీనికి ఐక్య కార్యాచరణే ఉత్తమ మార్గం. మార్క్స్‌కున్న స్పష్టమైన లక్ష్యాలు, తీవ్రకృషి ఫలితంగా ఐరోపా కార్మికుల్లో అంతర్జాతీయ సంస్థ ప్రతిష్ట పెరిగింది.

మొదటి ఇంటర్నేషనల్ నాయకుడుగా 1864-72ల మధ్య మార్క్స్ రాజకీయ కార్యాచరణ మకుటాయమానమైనది. అంతర్జాతీయ కార్మిక సంఘాధినేతగా, నిజమైన కార్మిక నాయకుడుగా, ప్రముఖ రాజకీయ వేత్తగా ఎన్నో విలువైన ప్రతిపాదనలు చేశాడు. వర్గ సౌహార్ద్రత, కార్మికవర్గ అంతర్జాతీయతలకు ఐక్య కార్యాచరణ ఉత్తమ మార్గంగా అభివృద్ధి చేసి ఇంటర్నేషనల్ ప్రతిష్టను పెంచాడు. వలసవాద వ్యతిరేక పోరాటాలకు (ఇండియా, చైనా) మరియు ఐర్లాండ్ పోరాటానికి మద్దతుగా రాసిన వ్యాసాల్లో వలస దేశాల్లోని విముక్తి పోరాటాలన్నింటిని కార్మిక వర్గం బలపరచాలన్న సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.

నిరంతరం మార్క్స్, ఏంగెల్స్ మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచేవి. మార్క్స్ మిత్రునికి ఉత్తరం రాయని వారం లేదు. ఒకోసారి రోజూ రాసేవాడు. వారు లేఖల్లో రాసుకున్నదంతా దాదాపు తర్వాత కాలంలో యాథాతథంగా ప్రచురితమయింది. శాస్త్ర, రాజకీయ సమస్యల్నీ తత్వశాస్త్రం, అంతర్జాతీయ రాజకీయాలు, జీవశాస్త్రం, గణితం, చరిత్ర, రాజకీయ అర్థశాస్త్రం ఇలా అన్నింటినీ తమ రాతల్లో చర్చించేవారు. పరస్పర అంగీకారం లేని వాటికి విలువలేనట్లే. ఏంగెల్స్ మిలిటరీ శాస్త్రం, భాషా శాస్త్రం, జీవశాస్త్రంలలో లోతైన అధ్యయనం చేసినట్లు ఉత్తరాల ద్వారా తెలుస్తుంది. మార్క్స్ అదనపు విలువ సిద్ధాంతంతోనే ఆగలేదు. సామాజిక మౌలిక వైరుధ్యాలను, వర్గపోరాట ప్రాధాన్యతను, నూతన సామాజిక నియమాలను చెప్పిన 'కాపిటల్' ప్రపంచ కార్మిక వర్గానికి అత్యంత ప్రాధాన్యత గల గ్రంథం. ఇటువంటి గ్రంథం మరొకటి రాలేదని ఏంగెల్స్ రాసాడు. కాపిటల్ గ్రంథాన్ని డార్విన్‌కు అంకితం చేసాడు మార్క్స్.

### మార్క్స్ ఆర్థిక సిద్ధాంతం

ఆధునిక బూర్జువా సమాజం యొక్క చలన నియమాలను బయటపెట్టడం పెట్టుబడి గ్రంథం యొక్క లక్ష్యం అని మార్క్స్ ప్రకటించాడు.

చారిత్రకంగా ఒక నిర్దిష్ట సమాజంలో ఉత్పత్తి సంబంధాల పుట్టుక, క్రమాభివృద్ధి, క్షయమూ వీటి పరిశోధన మార్క్స్ ఆర్థిక సిద్ధాంతం యొక్క విషయం.

పెట్టుబడిదారీ సమాజంలో సరుకుల ఉత్పత్తే ప్రాబల్యాన్ని కలిగి ఉంటుంది. కనుక మార్క్స్ విశ్లేషణ సరుకుతో ప్రారంభం అవుతుంది. మానవుని అవసరం తీర్చే సరుకుకు ఉపయోగపు విలువ, మారకపు విలువ రెండూ ఉంటాయి. ఉపయోగపు విలువ ఉన్నప్పుడే మారకపు విలువ ఉంటుంది. రకరకాల వస్తువులతో ఒకదానితో ఒకటి నిరంతరమూ నిర్దిష్టమైన ఒక సామాజిక సంబంధ విధానమనే ఒక సమీకరణ ఏర్పడుతున్న వస్తువులలో వున్న సామాన్య గుణం శ్రమ యొక్క ఉత్పత్తి వస్తువులు కావడమే. సరుకుల ఉత్పత్తే సామాజిక సంబంధాల వ్యవస్థ. సరుకులన్నింటికి ఉన్న సామాన్య గుణం నిరపేక్షమైన మానవ శ్రమ (సాధారణ మానవ శ్రమ). ఏ సమాజంలోనయినా సరే, ఆ సమాజంలో వున్న అన్ని సరుకుల యొక్క మొత్తం విలువ రూపంలో ఉన్న శ్రమశక్తి అంతా మానవ శ్రమశక్తే. వస్తువుల మధ్య ఉండే సంబంధమే అలా ముసుగు వేసి చూపబడిన సంబంధం నిజానికి ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే సంబంధం. ఒక నిర్దిష్టమైన చారిత్రక సామాజిక పద్ధతిలో ఉన్న సామాజిక ఉత్పత్తి సంబంధాల యొక్క దృక్పథం నుండి పరిశీలించినపుడే విలువ అంటే ఏమిటో మనం అర్థం చేసుకోగలుగుతాం.

"ధనం అనే విషయాన్ని మనం పరిశీలించేటపుడు, సరుకుల మారకపు విధానంలో ఒక నిర్దిష్టమైన ఉన్నత దశను తెలియజేస్తుంది. కేవలం సరుకుల యొక్క తుల్యతనే తెలియజేసేదైతేనేమి, నిల్వ చేసుకునేదైతేనేమి, చెల్లింపు సాధనంగానైతేనేమి, చలామణీ సాధనంగానైతేనేమి, సర్వసాధారణ డబ్బు రూపంలోనైతేనేమి, ధనం నిర్వర్తించే ప్రత్యేకపు వ్యాపారాలు, ఆయా వ్యాపారాల యొక్క సాపేక్ష విస్తృతాన్నీ, ప్రాభల్యాన్నీ, సామాజిక ఉత్పత్తి క్రమాభివృద్ధిలో ఒకదానితో ఒకటి విభేదించే వివిధ దశలలో ఒక్కొక్క దానిని సూచిస్తాయి." (పెట్టుబడి 1వ సంపుటి)

**అదనపు విలువ**

సరుకుల ఉత్పత్తి క్రమాభివృద్ధి ఒక నిర్దిష్ట దశకు చేరుకుని ధనం పెట్టుబడిలోకి మారిపోతుంది. ఒక సరుకు కొనడం కోసం అమ్మడం (సరుకు-డబ్బు-సరుకు) అనే విధానంపోయి దానికి భిన్నంగా అమ్మడం కోసమేకొనడంగా మారుతుంది. (డబ్బు-సరుకు-డబ్బు) చలనంలో వినియోగించిన డబ్బు అసలు విలువకన్నా మించిన విలువ సరుకులో చేరి అమ్మిన తర్వాత డబ్బుకు చేరుతుంది. దానికి అదనపు విలువ అని మార్క్స్ పేరుపెట్టాడు. ఈ విధమైన 'పెరుగుదలే' ధనాన్ని ఒక ప్రత్యేక, చారిత్రక, సామాజిక-ఉత్పత్తి సంబంధమైన పెట్టుబడిగా రూపొందించుతుంది. సరుకుల ప్రసారంలో నుండి అదనపు విలువ పుట్టదు. ధరలు పెంచడం వలన అదనపు విలువ పుట్టడానికి వీలులేదు.

అదనపు విలువ లభించాలంటే డబ్బు కలిగినవాడు "ఏ సరుకు యొక్క ఉపయోగపు విలువకు, విలువను సృష్టించగల విశిష్ట గుణం ఉందో అట్టి సరుకును మార్కెట్లో వెతికిపట్టుకోవాలి" ఆ సరుకు ఎటువంటిదై ఉండాలంటే, దాని వినిమయ విధానమే విలువను సృష్టించే విధానం కూడా అయి ఉండాలి. అటువంటి సరుకు ఉంది. అది మానవ శ్రమశక్తి, దాని వినిమయమే శ్రమ. విలువను సృష్టించేది శ్రమ. డబ్బు ఉన్న వ్యక్తి శ్రమశక్తిని ఒకరోజుకు దాని విలువను చెల్లించి కొంటాడు. శ్రమశక్తి విలువ కూడా అన్ని విలువలలాగానే సామాజిక శ్రమ (ఉదాహరణకు ఒకరోజు 12 గం॥లకు) కాలాన్ని బట్టి నిర్ణయించబడుతుంది. అంటే కార్మికుడికి, అతని కుటుంబానికి జీవించడానికి అవసరమయ్యే వ్యయం అన్నామాట.

అయితే శ్రామికుడు తన జీవన భృతికి అవసరమైన ఖర్చుకు సమానమైన విలువను కలిగిన వస్తువులను "అవసరమైన శ్రమకాలం"లోనే (6 గం॥లలోనే) తయారు చేస్తాడు. ఇక మిగిలిన 6 గంటలలో "అదనపు శ్రమకాలం"లో అదనపు వస్తువులను లేదా అదనపు విలువను తయారు చేస్తాడు. ఈ అదనపు విలువకు పెట్టుబడిదారుడు కార్మికునికి ఏమీ చెల్లించడు. ఉత్పత్తి సాధనాలైన యంత్రాలు, పనిముట్లు, ముడిసరుకులు కోసం వినియోగించిన పెట్టుబడిలో ఒక భాగమైన స్థిర పెట్టుబడి ఏరకమైన మార్పులకు (విలువ రీత్యా) గురికాకుండానే తయారైన వస్తువులోకి మారిపోతుంది. ఇక రెండవ భాగమైన అస్థిర పెట్టుబడి అంటే శ్రమశక్తి కోసం వినియోగించిన పెట్టుబడి విలువ స్థిరమైనది కాదు. అది శ్రమ విధానంలోనే అదనపు విలువను సృష్టించుతూ, పెరుగుతూనే ఉంటుంది. ఈ కారణం వల్ల పెట్టుబడి ఏ విధంగా శ్రమశక్తిని దోపిడీ చేస్తుందో స్పష్టంగా చూపించాలంటే అదనపు విలువను మొత్తం పెట్టుబడితో పోల్చకుండా అస్థిర పెట్టుబడితో మాత్రమే పోల్చి చూడాలి. ఈ విధంగా పైన పేర్కొన్న ఉదాహరణలో అదనపు విలువరేటు, ఈ నిష్పత్తికి మార్క్స్ పెట్టిన పేరు, 6:6 అనగా అవసర శ్రమ: అదనపు శ్రమ. అది 100%కు సమానం.

చారిత్రకంగా చూసినట్లైతే పెట్టుబడి ఉద్భవించడానికి 1. కొద్దిమంది వ్యక్తుల దగ్గర డబ్బు పోగుపడి ఉండి, దానితో పాటు సరుకుల ఉత్పత్తి సాపేక్షికంగా ఉన్నత స్థాయిలో ఉండాలి. 2. ఎటువంటి నిర్బంధం లేకుండా శ్రామికుడు తన శ్రమశక్తి అమ్ముకునే స్వేచ్ఛను కలిగి ఉండడం, అలాగే ఎటువంటి ఉత్పత్తి సాధనం లేకుండా ఉండడం అనే ద్వివిధ 'స్వేచ్ఛ' కలిగి జీవనోపాదికి శ్రమశక్తిని అమ్ముకునే ఒకే విధానం గల శ్రామికులు కావాలి.

అదనపు విలువను వృద్ధి చేయడానికి ప్రధానంగా 2 విధానాలున్నాయి. 1. రోజూ పని చేసే కాలాన్ని పెంచడం. 2. "అవసరమైన" పని కాలాన్ని తగ్గించడం రోజువారీ పని కాలాన్ని తగ్గించడానికి 14-17 శతాబ్దాల నడుమ జరిగిన పోరాటం తెలిసిందే. పనికాలాన్ని పెంచడానికి శ్రామిక వర్గం ఇంక అంగీకరించదు. కనుక మిగిలినది అవసర కాలాన్ని తగ్గించడం, అదనపు శ్రమకాలాన్ని పెంచడం అవసరం. కాబట్టి పెట్టుబడిదారీ వర్గం అదే చేస్తుంది. అందుకు పని వేగాన్ని పెంచుతుంది. నూతన సాంకేతికతను అభివృద్ధి చేస్తుంది. కార్మికుల తొలగింపు జరిగిపోతుంది. నిరుద్యోగ సైన్యాన్ని పెంచుతుంది. వేతనాలు పెంచకుండా శ్రామికుల మధ్య పోటీని పెంచుతుంది. అధికోత్పత్తి ఒక పక్కన పెరిగితే, ప్రజల కొనుగోలు శక్తి మరో పక్కన తరిగిపోతుంది. ఇది సంక్షోభానికి దారితీస్తుంది.

పెట్టుబడి సంచయం మొదటిదశలో ఉత్పత్తి సాధనాల నుండి కార్మికుని వేరుచేయడం, రైతును భూమి నుండి తరిమి వేయడం, సాముదాయక భూములను కాజేయడం, వలసలు, జాతీయ రుణాల వ్యవస్థలు, రక్షణ సుంకాలు లాంటి పద్ధతుల్లో పెట్టుబడి పోగుపడింది. ప్రపంచపు ఒక చివరన కార్మికుడిని, మరో చివరన పెట్టుబడిదారుని సృష్టించింది.

ఉత్పత్తి విధానంతో పాటే పుట్టి పెరిగి, దీనితోపాటే, దీని కిందనే పరిడవిల్లిన పెట్టుబడి యొక్క గుత్తాధిపత్యం ఆ ఉత్పత్తి విధానానికే ఇప్పుడు సంకెళ్లుగా తయారవుతుంది. ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణమూ, శ్రమను సామాజికం చేయడమూ ఎంత ఉచ్ఛస్థాయిని అందుకున్నాయంటే, వాటిపై పెరుగుతూన్న ఆ పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క అండకవచంలో అవి ఇక ఇమడలేకపోతాయి. ఈ కవచమే తప్పనిసరిగా బ్రద్దలైపోయి పటాపంచలైపోతుంది. పెట్టుబడిదారీ విధానపు ప్రైవేటు ఆస్తి యొక్క మరణాన్ని చాటిస్తూ చావుబాజా వినబడుతుంది. ఆస్తి హక్కులు లాక్కొన్నవారి ఆస్తి హక్కులే లాక్కొనబడతాయి." ("పెట్టుబడి", 1వ సంపుటం)

పెట్టుబడి 2వ సంపుటంలో మొత్తం సామాజిక పెట్టుబడి యొక్క పునరుత్పత్తిని నూతన పద్ధతుల్లో విశ్లేషించి పరిశీలించాడు మార్క్స్. విడివిడిగాకాకుండా సర్వ వ్యాప్త స్వరూపంలో వున్న సంఘటనగానూ, ఆర్థిక సమాజంలో ఏ స్వల్ప భాగానికో సంబంధించిన సంఘటనగా కాకుండా ఆర్థిక వ్యవస్థ అంతటికి సంబంధించిన సంఘటనగా మార్క్స్ తీసుకుని పరిశీలించాడు. 1. ఉత్పత్తి సాధనాల ఉత్పత్తి 2. వినిమయ వస్తువుల ఉత్పత్తి అని రెండుగా విభజించి మొత్తం సామాజిక పెట్టుబడి ప్రసరణాన్ని (పునరుత్పత్తి, సంచయనం రూపాల్లో) సోదాహరణంగా లెక్కలనిస్తూ సవివరంగా పరిశీలించాడు.

విలువ నియమాన్ని ప్రాతిపదికగా తీసుకుని లాభం యొక్క సగటు రేటు ఏ విధంగా నిర్దేశించబడుతుందో ఆ సమస్యను పెట్టుబడి 3వ సంపుటంలో మార్క్స్ పరిష్కరించాడు. పైపైనకనబడే, వ్యక్తిగత దృష్టాంతాల దృక్పథం నుండి కాకుండా మొత్తం రాశి ఆర్థిక సంఘటనల దృక్పథం నుండి, మొత్తం సమగ్ర సామాజిక ఆర్థిక వ్యవస్థా దృక్పథం నుండే పరిశీలన చేస్తాడు. అదనపు విలువ ఎలా ఆరంభమవుతుందో మొదట విశ్లేషించి, దానిని తరువాత లాభం, వడ్డీ, భూమిశిస్తు కింద అది విభజించబడడం పరిశీలిస్తాడు. ఒక వ్యాపారంలో వచ్చిన అదనపు విలువకు, పెట్టిన పెట్టుబడికి మధ్య ఉండే నిష్పత్తే ఆ వ్యాపారంలో వచ్చిన లాభం. స్థిర పెట్టుబడికి (ఘనాంగ నిర్మాణం) సగటు లాభం రేటుకన్నా తక్కువగాను, అస్థిర పెట్టుబడి (హస్వాంగ నిర్మాణం) సగటు లాభం రేటుకన్నా ఎక్కువగాను లాభాన్ని చేకూరుస్తుంది.

భూమిశిస్తు యొక్క చరిత్రను తెలుసుకోవాలంటే మార్క్స్ చేసిన విశ్లేషణను మనం గమనించాలి. శ్రమరూపంలో ఉన్న శిస్తు ఏ విధంగా వస్తు రూపంలో ఉన్న శిస్తుగా, తరువాత నగదు రూపంలోకి మారిపోతుందో, ఇక చిట్ట చివరకు రైతుస్థానే కూలికి పనివాళ్ళను పెట్టి వ్యవసాయం చేయించే వ్యవసాయపు ముస్తాజరీ వ్యాపారస్థులు బయలు దేరారో అప్పుడు ఈ నగదు శిస్తు పెట్టుబడిదారీ విధానపు శిస్తుకింద ఎలా మారిందో మార్క్స్ విశ్లేషణ చేసి చూపుతాడు. వ్యవసాయంలో పెట్టుబడిదారీ విధాన పరిణామం గురించి వివరించుతాడు.

వ్యవసాయ ప్రజానీకంలో కొందరి నుండి ఆస్తి హక్కులు లాక్కొన బడి భూముల నుండి భూ దఖలు చేయబడడం ఫలితంగా, పరిశ్రమ పెట్టుబడికి అవసరమైన శ్రామికులు విడుదల కావడమే కాకుండా వారి జీవనభృతి, వారు వినియోగించవలసిన శ్రమసరుకు తయారై, దానితో పాటు దేశీయ మార్కెట్టు కూడా ఒకటి ఏర్పడుతుంది.

మొదట వ్యవసాయక ప్రజానీకం దరిద్రులయిపోయి నాశనమైపోయి, తత్ఫలితంగా తరువాత పెట్టుబడికి అవసరమైన నిరుద్యోగపు నిలువ సైన్యం కింద తయారవుతారు. ఈ పరిస్థితుల ఫలితంగా వ్యవసాయ కూలీకి కనిష్ట పరిమాణపు కూలి డబ్బులు ముట్టుతూ, ఒక కాలు ఎల్లప్పుడు దుర్భర దారిద్ర్యం అనే ఊబిలో దిగబడుతూనే నిలబడి ఉంటుంది. రైతాంగాన్ని, పారిశ్రామిక శ్రామిక వర్గాన్ని దోచుకునే పద్ధతి ఒక్కటే కాకుంటే రూపంలో తేడా ఉంటుంది. రెండుచోట్ల దోపిడీ చేసేది పెట్టుబడే. పెట్టుబడిదారీ విధానపు వ్యవసాయంలో జరిగిన అభ్యుదయ మంతా, శ్రామికుని కొల్లగొట్టడ మనే కళలోనే కాకుండా, భూమిని కొల్లగొట్టడమనే కళలో కూడా సాధించిన అభ్యుదయమే. పెట్టుబడిదారీ ఉత్పత్తిలో సంపద అంతటికి మూలాధారమైన భూమిని, శ్రామికుని మాత్రం క్షీణింపజేసి నాశనం చేయడం వల్లనే సామాజికంగా వివిధ విధానాలను సమైక్యం చేస్తుంది.

**సోషలిజం**

ఆధునిక సమాజపు ఆర్థిక చలన నియమం ఒక్క దానిని మాత్రమే సంపూర్ణంగా అన్వయించడం ద్వారానే పెట్టుబడిదారీ సమాజం సోషలిస్టు సమాజంలోకి పరివర్తన చెందుతుందని మార్క్స్ స్పష్ట పరిచాడు. భారీ స్థాయి ఉత్పత్తి, పెట్టుబడిదారీ విధానపు కార్టెల్స్, సిండికేట్స్, ట్రస్టులు, వీటన్నిటి అభివృద్ధి, ఇవేకాక ఆర్థిక పెట్టుబడి పరిమాణం, ఉత్పత్తి శక్తుల బ్రహ్మాండమైన విజృంభణ, పురోగమనం అన్నీ శ్రమ సామాజికీకరణమే. అది విధిగా రానున్న సోషలిజం అవతరణకు భౌతిక పునాదిగా ఏర్పడుతుంది. ఈ పరివర్తనాన్ని ముందుకు నడిపే నైతిక మేధాశక్తి, ఈ పరివర్తనాన్ని అమలుపరిచే భౌతిక బలం కలిగినది పెట్టుబడిదారీ విధానం చేత స్వయంగా తర్ఫీదు చేయబడిన శ్రామిక వర్గమే. బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా శ్రామికవర్గ పోరాటం, రాజకీయ శక్తిని హస్తగతం చేసుకునే (శ్రామికవర్గ నియంతృత్వ) లక్ష్యాన్ని కలిగిన రాజకీయ పోరాట రూపాన్ని విధిగా ధరించి తీరుతుంది. ఉత్పత్తి యొక్క సామాజికీకరణం ఉత్పత్తి సాధనాలు సమాజం యొక్క ఆస్తిగా మారడానికే." ఆస్తి హక్కులు లాక్కొన్న వారి ఆస్తి హక్కులే లాక్కోవడానికే" విధిగా దారితీసి తీరుతుంది. దీనితో ఉత్పాదకత పెరగడం, పనిగంటలు తగ్గడం, ఉత్పత్తి అభివృద్ధి, సమిష్టి శ్రమ ఆక్రమించుకోవడం, విజ్ఞాన శాస్త్రాలను చైతన్యవంతంగా వినియోగించడం, వ్యవసాయం, పరిశ్రమల మధ్య పరస్పరాశ్రయ నూతన సంబంధాలను అభివృద్ధి చేయడం జరుగుతుంది. అయితే మానవ క్రమాభివృద్ధిలోని అప్రయత్నంగానే పెరిగిన ఈ ఉత్పత్తి విధానం శ్రామికుని కోసమే ఉనికి కలిగి ఉండడానికి బదులు, ఉత్పత్తి విధానం కోసమే శ్రామికుడు ఉనికి కలిగి ఉన్నాడనే స్వభావాన్ని కలిగి ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థ అమానుష రూపం, దుర్నీతికి, బానిసత్వానికి

చీడపురుగుల పుట్టగా తయారవుతుంది.

పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందినకొలదీ, ఒకనాటి జాతీయ నినాదం స్థానే మార్కెట్ తర్వాత పెట్టుబడుల అంతర్జాతీయకరణం కొరకు జాతీయ అడ్డంకులను తొలగించి జాతీయ వైషమ్యాల స్థానే అంతర్జాతీయ స్థాయిలో వర్గ వైషమ్యాలను స్థాపిస్తుంది. సకలదేశాల కార్మికుల "ఐక్యకార్యాచరణ" శ్రామికవర్గ విముక్తికి ఒక ముఖ్యమైన షరతు అని కమ్యూనిస్టు ప్రణాళికలో ఉంది. వర్గ వైరుధ్యాల నుండి పుట్టిన రాజ్యాంగ యంత్రం దోపిడీ వర్గం చేతిలో అణచివేత సాధనం. సోషలిజం వర్గాలనే అంతమొందించడానికి దారితీయడం వల్ల రాజ్యాంగ యంత్రమే అంతమయ్యే విధంగా చేస్తుంది. రాజ్యాంగయంత్రాన్ని ఎత్తివేయడం జరగదు. దానంతట అది క్షీణించిపోతుంది.

శ్రామికవర్గం రాజ్యాంగ యంత్ర శక్తిని హస్తగతం చేసుకున్నాక బడా భూస్వాముల నుండి వారి భూములను బలాత్కారంగా లాగుకొనేటట్టుగా, సన్నకారు రైతుల నుండి భూములు లాక్కోవడం చేయరాదు అని స్పష్టపరిచారు.

**శ్రామికవర్గ పోరాటంలోని ఎత్తుగడలు**

మార్క్స్ తన జీవితకాలంలో తదేక దీక్షతో సిద్ధాంత గ్రంథాల రచనలతో పాటు శ్రామికవర్గం సాగించే పోరాటంలో పాల్గొని ఆ వర్గం అవలంభించ వలసిన ఎత్తుగడలను గురించి కృషి చేసాడు. మార్క్స్ రచనలలోను, ఏంగెల్స్‌తో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలలోను కనబడుతుంది. ఈ ఎత్తుగడల భాగాన్ని వివరించకపోతే భౌతికవాదం దృఢమైన కార్యదీక్ష లేకుండా ముందుకూ వెనుకకూ ఊగిసలాడుతూ, సంకుచితంగా వుండి జీవచ్ఛవంలాగ తయారవుతుందన్న మార్క్స్ అభిప్రాయం న్యాయమైనదే అంటాడు లెనిన్. మార్క్స్ తన రచనల్లో శ్రామికవర్గపు ఎత్తుగడ సాధించవలసిన మౌలిక కర్తవ్యాన్ని స్పష్టంగా నిర్వచించాడు.

ఒక నిర్దిష్ట సమాజంలో ఉన్న అన్ని వర్గాల యొక్క పరస్పరాశ్రయ సంబంధాలన్నింటి మొత్తాన్ని స్వతస్సిద్ధంగా పరిశీలించడం, తదానుగుణంగా ఆ సమాజానికి తదితర సమాజాలకు వున్న పరస్పరాశ్రయ సంబంధాలనూ పరిశీలించడం, ఇదొక్కటే పురోగామి వర్గం అవలంభించవలసిన సరైన ఎత్తుగడలకు పునాదిగా ఏర్పడగలుగుతుంది. అన్ని వర్గాలు, అన్ని దేశాలు చలన స్థితిలో ఉన్నట్లు మనం భావికాలపు దృష్ట్యా పరిశీలించాలంటాడు. ఈ సందర్భంలో మార్క్స్ ప్రతిపాదించిన రెండు వాదనలు ప్రాముఖ్యం కలిగినవి. 1. శ్రామికవర్గం యొక్క ఆర్థిక పోరాటానికి, ఆర్థిక సంస్థలకు సంబంధించినది (తత్వశాస్త్ర దరిద్రం గ్రంథంలో మార్క్స్ వివరించాడు) 2. శ్రామికవర్గం యొక్క రాజకీయ కర్తవ్యాల గురించి (కమ్యూనిస్టు ప్రణాళికలో) వివరించారు.

పారిస్ కమ్యూన్ సందర్భంగా పరిస్థితి పరిపక్వం కాకుండా తిరుగుబాటు కూడదని ఫ్రెంచి కార్మికవర్గాన్ని (1870) హెచ్చరించిన మార్క్స్, తిరుగుబాటు వాస్తవంలో (1871) ప్రారంభంకాగానే "స్వర్గాన్నే ముట్టడిస్తున్నారు'' అని వారి విప్లవాత్మక చొరవను అత్యంత ఉత్సాహంతో ఆహ్వానించాడు. ఇది వరకు ఆక్రమించిన స్థానాన్ని వదులుకోవడం కంటెను; యుద్ధం చేయకుండానే అస్త్ర సన్యాసం చేయడం కంటేనూ ఈ ఓటమి తక్కువ నష్టం చేస్తుంది. దీనిలో పాల్గొనకుండా అస్త్ర సన్యాసం చేసి ఉంటే శ్రామికవర్గంలో నిరాశా నిస్పృహను పుట్టించి, దాని యుద్ధ సామర్థ్యాన్ని నాశనం చేసేసి వుండేది అని మార్క్స్ అన్నాడు.

పారిస్ కమ్యూన్ ఓటమి తర్వాత వెంటనే దాని నుండి విలువైన గుణపాఠాలు తీసి బలమైన పార్టీ అవసరాన్ని, కార్మికవర్గ నియంతృత్వం అవసరాన్ని, దోపిడి వర్గాల రాజ్యాంగయంత్రాంగాన్ని ధ్వంసం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పాడు.

అనేకానేక పరిణామాలూ, ఆర్థిక-రాజకీయ సంక్షోభాల పర్యవసానంగా 1871 మార్చి 18న పారిస్ కార్మికులు అధికారాన్ని హస్తగతం చేసుకుని సిటీ హాలుపై అరుణపతాకాన్ని ఎగురవేశారు. సైనికులలో అత్యధికులు కార్మికులతో కలసిపోయారు. చరిత్రలో మొదటిసారి కార్మికవర్గం అధికారానికొచ్చింది. కమ్యూన్ ఆవిర్భావాన్ని అధికారికంగా ప్రకటించింది. వారి పట్టుదల, చొరవ, త్యాగనిరతి, పట్టువిడుపులను మార్క్స్ శ్లాఘించాడు. "ఫ్రాన్స్‌లో అంతర్యుద్ధం" రచనలో చారిత్రక పరిస్థితుల్ని వివరంగా చర్చించాడు. అరాచకవాదుల, ఒంటెత్తువాదుల భావాలను తిప్పికొడుతూ మార్క్స్ పారిస్ కమ్యూన్ అనుభవాన్ని, ఇంటర్నేషనల్ అనుభవాన్ని గుర్తు చేశాడు. సిద్ధాంతంతోపాటు పార్టీ వుంటేనే రాజ్యాధికారం గెలుచుకుని సోషలిస్టు పరివర్తన సాధించగలదని రుజువైన సత్యాన్ని శాస్త్రీయంగా వివరించాడు.

1844 ఏప్రిల్-ఆగస్టు మధ్యకాలంలో 'ఎకనామిక్ అండ్ ఫిలాసాఫికల్ మాన్యుస్క్రిప్ట్స్' 1845 ఫిబ్రవరిలో 'దిహోలీ ఫ్యామిలీ', 1845 ఫిబ్రవరి నుండి 1846 ఆగస్టు మధ్యకాలంలో థీసిస్ ఆఫ్ ఫ్యూయర్‌బా, ది జర్మన్ ఐడియాలజీ, 1847 ఏప్రిల్‌లో ది పావర్టీ ఆఫ్ ఫిలాసఫీ మున్నగు రచనలు చేసాడు.

మార్క్స్ రచనల్లో 'కమ్యూనిస్టు ప్రణాళిక', 'కాపిటల్' తర్వాత 'గోథా కార్యక్రమ విమర్శ'కు అంతటి ప్రాధాన్యత వచ్చింది. "జర్మన్ వర్కర్స్ పార్టీ కార్యక్రమంపై స్థూల వ్యాఖ్యలు" అన్నదే ఆ పుస్తకం. ప్రజాతంత్ర రిపబ్లిక్‌కు కార్మికవర్గ నియంతృత్వంకు ఎంత తేడా వుందో వివరించాడు. కార్మికవర్గ విప్లవం, కార్మికవర్గ నియంతృత్వం లేకుండా సోషలిజం రాదనీ, అటువంటి అద్భుతాలు జరగవనీ, ఆ భ్రమలు పనికి రావని చెపుతూ కార్మికవర్గం అలా ఆలోచించడం ప్రమాదకరం, వినాశనాన్ని కోరి తెచ్చుకోవడమేనని బలంగా చెప్పాడు. రెండు దశల అభివృద్ధిని చెప్పి మొదటి దశ అయిన సోషలిస్టు దశలో 'పనిని బట్టి ప్రతిఫలమివ్వడం' జరగాలని, రెండవ దశలో 'ప్రతి ఒక్కరికి శక్తిని బట్టి పని, అవసరాన్ని బట్టి ప్రతిఫలం వుంటుందని' సామాజికాభివృద్ధిని సూచించాడు.

1844లో పారిస్‌లో మార్క్స్, ఏంగెల్స్ ఇద్దరు 10 రోజులు కలిసి ఉన్నారు. ఇద్దరి మధ్య సైద్ధాంతిక విషయాల్లో జరిగిన చర్చల సందర్భంగా ఏకాభిప్రాయం కుదిరింది. ఆ నాటి నుండే సమిష్టి కృషి ప్రారంభమైంది. మార్క్స్ జీనియస్. 'జీనియస్' అనేది కోరుకుంటే లభించేది కాదు. ప్రయత్నించి సాధించగలిగేది. అలాంటి వారిని చూసి

అసూయ పడేవారు అల్పబుద్ధులు అంటాడు ఏంగెల్స్. ఎన్ని ఆటంకాలున్నా తాను మార్క్స్ తర్వాతే ఉంటానని, మార్క్స్‌కు ఆర్థికంగా, మేధోపరంగా వీలైనంత సహాయం చేయడమే తన విధి అనుకుని అంకిత భావంతో ఏంగెల్స్ కృషిచేశాడు. వాళ్లిద్దరూ ఒకరికొకరు చిన్న విషయంలో నైనా, పెద్ద విషయంలోనైనా నిజాలను మాత్రమే చెప్పుకునే వాళ్లు. ఏ విషయంతోనైనా తప్పుని తేలితే దాన్ని అంగీకరించేవాళ్లు. గొప్ప విలువల మీద ఆధారపడిన స్నేహం వాళ్లది.

ఫ్రెడరిక్ ఏంగెల్స్ గురించి లెనిన్ చాలా వివరంగా చెప్పాడు. గొప్ప వివేచనా జ్యోతి అని, గొప్ప హృదయ స్పందన అని ఏంగెల్స్ గురించి స్మరించాడు. ఏంగెల్స్ మహా పండితుడని, నాగరిక ప్రపంచమంతటా ఉన్న యావత్ ఆధునిక శ్రామికవర్గానికి గురుతుల్యులుగా మార్క్స్ తర్వాత ఏంగెల్స్ ద్వితీయస్థానాన్ని అలంకరించాడని చెప్పాడు. వారిద్దరూ పరిచయం అయిన నాటి నుండి చివరి శ్వాస వరకు ఇద్దరి జీవిత కార్యం సమిష్టి కర్తవ్యంగా పరిణమించిందన్నాడు. సంఘటితమైన, చైతన్యవంతమైన శ్రామిక వర్గం సాగించే వర్గ పోరాటమే మానవాళినిప్పుడు దోపిడీ చేస్తున్న దుర్మార్గం నుండి విముక్తి చేయగలదని నిరూపించగలిగారు అని, అంతేగాకుండా ప్రతివర్గ పోరాటమూ రాజకీయ పోరాటమేనని లెనిన్ వ్యాఖ్యానించాడు.

కార్మికవర్గం తన్ను తాను తెలుసుకుని, తన శక్తిని చైతన్యవంతంగా తెలుసుకోవడం ఎలాగో బోధించారు. ఇక కలలు కనే స్థానంలో విజ్ఞాన శాస్త్రాన్ని నెలకొల్పారు. శ్రామికవర్గం బాధలను అనుభవించుతున్న వర్గ మవడమేకాకుండా, అవమానకరమైన ఈ ఆర్థిక దుస్థితే శ్రామికవర్గాన్ని నిరాఘాటంగా ముందుకు తీసుకునిపోతూ, ఇక విధిలేక తన అంతిమ విముక్తి కోసం యుద్ధం చేసేటట్లు చేసిందని, ఈ శ్రామికవర్గం తన స్వయం సహాయం పైనే ఆధారపడుతుందని, రాజకీయోద్యమ ఫలితంగా సోషలిజం ఒక్కటే విముక్తి మార్గ మని కార్మికులు తప్పక గ్రహించుతారని మొదటగా ఏంగెల్స్ ప్రకటించాడు. "ఇంగ్లండులో కార్మికవర్గం స్థితి" గ్రంథంలో ఏంగెల్స్ సవివరంగా స్పష్టత నిచ్చాడు. ఆనాడు ఈనాడు కూడా ఆ గ్రంథానికి విశేష ప్రాధాన్యత ఉందని, శ్రామిక జన జీవనాన్ని గొప్పగా ఆవిష్కరించిన గ్రంథంగా ప్రపంచమంతటా గొప్ప ప్రశస్తి ఉందని లెనిన్ వ్యాఖ్యానించాడు.

వారిద్దరూ రహస్యంగా పనిచేస్తూన్న "కమ్యూనిస్టులీగ్"లో చేరి ఆ సంస్థ కోరికమేరకు 'కమ్యూనిస్టు ప్రణాళిక"ను రాసి గొప్ప చారిత్రక కర్తవ్యాన్ని నిర్వహించారు. యూరప్ అంతటా విస్తరించిన ఆనాటి విప్లవాలలో పాల్గొంటూ విప్లవాత్మక ప్రజాస్వామిక ఆశయాలకు, పోరాటాలకు మిత్రులిద్దరూ నిర్బంధాలకు ఎదురునిలిచి, గుండెకాయగా పనిచేసారు (1844 నుండి 1883 వరకు). 4 దశాబ్దాల పాటు ఇద్దరూ రాసుకున్న ఉత్తరాల (1,386) ద్వారా అత్యంత శ్రమోత్సాహాలతో అభిప్రాయాలనూ, విజ్ఞానాన్ని తెలుసుకుంటూ, శాస్త్రీయ సోషలిజాన్ని స్థాపించే కృషిలో పరస్పరం సహకరించుకునే వారు. ఆ ఉత్తరాలు 4 సంపుటాలుగా ముద్రించారు. ఈ లేఖలు చదువుతున్నప్పుడు సర్వ ప్రపంచ కార్మికోద్యమ చరిత్ర, కార్మికవర్గ రాజకీయ చరిత్ర, కార్మికవర్గ రాజకీయ కర్తవ్యాలు గురించి లోతైన జ్ఞానం కలుగుతుంది. ఆ ఉత్తరాల నిండా ఉన్న గతితర్కం మార్క్స్, ఏంగెల్స్‌లకు అన్నింటికన్నా ఎక్కువ అభిలాష కల్గించిన విషయం అని స్పష్టమవుతుంది. అర్థశాస్త్ర పున: స్వరూప కల్పనకు, చరిత్రకు, ప్రకృతిశాస్త్రానికి, తత్వశాస్త్రాలకు, కార్మికవర్గ ఎత్తుగడలకు, రాజనీతికి భౌతిక గతితర్కాన్ని అన్వయించారు.

మార్క్స్ మరణానంతరం పెట్టుబడి 2వ, 3వ సంపుటిలను ప్రచురణకు సిద్ధం చేయడంలో ఏంగెల్స్ కృషి ఎన్నదగినది. ఏంగెల్స్ తరచు వాదోపవాద పూరితములైన గ్రంథాలను, సర్వ సాధారణ శాస్త్రీయ సమస్యలపైననూ, భౌతిక చారిత్రక భావనా దృక్పథం నుండి మార్క్సిస్టు ఆర్థిక సిద్ధాంత దృక్పథం నుండి భూతవర్తమాన కాలాల వివిధ సంఘటనలను పరిశీలించి సులభశైలిలో గ్రంథాలను రచించాడు. వాటిలో అత్యంత విషయ వైవిధ్యం గల రచన డ్యూరింగ్ ఖండన; కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యాంగాల పుట్టుక; లుడ్విగ్ ఫొయిర్ బాఖ్ లాంటి ఎన్నో ప్రముఖ గ్రంథాలున్నాయి.

1864లో మార్క్స్ "అంతర్జాతీయ కార్మికుల సంఘం" అనే సంస్థను స్థాపించి, ఒక దశాబ్దం పాటు దానిని నడిపాడు. 1889జూలై 14న పారిస్‌లో బాస్టిల్ పతనపు శతజయింతి మహాసభ జరిపిన సందర్భంగా ఏంగెల్స్ రెండవ ఇంటర్నేషనల్‌ను ఏర్పరచి, దానికి నాయకత్వం వహించాడు. మార్క్సిజానికి వ్యతిరేకంగా వచ్చిన అన్యవర్గ సిద్ధాంతాలను, రివిజనిస్టు పోకడలను ఎదుర్కొన్నాడు. సైద్ధాంతిక, రాజకీయ రంగాలలో మార్క్స్, ఎంగెల్స్ జరిపిన పోరాటాల ఫలితంగా యూరప్‌లో వర్గపోరాటం నిశితమైంది. ఈ సంఘ కార్యకలాపాల్లో ఏంగెల్స్ చురుగ్గా పాల్గొన్నాడు. ఆ సంస్థ అంతమయినప్పటికి కార్మికోద్యమం నిరవధికంగా అభివృద్ధి చెందింది. మార్క్స్ మరణానంతరం ఏంగెల్స్ (1895లో ఏంగెల్స్ మరణం వరకు) యూరప్‌లోని సోషలిస్టులకు అచారత్వాన్ని, నాయకత్వాన్ని అందించాడు.

శాస్త్రీయ విశ్లేషణ వల్ల పెట్టుబడిదారీ విధాన పతనమూ, ఏ విధానం కిందనైతే మానవునిచే మానవుని దోపిడీ ఇక జరగనేరదో అట్టి కమ్యూనిజంలోకి పెట్టుబడిదారీ విధానం యొక్క పరివర్తనా తప్పనిసరి అని నిరూపించిన మహత్తర చారిత్రక కీర్తి మార్క్స్, ఏంగెల్స్‌లకే దక్కింది. సంఘటితపరచి పోరాడటంలో శ్రామికవర్గం పాత్రను, కర్తవ్యాన్ని, విధ్యుక్త ధర్మాన్ని తెలియజేప్పడంలోనే మార్క్స్, ఏంగెల్స్‌లు కావించినట్టి ప్రపంచ చారిత్రాత్మకమైన మహత్తర కృషి ఉంది. సోషలిజం అంతిమ విజయాన్ని సాధించి తీరుతుంది.

1843 జూన్ 19న మార్క్స్ జెన్నీల వివాహం రిజిష్టరయ్యింది. ఒకరి కోసం ఒకరు జీవితకాలమంతా నిలబడ్డారు. మార్క్స్ జెన్నీలది జీవనసహచర్యం, భావసహచర్యం, సైద్ధాంతిక సహచర్యం. మార్క్స్‌కు అన్ని కష్టాల్లోనూ తోడునీడగా నిలిచిన ప్రియాతి ప్రియమైన జెన్నీ 1881 డిసెంబర్ 2న మరణించడంతో మార్క్స్ కోలుకోలేని దెబ్బతిన్నాడు. విప్లవ కార్యక్రమ బాధ్యత మరికొంత కాలం ఆయనను దీక్షగా పని చేయించినా జెన్నీ లేని మార్క్స్‌లో ఆ వెలుగు కానరాలేదు. బ్రాంకైటిస్, న్యూమోనియా వ్యాధులతో బాధపడుతున్న మార్క్స్1883 సంవత్సరం మార్చి 14న మధ్యాహ్నం 2.30 గం॥లకు మెదడులో రక్తస్రావం జరిగి చనిపోయాడు. మార్క్స్ నూతన ప్రాపంచిక దృక్పథం

(మిగతా 23వ పేజీలో....)

# మార్క్స్-అంబేద్కర్

నీల్-లాల్ జెండా వాటి మధ్య ఐక్యత గురించి దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా ఈ మధ్య ముందుకు వచ్చింది. హైదరాబాదులో మార్చి 15, 2017లో సీపీఐఎమ్ సభ నిర్వహించింది. ఆ సభలో సీపీఐఎమ్ కార్యదర్శి సీతారామ్ ఏచూరి మాట్లాడుతూ అంబేద్కర్ సిద్ధాంతాన్ని, మార్క్సిజంను కలపాలని చెప్పాడు. కానీ దానికాయన వివరణ ఏమీ ఇవ్వలేదు. ఆయనతో పాటు చాలా మంది నోటి గుండా ఈ రోజు ఇదే మాట వెలువడుతున్నది. అయితే నీల్-లాల్ జెండా ఐక్యత అంటే అదేనా? అంబేద్కర్ సిద్ధాంతం, మార్క్సిజాన్ని సైద్ధాంతికంగా కలపడం ఆచరణ సాధ్యమా? సైద్ధాంతికంగా ఈ అంశాన్ని పరిశీలించినప్పుడు సాధ్యం కాదని మనం గ్రహించక తప్పదు. అంబేద్కర్ సైద్ధాంతిక అవగాహనను, మార్క్సిజాన్ని ఒక సారి మనం పోల్చి చూసినట్లయితే ఈ విషయం మనకు సులువుగా అర్థమవుతుంది.

మార్క్స్ అంబేద్కర్ కాలం ఒకటి కాకపోవడంతో మార్క్స్, అంబేద్కర్ సిద్ధాంతం పై ఏమీ వ్యాఖ్యానించలేదు. కానీ మార్క్సిజంపై అంబేద్కర్ వ్యాఖ్యానించడానికి ఆయనకు ఆ అవకాశం లభించింది. కాబట్టి అంబేద్కర్ సైద్ధాంతిక ఆలోచనలు స్పష్టంగానే ఇక్కడ పేర్కొనవచ్చు. అంబేద్కర్ ప్రధానంగా భారతదేశం కుల సమస్యపై చేసిన సైద్ధాంతిక కృషి ఏమిటో చూడవచ్చు. మార్క్సిజం విశ్వజనీయమైన సిద్ధాంతం. అది అన్ని పార్శ్వాలను తాకింది. అంబేద్కరిజం ఒక పరిమితితో కూడుకున్న సిద్ధాంతం. అది ప్రధానంగా భారతదేశంలో సాంఘిక న్యాయం గురించి చెపుతుంది. మార్క్సిజం సమాజపు అన్ని కోణాలను పరిశీలించి, విశ్లేషించి వాటికి వివరణలతో పాటు పరిష్కారాలు అందించింది.

కారల్‌మార్క్స్ దాదాపు 30సం॥రాల పాటు భారతదేశంపై అధ్యయనం సాగించాడు. 1853-57 మధ్య న్యూయార్క్ దిన పత్రిక 'ట్రిబ్యూన్'కు రాసిన వ్యాసాలతో పాటు మార్క్స్-ఏంగెల్స్‌ల మధ్య ఒక దశాబ్దం పాటు సాగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, 1857-58 మధ్య అసలు కాపిటల్-1 (1857) గ్రంథానికి ముందు తయారు చేసిన నోట్స్ అయిన గ్రుండెస్సె గ్రంథం, ముందు కాపిటల్ గ్రంథాలలో భారతదేశ సామాజిక స్థితి గూర్చిన అధ్యయన భాగాలు, విశ్లేషణలున్నాయి. ఈ కాలంలో చేసిన నిర్ధారణల్లో కాలక్రమంలో కొన్ని మార్పులు కూడ చేసాడు.

ఈ రెండు సిద్ధాంతాల మధ్య గల తారతమ్యాలను పరిశీలిద్దాం. మొదటిగా తాత్విక రంగంలో ఈ రెండు సిద్ధాంతాలను పరిశీలిద్దాం. అంబేద్కర్ తాత్విక ధోరణి ప్రధానంగా బుద్ధిస్టు తాత్విక ధోరణి కాగా మార్క్సిస్టు తాత్విక ధోరణి గతితార్కిక చారిత్రక భౌతికవాద ధోరణికి చెందిన ఆధునిక తత్వశాస్త్రం. అలాంటప్పుడు మనం అంబేద్కర్ తాత్విక ధోరణిని పరిశీలించాలంటే బుద్ధుని తాత్విక ధోరణి ఏమిటో చూడాలి.

**తాత్విక ధోరణులు**

భౌతిక వాస్తవికత మరియు పరమ సత్యం అనే అంశాలలో బుద్ధుడి దృక్పథం, మార్క్సిస్టు దృక్పథంకు భిన్నమైనది. ప్రతిదాని ఉనికి, అస్తిత్వం క్షణభంగురమైనది, అశాశ్వతమైనదని లేదా ప్రతి సత్యం సాపేక్షికమైనదని బుద్ధుడు చెప్పాడు. ఈ విషయంలో ప్రతీది ఉన్నది మరియు ప్రతీది లేదు అనే రెండు సత్యాల దృక్పథాల రెండు చివరలకు చెందినవని, వాటిని భిన్నంగా తనది మధ్యస్థ దృక్పథమనీ, ఒకే కాలంలో ప్రతీది ఉన్నది-లేదు అనే అవగాహన అని, మధ్యస్థమైనదే సత్యమని చెప్పాడు.

మార్క్సిస్టు గతితర్కం సాపేక్షిక సత్యాలగూర్చే కాకుండా ప్రపంచపు భౌతికవాస్తవికత, పదార్థం, చలనం లాంటివి పరమ సత్యాలని, పదార్థం చలనంలను ఎవరూ సృష్టించలేరని, నాశనం చేయలేరని వివరిస్తుంది. భౌతికవాస్తవికత నిరపేక్ష వాస్తవికతలో భాగమని, సాపేక్షిక సత్యాన్ని గుర్తించి వాస్తవికతను, పరమ సత్యాన్ని గుర్తించకపోవడం గతితర్కంకు వ్యతిరేకమైన భావవాదమేనని మార్క్సిజం చెపుతుంది. ఈ కారణంచేత బుద్ధుడి ప్రాపంచిక దృక్పథం అంతిమ సారంలో గతితర్కంకంటే వాస్తవిక, వ్యవహారవాద దృక్పథమే అవుతుంది. బుద్ధుడి దృక్పథం విషయంలో ఏంగిల్స్ ఇలా అన్నాడు.

"అతని దృష్టిలో ఒక వస్తువు ఉనికిలో వుంటుంది లేదా వుండదు! ఒక వస్తువు వుండటమూ, అదే సమయంలో మరొకటిగా వుండటమూ అసాధ్యమైన విషయం. ధనాత్మక (పాజిటివ్), రుణాత్మక (నెగెటివ్) అంశాలు సంపూర్ణమైన విడివిడి అంశాలు కారణమూ ఫలితమూ అంతే విరుద్ధమైన అంశాలుగా వుంటాయి" (యాంటి డ్యూరింగ్' గ్రంథం నుండి)

అదేవిధంగా మరొకమాట ఇలా అన్నాడు.

"మనం చూస్తున్న ప్రకృతి అంతా వ్యవస్థగా, పరస్పర సంబంధం కలిగివున్న వస్తువుల కలయికగా వుంటుంది. ఇక్కడ వస్తువులు అంటే, పరమాణువుల నుండి నక్షత్రాలవరకూ, ఇంకా ఈథరల్ కణాల ఉనికిని గుర్తిస్తే వాటితో సహా ఉనికిలో వున్న సమస్త పదార్థాలు అనీ మనం అర్థం చేసుకుంటాము. అంతేకాదు, పదార్థమనేది ఎవరూ సృష్టించలేనిదీ, నాశనం చేయలేనిదీ అయినట్లయితే చలనం కూడా అదేవిధంగా ఎవరూ సృష్టించలేనిదీ, నాశనం చేయలేనిదీ అవుతుంది.... శాస్త్రవేత్తల కంటే ముందుగానే ఈ సత్యాన్ని గుర్తించినవారు తత్వవేత్తలు" (డయలెక్టిక్స్ ఆఫ్ నేచర్' నుండి)

అందువలన బుద్ధుడు చెప్పినట్టి "ఉనికిలో ఉన్నదంతయూ ప్రత్యేకమైనది, సాపేక్షికమైనది మరియు సార్వజనీనమైనదని చెప్పేదంతా ఆలోచనలకు వికల్పనలకు సంబంధించినదనే అంశం గానీ, మనిషి వివిధ భౌతిక విభాగాలు భౌతికేతరమైన మేధస్సు రెండింటి సమ్మేళనం అనే అంశం గానీ భౌతిక వాస్తవికత అనే అంశంను తిరస్కరించేవిగా వున్నాయి. అందుమూలంగా బుద్ధుడి దృక్పథం వాస్తవికవాదం, సార్వజనీనతను గుర్తించని సాపేక్షిక వాదమని చెప్పవచ్చును.

బుద్ధుడి తాత్విక ధోరణి అంబేద్కర్‌లో ఈ క్రింది విధంగా ప్రతిఫలించింది.

బ్రాహ్మణిజం లేదా బ్రాహ్మణీయ భావజాలం హిందూ మతం-కులవ్యవస్థను గట్టిపరిచే ప్రతిఘాతుక సిద్ధాంతమని, బ్రాహ్మణిజం ఒక సామాజిక స్పృహకు, మానవీయతకు ,సోదరభావం, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యంకు బద్ధ వ్యతిరేకియని, ఉపనిషత్తులు, బ్రాహ్మణికాలు, స్మృతులు, పురాణాల రాతలు, ఆచరణల ఆధారంగానే

రుజువు చేస్తూ ఆ సిద్ధాంతాలను చీల్చి చెండాడాడు. అదే విధంగా ఇతర అన్ని మతాల మాదిరి హిందూ మతం కాదని ఎందుకంటే దేవుడికి-మానవుడికి, మానవులకి మధ్య మరియు కనీసం దేవుడి ముందు అందరూ మానవులు సమానమని చెప్పే మత లక్షణం హిందూమతానికి లేదని స్పష్టంగా చెప్పాడు. బ్రాహ్మణిజం-పెట్టుబడిదారీ విధానం ప్రధాన శత్రువులని చెప్పాడు.

బుద్ధుడి లాగానే అంబేద్కర్ కులవ్యవస్థతో కూడిన మన సమాజాన్ని మత ప్రాతిపదికపైన విశ్లేషించాడు. మనుషుల మధ్య సమానత్వాన్ని బుద్ధుడి తాత్వికత ఆధారంగానే చెబుతూ హిందూ మతంలో అదిలేదని చెప్పాడు. అయితే అదే సమయంలో ఫ్రెంచి విప్లవంలోని స్వాతంత్ర్యం, సమానత్వం, సోదరభావం అనే నినాదంతో ఉత్తేజితుడైనాడు. ఆయన బుద్ధునిలాగానే మానవుని వికాసంకు వ్యక్తిగత కృషి అవసరమని నమ్ముతాడు. బుద్ధుడిలాగానే అహింస పద్ధతిని అవలంభించాలని అంటాడు.

మార్క్సిజం ఒక సామాజిక వ్యవస్థ ఉనికిని, అది ఏ రూపంలో, ఏ ప్రత్యేకతలతో కూడుకొని వున్నప్పటికీ, భౌతిక వాస్తవికత గానే చూస్తుంది, అదేవిధంగా ఒక సమాజం అంటే కొందరి ప్రజల కూడిక (అంబేద్కర్ మాటల్లో కొన్ని కులాల కూడిక) కాదని, అది చారిత్రికమైనది, భౌతికమైనదే కాకుండా ఒక నిర్దిష్ట ఉత్పత్తి విధానం పునాదులపై ఆ కోవకు చెందిన రాజ్యం-చట్టాలు-నీతి-భావజాలం-సాంఘిక-సాంస్కృతిక అంశాలతో పెనవేసుకొని వుండే సమగ్రత గల సమాజమని మార్క్స్, ఏంగిల్స్‌లు చెప్పారు. వర్గ సమాజాలు లేదా ఇండియాలో లాగ వర్ణం-కులంతో మేళవించుకొన్న వర్గ సమాజాలు లేదా సారాంశంలో వర్గ-కుల సమాజాలు (ద్విముఖ-స్వతంత్ర కుల, వర్గ సమాజం అనే అర్థంలో కాకుండా) అన్నియూ అదిమ కమ్యూనిస్టు సమాజాలతో పోల్చుకొని చూసినప్పుడు అవి చారిత్రక అభివృద్ధి యుగాలకు సంబంధించినవని, వాటిలో ఏ దేశం ఏ ప్రత్యేకతలు కలిగివున్నప్పటికీ చారిత్రక పరిణామం సార్వజనీనమైన క్రమంలో భాగమని చారిత్రక భౌతికవాదం బోధిస్తుంది. మనదేశంలో వర్గ సమాజాలు లేదా కులంతో కూడిన వర్గసమాజాలు అచారిత్రికం అయి వుండివుంటే అవి ఎప్పుడో అంతరించి అదృశ్యం కావాల్సి వుండేది. ఇండియాలో నేటి విలక్షణ కులంతో కలిసివున్న ఈ దోపిడీ వ్యవస్థ ఇప్పటికీ ఉనికిలో వున్నదంటేనే అది చారిత్రికమైనదని, ఒక విలక్షణ సామాజిక పరిణామ క్రమానికి చెందిన వ్యవస్థ అని, దానికి కూడా పుట్టుక, అభివృద్ధి, వినాశనం అను గతితార్కిక సూత్రం వర్తిస్తుందని మరియు అది భౌతికసత్యమని చారిత్రక భౌతికవాదం చెబుతుంది.

### చారిత్రక విశ్లేషణ

చారిత్రక విశ్లేషణలో మార్క్స్, అంబేద్కర్‌లు అనుసరించిన సంవిధానాన్ని పరిశీలిద్దాం. అంబేద్కర్ మత కోణపు చారిత్రక విశ్లేషణలను చేపట్టాడు. వలస పాలనకు ముందుగల భారతదేశ చరిత్రను మూడు మత వ్యవస్థలతో కూడిన సామాజిక వ్యవస్థలుగా విభజించాడు.

మొదటి వ్యవస్థ బ్రాహ్మణిజం, ఆ తర్వాత బ్రాహ్మణిజం లేని బుద్ధిజం, ఆఖరుది బుద్ధిజంపై ప్రతిఘాతక విప్లవంతో విజయం సాధించిన హిందూయిజం. సామాజిక క్రమాల మార్పులను అంబేద్కర్ పరిగణనలోకి తీసుకొన్నాడు, కాని సామాజిక మార్పులను పునాదిలో ఉత్పత్తి విధానాల మార్పుల పరిణామాలుగా గానీ లేదా ప్రతిబింబాలుగా కాకుండా రాజకీయపరమైన అధికార గ్రూపుల తగాదాల ఫలితాలుగా చూసాడు. సామాజిక క్రమాల్లో గల వైరుధ్యాలు, హింస, దోపిడీ అంశాలు కూడా ఇదే విధంగా ఆర్థిక పునాదిపై ఆధారపడి వుంటాయని గుర్తించలేదు.

"మార్క్స్ సైద్ధాంతిక కృషిలో చరిత్ర గురించిన భౌతికవాద దృక్పథంను ఒక ప్రధాన ఆవిష్కరణ" అని ఏంగెల్స్ చెప్పాడు. "మార్క్స్‌తత్వం భౌతికవాదం. భౌతికవాదాన్ని ఆయన గతితర్కం ద్వారా మరింత ప్రగాఢం చేసి అభివృద్ధి పరిచాడు. భౌతికవాదాన్ని మానవ సమాజానికి అన్వయించడం ద్వారానూ, సమాజంలోని ఆర్థిక పునాదిపైనే మొత్తం సమాజంలోని రాజకీయ, సైద్ధాంతిక ఉపరితల నిర్మాణం ఆధారపడుతుందని తెలియ జెప్పడం ద్వారానూ మార్క్స్ చారిత్రక భౌతికవాదాన్ని అభివృద్ధి చేసాడు" అని లెనిన్ అన్నాడు.

గతితార్కిక చారిత్రక భౌతికవాద ప్రాపంచిక దృక్పథం అనేది విభిన్న వస్తువులలోని విరుద్ధాంశాలను పరిశీలించడం, వాటి గమనాన్ని విశ్లేషించడం ద్వారా వైరుధ్యాలను పరిష్కరించే పద్ధతులను బోధిస్తుంది.

ప్రజారాశుల సామాజిక జీవిత పరిస్థితులనూ, ఈ పరిస్థితులలో మార్పులనూ, ప్రకృతిశాస్త్రాలకు స్వాభావికమైన యదార్థతతో అధ్యయనం చేయడానికి చారిత్రక భౌతికవాదం తొలిసారిగా అవకాశం కల్పించింది. ప్రజలే తమ చరిత్రను సృష్టించుకుంటారు. కాని ప్రజల యొక్క-ప్రజా రాశి యొక్క ప్రేరక హేతువులను ఏది నిర్ణయించుతుంది-అనగా, పరస్పర విరుద్ధ భావాల, ఆశయాల సంఘర్షణలకు మూల కారణం ఏమిటి? మానవ సమాజాల సంపూర్ణ రాసిలో ఈ సంఘర్షణలన్నింటిని కలిపి కూడితే వచ్చిన ఫలితార్థం దేనిని నిరూపిస్తుంది? చరిత్ర అంతటిలోనూ ప్రదర్శిత మవుతున్న మానవ క్రియాశీలశక్తి అంతటికి ప్రాతిపదికగా ఏర్పడుతున్న భౌతిక జీవితావసర వస్తువుల ఉత్పత్తికి అవసరమైన బాహ్య గతాత్మక పరిస్థితులు ఏవి? ఈ పరిస్థితుల క్రమాభివృద్ధి యొక్క నియమం ఏమిటి? వీటన్నిటి ప్రాముఖ్యత వైపూ మన దృష్టిని సారింపజేసి, అపరిమిత వైవిధ్య వైరుధ్యాలను కలిగిన విధానమే అయినప్పటికి, వాటి నుండి ఏకరూపం కల్గి నియమబద్ధమైనట్టి విధానంగా చరిత్రను శాస్త్రీయ పద్ధతులలో అధ్యయనం చేసే మార్గాన్ని మార్క్స్ మనకు చూపించాడు.

అందుకే సమాజాలు ప్రధానంగా వర్గ సమాజాలని, వర్గాలని అంతం చేయడం వల్లనే సమాజం సోషలిజానికి ఆ తర్వాత కమ్యూనిజంకు పయనిస్తుందని మార్క్స్ బోధించాడు.

### వర్గం-కులం

అంబేద్కర్ రచించిన 'కుల నిర్మూలన' గ్రంథంలో కులం అనేది భారత సమాజపు ప్రాచీన ఉత్పత్తి సంబంధాల నుండి కాక హిందూమతం నుండి పుట్టుకొచ్చిందనే భావవాద అవగాహనను ముందుంచాడు. కాబట్టి సామాజిక వ్యవస్థను మార్చడం కాక, హిందూమతాన్ని సంస్కరించడం ద్వారా కులాన్ని రూపుమాపవచ్చని, ఆశించాడు. అందువల్ల వేదాలని రద్దుచేయాలని, హిందువులందరికి

ఆమోదం గల ఒకే ఒక ప్రామాణిక హిందూ గ్రంథాన్ని రూపొందించాలనే లాంటి ప్రతిపాదనతో పాటు వర్ణాంతర వివాహాలే కుల నిర్మూలనకు పరిష్కారం అని భావించాడు. ఆ విధంగా కేవలం మనిషి భావాలలోనూ, ఆలోచనలోనూ మార్పు రావడం ద్వారా కుల వ్యవస్థ రద్దు కాబడుతుందనే నమ్మాడు.

అంబేద్కర్ వర్గంను ఆర్థిక అంశంగానూ మరియు కులంను సామాజిక అంశంగానూ చూసాడు.

– 'దడి గట్టుకొన్న వర్గమే కులం' అని అంబేద్కర్ అన్నాడు.

– కులమంటే శ్రమ విభజననే కాదు, శ్రామికుల విభజనగా విశ్లేషించాడు.

శ్రేణిగత అసమాన అంతస్తులవారిగా కులాలను మొదట విభజించడం ఎందుకు జరిగిందో ఇంకా తన పరిశీలనకు అందలేదని, అది తన శక్తికి మించిన పని అని కూడా నిరాడంబరంగా ప్రకటించుకొన్నాడు.

వర్గం–కులం అనే అంశంలో అంబేద్కర్ చెప్పిన ముఖ్యమైన అంశాలను పరిశీలించినప్పుడు మార్క్సిస్టు–లెనినిస్టులు విశ్వసించే చారిత్రక భౌతికవాద దృక్కోణం నుండి సాగే విశ్లేషణ అయిన ఉత్పత్తి విధానం, పునాది–ఉపరితలం, అదనపు ఉత్పత్తి, అదనపు విలువ దోపిడీ, ఉత్పత్తి విధానాల మార్పు మొ॥ అన్ని అంశాలను సంశ్లేషణ చేసే పద్ధతి ఎంచుకోలేదు.

మార్క్స్ కుల వ్యవస్థకు ఇతర అంశాలతోపాటు అనువంశిక శ్రమవిభజన–కుల ప్రాతిపదిక గల వృత్తులు మరియు వ్యవసాయం గ్రామీణ పరిశ్రమలు విడిగా కాకుండా ఒక యూనిట్‌గా ఐక్యం చేయడం అను రెండు అంశాలు మూలస్తంభాలని చెప్పాడు. మార్క్స్ చెప్పిన అనువంశిక శ్రమవిభజన అంటే శ్రామికుల విభజనతో కూడిన శ్రమవిభజన వారసత్వంగా కొనసాగడం, ఒక్కొక్క వృత్తి ఒక సమూహంకు రిజర్వు చేసి ప్రత్యేకతలతో కొనసాగడం అని అర్థం.

అంబేద్కర్ ఆర్థిక దోపిడి గూర్చి చెప్పినప్పటికి అది వర్గంకు తప్ప "వర్గేతరమైన" సామాజిక కులంకు వర్తింపచేసి కులదోపిడీ, పీడనలకు ఉత్పత్తి సంబంధాలలోనే ఎలా పునాది ఉన్నదో చెప్పలేదు. ఆర్థిక అసమానతలు అనగా శ్రేణిగత అసమాన అంతస్తులు కూడా సామాజిక కులంకు పునాదియైన హిందుమతం, సంస్కృతి, బ్రాహ్మణీయ భావజాలం ప్రాతిపదిక నుండి ఆర్థిక రంగంకు విస్తరించబడ్డాయని చెప్పాడు తప్ప వర్గవైషమ్యాల ఉత్పత్తి సంబంధాలే సామాజిక, మత, రాజకీయ రంగాలకు పునాది కారణమని చెప్పలేదు.

అంబేద్కర్ చారిత్రక భౌతికవాద దృక్పథంకు భిన్నంగా వర్గంను ఆర్థిక సమస్యగా, కులంను సామాజిక సమస్యగా చూసాడు. కులంకు పునాది ఉత్పత్తి సంబంధాలు అని కాకుండా హిందూమతం–బ్రాహ్మణీయ భావజాలం పునాది అని చెప్పాడు.

మార్క్స్ ఈ విషయంలో వ్యక్తిగత ఆస్తియే దోపిడీకి పునాదియని, ఆర్థిక పునాదికి చెందిన కౌలు, జీతం, అదనపు విలువ దోపిడీ, వడ్డీలు, మొ॥ మౌలికంగా దోపిడీ కాటగిరీలని అంతేకాక అసలు 'వ్యక్తిగత ఆస్తియే' ఒక చౌర్యం లాంటిదని విశ్లేషించిన అంశాలను చూసినపుడు సామాజిక అసమానతలకు ఆర్థికం పునాదే కాదని చెప్పిన అంబేద్కర్ వాదనలు భౌతికవాదంకు ఎలా భిన్నమైనవో అర్థం చేసుకొనవచ్చును.

**రెండు దశల విప్లవం**

అంబేద్కర్ రెండు దశల విప్లవం గూర్చి చెప్పాడు. మొదటి దశలో రాజకీయ ప్రజాస్వామ్యం లక్ష్యంగా వుంటుందని, రెండవ దశలో స్టేట్ సోషలిజం లక్ష్యంగా వుంటుందని చెప్పాడు.

ప్రజాస్వామిక మొదటి దశ విప్లవంలో అంటరానితనం రద్దు, కులవివక్షతలు రద్దు చేయడం లక్ష్యంగా వుంటుందన్నాడు. సామాజిక న్యాయం ప్రజాస్వామ్య కార్యక్రమంగా వుంటుందని చెప్పాడు. రిజర్వేషన్లు ఇందులో భాగమే. కులంను ఆర్థికపునాది ఉపరితలం లేదా చారిత్రక భౌతికవాద కోణం నుండి అంబేద్కర్ విశ్లేషించలేకపోయాడు. అనగా సామాజిక, సాంస్కృతిక, హేతువాద కోణం నుండే విశ్లేషించాడు. అదేవిధంగా స్పృశ్యులు–అస్పృశ్యులు విభజనకు ప్రధాన కారణం సామాజిక, సాంస్కృతిక అంశమేనని చెప్పాడు. అస్పృశ్యులు భూములు, ఆస్తులు లేకుండా, గ్రామంలో నివసించకుండా హిందూమత చట్టాల ద్వారా ఒక స్థిరపడిన సమూహాలుగా సమాజం నుండి కనీసం మానవీయతకే నోచుకోని పురుగులుగా ఎలా పరిగణించబడ్డారో అనేక వివరణలు ఇచ్చినప్పటికీ ఉత్పత్తి సంబంధాల పునాదుల నుండి అస్పృశ్యతను విశ్లేషించలేదు. అందువలన ఈ మొదటి దశ ప్రజాస్వామిక విప్లవంలో ప్రత్యేక రక్షణలతో కూడిన స్వరాజ్‌ను అమలు చేయాలని అందులో భాగంగా అంటరానితనం, కులవివక్షతలను నేరంగా ప్రకటించడం, కులవృత్తులు, కులవతనులు, కులధర్మాలు, కులబానిసత్వం, కులకట్టుబాట్లు మొ॥ వాటన్నింటినీ రద్దుచేసి దళితులకు ప్రత్యేక ఓటింగ్, ప్రత్యేక గ్రామ నిర్మాణాలు, అన్ని రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించే కార్యక్రమంను ప్రతిపాదించాడు. ఉన్నతవంశం ప్రాతిపదిక కాకుండా సామర్థ్యం ప్రాతిపదికపై వ్యక్తి స్వేచ్ఛను వికసింపచేసే విధంగా వృత్తి, ఉద్యోగం, ప్రమోషన్ మొ॥ అన్ని రంగాల్లో ప్రభుత్వం ప్రజాస్వామికంగా పనిచేయవలసి వుంటుందని చెప్పాడు.

కుల నిర్మూలన విషయంలో వర్ణాంతర భోజనాలు, వర్ణాంతర వివాహాలు కులంను సడలించానికి ఉపయోగపడవచ్చునేమోగాని, ఆ వ్యాధికి మందు సరియైనదేనా, పటిష్టమైనదేనా అని ఆలోచించాలని జాత్ పాత్ తోడక్ మండలిని కోరుతూ అంబేద్కర్ ఈ విధంగా రాసాడు. "హిందువులు పవిత్రంగా ఎంచుకొనే సిద్ధాంతాలకు, విశ్వాసాలకున్నూ, వర్ణాంతర భోజనాలకు, వర్ణాంతర వివాహాలకున్నూ పొసగదు. కులం అనేది హిందువులను కలవకుండా చేసే ఒక ఇటుక గోడో, ముళ్ళ తీగో కాదు–సులభంగా తొలిగించి పారవేయడానికి. హిందువులలో కులం అనేది ఒక భావన. ఒక విశ్వాసం. ఒక మనఃస్థితి. కులాన్ని తొలగించడం అంటే–భౌతికమైన అడ్డంకిని తొలగించడం కాదు. మనో భావనలోనే ఒక మార్పును సాధించడం.... కులం అనే పిచ్చి నమ్మకాన్ని వాళ్ల మనస్సులో నాటిన వాళ్ల మతం. అటువంటప్పుడు, మనం ఎదుర్కో వలసిన శత్రువు కుల వ్యవస్థను అనుసరిస్తున్న ప్రజలు కాదు. అట్టి కుల వ్యవస్థతో కూడిన మతాన్ని, వాళ్లకు ప్రబోధిస్తున్న శాస్త్రాలు." (కుల నిర్మూలన గ్రంథం నుండి)

ఈ విధమైన కుల నిర్మూలనా పోరాటమే ఇతర ఆర్థిక, రాజకీయ విప్లవాలకు ముందు షరతు అని చెప్పాడు. కుల పెనుభూతాన్ని

రూపుమాపకుండా కమ్యూనిస్టులు చెబుతున్న కార్మికవర్గ పోరాటాలు, సోషలిస్టు విప్లవాలు సాధించడం ఇండియాలో అసాధ్యమైన విషయం అని చెప్పాడు.

సోషల్ జస్టీస్ (సామాజిక న్యాయం) మొదటి దశ ప్రజాస్వామ్యంను నెలకొల్పిన తర్వాత ప్రైవేటు స్వేచ్ఛా వ్యాపారం, స్వేచ్ఛా పోటీ పద్ధతులను అనుమతిస్తే తిరిగి కొందరు సంపదను ప్రోగేసుకొని సామాజిక, ఆర్థిక అసమానతలు పెరుగుటకు దారి తీస్తుందని తద్వారా మొదటి దశలో సాధించిన రాజకీయ సమానత్వం (ఒక మనిషి-ఒక విలువ) గాలికి ఎగిరిపోయి ధనవంతులదే రాజ్యం-ప్రభుత్వం అవుతుందని చెప్పాడు. దీనిని అరికట్టుటకు రాజకీయ ప్రజాస్వామ్యం సూత్రంను ఆర్థికం మొదలు ఇతర అన్ని రంగాలకు విస్తరించాలన్నాడు. అందుకు ప్రధానమైన పద్ధతి భూములు, ఫ్యాక్టరీలను జాతీయం చేయాలన్నాడు. 'స్టేట్స్ అండ్ మైనారిటీస్' అను పుస్తకంలో స్టేట్ సోషలిజంను ప్రతిపాదించాడు. ఇదే అంబేద్కర్ ప్రతిపాదించిన సోషలిస్టు జస్టీస్‌తో కూడిన రెండవ విప్లవ దశ. సోషలిస్టు రాజ్యం కార్మికవర్గ నియంతృత్వ సాధనంగా వుండకూడదని గట్టిగా వాదించాడు.

అయితే అంబేద్కర్ చెప్పిన సోషల్ జస్టీస్ కూడా ఏ కోవకు చెందినదో పరిశీలించవలసి వుంటుంది. నూతన ప్రజాస్వామ్యంకు, సోషలిస్టు విప్లవాలకు కమ్యూనిస్టు పార్టీ లీడింగ్ పాత్ర-కార్మికవర్గ నాయకత్వ పాత్ర తప్పనిసరియని, అందుకు భిన్నమైనది ఏదైనా బూర్జువా దృక్పథమని మార్క్సిజం యొక్క రాజకీయ సారం. ఈ విషయంలో అంబేద్కర్, మార్క్సిజంకు భిన్నంగా కార్మికవర్గ నాయకత్వ పాత్రను గుర్తించలేదు, నిరాకరించాడు కూడా. అంతేగాక కార్మికవర్గ సోషలిజం స్థానంలో స్టేట్ సోషలిజంను ప్రతిపాదించాడు. కార్మికవర్గ సోషలిజం-స్టేట్ సోషలిజంల మధ్య తేడాను చూసాడు. కార్మికవర్గ సోషలిజం సాధనలో పారిశ్రామిక కార్మికవర్గంకే ఆ విప్లవలక్ష్యం, నూతన విప్లవాత్మక ప్రపంచాన్ని సృష్టించే గమ్యం వుంటుందని మార్క్సిజం గట్టిగా చెపుతుంది. ప్రపంచ మానవాళి సంపూర్ణ విముక్తి ఇతర వర్గాలతో పాటు తనను కూడా రద్దు చేసుకొనే లక్షణం, కండిషన్లు కేవలం కార్మికవర్గంకే వుంటుందని కావున కార్మికవర్గం ఒక వర్గంగానూ అదే సమయంలో వర్గరహితంగానూ వుండే రెండు స్వభావాలను కలిగివుంటుందని మార్క్సిజం వివరిస్తుంది. అందుచేతనే పెట్టుబడిదారీ సమాజం నుండి కమ్యూనిజం వరకు గల మధ్యస్థ కాలంలో (సోషలిజంలో) కార్మికవర్గ సోషలిజం కార్మికవర్గ నియంతృత్వం ద్వారానే మనగలుగుతుందని మార్క్సిజం చెబుతుంది. మార్క్స్ పారిస్ కమ్యూన్ అనుభవాల తర్వాతనే కార్మికవర్గ నియంతృత్వ అవసరాన్ని నొక్కి చెప్పాడు. రాజ్యం-విప్లవం అనే గ్రంథంలో కా॥ లెనిన్ ఈ విషయాన్ని పరిపుష్టం చేసాడు. అధికారం నుండి కూలదోయబడిన దోపిడి వర్గాలు నూతనంగా అధికారంలోకి వచ్చిన కార్మికవర్గాన్ని అధికారం నుండి కూలదోయడానికి వేయిరెట్లు ప్రయత్నం చేస్తాయని అందుకు నూటికి తొంభైశాతం ప్రజలకోసం కార్మికవర్గ నియంతృత్వం అవసరమని మార్క్సిజం-లెనినిజం బోధిస్తుంది. ప్రపంచ మార్క్సిస్టు-లెనినిస్టు ఉద్యమాలు, ఇంతవరకు ఏర్పడిన సోషలిస్టు సమాజాల అనుభవాలు కూడా ఈ అవగాహనను ఒక వాస్తవంగా రుజువు చేసాయి. కాని అంబేద్కర్ కార్మికవర్గ నియంతృత్వంను సమ్మతించలేదు. వ్యతిరేకించాడు. దీనిని బట్టి అంబేద్కర్ చెప్పిన స్టేట్ సోషలిజం యొక్క స్వభావం ఉదారవాద ప్రజాస్వామిక కోణం గల సోషలిజం తప్ప కార్మికవర్గ సోషలిజం కాదు.

కార్మికవర్గం నియంతృత్వం క్రింద సోవియట్ యూనియన్ సాధించిన అద్భుత విజయాలు నిరాకరించలేని సత్యాలుగా ముందుకు రాగా, కార్మికవర్గ నియంతృత్వం ఉన్నప్పటికీ దాన్ని చాలా తక్కువ కాలం కోసం అనుమతించాలని అంబేద్కర్ అన్నాడు. ఆయన ప్రజాస్వామ్యం, సోషలిజం సాధనకు 'హింసా' మార్గం కాకుండా శాంతియుత మార్గం, పార్లమెంటరీ మార్గంలనే విశ్వసించాడు. బుద్ధుడు అహింసమార్గం సార్వజనీనమైనదిగా వుంటూనే దానికి లోబడే సత్యంను కాపాడుటకు అవసరమైన దండనీతి-హింస (ఎత్తుగడగా) వుండాలని చెప్పాడు. అదే విధంగా అంబేద్కర్ అహింస వ్యూహాత్మక లక్ష్యంగానూ దానికి లోబడి అవసరమైన, పరిమితమైన హింస అనే దృక్పథంనే కొనసాగించాడు. తాత్వికంగా బుద్ధుడి మధ్యస్థమార్గంను నమ్మాడు.

ప్రధానంగా మతావలంభికుడైన అంబేద్కర్ నైతిక విలువలను, సోదర భావాలను పెంపొందించే ఒక మతం లేకుండా కమ్యూనిస్టు వ్యవస్థ మనజాలదని చెప్పాడు. కమ్యూనిస్టు వ్యవస్థలో మానవత్వం, ప్రజాస్వామ్యం మొదలైన అన్ని అంశాలలో మానవాళిలో అత్యున్నతంగా అభివృద్ధి చెందే మానవ చైతన్యం కమ్యూనిజంను కొనసాగిస్తుందని మార్క్స్ చెప్పిన సత్యంలో అంబేద్కర్‌కు విశ్వాసం లేదు.

సమానత్వంపై అంబేద్కర్, మార్క్స్ అభిప్రాయాల్లో మౌలికంగా తేడా ఉంది. అంబేద్కర్ అభిప్రాయంలో "సమానత్వం అనేది కేవలం మిధ్య అనవచ్చు. అయినప్పటికీ సామాజిక జీవితాన్ని నడిపే ప్రాథమిక సూత్రంగా దాన్ని అంగీకరించక తప్పదు. సమాజం దాని సభ్యుల నుంచి వీలైనంత ఎక్కువ ఫలితాన్ని పొందడం మంచిదనుకున్నప్పుడు వారిని వీలైనంతవరకు జీవిత ప్రారంభ దశ నుండి సమానులుగా చేయడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. (కుల నిర్మూలన గ్రంథం) "సమానత్వం ఒక కల్పన లేదా నూతన సృష్టి కావచ్చును కాని దానిని ఒక పరిపాలన సూత్రంగా అంగీకరించ వలసి ఉంటుంది" అన్నాడు. (రాజ్యాంగ నిర్మాణ వ్యాసం)

"సమానత్వం ఒక కల్పన కాదు అది ఒక భౌతిక సత్యం" అని ఒక సత్యమే కాకుండా ప్రారంభ బిందువుగా వుండాలని మార్క్స్ అన్నాడు. అందుకు ఆయన అనివార్యంగా సోషలిజం ఉనికిలోకి వస్తుందని చెప్పాడు. కార్మికవర్గమే ఈ లక్ష్యాన్ని సాధిస్తుందని ఆయన శాస్త్రీయంగా నిరూపించాడు. మార్క్స్ చెప్పినట్లుగా కమ్యూనిజంలో రాజ్యం దానికదే అంతమవుతోంది (స్టేట్ విదర్స్ అవే) అనే సిద్ధాంతంపై అంబేద్కర్‌కు నమ్మకం లేదు. కాబట్టి కార్మికవర్గ నియంతృత్వం అనేది శాశ్వతం అయి కూర్చుంటుందని, అలా అది ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నిర్మూలిస్తుందని భావించాడు.

అంబేద్కర్ స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం తన అంతిమ లక్ష్యం అని ప్రకటించాడు. ఈ నినాదం ఫ్రెంచి విప్లవంలో ముందుకు వచ్చినప్పటికీ దాని లక్ష్యం నెరవేరలేదని, అలాగే సోవియట్ యూనియన్‌లో కూడ నెరవేరదని చెప్పాడు. ఈ మూడింటిలో సమానత్వం అనేది సోవియట్ యూనియన్‌లో అమల్లోకి రావచ్చు కాని తక్కిన రెండు అంశాలు నెరవేరవు అని చెబుతాడు. పై నినాదాల లక్ష్యం పూర్తిగా బుద్ధిస్టు సంప్రదాయంలోనే పరిష్కారం అవుతోందని

అంబేద్కర్ గట్టిగా నమ్మాడు. అందుకు ఆయన కార్మికవర్గ నియంతృత్వాన్ని వ్యతిరేకించాడు. మానవ విమోచనకు బుద్ధిజమే పరిష్కారమని చెప్పాడు. ఈ విషయాలను అంబేద్కర్ "బుద్ధుడు లేదా కారల్‌మార్క్స్" అనే తన గ్రంథంలో వివరించాడు.

బూర్జువా ప్రజాస్వామ్యం మౌళిక స్వభావమైన బూర్జువా వర్గ నియంతృత్వ స్వభావాన్ని ఆయన గుర్తించ నిరాకరించాడు. ప్రత్యేకించి, మనదేశంలో సామ్రాజ్యవాదమూ, దానికి తొత్తులుగా ఉన్న భూస్వామ్య, దళారీ నిరంకుశ బూర్జువా యంత్రపు అభివృద్ధి నిరోధక స్వభావాన్ని ఆయన గుర్తించలేదు. ముఖ్యంగా ఆయన తన స్టేట్ సోషలిజంలో రాజ్య స్వభావంపై తప్పుడు అవగాహన కల్గి ఉన్నాడు. రాజ్యం తటస్థమైనది అనే బూర్జువా సిద్ధాంతాన్ని నమ్ముతూ అది అణిచివేత సాధనము అనే దాని వర్గ స్వభావాన్ని గుర్తించ నిరాకరించడం వలన ఆయన చట్టాల మార్పుల ద్వారా, రాజ్యాంగ సంస్కరణల ద్వారా రాజ్యం స్వభావాన్ని మార్చవచ్చునని భావించాడు. అందుకే ఆయన అధికారంలో ఉన్న దోపిడి పాలకవర్గాలను కూల్చి కార్మికవర్గ నాయకత్వంలో ప్రజల నియంతృత్వాన్ని ఏర్పరచాలనే కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని వ్యతిరేకించాడు. అలా అంబేద్కర్ సైద్ధాంతికంగా ఓ ఉదారవాద బూర్జువా సంస్కరణవాదిగా చెప్పవచ్చు.

వర్గ విప్లవంకు ముందు షరతుగా కుల విప్లవాలను ప్రతిపాదించుటలో, సోషలిజంను కార్మికవర్గ కోణం నుండి కాకుండా బూర్జువా ప్రజాస్వామికంగా అన్వయించడంలో, రాజ్యాంగబద్ధమైన శాంతియుత మార్గంను ఎన్నుకోవడంలో, ప్రపంచ మార్పుకు బుద్ధిజంను ఒక మతంగానూ, ఒక ప్రత్యామ్నాయ ధోరణిగా స్వీకరించడంలోనూ ఆర్థికంను వర్గ సమస్యగా కుదించి, కులంను ఆర్థికేతరమైన సామాజిక, మత, భావజాల సమస్యగా విశ్లేషించడంలోనూ, సామాజిక చరిత్రనూ మత కోణం నుండి చూడడంలోనూ మార్క్సిజం-బుద్ధిజంకు పోల్చి చూసి బుద్ధిజం మార్క్సిజం కంటే మెరుగైనదని ప్రకటించి ఆచరించడంలోనూ మొ॥ అన్ని విషయాల్లో అంబేద్కర్ దృక్పథం మార్క్సిజంకు భిన్నమైనది. ఈ రెండు సిద్ధాంతాల ప్రాపంచిక దృక్పథం, సంవిధానం వేరుగానే ఉన్నాయి. కాబట్టి పై విషయలన్నింటినీ పరిశీలించినప్పుడు మార్క్సిజం-అంబేద్కర్ మధ్య సైద్ధాంతికంగా పొత్తు కుదరదని అర్థం చేసుకోవాలి.

అయితే భారతదేశ నిర్ధిష్ట పరిస్థితుల్లో అంబేద్కర్ హిందూమతం, బ్రాహ్మణిజం, కులం గురించి చేసిన అధ్యయనం నుండి మనం కొన్ని విషయాలను తీసుకొని వాటిని కులనిర్మూలనా పోరాటానికి వినియోగించాలి. ఆ విధంగా దేశంలో కేవలం అంబేద్కర్‌ను అనుసరించేవారితోనయినా, మార్క్సిజాన్ని విశాల పరిధిలో అంగీకరిస్తూ అంబేద్కర్ బాటలో నడిచే వారితో నయినా ఐక్యత సాధించడం సాధ్యమవుతుంది. అదే సందర్భంలో కులనిర్మూలన కోసం ఐక్య కార్యాచరణను రూపొందించుకోవడం సాధ్యమవుతుంది. కాబట్టి నీల్‌లాల్ జెండాల మధ్య ఐక్యత అనేది సైద్ధాంతిక ఐక్యతగా మనం తీసుకోరాదు. కేవలం పీడిత ప్రజలు కలిసి పోరాడడానికి అవసరమైన విశాలమైన కార్యాచరణగానే ఆ ఐక్యతను చూడాలి.

ఈ సైద్ధాంతిక విభేదాలవలన తరచుగా వర్గము కులానికి మధ్య గల సంబంధం విషయంలో విభేదాలు తలెత్తుతుంటాయి. సామాజిక న్యాయం సాధించకుండా సోషలిజానికి లేదా నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయడం సాధ్యం కాదంటూ కులనిర్మూలనే ముందుగా జరగాలనే షరతు విధించడం ద్వారా ఐక్యతకు అవరోధాలు ఏర్పడుతున్నాయి. సామాజిక న్యాయం అనేది ఒక ముఖ్యమైన ప్రజాస్వామిక డిమాండ్. అయితే భూస్వామ్య విధానం, దళారీ నిరంకుశ విధానం దేశంలో నాశనం చేయకుండా నిజమైన ప్రజాస్వామ్యం సాధించడం సాధ్యం కాదు. ఈ వర్గాలను అధికారం నుండి గద్దె దించకుండా, వర్గపోరాటం ప్రధాన ఇరుసుగా లేకుండా సాధ్యం కాదు. కాబట్టి వర్గపోరాటాన్ని ప్రధానంగా ఏంచుకుంటూ ముందుకు సాగుతూనే సామాజిక న్యాయం కోసం నిరంతరం విప్లవకారులు పోరాడవలసిన అవసరం ఉంది. అదే సందర్భంలో సామాజిక న్యాయంకోసం చేసే పోరాటం కుల నిర్మూలన దిశలో సాగాలి. కులం సంఘటితమయ్యే దిశలో ఎట్టిపరిస్థితుల్లో సాగకూడదు. అంబేద్కర్ కూడ ఇదే విషయాన్ని నొక్కి చెప్పాడు. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలన్నిటిలోను వర్గపోరాటంతో పాటు కులనిర్మూలనా పోరాటాలు కూడా జరగాలి.

భారతదేశంలో ఉన్న నిర్ధిష్ట పరిస్థితుల రీత్యా ప్రజలు వర్గాలు గానే కాక మహిళలు, దళితులు, ఆదివాసీలు, మత మైనార్టీలు అనే ముఖ్యమైన సామాజిక వర్గాలుగా విడివడి ఉన్నారు. వీరందరికి వారి వారి ప్రత్యేక పరిస్థితులున్నాయి. వర్గ పీడనకు తోడు ప్రత్యేక రకాలైన ఆర్థికేతర పీడనకు గురవుతారు. ఈ ప్రత్యేక సమస్యలపై చేపట్టే పోరాటాలన్నీ ప్రజాస్వామిక ఉద్యమంలో భాగంగా ఉంటాయి. ప్రస్తుతం పర్యావరణం, విస్థాపన వంటి సమస్యలను కూడా ఇందులో చేర్చుకోవాలి ఈ అవగాహనకు భిన్నమైనటువంటి అస్థిత్వ సిద్ధాంతాన్ని మనం వ్యతిరేకించాలి. ఈ సిద్ధాంతం వర్గాల అస్తిత్వాన్ని గుర్తించ నిరాకరిస్తూ కేవలం గ్రూపులు (ఐడెంటిటీస్) మాత్రమే అస్తిత్వంలో ఉన్నాయంటుది. పీడిత ప్రజానీకం వివిధ గ్రూపులుగా విడిపోయి ఉండడం వలన వారు సమిష్టి పోరాటాన్ని సాధించడం అసాధ్యమని సిద్ధాంతీకరిస్తుంది. ఏ గ్రూపుకు ఆ గ్రూపు తన ప్రయోజనాల కొరకు మాత్రమే పోరాడాలని, సమిష్టిగా మొత్తం పీడిత ప్రజానీకాన్ని ఐక్యం చేసి పోరాటాలను చేపట్టడం అవసరం లేదని, అసాధ్యమని చెపుతుంది. దీనివలన అస్తిత్వవాద సిద్ధాంతం పీడిత ప్రజల ఐక్యతకు అడ్డంకిగా ఉంటున్నది. కొందరు మార్క్సిజాన్ని, మరికొందరు మార్క్సిజం-అంబేద్కరిజాన్ని కలిపి సృజనాత్మకంగా మన దేశ పరిస్థితులకు అన్వయిస్తున్నామని చెప్పుకుంటూ 'అస్తిత్వవాద సప్త వర్గ కూటమి' సిద్ధాంతం పేరుతో వర్గ అస్థిత్వాన్ని పూర్తిగా అభావం చేసే కుల విప్లవాన్ని ముందుకు తెస్తున్నారు. కాబట్టి అస్తిత్వవాద సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తూ వివిధ సామాజిక బృందాల ప్రజాస్వామిక ఆకాంక్షలకై జరిగే పోరాటాలకు నాయకత్వం వహించాలి.

కులాలుగా సంఘటితం అయ్యే పెటీబూర్జువా కుల సంఘాల ప్రమాదం నుండి జాగ్రత్తపడుతూ కులనిర్మూలనే లక్ష్యంగా పోరాడాలి.

మనం కులాన్ని ఉపరితల అంశంతో పాటు, పునాది అంశంగా గుర్తించడం కులనిర్మూలనకు ప్రత్యేక నిర్మాణ పోరాట రూపాలను

(మిగతా 45వ పేజీలో....)

# మేడే అమరగాథ
# పోరుకు ప్రేరణనిచ్చే మేడే

నేటికి 132 ఏండ్ల క్రితం 1886లో మే 1న అమెరికాలోని షికాగో నగర కార్మికులు 'ఎనిమిది గంటల పనిదినం' కోసం చారిత్రాత్మక పోరాటానికి నాందిపలికారు. ఆ రోజుల్లో పని గంటలకు ఏ నియమమూ లేకుండింది. పొద్దు పొడిచింది మొదలు చీకటయ్యే దాకా కార్మికులు కార్ఖానాల్లో రెక్కలు ముక్కలు చేసుకుంటూ వుండేవాళ్ళు.

ప్రారంభదినాల్లో అమెరికాలో కార్మికులకు రోజుకు 12 నుండి 18 గంటల వరకూ శ్రమించవల్సి వచ్చేది. అత్యధిక కార్మికులు చిన్న వయసులోనే ప్రమాదకరమైన రోగాల బారినపడేవారు. చనిపోయేవారు కూడా. దీనికి వ్యతిరేకంగా పోరాడిన కార్మికులపై ప్రైవేటు గూండాలూ, పోలీసులూ, సైన్యంతో దాడులు చేయించేవాళ్ళు. పరిస్థితి అత్యంత దారుణంగా వుండేది.

నిర్బంధం నుండి ప్రతిఘటన పుడుతుంది. పోరాట కాంక్ష అలలను సృష్టిస్తుంది. అమెరికా కార్మికయోధులు పోరు మార్గాన్ని ఎంచుకున్నారు. 1877 నుండి 1886 వరకూ ఇక్కడి కార్మికులు దేశవ్యాప్తంగా ఎనిమిది గంటల పని దినపు డిమాండ్‌పై ఏకం కావడం, సంఘటితం కావడం ప్రారంభించారు. 1886లో అమెరికా అంతటా కార్మికులు 'ఎనిమిది గంటల కమిటీలు' ఏర్పాటుచేసుకున్నారు. షికాగోలోని కార్మిక ఉద్యమం అన్నింటికంటే బలంగా వుండింది. మే 1న కార్మికులందరూ తమ పని ముట్లను పక్కన పెట్టి రోడ్ల మీదికి పోవాలని, ఎనిమిది గంటల పనిదినపు నినాదాన్ని హోరెత్తించాలని షికాగో కార్మికులు నిర్ణయించుకున్నారు.

### ఇలా పుట్టింది మేడే ఉద్యమం

1886, మే1న అమెరికా అంతటా లక్షలాది కార్మికులు ఒకేసారి సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మెలో పదకొండు వేల ఫ్యాక్టరీలకు చెందిన కనీసం మూడు లక్షల ఎనభై వేల మంది కార్మికులు పాల్గొన్నారు. షికాగో నగర దరిదాపుల్లోని రైలు రవాణా మార్గమంతా స్థంభించిపోయింది. షికాగోలోని అత్యధిక కార్ఖానాలూ, వర్క్‌షాపులూ బందయ్యాయి. నగరంలోని ప్రధాన మార్గమైన మిషిగన్ ఎవెన్యూపై అల్బర్ట్ పార్సన్స్ నాయకత్వంలో కార్మికులు ఒక భారీ ర్యాలీ నిర్వహించారు.

**ప్రపంచంలో ఎక్కడ పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందిందో, అక్కడ ఒక విశాల కార్మిక వర్గం ఆవిర్భవించింది. ఈ కార్మికులు తమ దృఢమైన చేతులతో పెద్ద పెద్ద నగరాలను రూపొందించారు. రోడ్లు, రైలు పట్టాలను పరిచారు. నదులను బంధించారు. ఆకాశాన్ని తాకే భవంతులను నిర్మించారు. పెట్టుబడిదారుల కోసం ప్రపంచంలోని అన్ని భోగ విలాస సాధనాలను సమకూర్చారు. మిల్లుల్లో-కార్ఖానాల్లో తమల్ని తాము కరిగించుకొని పెట్టుబడిదారుల ఇనుపపెట్టెలను నింపారు. కానీ వాళ్లకు వాటాగా వచ్చింది భయంకరమైన పేదరికం, దురవస్థ, దోపిడీ, నిర్బంధం. ఇక్కడి నుండే మొదలైంది తమ హక్కు-అధికారాల పోరాటం, త్యాగాల నిరుపమాన నూతన శకం.**

పెరుగుతున్న కార్మికుల బలమూ, వాళ్ల నాయకుల తొణకని సంకల్పంతో భయభ్రాంతులైన పారిశ్రామికవేత్తలు కార్మికులపై నిరంతరాయంగా దాడులు చేసే ఎత్తుగడలు అవలంబించారు. పెట్టుబడిదారుల యాజమాన్యంలోని మొత్తం పత్రికలన్నీ 'ఎర్ర ప్రమాదం' గురించి మొత్తుకోసాగాయి. పెట్టుబడిదారులు చుట్టుపక్కల ప్రాంతాల నుండి కూడా పోలీసులనూ, సాయుధ బలగాలనూ పిలిపించి మోహరింపజేశారు. వీరితోపాటు కుఖ్యాత పింకర్టన్ ఏజెన్సీకి చెందిన గూండాలను కూడా సాయుధం చేసి కార్మికులపై దాడులు చేయడానికి సర్వసన్నద్ధంగా వుంచారు. పెట్టుబడిదారులు 'అత్యవసర స్థితి'ని ప్రకటించారు. నిరంతరం వాళ్ల సమావేశాలు నడుస్తూనే వుండినాయి. ఆ సమావేశాల్లో ఈ 'ప్రమాదకరమైన స్థితి' నుండి బయటపడడానికి సమాలోచనలు జరుగుతూనే వుండినాయి.

మే 3న మైకార్మిక్ హార్వెస్టింగ్ మెషీన్ కంపెనీ కార్మికులు తమ పోరాటాన్ని ముందుకు తీసుకుపోయినపుడు నగర పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తతకు చేరుకున్నాయి. కార్మికులు ప్రతిఘటనా సభ ప్రారంభించగానే నిరాయుధ కార్మికులపై తూటాలు కురిపించబడ్డాయి. నలుగురు కార్మికులు చనిపోయారు. చాలా మంది గాయపడ్డారు. ఆ తర్వాతి రోజు కూడా కార్మిక బృందాలపై దాడులు కొనసాగాయి. ఈ క్రూరమైన పోలీసు నిర్బంధానికి వ్యతిరేకంగా మే 4వ తేదీ రాత్రి షికాగో నగర ప్రధాన మార్కెట్ అయిన హే మార్కెట్ స్క్వేర్ వద్ద ఒక ప్రజా సభ జరిగింది. దీనికి నగర మేయర్ నుండి అనుమతి కూడా లభించింది.

సభ రాత్రి ఎనిమిది గంటలకు ప్రారంభమయింది. దాదాపు మూడు వేల ప్రజల సమక్షంలో కార్మిక నాయకులు పార్సన్స్, స్పాయిస్‌లు ఐక్యంగా, సంఘటితంగా వుండి పోలీసు నిర్బంధాన్ని ఎదుర్కోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. మూడవ వక్త సామ్యూల్ ఫీల్డెన్ మాట్లాడ్డానికి లేచేప్పటికి రాత్రి పది గంటలు కావొస్తుండింది. వర్షం కూడా ప్రారంభమైంది. అప్పటికి స్పాయిస్, పార్సన్స్‌లు తమ భార్యలూ, ఇద్దరూ పిల్లలతో పాటు అక్కడి నుండి వెళ్లిపోయారు. జనం పల్చబడ్డారు. సభ ముగింపుకు చేరువవుతుండగా కుఖ్యాత కెప్టెన్ బాన్‌ఫీల్డ్ నాయకత్వంలో గుంపులు గుంపులుగా పోలీసులు ధడేల్‌మని సభాస్థలిలోకి చొరబడ్డారు. సభికులను వెంటనే అక్కడి నుండి వెళ్లిపొమ్మని హుకూం జారీ చేశారు. ఇది శాంతియుత సభ అని సామ్యూల్ పోలీసులకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తుండగానే ఎవరో ఒక బాంబును విసిరారు. బాంబు విసిరిన వాళ్లు పోలీసుల కిరాయి మనుషులని భావించబడుతున్నది. బాంబు పేలుడులో ఒక పోలీసు చనిపోయాడు. అయిదుగురు గాయపడ్డారు. పిచ్చెక్కిన పోలీసులు మార్కెటును నాలుగు వైపులా చుట్టుముట్టి సభికులపైకి విచక్షణా రహితంగా కాల్పులు జరపడం మొదలుపెట్టారు. పారిపోవడానికి ప్రయత్నించిన వాళ్ల పైనా తూటాల, లాఠీల వర్షం కురిపించారు. దీంట్లో ఆరుగురు కార్మికులు చనిపోయారు. రెండు వందలకు పైగా గాయపడ్డారు. కార్మికులు తమ నెత్తుటితో ఎరుపెక్కిన గుడ్డను ఎగిరేసి దానిని కార్మికుల జెండాగా మలిచారు.

ఈ సంఘటన తర్వాత పోలీసులు షికాగో వ్యాప్తంగా కార్మికుల బస్తీలపై, కార్మిక సంఘాల కార్యాలయాలపై, ప్రచురణాలయాలపై దాడులు చేశారు. వందలాది నిర్దోషులను కొట్టారు. తీవ్రంగా

# చారిత్రక మే డే ఉద్యమ కార్మిక నాయకులు వీళ్లే!



జార్జ్ ఏంజెల్ | మైఖేల్ శ్వాబ్ | అల్బర్ట్ పార్సన్స్ | ఆగస్ట్ స్పాయిస్ | సామ్యూల్ ఫీల్డెన్ | ఎడోల్ఫ్ ఫిషర్ | ఆస్కార్ నీబే

"నలుగురు కార్మిక నాయకులు విప్లవ గీతికలు ఆలపిస్తూ ఉరికొయ్యను చేరుకున్నారు. ఠీవీగా తమ తమ స్థానాల్లో నిలబడ్డారు. ఉరితాళ్లు వాళ్ల మెడల్లో వేయబడ్డాయి. స్పాయిస్ తాడు చాలా గట్టిగా వుండింది. ఫిషర్ దానిని సరిచేస్తే స్పాయిస్ చిరునవ్వు నవ్వి ధన్యవాదాలు చెప్పాడు. తిరిగి స్పాయిస్ గొంతెత్తి 'ఒక సమయం వస్తుంది, ఆనాడు మా నిశ్శబ్దం నువ్వు నేడు నొక్కివేస్తున్న స్వరాల కంటే చాలా బలిష్టమైనది అవుతుంది' అన్నాడు. తర్వాత పార్సన్స్ మాట్లాడడం మొదలుపెట్టాడు, 'నా మాట వినండి, అమెరికా ప్రజలారా! నా మాట వినండి, జనం గొంతుకను నొక్కివేయలేరు', కానీ ఇంతలోనే ఉరికొయ్య లాగబడింది."

- ఆ సమయంలో అక్కడున్న ఒక పాత్రికేయుడి మాటలు.

హింసించారు. వేలాది మందిని అరెస్టు చేశారు. ఎనిమిది మంది కార్మిక నాయకుల– అల్బర్ట్ పార్సన్స్, ఆగస్ట్ స్పాయిస్, జార్జ్ ఏంజెల్, ఎడాల్ఫ్ ఫిషర్, సామ్యూల్ ఫీల్డెన్, మైఖేల్ శ్వాబ్, లుయిస్ లింగ్, ఆస్కర్ నీబె – పై తప్పుడు కేసు బనాయించారు. విచారణ జరిపి వాళ్లను దోషులుగా నిర్ధారించారు. వీళ్లలో కేవలం సామ్యూల్ ఫీల్డెన్ మాత్రమే బాంబు పేలిన సమయంలో ఘటనా స్థలంలో వున్నాడు. విచారణ ప్రారంభమైనపుడు ఏడుగురే బోనులో వున్నారు. నెలన్నర పాటు పరారీలో వున్న అల్బర్ట్ పార్సన్స్ కార్మికుల పక్షాన స్వయంగా కోర్టుకు వచ్చాడు. 'నేను నిర్దోషులైన నా సహచరులతో పాటు బోనులో నిలబడ్డానికి వచ్చాను' అని ఆయన జడ్జితో అన్నాడు.

## విచారణ డ్రామా, దౌర్జన్యపు శిక్ష

పెట్టుబడిదారీ సుదీర్ఘ న్యాయ నాటకం తర్వాత 1887 అగస్టు 20న షికాగో కోర్టు ఏడుగురికి మరణశిక్ష విధించింది. ఆస్కర్ నీబెకు మాత్రం 15 సంవత్సరాల కారాగార శిక్షను విధించింది. స్పాయిస్ కోర్టులో గొంతెత్తి ఇలా చెప్పాడు – **'మమ్మల్ని ఉరి కొయ్యకు వేళ్లాడదీసి కార్మికోద్యమాన్ని, పేదరికం, దయనీయ పరిస్థితుల్లో రెక్కలు ముక్కలు చేసుకొనే లక్షలాది ప్రజల ఉద్యమాన్ని అణచివేయగలనని నువ్వనుకుంటున్నావా? అలా నువ్వనుకుంటున్నయితే సంతోషంగా మమ్మల్ని ఉరితీయి. అయితే గుర్తు పెట్టుకో. నువ్వీరోజు ఒక అగ్ని కణాన్ని నలిపివేస్తున్నావు. కానీ ఇక్కడా, అక్కడా, నీ వెనుకా, నీ ముందూ, అన్ని దిక్కులా అగ్ని జ్వాలలు భగ్గుమంటాయి. ఇది దావానలం. నువ్వు దీన్ని ఎప్పటికీ ఆర్పలేవు.'**

అమెరికా యావత్తూ, ఇతర అన్ని దేశాల్లోనూ ఈ క్రూర తీర్పుకు వ్యతిరేకంగా భగ్గుమన్న ప్రజల ఆగ్రహం ఫలితంగా సామ్యూల్ ఫీల్డెన్, మైఖేల్ శ్వాబ్‌ల మరణ శిక్ష ఆజీవన కారావాసంగా మార్చబడింది. 1887, నవంబర్ 10న అందర్లోకి చిన్నవాడయిన లుయిస్ లింగ్ జైలు గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు.

1887, నవంబర్ 11 కార్మిక వర్గ చరిత్రలో చీకటి శక్రవారం. పార్సన్స్, స్పాయిస్, ఏంజెల్, ఫిషర్‌లను షికాగోలోని కుక్ కౌంటీ జైలులో ఉరితీశారు.

నవంబర్ 13న నలుగురు కార్మిక యోధుల శవయాత్ర షికాగో కార్మికుల భారీ ర్యాలీగా మారింది. అయిదు లక్షలకు మించిన జనం ఈ నాయకులకు ఆఖరి వందనం అర్పించడానికి రోడ్లమీదకి ఉవ్వెత్తున ఎగిశారు.

మూడేళ్ల తర్వాత 1889లో కార్మిక ఉద్యమ ఉపాధ్యాయులు మే 1ని అంతర్జాతీయ కార్మిక దినంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అప్పటి నుండి యావత్ ప్రపంచ కార్మికులు దీనిని పోరాట సంకేత దినంగా పాటిస్తున్నారు. సమరశీల ఐక్యతను చాటుతూ తమ విముక్తి పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ప్రేరణను పొందుతున్నారు.

అప్పటి నుండీ గడిచిన ఈ 132 ఏండ్లల్లో అసంఖ్యాకమైన పోరాటాల్లో పారిన కోట్లాది కార్మికుల నెత్తురు అంత సులువుగా భూమిలో ఇంకిపోదు. ఉరి కొయ్య నుండి మారుమోగిన స్పాయిస్ గళం పెట్టుబడిదారుల గుండెల్లో భయాన్ని పుట్టిస్తూనే వుంటుంది. అసంఖ్యాక కార్మికుల నెత్తుటి కాంతితో మెరిసే ఎర్ర జెండా ముందుకు నడవడానికి మనకు ప్రేరణనిస్తూనే వుంటుంది ✦

యావత్ నిర్బంధ చర్యలూ, నెత్తుటి సముద్రంలో ముంచే ప్రయత్నాలను తట్టుకుంటూ కార్మికోద్యమ పరంపర ముందుకే సాగింది. పని గంటలు నిర్ణయించాలనే డిమాండ్‌తో ప్రపంచవ్యాప్తంగా వేర్వేరు చోట్ల పోరాటాలు జరుగసాగాయి. పోరాటాల నడుమ 'ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు మానసిక ఉల్లాసం, ఎనిమిది గంటలు విశ్రాంతి' అనే నినాదం ముందుకువచ్చింది. భారత దేశంలో కూడా 1862లో కార్మికులు ఈ డిమాండ్‌తో సమ్మె చేశారు. అయితే మొదటిసారి పెద్ద ఎత్తున దీనికి ప్రారంభం అమెరికాలో జరిగింది.

# ధ్వనిస్తోన్న ఊపిరులూ, అడుగుల సవ్వడులూ

**మేడే అమరుల ఈ కథ హోవర్డ్ ఫాస్ట్ రాసిన ప్రఖ్యాత నవల 'ది అమెరికన్'లోని ఒక భాగం. కార్మికోద్యమ సానుభూతిపరుడైన పీటర్ ఆల్ట్‌గేల్డ్ అనే జడ్జి సాక్షిగా మేడే అమరుల అంతిమ యాత్ర దృశ్యమిది.**

**– సంపాదకవర్గం.**

వాళ్లకు శుక్రవారం ఉరిశిక్ష విధించబడింది. మరుసటి రోజు వార్తా పత్రికల్లో ఉరికి సంబంధించిన విస్తృతమైన వివరాలు, కుప్పల కొద్దీ సంపాదకీయాలు ప్రచురించబడ్డాయి – చనిపోయిన వ్యక్తుల పైనా, చట్టాలూ–వ్యవస్థపైనా, ప్రజాస్వామ్యం పైనా, రాజ్యాంగమూ దాని అనేకానేక సవరణల పైనా – వీటిలో కొన్నింటిని 'హక్కుల బిల్లులు' అని పిలుస్తారు – విప్లవం, ప్రజాస్వామ్య స్థాపకుల గురించీ, గృహయుద్ధం గురించీ. వీటితో పాటే అంత్యక్రియల సూచనలు కూడా ప్రచురించబడ్డాయి. నగర అధికారులు అయిదుగురి మృతుల – తన గదిలో చనిపోయిన లింగ్‌తో పాటు పార్సన్స్, స్పాయిస్, ఫిషర్, ఏంజెల్‌ల– దేహాలను తీసుకోవడానికి వాళ్ల బంధు మిత్రులకు అనుమతినిచ్చారు. కావాలనుకుంటే బహిరంగ అంత్యక్రియలు జరపడానికి కూడా ఈ బంధుమిత్రులకు అనుమతి ఇవ్వబడింది. వాయిల్డ్‌హాయిమ్ శ్మశాన వాటికకు పోవడానికి శోకయాత్ర ఏయే రోడ్లపై నుండి వెళ్లవచ్చునో మేయర్ రోశ్ ప్రకటన జారీ చేశాడు. ఇదంతా పన్నెండు నుండి రెండు గంటల మధ్యలో ముగియాల్సి వుంటుంది. కేవలం విషాద సంగీతం మోగించవచ్చును. ఆయుధాలు వెంట తీసుకుపోకూడదు. జెండాలు, బ్యానర్లు పట్టుకొని నడవకూడదు. 'మృతులు సమాజానికి శత్రువులుగా ప్రకటించబడిన వాళ్లు, నేరస్తులు, హంతకులు, అయినప్పటికీ అంత్యక్రియల్లో పాల్గొనడానికి కొన్ని వందల మంది రావొచ్చున'ని వార్తా పత్రికలు రాశాయి. మతస్వాతంత్ర్యానికి గ్యారంటీనిచ్చే రాజ్యాంగంలోని అధికరణం ప్రకారం అంత్యక్రియలకు అనుమతినివ్వడం న్యాయసంగతమైనది.

ఆదివారం నాడు జడ్జి తాను వాకింగ్‌కు వెళ్తున్నానని భార్యతో చెప్పాడు. అయితే అతను వాకింగ్ చేస్తూ ఎక్కడికి వెళ్తాడో ఎమ్మా అనుమానించింది కానీ ఏమీ మాట్లాడలేదు. ఆదివారపు ఉదయం ఒంటరిగా బయటికి వెళ్లాలనే అతని కోరిక విచిత్రంగా వుందని ఆమె అనలేదు. కానీ నిజానికి అది ఆశ్చర్యకరమైన విషయం కాదు. జులూస్ (ఊరేగింపు) మార్గం వైపు వెళ్తున్నప్పుడు తాను వేనవేల షికాగోవాసుల్లో ఒకడిని మాత్రమేనని జడ్జికి అనిపించింది. ఉదాసీనంగా, మురికిగా వున్న షికాగో రోడ్లకు రెండువైపులా దాదాపు సగం నగరం నిలబడి జులూస్ కోసం ఎదురుచూస్తున్నట్లుగా అనిపించింది అతనికి.

ఉదయం చల్లగా వుంది. ప్రజలు తనను గుర్తుపట్టడం అతనికి ఇష్టం లేదు. అందుకని అతను కోటు కాలర్‌ను పైకెత్తుకున్నాడు. టోపీని నుదిటి మీద కిందికి లాక్కున్నాడు. చేతులను జేబుల్లోకి దోపుకొని శరీర భారాన్ని కాసేపు కంపిస్తున్న ఒక కాలుపై కాసేపు మరొకకాలుపై మోపుతూ ఎదురుచూడసాగాడు.

జులూస్ కనిపించింది. అది అనుకున్నట్టుగా లేదు. అనుమతినిచ్చిన అధికారులు అనుకున్నట్టుగానయితే అసలే లేదు. ఏ సంగీతమూ లేదు, అడుగుల చిరు సవ్వడులూ, స్త్రీల మంద్రపు వెక్కిళ్లు తప్ప. శబ్దాలన్నీ, అరుపులన్నీ వీటిలోనే మునిగిపోయాయి. యావత్ నగరాన్ని ఒక విశాలమైన, శోకపూరితమైన నిశ్శబ్ద కఫన్ కప్పివేసినట్టుగా వుంది.

మొదట జెండా పట్టుకొని ఒక మనిషి వచ్చాడు. జులూస్‌లోని ఏకైక జెండా. ఒక పాత, రంగు వెలిసిన నక్షత్రాలూ, పట్టీల జెండా. అది గృహ యుద్ధం సమయంలో సగర్వంగా ఒక రెజిమెంట్ ముందర ఎగిరేది. దాన్ని పట్టుకొని నడుస్తున్నది గృహ యుద్ధంలో పోరాడిన ఒక సైనికుడు. నడీడులో వున్న అతని మొహం రాతితో మలిచినట్టుగా అన్పిస్తున్నది.

తర్వాత వచ్చాయి మృతదేహాలూ, శవపేటికలూ. తర్వాత పాత, కప్పులేని గుర్రపు బండ్లు వచ్చాయి. వాటిల్లో కుటుంబ సభ్యులున్నారు. వాటిల్లో ఒక దాంట్లో ఆల్ట్‌గేల్డ్‌కు లూసీ పార్సన్స్ (అమర కార్మిక నాయకుడు పార్సన్స్ జీవిత భాగస్వామి) కనిపించింది. ఆమె తన ఇద్దరి పిల్లలతో పాటు కూర్చొని వుంది. ఆమె చూపులు సూటిగా ఎదుటికి సారించి వున్నాయి.

తర్వాత వచ్చారు మృతుల విడదీయలేని స్నేహితులు, వాళ్ల కామ్రేడ్లు. వాళ్లు నాలుగు నాలుగు వరుసల్లో నడుస్తున్నారు. గృహయుద్ధంలో పాల్గొన్న సైనికుడి మొహం వలెనే వాళ్ల మొహాలు కూడా ఉదాసీనంగా వున్నాయి.

తర్వాత మంచి దుస్తులు ధరించిన పురుషుల, స్త్రీల సమూహం వచ్చింది. వాళ్లలో చాలా మంది ఆల్ట్‌గోల్డ్‌కు తెలిసినవాళ్లే, పరిచయస్తులే. లాయర్, జడ్జి, డాక్టర్, టీచర్, చిన్న వ్యాపారులు, ఇంకా చాలామంది. వీళ్లంతా ఈ అయిదుగురిని కాపాడడానికి పోరాడినవాళ్లు.

తర్వాత వచ్చారు కార్మికులు. వీళ్ల సంఖ్యకు హద్దుల్లేవు. వాళ్లు ప్యాకింగ్ కంపెనీల నుండి, కట్టెల కార్ఖానాల నుండి, మైకార్మిక్, పుల్‌మైన్ కార్ఖానాల నుండి వచ్చారు. వాళ్లు మిల్లుల నుండి, ఎరువుల కంపెనీల నుండి, రైల్వే యార్డుల నుండి, రేకు పీపాల గోదాముల నుండి వచ్చారు. వాళ్లు నిరుద్యోగులు నివసించే ధర్మశాలల నుండి, రోడ్ల నుండి, గోధుమ చేన్ల నుండి, షికాగో, ఇంకా డజన్ల కొద్దీ ఇతర నగరాల వీధుల నుండి వచ్చారు. చాలా మంది తమకున్న వాటిలోకెల్లా మంచి బట్టలను ధరించారు. తమ ఏకైక నల్ల పెళ్లి సూట్‌ను ధరించారు. చాలా మందితో పాటు వాళ్ల భార్యలు కూడా వున్నారు. పిల్లలు కూడా వాళ్లతో పాటు నడుస్తున్నారు. కొంత మంది పిల్లలను ఎత్తుకొని వున్నారు. కానీ వాళ్లలో చాలా మందికి పని దుస్తులు తప్ప వేరే బట్టలు లేవు. వాళ్లు తమ మొత్తం దుస్తులు, నీలి జీన్స్, కమీజు ధరించి వున్నారు. పశువుల కాపర్లు కూడా వున్నారు. వాళ్లు అయిదు వందల మైళ్ల దూరం నుండి తమ గుర్రాలపై వచ్చారు. వాళ్లసలు వీళ్ల శిక్ష మాఫీ అవుతుందనుకొని వచ్చారు. షికాగో ప్రజల పట్ల వాళ్లకు విశ్వాసం వుండింది. కానీ ఆ శిక్ష మాఫీ కానీ పరిస్థితిలో అంత్యక్రియల్లో పాల్గొనడానికి ఆగిపోయారు. వాళ్లు తమ మొరటైన ఎత్తు మడమల చెప్పులు తొడుక్కొని నడుస్తున్నారు. వాళ్లలో నగరానికి సమీపంలోని గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ఎఱ్ఱ ముఖపు రైతులున్నారు. ఇంజన్ డ్రైవర్లున్నారు. విశాలమైన జలాశయాల నుండి వచ్చిన నావికులు వున్నారు.

వందలాది పోలీసులు, పింకర్‌టన్ మనుషులూ రోడ్డుకు రెండు దిక్కులా నిలబడి వున్నారు. కానీ వాళ్లు జులూస్‌ను చూసి నిశ్శబ్దంగా నిలబడిపోయారు. వాళ్లు తుపాకులను పక్కన పెట్టేశారు. చూపులను

# 2019లో జరగబోయే ఎన్నికలల్లో ఆంధ్రప్రదేశ్‌కు "ప్రత్యేక హోదా"నే ప్రధానాంశం

## 'ప్రత్యేక హోదా' పేరుతో ప్రజల్ని మోసగిస్తున్న పార్లమెంటరీ పార్టీలను ఎండగట్టండి

## ప్రజలు ప్రభంజనంలా కదిలి ప్రత్యేక హోదా కోసం ఉద్యమించండి

ఏప్రిల్, మే 2019లో జరిగే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా సరిగ్గా సంకాలం ఉంది. ఇప్పటి నుండే ఆ ఎన్నికల కోసం సమీకరణలు జరుగుతున్నాయి. ప్రత్యర్థులను దెబ్బకొట్టి రాబోయే ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకోవడం కోసం జాతీయ, ప్రాంతీయ పార్టీలు పోటీపడుతున్నాయి. అందుకు ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక హోదా విషయం కీలక భూమికగా మారింది. ప్రజలు ఎక్కడి కక్కడ స్వతంత్రంగా పోరాడి వివిధ స్థాయిల్లో ఐక్య కార్యాచరణ ద్వారా ప్రత్యేక హోదా డిమాండ్‌ను రాష్ట్ర వ్యాపిత ఆందోళనగా ముందుకు తీసుకువెళ్లాలి.

ప్రత్యేక హోదాను ఒక అద్భుతం అన్న విధంగా పార్లమెంటరీ రాజకీయనాయకులు మార్చివేస్తున్నారు. దానితో ఆంధ్రప్రదేశ్ ప్రజల కష్టాలన్నీ తీరిపోతాయని రాజకీయ పార్టీల అధినేతలు, వారి చెప్పుచేతల్లోని మీడియా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుంది. ఆ హోదా కోసం ఎవరికి వాళ్లు పోరాడుతున్నట్లు ఫోజులుకొడుతున్నారు. కాంగ్రెస్ 5 సంలు పాటు ప్రత్యేక హోదా అంటే, బీజేపీ 10 సం॥ పాటు ప్రత్యేక హోదా అన్నది. కానీ 4 సం॥ గడిచినా ఆ హోదా అడ్రసు కానరావడం లేదు. ఇక్కడ అధికారంలోకి వచ్చిన టీడీపీ, కేంద్రంలోని బీజేపీ కలిసి కూడబలుక్కుని ప్రత్యేక ప్యాకేజీనే లాభదాయకం అని ప్రజల్ని నమ్మించడానికి ప్రయత్నించి, ఇంతకాలం గడిపాక అదీలేదు ఇదీ లేదు అని బీజేపీ మొండి చెయ్యి చూపించింది. కేంద్రం ఏదో ఇచ్చానంటుంది. చంద్రబాబు ఏమీ ఇవ్వలేదంటాడు. ఇదే హోదా విషయాన్ని పట్టుకుని వైఎస్ఆర్‌సిపీ అనుకూలతను సాధించాలనుకుంటుంది. పవన్ కళ్యాణ్ ఈ విషయం మీదనే కుప్పిగెంతులు వేస్తున్నాడు. కాంగ్రెస్ ఆత్మరక్షణలోనే అయినా ప్రత్యేక హోదా అమలు చేయాలంటూనే మాట్లాడుతుంది. కాంగ్రెసు అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ప్రత్యేక హోదా ఫైల్ మీద మొదటి సంతకం చేస్తాడని ప్రచారం చేస్తోంది. ప్రత్యేక హోదా స్వరూప స్వభావాలు ఏమోగాని పార్లమెంటరీ పార్టీల స్వరూప స్వభావాలు మాత్రం ప్రజలకు స్పష్టంగా తెలుస్తున్నాయి. ఎవరికీ ప్రజల్ని కదిలించి ప్రజా ఉద్యమంగా నడిపే దమ్ములేదు. ప్రజలు కదిలితే, ప్రజలు నమ్మితే సమస్య పరిష్కారం అయ్యేవరకు విశ్రమించరు. ప్రజలు కదలకుండా మాయ చేయడమే రాజకీయ పార్టీల విధానంగా ఈ కథను పాలకులు నడిపిస్తున్నారు. ప్రత్యేక హోదా ఫక్తు ఎన్నికల నినాదంగా మార్చారు. ప్రత్యేక హోదా ఆంధ్రా ప్రజల డిమాండ్‌గా దాని సాధనకు ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించి సాధించాలి. పాలక వర్గాల నైజాన్ని బయటపెట్టాలి.

కేంద్రంలోను, రాష్ట్రాలలోను అధికారంలో ఉన్న పాలకపార్టీలకు తమ బలం బలహీనతల పట్ల ఎంత స్పష్టత ఉన్నదో, ప్రజల బలం బలహీనతలపై కూడా అంతే స్పష్టత ఉంటుంది. వారి కార్య క్షేత్రం ఎన్నికలు. ఎన్నికల యుద్ధరంగంలో గెలవడం మీదనే వారి భవిష్యత్ ఆధారపడి ఉంటుంది. కాబట్టి ప్రజలపై దాడికి ఎన్నికల వ్యూహాలు, ప్రతి వ్యూహాలు రచిస్తున్నారు. వీరంతా స్వాభావికంగా ఒక్కటే. ఎవరు అధికారంలోకి వచ్చినా ఎవరికి సేవ చేయాలి? ఎవరికి దోచి పెట్టాలి? ఎంత సంపాదించుకోవాలి? ప్రజల్ని ఏ విధంగా మోసం చేయాలి? అనే విషయాల్లో వ్యక్తుల మార్పు తప్ప ఆలోచనల్లోను, విధానాల్లోను, కార్యాచరణలోను వీరంతా ఒక్కటే అన్నది మన 'స్వతంత్ర' భారతదేశంలో గత 70 సం॥ పైగా చూస్తున్నదే. ఒక్కొక్క పార్టీని, దాని అధినేతలను, వాటి చరిత్రను లోతుగా పరిశీలిస్తే వారి మోసం, దగా, కుట్ర, వంచన అర్థమవుతాయి. ప్రజలను వంచించి, భ్రమల్లో ముంచి, ఊహాస్వర్గాల్లో ఓలలాడించి నేర్పుగా వారి శ్రమను, సంపదను కొల్లగొట్టి పంచుకు తినే రాబందుల పార్టీలే పాలక, ప్రతిపక్ష పార్లమెంటరీ పార్టీలు. వారి అబద్దాలను, నాటకీయ విన్యాసాలను బహుపసందుగా తీర్చిదిద్ది మసాలా దట్టించి ప్రచారం చేసే మీడియా 'సేవలు' మనం చూస్తున్నవే. అందుకే వాళ్ళే స్వంతంగా పత్రికలను, టీవీ చానళ్లను నడుపుతున్నారు. వాళ్లల్లో కొద్దిమంది సినీరంగాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ప్రజల మెదళ్లలోకి కావల్సినంత విష సంస్కృతిని, తప్పుడు భావాజాలాన్ని నెడుతున్నారు. నిరుద్యోగ యువతను మత్యుపెట్టి, లంపెన్సను పోగుచేసి అరాచకాలు చేస్తూ ప్రజల్లో భయభీతావహ వాతావరణాన్ని సృష్టించి పరిస్థితుల్ని తమ చెప్పుచేతల్లోకి తెచ్చుకుంటున్నారు. ఎక్కడ చూసినా వ్యాపార రాజకీయాలే. అవినీతి, దురాశతో రాజకీయాలను నడుపుతున్నప్పుడు నీతి, నిజాయితీలకు, మంచితనానికి, చిత్తశుద్ధికి అవకాశం లేదు. ఇంతగా కలుషితమైన

---

నేలమీదికి వాల్చేసుకున్నారు.

ఎందుకంటే కార్మికులు శాంతంగా వున్నారు. వినిపిస్తున్నది కేవలం వాళ్ల ఊపిరులూ, నడుస్తున్న పాదాల సవ్వడులే. ఒక్క శబ్దం కూడా వినబడడం లేదు. ఎవరూ మాట్లాడడం లేదు. పురుషులూ, స్త్రీలూ, ఆఖరికి పిల్లలు కూడా మాట్లాడడం లేదు. రోడ్డు పక్కన నిలబడ్డ వాళ్లు కూడా నిశ్శబ్దంగా వున్నారు.

ఇప్పటికీ కార్మికులు వస్తూనే వున్నారు. ఆల్ట్‌గేల్డ్ ఒక గంట దాకా నిలబడి వున్నాడు. కానీ వాళ్లు వస్తూనే వున్నారు. భుజం భుజం కలిపి నడుస్తూ, రాతి వంటి మొహాలతో, కండ్ల నుండి మెల్ల మెల్లగా కన్నీళ్లు కారుస్తూ, కానీ వాటిని ఎవరూ తుడుచుకోవడం లేదు. మరొక గంట గడిచింది. కానీ వస్తున్న వాళ్లకు అంతు లేదు. ఎన్ని వేల మంది వచ్చారు, ఎన్ని వేల మంది ఇంకా రావాల్సి వుంది, అతను అంచనా వేయలేకపోతున్నాడు. కానీ ఒక విషయం అతనికి తెలుసు, ఈ దేశ చరిత్రలో ఇటువంటి అంత్యక్రియలు ఎప్పుడూ జరగలేదు. అత్యంత ప్రియతమ నాయకుడు అబ్రహం లింకన్ మరణించినప్పుడు కూడా జరగలేదు.

"షికాగో పోలీసుల ప్రకారం అమర కార్మిక నాయకుల శోక యాత్రలో ఆరు లక్షలకు మించిన ప్రజలు పాల్గొన్నారు." ✦

(సంఘర్షరత్ మెహనత్‌కశ్ పత్రిక సౌజన్యంతో)

రాజకీయ వాతావరణాన్ని, పార్లమెంటరీ రాజకీయాల్ని ఓడించాల్సిందే, భూస్థాపితం చెయ్యాల్సిందే. ప్రజలు పోరాడి వారి మౌలిక సమస్యలను సాధించుకోవడమే సరైన పరిష్కారంగా ఉద్యమాలు నడపాలి.

సన్‌రైజింగ్ ఆంధ్రప్రదేశ్ అని ముఖ్యమంత్రి చెపుతున్నాడు. ప్రచారమాధ్యమాల్లో రాష్ట్ర జిడిపి పెరిగిందని పేర్కొంటున్నాడు. లక్షల కోట్ల పెట్టుబడులు, ఉద్యోగాలు రాష్ట్రానికి వస్తాయని తెదేపా చెపుతోంది. పౌరుడి సగటు తలసరి ఆదాయం పెరిగిందని ముఖ్యమంత్రి తప్పుడు లెక్కలు చెపుతున్నాడు. అవన్నీ నిజమే అయితే, అటువంటప్పుడు ప్రత్యేక క్యాటగిరీ స్టేటస్ ఎందుకు ఇవ్వాలనే సందేహం వస్తుంది. ప్రత్యేక క్యాటగిరీ స్టేటస్ ఇస్తే రాష్ట్రానికి కొన్ని ప్రయోజనాలు, రాయితీలు వస్తాయి. కేంద్రం ఇచ్చే నిధులు అప్పులుగా కాకుండా, గ్రాంటులుగా పరిగణించబడతాయి. ఎక్సైజ్ డ్యూటీ, కస్టమ్స్ డ్యూటీ, ఆదాయపు పన్నుల నుండి మినహాయింపు లభిస్తుంది. ఆర్థిక అభివృద్ధి కోసం అదనపు నిధులను కేంద్రం మంజూరు చేస్తుంది. కేంద్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులను ఇస్తారు. కేంద్రం ఇచ్చే నిధులు ఖర్చుగాకపోతే, వాటిని వచ్చే సంవత్సరానికి కేటాయిస్తారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించే ప్రాజెక్టులకు, స్కీములకు 90 శాతం నిధులను కేంద్రమే భరిస్తుంది. మిగిలిన 10 శాతం రాష్ట్రాలకు అప్పుగా ఇస్తుంది.

ప్రత్యేక హోదాకు ప్రత్యేక ప్యాకేజీకి వ్యత్యాసం వుంది. రాజ్యాంగాన్ని సవరించి ఒక రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తారు. జమ్ము కాశ్మీర్‌కి ఆర్టికల్ 370 ప్రకారం ప్రత్యేక హోదా ఇచ్చారు. ప్రత్యేక క్యాటగిరీ స్టేటస్‌ను 1965 నుండి ఇస్తున్నారు. నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ హోదాను నిర్ణయిస్తుంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసి నీతిఅయోగ్‌ను ఏర్పాటు చేసింది. నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అస్తిత్వం ప్రస్తుతం ప్రశ్నార్థకమైంది. రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను రూపొందించింది. ప్రస్తుతం దేశంలో 11 రాష్ట్రాలు ప్రత్యేక కేటగిరి స్టేటస్‌ను కలిగివున్నాయి. ఇందులో ఈశాన్య రాష్ట్రాలు వున్నాయి. పై మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకునే 14వ ఫైనాన్స్ కమీషన్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వలేదు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్ని ప్రత్యేక హోదా చుట్టూ తిప్పుతున్న పార్టీల, నేతల నైజాన్ని లోతుల్లోకి వెళ్లి పరిశీలించాలి. దేశంలోని ఏ రాష్ట్రానికి ఇవ్వనంత 3 లక్షల 75 వేల కోట్లు రూ॥ నిధులు కేంద్రం ఇచ్చిందని బీజేపీ నాయకులు అంటున్నారు. మూడున్నర సంవత్సరాలలో కేంద్రం 85 శాతం ప్రాజెక్టులను రాష్ట్రంలో పూర్తి చేసిందని అంటూ అబద్దాలతో కూడిన తప్పుడు లెక్కలు చెబుతున్నారు. మోడి చెప్పిన 10 ఏళ్ల పాటు ప్రత్యేక హోదా, అరుణ్ జైట్లీ, వెంకయ్యనాయుడు నడిపిన ప్రత్యేక ప్యాకేజీ వ్యవహారం రెండూ ఆచరణలోకి రాలేదు. కొత్త బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రత్యేకంగా కేటాయింపు లేనేలేదు. అమరావతి, పోలవరం నిర్మాణాల ప్రసక్తేలేదు. ఎందుకిలా జరిగింది అంటే "మోడీ పలుకుబడి, బీజేపీ హవా తగ్గుతుంది కనుక మన అవసరం తీరాక ఎన్‌డీఏ నుండి బయటికి రావాలని" చంద్రబాబు టీడీపీ ముఖ్యుల సమావేశంలో చెప్పాడని, అది బీజేపీకి తెలిసి ముందు జాగ్రత్త పడుతుందని అంటూ వ్యాఖ్యానిస్తున్నారు. ఇందులో కొత్తా లేదు, వింతా లేదు. ఎందుకంటే వారి వారి రాజకీయాలే అవకాశవాద రాజకీయాలు. స్వార్థం, వంచన వాటి సారం కనుక ఆశ్చర్యపోనక్కరలేదు. దేశంలో రాష్ట్రంలో ప్రజలున్నారని, వారే సర్వ సంపదలు సృష్టిస్తున్నారని, ఈ ప్రభుత్వాలు నడవాలంటే వారి రక్త మాంసాలు దారపోసి సృష్టించిన సంపదే కారణమని మరిచిపోతున్నారు? అధికారం, వాటా తప్ప మరొకటి లేదు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వారిదే దేశసంపద అయినట్లు, వారిదే సర్వం అన్నట్లు రాచరికపు పోకడ పోతూ, పాలన అంతా దయా దాక్షిణ్యాలతో మెజారిటీ ఉంటే ఎలానైనా నడపవచ్చని కాబోలు నడుపుతున్నారు. రాసుకున్న రాజ్యాంగం, ప్రకటించుకున్న ప్రాదేశిక సూత్రాలు గాలికిపోయినట్లే. పార్లమెంటరీ రాజకీయాలు ప్రజాస్వామ్యంగా కీర్తించే అంశాలు కంచుకాగడా పెట్టి వెతికినా దేశంలో ఎక్కడా కానరావడం లేదు. ఫెడరల్ రిపబ్లిక్ స్ఫూర్తి అసలే లేదు.

తెలుగుదేశం పార్టీకి ఆత్మగౌరవం ఉంది కనుక కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నా అని అసెంబ్లీలో 2 1/2 గంటల పాటు చంద్రబాబు వివరించాడు. సహకార సమాఖ్య స్ఫూర్తి కేంద్రంలో లేదని కూడా చెప్పాడు. ఇంకా "మోడీ పురుడుపోసి తల్లిని చంపాడని" కూడా వ్యాఖ్యానించాడు. బీజేపీ ఎన్నికల ప్రణాళికలోని పన్నురాయితీలుగాని, బుందేల్‌ఖండ్ తరాహాలో రాయాలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని వాపోయాడు. ఢిల్లీని తలదన్నే అమరావతి అన్న మోడీ మాటలు కూడా గాల్లో కలిసి పోయాయన్నాడు.

కేంద్రం ఎంత ఇచ్చిందో చంద్రబాబు వివరాలు చూపడు. పోలవరం ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తే అనుకున్న సమయానికి అవుతుందన్నాడు. తెలుగుదేశం పార్టీ నాయకుడు రాయపాటి సాంబశివరావు కంపెనీకి పోలవరం ప్రాజెక్టు వచ్చేలా కేంద్రంతో మంతనాలు చేసాడు. తర్వాత ప్రత్యేక ప్యాకేజీలో కూడా ఇలానే పైరవీలు నడపవచ్చని చూసాడు. వెంకయ్యనాయుడూ అదే నమ్మించాడు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం అమలుపై బీజేపీకి చిత్తశుద్ధిలేదంటూ రాష్ట్ర అసెంబ్లీలో 35 అంశాల పై తెలుగుదేశం పార్టీ చర్చ చేసి ఇందులో 19 అంశాలు కేంద్రం చేయాల్సిందే అన్నది. కేంద్రం మేం చెయ్యమని చెప్పకుండా, నిధుల ఖర్చు వివరాలు తెలుపమని అంటున్నది. ఇక్కడే లోపాయికారీ తనం అంతా ఉంది. విభజన చట్టం అమలు విషయంలో ఇప్పటికే 20కి పైగా కేసులు హైకోర్టు, సుప్రీం కోర్టులలో నడుస్తున్నాయి.

కేంద్రం, రాష్ట్రం, వైఎస్‌ఆర్‌సీపీ, జనసేన వేసిన సంయుక్త నిజనిర్ధారణ కమిటీనివేదికల ప్రకారం గణాంకాల్లో గందరగోళం బయటపడింది. ఎవ్వరూ కూడా ఇచ్చినది, ఖర్చుచేసినది ఖచ్చితంగా చెప్పలేకపోయారు. ప్రత్యేక హోదావల్ల, ప్రత్యేక ప్యాకేజీ వల్ల ఏం వస్తుందో చెప్పడం లేదు. కాని ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ పార్టీలన్నీ తమ తమ వ్యూహాలతో ప్రజల్ని చీల్చడానికి ప్రయత్నిస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీలు ప్రత్యేక హోదాను ఒక వ్యూహాత్మక అంశంగా ముందుకు తెస్తున్నారు తప్ప చిత్తశుద్ధితో మాత్రం కాదు.

మరో నాయటకీయ పరిణామంలో చంద్రబాబు కొత్తగా ఏప్రిల్ 20న 12 గం॥పాటు కేంద్రానికి వ్యతిరేకంగా ధర్మపోరాట నిరాహార దీక్షకు కూర్చున్నాడు. ఎన్‌డీఏ నుండి, కేంద్ర మంత్రివర్గం నుండి టీడీపీ బయటికి వచ్చింది. చంద్రబాబు ప్రత్యేక హోదా కోసం

కేంద్రంతో పోరాడుతానంటున్నాడు. రాజ్యాంగం ఇచ్చిన అధికారాలను నిలబెట్టుకోవడానికి ప్రయత్నించలేదు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలకు గండికొట్టే జీఎస్‌టీ చట్టాన్ని వ్యతిరేకించలేదు. ప్రత్యేక హోదానా, ప్యాకేజీనా అనేవివాదంతో 4 సం॥ గడిపాడు. పేరు ఏదైనా అందిన నిధుల్ని సొంత ఖజానాల్లోకి చేర్చుకున్నాడు. "అమరావతి అంతర్జాతీయ రాజధాని" మీద చూపిన శ్రద్ధ ప్రజల సమస్యల మీద చూపలేదు. ఇప్పుడు అవినీతి ప్రజా వ్యతిరేకం విధానాలను ప్రజలు నిరసించడం, ప్రతిపక్షాలు ప్రత్యేక హోదా డిమాండ్‌ను ప్రధానం చేయడంతో ప్లేటు పిరాయించి 'ప్రత్యేక హోదా' సాధిస్తానంటున్నాడు.

రాజధాని కోసం 70 వేల ఎకరాలు తీసుకోవడంతో పాటు చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఎకరాల భూమిని సేకరించి విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకు పారిశ్రామిక ప్రోత్సాహం పేరిట ఇస్తున్నాడు. 100 లక్షల కోట్ల రూ॥ విలువైన భూములను కేవలం 100 కోట్ల రూ॥ లకు ఇస్తున్నాడు. ప్రజలు 99 లక్షల 99 వేల 9 వందల కోట్ల రూ॥ నష్టపోతున్నారు. ప్రజల్ని మోసం చేయడం, బారీస్థాయిలో నష్టపరచడం వలన జరిగేది రాష్ట్రా అభివృద్ధేనా? జీవనాధారం పీక్కుని పోయి పరిశ్రమలొస్తే ఉద్యోగాలొస్తాయనడం నిజమేనా! ఇప్పటి వరకు ఎవరూ ముందుకు వచ్చి పరిశ్రమలు పెట్టలేదు గాని లక్షల కోట్లు విలువ చేసే భూములు కోల్పోవడం ద్వారా రైతాంగం నష్ట పోయారు. పాలకులు, బ్రోకర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కోటీశ్వర్లయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి అంతా పర్యావరణ కాలుష్యానికి, స్థానిక ప్రజలను నిర్వాసితులను చేయడానికే తప్ప మరొకటి కాదు, పోలవరం పేరుతో లక్షల మంది బతుకుల్ని నాశనం చేస్తున్నారు. స్థానికులు వ్యతిరేకిస్తున్న విషయాన్ని అసలు పరిగణనలోకి తీసుకోవడం లేదు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2 లక్షల 16 వేల కోట్లు రూ॥ అప్పులు చేసింది. ఏటా 11 శాతం రుణ భారం పెరుగుతుంది. చంద్రబాబు అవినీతి, ప్రజావ్యతిరేక విధానాల ఫలితంగా వచ్చిన వ్యతిరేకతను దారిమళ్లించడం కోసం బీజేపీపైన, కేంద్రంపైన పోరాడుతున్నట్లు ఫోజుకొట్టేందుకే 'ప్రత్యేక హోదా' అంశాన్ని ముందుకు తెచ్చాడు.

కేంద్రం ఇస్తానన్న హామీలు అమలుకాకపోవడం, పారిశ్రామిక ప్రోత్సాహకాలు, చట్టబద్ధంగా రావలసిన ప్రయోజనాలు రాష్ట్రానికి అందకపోవడంతో ప్రత్యేక హోదాడిమాండ్ ముందుకు వస్తున్నది. రాష్ట్రం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ఇది పరిష్కరించదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి చేసిన వాగ్దానాలను నిర్లక్ష్యం చేయడం, అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో ప్రజావ్యతిరేక పాలనను అందిస్తున్నారు. ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందారు. ఇప్పుడు 'ప్రత్యేక హోదా' అంశాన్ని ముందుకు తెచ్చి రాజకీయం చేస్తున్నారు.

టీడీపీ, బీజేపీ ప్రభుత్వాలు 'ప్రత్యేక ప్యాకేజీ' నాటకం ఆడినప్పటికీ ప్రజల్లో హోదా అవసరమని బలమైన అభిప్రాయం నెలకొంది. ఇది రాష్ట్ర విభజనలో భాగంగా పార్లమెంటులో పాలకవర్గాలు ఇచ్చిన వాగ్దానంతో ముందుకు వచ్చి దీన్ని ప్రజలు రాష్ట్ర అభివృద్ధికి ఒక మంత్రదండంగా భావించే స్థితి పాలకవర్గాలే కలుగజేసాయి. రాష్ట్రంలో ఒక సెక్షన్ ప్రత్యేక హోదా వల్ల రాష్ట్రానికి ఏమి లాభం కలగదని నిరంతరం ప్రచారం చేస్తున్నది. లేదా కేంద్రం 'ప్రత్యేక హోదా' రాజ్యాంగం ప్రకారం ఇప్పుడు సాధ్యం కాదని ప్రచారం చేసున్నాయి. ప్రత్యేక హోదా, రాజధాని నిర్మాణానికి నిధులు, విద్యాలయాలు, హాస్పటల్స్ విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు లాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉపయోగపడే పనులను కేంద్రం నిజాయితీగా అమలు చేయ పూనుకుంటే ప్రజల్లో ప్రస్తుత అసంతృప్తి పెల్లుబుకేది కాదు. బీజేపీతో సహా టిడిపి, వైసీపీ, జనసేన ఇతర పార్టీలు తమ ఎన్నికల ప్రయోజనాల్లో భాగంగా ప్రత్యేక హోదా, రైల్వేజోన్‌కు ఏర్పాటు డిమాండ్లను శకుని పాచికల్లాగా ప్రజలపై విసరతున్నాయి. దానితో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చాల సంశయాల్లో పడినారు. అయినప్పటికీ ప్రజలు వారి డిమాండ్లపై గట్టిగా కట్టుబడి ఉండడంతో పాలకవర్గ పార్టీలు అనివార్యంగా ఆ డిమాండ్లను ప్రస్తుతం లేవనెత్తక తప్పడం లేదు.

విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ పాలకవర్గ పార్టీలు విభజనను అడ్డుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించారు. కాని విభజన అనివార్యమని, విభజన జరిగితే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన డిమాండ్లను ముందుంచలేక పోయాయి. దానితో ప్రజలు చాల కాలం పాటు తమ రాష్ట్రానికి ఏం కావాలో తేల్చుకోవడానికి నాలుగు ఏళ్లు పట్టింది. ప్రస్తుతం ప్రజలు తమ రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన డిమాండ్లపై కదలడం ప్రారంభమైంది. ఇది అంతిమంగా పాలకవర్గాల్లో సంక్షోభాన్ని తీసికొస్తుంది.

రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ చాలా నష్టపోయింది. హైదరాబాద్‌ను కోల్పోవడంతో ఆదాయం తగ్గింది. అయినా ప్రత్యేక హోదా వస్తే లబ్ధిపొందేవారు ఎవరు. 10 శాతం ధనికవర్గానికే మేలు కలుగుతుంది. పాలకుల అభివృద్ధి ఫలాలు సామాన్యులకు అందదం లేదు. ప్రత్యేకహోదా వచ్చినా 'పాలకులు అనుసరిస్తున్న అభివృద్ధి నమూనా'నే అమలు చేస్తారు. కాబట్టి ప్రజలు పోరాడి ప్రత్యేక హోదాను సాధించడంతో పాటు దాని అమలు విషయంలోను అప్రమత్తంగా ఉండాలి. 'ప్రత్యేక హోదా' డిమాండ్ సాధనలో భాగంగా సీపీఐ (మావోయిస్టు) మే 20న ఆంధ్రప్రదేశ్ బంద్‌కు పిలుపునిచ్చింది.

ప్రభుత్వం పెట్టుబడిదారులకు కారుచౌకగా రైతుల భూముల్ని అప్పజెప్పుతుంటే ఈ రాజకీయ పార్టీలు ప్రశ్నించ లేదు. కార్మిక చట్టాలను సవరించి, కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తుంటే వీరు మాట్లాడలేదు. కార్మిక సంక్షేమాన్ని పట్టించుకోలేదు. ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆందోళనా కార్యక్రమాలు చెయ్యలేదు. తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం చేస్తే, పోటీగా సమైక్యాంధ్ర ఉద్యమం చేశారు. విభజన తర్వాత సమైక్యాంధ్ర ఉద్యమం నడిచింది. ఈ ఉద్యమం వల్ల లక్షల మంది ప్రజలు ఉపాధిని కోల్పోయారు. చిన్న వ్యాపారస్థులు చితికిపోయారు. విద్యార్థులు, యువజనులు, మహిళలు ఈ తప్పుడు ఉద్యమాల్లో పాల్గొన్నారు. గతంలో జరిగిన తప్పుల నుండి బయటకు వచ్చి తెలంగాణాతో పాటు ఇతర రాష్ట్రాల ప్రజల, ప్రజాస్వామిక వాదుల మద్దతుతో ప్రత్యేక హోదా కోసం పోరాడాలి.

నేడు ప్రత్యేక హోదాను వ్యతిరేకిస్తున్న బీజేపీ మినహా ఇప్పుడు అధికారంలో ఉన్న టీడీపీ, ప్రధాన ప్రతిపక్షం వైఎస్ఆర్‌సీపీ, కాంగ్రెస్, పవన్ కళ్యాణ్ (జనసేన), సీపీఐ, సీపీఎమ్‌లు అందరూ 'ప్రత్యేక హోదా'

# విద్య ఎలా ఉండాలో సోవియట్ యూనియన్ అనుభవం నుండి నేర్చుకుందాం

విద్య ప్రకృతిని ప్రేమించడం, శ్రమను గౌరవించడం, స్వేచ్ఛగా ఆలోచించడం, ప్రజాస్వామికంగా ప్రవర్తించడం, స్నేహపూర్వక వాతావరణంలో ప్రేమగా ఒత్తిడి లేని చదువులు అందించటంగా ఉండాలి. మానసిక వికాసానికి తోడ్పడాలి. ఉన్నత ప్రమాణాలు గల ఉచిత విద్య అందరికీ అందుబాటులో ఉండాలి. విద్య పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ సమానంగా అందాలి. విద్య సమాజంలో పిల్లల ఎతుగుదలకు చేయూత నివ్వాలి. రెండు కళ్లతో చూడలేని ప్రపంచాన్ని చూపించే మూడో కన్నే విద్య. చదువనేది అందంగా, ఆనందంగా నేర్చుకోవాల్సిన ప్రక్రియ. చదువు భారం కాకూడదు. పిల్లల ఎదుగుదలకు గుదిబండ కాకూడదు. తిండిపెట్టే విద్య, సైంటిఫిక్ విద్య, సమానత్వం పునాదిగా గల విద్య కావాలి.

మానవ ఇతిహాసంలో 1917 అక్టోబర్ రష్యా విప్లవం విప్లవానంతర తొలి దశాబ్దాల్లో మతాన్ని, దైవభావాన్ని దూరంపెట్టి విజ్ఞానాలను మానవ పరం, సంఘపరం, సమాజపరం చేయ ప్రయత్నించింది. ఈ విప్లవం మొట్ట మొదటి సారిగా భూస్వామ్య, ధనస్వామ్య విద్యా విధానాలకు స్వస్తిపలికి ప్రత్యామ్నాయ శ్రామిక విద్యావిధానాన్ని జనరంజకంగా అమలు చేసింది.

**సోవియట్ విద్యా విధానపు మౌళిక సూత్రాలు**

1. సోషలిస్టు సమాజ నిర్మాణంలో ఇమిడే నూతన మానవున్ని ఆవిష్కరించడం. 2. పదార్థవాది, కార్యకర్త, సామాజిక సమిష్టి హితుడైన మానవుణ్ణి అభివృద్ధి చేయడం. 3. వ్యక్తిత్వ వికాసం, సామూహిక ఆచరణ పెంపొందించడం. 4. తోటివారిని కాదని సొంతానికే అన్నీ కావాలనుకునే స్వార్థ మనస్తత్వంతో గాక సహకార సాధనా ప్రక్రియను పెంపొందించుకోనే విధంగా పిల్లలను తీర్చి దిద్దడం. 5. చిన్నది, పెద్దది అనే తేడా లేకుండా రష్యా భూభాగాల్లో నివసిస్తున్న వివిధ జాతుల ప్రజలకు వారి వారి భాషల్లో విద్యగరిపే వెసులుబాటు కల్పించడం. 6. సోషలిస్టు, కమ్యూనిస్టు సమాజ నిర్మాణ క్రమానికి విద్యను అనుబంధం చేయడం. 7. మత, దైవ భావాలకు దూరంగా విద్యను నేర్పడం. సోవియట్ రష్యాలో ఈ విధంగా విద్యావిధానాన్ని రచించి అమలుచేసారు.

ఏ సమాజానికైన నూతనంగా ప్రవేశించే పసి బిడ్డలే ఆధారం. పుట్టిన ప్రతి బిడ్డ అంచెలంచెలుగా జ్ఞానాన్ని సంపాదించుకుంటూ సొంత వ్యక్తిత్వాన్ని, సంఘజీవనాన్ని అలవర్చుకొని ఉన్నత మానవునిగా నైపుణ్యత గల పనివానిగా ఎదిగి సమసమాజ నిర్మాణంలో తనవంతు పాత్రను పోషించే విధంగా తీర్చిదిద్దడమన్నది. సోవియట్ విద్యకు ఆదర్శం.

పరిసర జ్ఞానం, పరస్పర సహకార జ్ఞానం, భాషా జ్ఞానం, ఉత్పత్తి జ్ఞానం, భౌగోళిక జ్ఞానం, సాంఘీక ప్రాపంచిక జ్ఞానం, రాజకీయార్థిక జ్ఞానం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలను క్రమానుగతంగా ప్రణాళిక బద్ధంగా పుట్టిన ప్రతిబిడ్డకు అందించడం సోవియట్ ప్రభుత్వ లక్ష్యం. భూస్వామ్య, ధనస్వామ్య చోదిత విద్యను తిరస్కరించి ప్రత్యామ్నాయ శ్రామిక విద్యను, శాస్త్రీయ విద్యను కొనసాగించారు. శ్రమదోపిడిపై ఆధారపడి సమాజంపై పెత్తనాన్ని చెలాయించే అధికార వర్గాల విద్యను రద్దుచేసి దాని స్థానంలో పనిచేసి, శ్రమించి భుక్తిని పొందడం సరైన న్యాయమైన విధానమని పనిచేయనివాడు భుక్తికి కూడా అనర్హుడని పరుల శ్రమను దోసి దానిని వ్యక్తిగత ఆస్తిగా, సొంత పెట్టుబడిగా మార్చుకొని శ్రమజీవులను వేతన జీవులుగా మార్చివేసేది దుర్మార్గమని చాటిచెప్పే మార్క్సిస్టు-లెనినిస్టు తాత్వికత గల విద్యను పెంపొందించడం సోవియట్ ప్రత్యామ్నాయ విద్య కేంద్ర బిందువైంది. సోవియట్ విద్య అంటే శ్రామిక విద్యే. భూస్వామ్య, పెట్టుబడిదారీ వ్యతిరేక విద్యే. విద్య ఎలా ఉండాలో లెనిన్ మాటల్లో చెప్పాలంటే "విద్యను యువజనుల ఉత్పాదక శ్రమతో మేళవించకుండా మనం ఆదర్శవంతమైన భవిష్యత్ సమాజాన్ని ఊహించలేం. ఉత్పాదక శ్రమతో సంబంధం లేని విద్యగాని, శిక్షణగాని, విద్య శిక్షణలు లేని ఉత్పాదక శ్రమగాని మనల్ని ఉన్నత శాస్త్ర సాంకేతిక జ్ఞాన తలానికి చేర్చలేవు."

సోవియట్ ప్రభుత్వ విద్యా విధాన ప్రకటనలోని మొదటి తీర్మానం విద్యాలయాలను మతం నుండి విడగొట్టడం; రెండవ తీర్మానం బాల బాలిక సహవిద్య. మూడవ తీర్మానం వివిధ రష్యా నేతర జాతులు మాతృభాషల్లో విద్యా బోధనకై పాఠశాలలు అభివృద్ధి చేయడం. 8-17 సం॥రాల వయస్సు గల పిల్లలకు ఏకీకృత విద్యా విధాన ప్రకటన. ఈ విధాన ప్రకటనకు సమాంతరంగా విద్యా లేఖలో సైంటిఫిక్ కౌన్సిల్; ఈ నూతన సమాజంలో విద్యాబుద్ధులు ఎలా నేర్పాలి? అనే అంశాలపై విస్తృతంగా అధ్యయనం చేసి ఓ ప్రణాళికను సిద్ధం చేసింది.

**శిశు విద్యా (సురక్షణ-శిక్షణ)**

శిశువు తల్లి గర్భంలోకి ప్రవేశించినది మొదలుకొని ఆ రాబోయే బిడ్డకు సోవియట్ వ్యవస్థలో ప్రథమస్థానం లభిస్తుంది. అంతేగాక

---

గురించి మాట్లాడుతున్నారు. ఎన్ని పార్టీలున్నాయో అన్ని వ్యూహాలతో రంగంలోకి దిగి ఆంధ్రప్రదేశ్ ప్రజల్ని మరోసారి మోసం చేసేందుకు సిద్ధపడ్డారు. వీరికి ప్రజల మౌలిక సమస్యల పట్ల, ఆంధ్రప్రదేశ్ ప్రజల వాస్తవ జీవన అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదు. పార్లమెంటరీ ప్రజాస్వామిక రాజకీయాలు ప్రజలను వంచించే రాజకీయాలేనని వారి కార్యాచరణ స్పష్టపరుస్తుంది.

ప్రజలు ఈ బూటకపు ఎన్నికల్ని బహిష్కరించి, ప్రజల మౌలిక సమస్యల కోసం ఉద్యమించడంలో భాగంగా కేంద్రం మెడలు వంచి రాజ్యాంగ బద్ధంగా రాష్ట్రానికి వచ్చే నిధులను సాధించుకోవాలి. వెనకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి కోసం ఐక్యంగా పోరాడాలి. ప్రజలు పోరాడకుండా బూటకపు వాగ్దానాలతో మభ్యపెట్టే పార్లమెంటరీ రాజకీయ పార్టీలను వెంటబడి తరమాలి. ఆంధ్రప్రదేశ్ వికాసానికి కార్మికవర్గం నాయకత్వంలో ప్రజా ఉద్యమాలు నడవాలి. 'ప్రత్యేక హోదా' సాధనకు ప్రభంజనంలా కదిలి పోరాడాలి. 'ప్రత్యేక హోదా' అమలు అయ్యేలా కృషి చేయాలి. ✦

గర్భందాల్చిన స్త్రీ సంరక్షణకు సోవియట్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. ఎందుకంటే ఆమె ఓ నూతన మానవుణ్ణి తయారు చేసుకొమ్మని ఈ సమాజానికి తన బిడ్డను కానుకగా ఇస్తున్నది. మాతా శిశు సంరక్షణ కేవలం కుటుంబ బాధ్యతే కాదు మొత్తం సమాజ బాధ్యత. సోవియట్ సమాజం ఆ బాధ్యతను అత్యద్భుతంగా నిర్వర్తించింది. పుట్టిన నాటి నుండి గిట్టే వరకు పౌరుణ్ణి తన భుజాలపై మోసింది.

పుట్టబోయే బిడ్డ, తానింకా తల్లిగర్భంలో ఉండగానే సోవియట్ ప్రణాళికలోకి ప్రవేశిస్తాడు. ఆ బిడ్డకు తల్లి ఆదరణతో పాటు సమాజ ఆదరణ మొదలవుతుంది. బిడ్డలను సాకడం ఒక ఎత్తైతే వారికి శిక్షణ గరపడం మరొక ఎత్తు. ప్రత్యేక మైన ఆటవస్తువులు, దృశ్య పటాలు, తల్లులువచ్చి పాలు తాపే సౌకర్యం, ఆడుకోవడానికి ఆవరణ, ప్రత్యేక క్లబ్బులు ఇలా పలురకాల వికాస విద్యా రూపాలను వ్యవస్థలను ప్రభుత్వం, ట్రేడ్ యూనియన్లు బహు సౌకర్యవంతంగా, విజ్ఞాన దాయకంగా అమర్చిపెట్టాయి. అతిచిన్న వయసు నుండే పరస్పర సహకార మనస్తత్వం పిల్లల్లో పెంపొందే విధంగా ఆటవస్తువులు డిజైన్ చేసి ఇస్తారు. పరస్పర సహకార జీవనాన్ని బృందవిద్య బృందపని విధానాన్ని, స్వార్థరహిత జీవన ప్రక్రియను పసితనం నుండే అలవాటు చేస్తారు. సోషలిస్టు మానవ నిర్మాణంలో సోషలిస్టు విద్యావిధానానికి ఇది తొలిమెట్టు.

**వయోజన విద్య**

కేవలం నిరక్షరాస్యతను పారదోలడము కోసమే వయోజన విద్య లక్ష్యం కాదు. సమసమాజ నిర్మాణంలో త్వరితగతిన భాగస్వాములు కావడానికి, రాజకీయ ఆర్థిక-సామాజిక చైతన్యంతో సమగ్రమైన ఉన్నతమైన సోషలిస్టు మానవులుగా తయారుకావడానికి అవసరమైన విద్యను వయోజనులకు అందించి వారికి శిక్షణ ఇవ్వడం సోవియట్ వయోజన విద్యాలక్ష్యం. ఈ లక్ష్యం నెరవేరడానికి విద్యాశాఖ బహుళార్థ సాధక వయోజన విద్యాసంస్థలను స్థాపించింది. నిరక్షరాస్యత నిర్మూలనా కేంద్రాలు, కార్మిక-రైతాంగ విద్యా గృహాలు, రాజకీయ-సాంస్కృతిక క్లబ్బులు, పాఠశాలలు, సంచార, స్థిర గ్రంథాలయాలు, స్వయం విద్యార్జనా కేంద్రాలు, పత్రికలు పార్వొకేషనల్ కోర్సులు ప్రత్యేక శాస్త్రీయ విజ్ఞాన సంస్థలు, కమ్యూనిస్టు విశ్వ విద్యాలయాలు, మ్యూజియంలు, ఆర్ట్ గ్యాలరీలు, థియేటర్లు, విద్యా విజ్ఞాన పోస్టర్లు, పుస్తకాలు, మ్యాగజైన్స్, ఇతర ప్రచురణలు, వీటి హెూరుతో జోరుతో వయోజనుల అవిద్య తారెత్తి పారిపోయింది. అందుకే సోవియట్ రష్యాలోని గ్రామసీమల్లో విప్లవాత్మక మార్పులు జరిగినాయి. కొత్త జ్ఞానం సంపాధించుకున్న ప్రజలు, ఆఖరికి చిన్న బుడంకాయలు కూడా దెయ్యాలు, భూతాలు, క్షుద్ర శక్తులు, జల కన్యలు, ప్రేతాత్మలు అభూత కల్పనలను మేము నమ్మమంటారు. ఇదంతా క్రిస్టియన్ మత పూజార్లు అమాయకరైతులను భయపెట్టడానికి రైతులను రక్షిస్తామని వాళ్ల నుండి తిండి ధాన్యాలు, గుడ్లు వగైరా దండుకునే వ్యవహారమని చెబుతారు. వాళ్లు పాతకాలం చెత్త మాట్లాడడం లేదు. శాస్త్రీయ విద్య, విజ్ఞానం అబ్బడం మూలంగా వాళ్ళ ఆలోచనలు ఎంతో మార్పుకు గురయ్యాయి.

**వ్యవసాయ పాఠశాలలు**

గ్రామంలో బాల్యం నుండీ తన చుట్టూ ఉన్న పరిసరాల్లో జరిగే మార్పులు, మారే ఋతువులు ఈ మార్పుల వల్ల తన చుట్టూ వ్యవసాయ సమాజంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు-వీటి జ్ఞానాన్ని కలగచేయడం విద్యలో మొదటి మెట్టు. పిల్లలు ఎదిగే క్రమంలో పెరటి తోటల్లో , పంటపొలాల్లో నాణ్యమైన పని విధానాలను నేర్చుకునే అవకాశం కల్పిస్తారు. 1925లో రైతాంగ యువతకు బడి (స్కూల్ ఫర్ ప్రీజంట్ యూత్) అనే ప్రత్యేక పాఠశాల నమూనాను మొత్తం దేశమంతటా ప్రవేశపెట్టారు. 4 ఏళ్లపాటు గ్రామస్థాయి బడిలో చదువు ముగించుకున్న 12 ఏళ్ల వయస్సుగల బాల బాలికలకు ఇందులో ప్రవేశార్హత ఉంటుంది. ఈ యువ రైతాంగ బడిలో విద్య 3 ఏళ్లు ఉంటుంది. వీరంతా జట్టు జట్లుగా వ్యవసాయ క్షేత్రాల్లో పనిచేసి ఉత్పత్తి జ్ఞానాన్ని పెంపొందించుకుంటారు. అతను గడించిన అనుభవాన్ని నిరూపించుకున్న తరువాతనే డిప్లమో అర్హతా పత్రం పొందుతారు. ఈ అర్హతతో అతను అగ్రోనోడా అంటే వ్యవసాయ టెక్నిషియన్ కార్యకర్తగా గుర్తించబడతారు. ప్రతి వ్యవసాయ అభివృద్ధి కేంద్రంలో వీళ్లవంతు బహుముఖమైనది రైతుల దైనందిన వ్యవసాయక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం రైతులకు శిక్షణలు ఇస్తూ వాళ్ల జ్ఞానాన్ని పెంపొందించే వారు వ్యవసాయ విజ్ఞాన శాఖ ద్వారా వేల లక్షల పుస్తకాలు బులెటెన్లు ముద్రించి రైతులకు పంపకాలు చేసేవారు. రైతు వార్తపత్రికలు ప్రచురించే వారు. ఇలా రైతుకు కావలసిన సమస్త సమాచారం అందించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసారు.

**వివిధ జాతులకు విద్య (ఎడ్యుకేషన్ ఆఫ్ నేషనాలిటీస్)**

జాతుల నిజమైన సమానత్వానికి కృషిచేయడం అంటే ఏమిటో అది ఎలా సాధ్యమో, సోవియట్ యూనియన్ తొలి దశాబ్ధాల ఆచరణ నుండి మనం జ్ఞానాన్ని గ్రహించవచ్చు. ఎంతో నేర్చుకోవచ్చు. సోవియట్ రష్యాలో అవిచ్ఛిన్న సంచార జాతి కరగస్ అనే పిలవ బడే జాతి ఉడతలు, ముంగిసలు వంటి జీవాలను వేటాడడం వీరి జీవన వృత్తి వీరి జనాభా 500 కన్నా మించరు అయినా సోవియట్ విద్యా ఈ కరగస్లను కూడా వదలలేదు. బడిని స్థాపించి విద్యా బుద్ధులు నేర్పింది.

సోవియట్ యూనియన్ విశాల భూభాగంలో నివసించే చిన్నా, పెద్ద జాతులు రమారమి 200 రష్యన్ భాష మాట్లాడే జనాభాలో అక్షరాస్యత మాట ఎట్లున్నా చాలా మైనారిటీ జాతుల్లో అక్షరాస్యత 1917 నాటికి శూన్యమే అని చెప్పాలి. వాటిని స్థానిక పాలకులు విద్యా విజ్ఞాన వికాసాలకు కడుదూరంగా ఉంచారు. ఇక ఈ జాతుల్లో మహిళల పరిస్థితి మరీ దయనీయం. సోవియట్ ప్రభుత్వం 1917 నవంబర్లో రష్యా భూభాగంలో నివసించే అన్ని జాతుల ప్రజలకు సమాజ హక్కులు, సమాన అవకాశాలు ఉంటాయనే హామీనిచ్చింది. 1918లో సోవియట్ ప్రభుత్వ విద్యాశాఖ అన్ని మైనారిటీ జాతులు ప్రజలను విద్యా బోధన వారి వారి మాతృభాషల్లోనే ఉంటుందని ప్రకటించింది. వీటిలో చాలా జాతులకు అప్పటికి అసలు లిపి అన్నదే లేదు. సోవియట్ భాషా ప్రమాణాల అభివృద్ధికి ఒక బృహత్తర కార్యక్రమం అప్పగించి ముందుగా 50 కొత్త లిపులు తయారుచేసారు. ఇలా అన్ని జాతులకు విద్యను అందించారు. 1935 నాటికి పాఠశాలల్లో

బహు భాషా విస్తృతి తారాస్థాయికి చేరింది. మొత్తం 114 భాషల్లో విద్యా బోధన జరిగింది. దీని వెనుక ఎంతో బోల్షివిక్ స్పిరిట్ ఉంది. ఆ తదనంతరం రష్యన్ భాష నేర్వడం, అలాగే ఒక విదేశీ భాష నేర్వాలనే పాలసీ వచ్చింది. ఒక రకంగా త్రిభాషా సూత్రం అమలయింది. రాను రాను మాతృభాషలోగాని రష్యా మాధ్యమంలోగానీ చదువులు చదవచ్చనే పాలసీతో సోవియట్ రష్యా తన శ్రామిక తాత్వికతను బలపర్చుకునే క్రమంలో మెజారిటీ జాతి లక్షణం ప్రబలింది. బహు భాషల్లో, బహుళజాతులకు విద్యను వ్యాప్తి చేయడం జరిగింది. మూడు రకాల ప్రత్యేక విశ్వవిద్యాలయాలను స్థాపించారు. 1. తూర్పు ప్రాంత కమ్యూనిస్టుల యూనివర్సిటీ 2. పశ్చిమ ప్రాంత జాతీయ మైనారిటీల యూనివర్సిటీ. 3. చైనా శ్రామిక ప్రజల కమ్యూనిస్టు యూనివర్సిటీ. సోవియట్ యూనియన్‌లో రోజువారి జీవన వ్యవహారాలలో అంటే చదువులు లావాదేవీలు, కోర్టు వ్యవహారాలల్లో ప్రతి జాతికి స్వతంత్రం ఉంది.

విప్లవానికి ముందు జాతుల, తెగల నాయకులు జారు అధికార వర్గానికి సామంత పాత్రను పోషించారు. జారుపాలనలో వాళ్ల భాషలకు ప్రత్యేక గుర్తింపు లేదు. పితృస్వామ్య వ్యవస్థను, ఆచార వ్యవహారాలను ముట్టుకోలేదు. మహిళలకు హక్కులులేవు. సోవియట్ ప్రభుత్వం వారి భాష, విద్య, వైజ్ఞానిక జ్ఞానాలను పెంపొందించి వారి నుండే కమ్యూనిస్టుపాలన యంత్రాంగ వ్యవస్థను నిర్మించింది. మైనార్టీ ప్రజానీకంపై మత పెద్దలైన ముల్లాల, తెగపెద్దల పెత్తనాన్ని, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక పట్టును పటాపంచలు చేసింది. మహ్మద్ ప్రవక్తను ఇక్కడ ప్రజలు క్రమంగా నమ్మడం మానేశారు. సోవియట్ ఫెడరల్ రాజ్యాంగం మైనారిటీ జాతులకు కేవలం హక్కులను ప్రకటించడమే కాక చిత్తశుద్ధితో ఆ హక్కులు అమలయ్యేటట్లు చూసింది. వాళ్లకు సంపూర్ణ స్నేహ హస్తాన్ని అందించింది.

సోవియట్ రష్యాలో విద్యంటే కేవలం చదవడం, రాయడం, లెక్కలు కట్టడం, బట్టీ పట్టడం, పరీక్షలు రాయడం ఒక్కటే కాదు, సోవియట్ విద్య అంటే శ్రమను అలవచ్చుకోవడం, శ్రమకు, శ్రామికులకు గౌరవ స్థానాన్ని ఇవ్వడం, శ్రామికుల అధికారాన్ని నిలబెట్టుకోవాలనే నిబద్ధతను పెంపొందించుకోవడం, పరస్పర పని విధానాన్ని సోషలిస్టు విలువలను అలవర్చుకోవడం, కమ్యూనిస్టు సమాజం వైపుగా మానవాళి ప్రయణిస్తుందనే స్పృహను తాత్వికతను అలవచ్చుకోవడం ఇవన్నీ సోవియట్ విద్యలో భాగమే.

అంతేగాక ఆర్యోగకరమైన జీవనాన్ని, పాదార్థిక, శాస్త్రీయ విజ్ఞానాన్ని, మత రహిత, హేతుబద్ధ జీవనశైలిని అలవర్చుకోవడం కూడా విద్యలో భాగమే. అందుకే సోవియట్ యూనియన్‌లో విద్య కేవలం గోడల మధ్య చెప్పే విద్య ఒక్కటేకాదు. గదుల బయట జరిపే విద్యకు, ఆట పాటలకు, హాస్యానికి, విహారాలకు, విజ్ఞానదాయక సందర్శనలకు ఎక్కువ ప్రాధాన్యత కల్గివుంటుంది.

సోవియట్ విద్య అంతరాల దొంతర్లతో కూడుకున్నది కాదు. సమాజంలో అంతరాల దొంతర్లను చదును చేసే ఉద్దేశ్యంతో ఏర్పడ్డ శ్రామిక రాజ్యంలో పౌరులందరికీ ఒకే తరహా విద్య, ఒకే తరహా బడి, ఒకే తరహా ఉన్నత విద్యాలయం ఉంటుంది. గత చరిత్రలో అన్యాయాలకు, అక్రమాలకు, దోపిడి పీడనలకు గురైన జాతుల సమూహాలకు, శ్రామిక సమూహాలకు సోవియట్ సమాజంలో పెద్ద పీటవేశారు. వీరికి ప్రత్యేక శ్రద్ధతో విద్యావిజ్ఞానాలను అందించారు.

**విద్యావిధానాన్ని మూడు భాగాలుగా అందించారు.**

మొదటి విభాగం సామాజిక విద్య; రెండవ విభాగం వృత్తి విద్య; మూడవ విభాగం రాజకీయ విద్య, ఇందులో ప్రాథమికమైనది సామాజిక విద్య. సోవియట్ సమాజంలో ప్రతి పౌరునికి ఈ సామాజిక విద్య ద్వారా అక్షర జ్ఞానం, సద్బుద్ధి, సత్ప్రవర్తన, సహకార భావన అలవడే విధంగా విద్యను అందించి సమాజానికి ఉపయోగపడే మానవ వనరును తయారు చేసుకోవడం ఈ సామాజిక విద్య లక్ష్యం.

**ఉన్నత విద్య - విశ్వవిద్యాలయాలు**

సోషలిస్టు తాత్వికత అంటే కేవలం ప్రజలకు ఆర్థిక భద్రతను, పాధార్థిక సౌకర్యాలను అందించడమొక్కటే కాదు. మానవ సమాజం చరిత్ర పొడవునా కాపాడుకుంటూ వస్తున్న ఉన్నతమైన, సాంస్కృతిక విలువలను, ఆశయాలను నిలబెట్టుకోవడం మరింతగా సుసంపన్నం చెయ్యడం తాము అనుభవిస్తూ, వాటి వ్యాప్తికి శ్రమించి పనిచెయ్యడం. ఇవన్నీ సోషలిస్టు తాత్వికతలోనివే.

రెండవది సోషలిస్టు సమాజ నిర్మాణంలో రెండు తాత్విక పాయలు జమిలిగా ప్రవహిస్తాయి. ఒకటి పరిశ్రమలు, వ్యవసాయం. రెండు దీనికి సమాంతరంగా విద్యా-విజ్ఞాన సాంస్కృతిక రంగాలను అతివేగంగా విప్లవాత్మకంగా యుద్ధ ప్రాతిపదికతో పెంపొందించడం జరిగింది. మార్క్స్ మనకు ఇలా చెప్పాడు "మానవాళి అందుకోవాల్సిన ఉత్కృష్టమైన గమ్యం ఏమంటే మానవ మేధస్సులను అత్యంత సాధ్యమైనంతగా విజ్ఞానంతో నింపడం జీవన వికాసానికి మార్గం."

సోవియట్ సమాజంలో పుడుతున్న ప్రతిబిడ్డ ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, వికాసానికి మార్గం ఎప్పుడు సుగమమే. ఉయ్యాలతొట్టి నుండి బాల బడివరకు, బాల బడి నుండి పాఠశాల వరకు, పాఠశాల నుండి విశ్వ విద్యాలయాలవరకు పిల్లలను సోవియట్ సమాజం, ప్రభుత్వం తన ప్రేమమయ సంరక్షణా హస్తాలతో మోసుకెడుతుంది. సోవియట్ రష్యాలో బిడ్డ ఎక్కడ పుట్టినప్పటికీ పర్వతాల్లోనైనా, నగరాల్లోనైనా పుట్టిన ప్రతి సోవియట్ బిడ్డకు ప్రభుత్వం ఉచిత వైద్య సౌకర్యం కలగజేస్తోంది. దానిని గ్యారంటీ చేసింది. నిరక్షరాస్యత, అవిద్య అన్నది అక్కడ రూపుమాపబడింది. విశ్వవిద్యాలయాల్లో ప్రవేశించడానికి అందరికీ సమాన అవకాశాలు వున్నాయి. మనీ-పర్స్ బలమో, తల్లిదండ్రుల వత్తాసో, వారికేమీ ఉపయోగపడవు కేవలం విద్యార్థుల అభిలాష, శ్రద్ధా శక్తులు, పట్టుదల, శ్రమతత్వమే వారికి అర్హతలుగా ఉంటాయి. మహిళలకు పురుషులకు మధ్య ఏర్పడివున్న అగాధాన్ని పూడ్చి మహిళలకు పురుషులతో తీసిపోని విధంగా విద్యారంగంతో పాటు అన్ని రంగాలలో సమాన హక్కులు కల్పించారు. అన్ని విభాగాల్లోనూ చదువుకుంటున్నారు.

విద్యపూర్తి చేసుకొని సమాజంలో పనిచేయడానికి వెళ్లే ప్రతి విద్యార్థి

(.... 8వ పేజీ తరువాయి)

శాస్త్రీయ కమ్యూనిస్టు సమాజాన్ని వాగ్దానం చేయడమేకాదు, అది చరిత్రలో సాధ్యమేనన్న సత్యాన్ని మన ముందుకు తెచ్చింది. కార్మికవర్గ పార్టీ, కార్మికవర్గ నియంతృత్వం ఆవశ్యకతను పారిస్ కమ్యూన్ గుణపాఠంగా నొక్కి చెప్పిన మార్క్స్ చారిత్రక దృష్టి సునిశితమైనది. ప్రపంచ కార్మికవర్గ నేతగా ఎదిగిన మార్క్స్ శత్రువుల గుండెల్లో గుబులు పుట్టించాడు. మార్క్స్ ఎన్నోసార్లు బహిష్కరణలు, నిర్బంధాలనూ, ఆర్థిక ఇబ్బందులనూ, అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూనే మొక్కవోని దీక్షతో కృషి చేశాడు. మార్క్స్ రచనా వ్యాసంగం, గ్రంథ రచన, ఏంగెల్స్‌తో మైత్రి, ఉద్యమాలలో చురుకైన మార్గదర్శక పాత్ర చిరకాలం నిలిచి వుంటాయి. ఆకలి దారిద్ర్యాల మధ్యనే నిరంతరం కృషి చేసాడని అంతర్జాతీయ సమాజం నివాళులర్పించింది. మానవ సమాజ పరిణామ క్రమాన్ని శాస్త్రీయంగా చెప్పిన చరిత్రకారుడు మార్క్స్. మార్క్స్ మరణానంతరం కాపిటల్ మిగిలిన భాగాల రచనలను ఏర్చి కూర్చి ఏంగెల్స్ ప్రచురించాడు. మార్క్స్ మిగిల్చిన కర్తవ్యాల పరిపూర్తికి అంకితమై కృషి చేశాడు. మార్క్స్ సంపూర్ణంగా వ్యక్తం కావడంలో వారిద్దరి అపూర్వ మైత్రి ఎంతో దోహదం చేసింది. చరిత్రలో అభివృద్ధి చెందిన లెనినిజం, మావోయిజం, రష్యా, చైనా విప్లవాలతో పాటు అనేక సామాజిక విప్లవాలు మార్క్సిజం కొనసాగింపే, మార్క్సిజం తాలూకు విస్తృత పరిణామమే.

ఇంతటి జ్ఞానాన్నీ, కార్యాచరణ మార్గాన్ని అందించిన మన మార్గదర్శి మార్క్స్‌ను మన జ్ఞానంలో వెలిగించుకుంటూ, సరైన కార్యవిధానం ద్వారా మనల్ని మనం సంస్కరించుకుందాం. అదే మార్క్స్‌కు సరైన నివాళి కాగలదు. ✦

---

సంపూర్ణజ్ఞానాన్ని కల్గి ఉండాలి. కాబట్టి ఉన్నత విద్య బోధించే విశ్వవిద్యాలయాల్లోనే రాజకీయ సామాజిక విజ్ఞానాన్ని పెంపొందించడానికి రాజకీయ అర్థశాస్త్రం, కమ్యూనిస్టు పార్టీ చరిత్ర, తత్వ శాస్త్రం, సోవియట్ సోషలిస్టు సమాజ నిర్మాణం వంటి విద్యా అంశాలు తప్పనిసరిగా జోడింపబడి ఉంటాయి. వీటిని బోధిస్తారు. ఏదైనా ఒక విదేశీ భాషను నేర్చుకోవాలి.

సోషలిస్టు సమాజ నిర్మాణానికి కావలసిన చారిత్రక, రాజకీయ, ఆర్థిక, సామాజిక అధ్యయనాన్ని, ప్రపంచ జ్ఞానాన్ని పెంపొందించుకోవడం కూడా ప్రతి విద్యార్థి తన సొంత విద్యతో పాటు దృష్టిపెట్టడమన్నది సుందరమైన, అభ్యుదయ సమాజ నిర్మాణానికి కావలసిన లక్షణాలని ఇటు ప్రజలు, అటు ప్రభుత్వం గుర్తించి ఆచరించి ప్రోత్సహిస్తారు. యూనివర్శిటీ విద్యార్థికి ఉద్యోగం సంగతేమిటనే చింత ఉండే పనేలేదు. అది సోవియట్ ప్రభుత్వం చూసుకొంటుంది. ఏ కొందరు విద్యార్థులకో లాభాలు చేకూర్చిపెట్టడానికి విద్యనభ్యసించడంలేదు. వారు తమ సొంత ప్రజలందరి సౌభాగ్యానికి, ఆనందానికి కలసికట్టుగా ఉన్నత ఆశయాల సాధన లక్ష్యంతో విద్యను అభ్యసించారు. ఇవన్నీ ప్రజల ప్రేమామయ హృదయాలను గెలుసుకుంటాయి. విద్యాధిక పౌరులకు, బుద్ధిజీవులకు ఇంతకన్నా గొప్ప స్థానం సమాజంలో ఏముంటుంది?

పారిశ్రామిక-వ్యవసాయ ప్రదర్శనల పరిశీలనా యాత్రలు చేయడానికి ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహిస్తుంది. దానికై రష్యా భూభాగంలో ఎక్కడ నుండి ఎక్కడికైనా వెళ్లేందుకు ఉచిత రైలు-బస్ సౌకర్యం కలుగచేస్తుంది. అంతేగాక కొత్త పరిశోధనలకు, పురావస్తు తవ్వకాలకు, విజ్ఞాన దాయక విషయాలకు అయ్యే ఖర్చులు సోవియట్ ప్రభుత్వం భరిస్తుంది. ఆటపాటలకు, వ్యాయామం, క్రీడలకు, శారీరక దారుఢ్యతకు విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహిస్తారు. ఇవి ప్రతి విద్యా కోర్సులో మొదటి రెండు విద్యా సంవత్సరాల్లో భాగంగా ఉంటాయి. వీటికి కావలసిన సౌకర్యాలు తగినన్ని ప్రభుత్వ బడ్జెట్ నుండి సమకూర్చి విద్యార్థులకు ఖర్చులేకుండా సమకూరుస్తారు. ఇవేగాక ఈత, టెన్నీస్, ఫుట్‌బాల్, స్కేటింగ్, ఆకాశయానం, గ్లైడింగ్, ప్యారాచూట్, జంపింగ్, షూటింగ్ వంటి స్పోర్ట్స్‌లో కూడా విద్యార్థులకు వారి అభిరుచులను బట్టి శిక్షణ ఇస్తారు. విశ్వవిద్యాలయాల్లో వివాహిత విద్యార్థులకు ప్రత్యేక గ్రాంట్ ఇస్తారు. పుట్టిన పిల్లలకోసం సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. ఈ విధంగా విద్యార్థి చదువుకు వ్యక్తిగత జీవన సమస్యలు అడ్డుపడకుండా ఓ ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన సామాజిక వాతావరణాన్ని, వెసులుబాటును కలుగజేస్తారు.

అన్ని ఇతర సమూహాలకు ట్రేడ్‌యూనియన్స్ ఉన్నట్లే విద్యార్థులకు కూడా సహజంగానే విద్యార్థి సంఘాలు, ట్రేడ్ యూనియన్ సంస్థలు ఉంటాయి. వీటికి తోడు రాజకీయ పరంగా యువత కమ్యూనిస్టు సంఘాలు, కమ్యూనిస్టు పార్టీ సంఘాలు కూడా ఉంటాయి.

**సుందరమైన భవితకు సోపానం**

మానవ చరిత్రలో మొట్టమొదటి సారిగా ప్రతివ్యక్తి స్వతంత్రంగా తన భౌతికతను పెంపొందించుకుంటూ సమాజాభివృద్ధికి ఎలా ఉపయోగపడ్డది మనం ఇక్కడ చూడవచ్చు.

తరతరాలుగా ఎందరో మహనీయులు, మానవతావాదులు సమాజ హితులైన బుద్ధిజీవులు, తాత్వికులు, కలలు కంటూ వస్తున్న సామూహిక విద్య-సమాజ శ్రేయస్సు అన్న అంశాలు సోవియట్ సమాజంలో నిజరూపం చెందాయి. విజ్ఞానం ఏ కొద్ది మంది సొత్తు కాదు. సొంత ఆస్తి, చీకటి హస్తాల బంధింఖానాల స్థితి నుండి ఇక్కడ విముక్తి చెందింది. ప్రపంచం నలుదిశలా తన వెలుగులు ప్రసరింపజేసింది. ఈ ప్రకియలో సోవియట్ సమాజం తలమానికంగా నిలిచింది.

ప్రపంచంలో అప్పటి వరకు కొనసాగుతున్న వివిధ విద్యాపద్ధతులను అధ్యయనం చేసి, శాస్త్రీయంగా తన అవసరాలకు, తాత్వికతకు అనుకూలంగా ఉన్న వాటిని గ్రహించి సోవియట్ విద్య తనలో ఇముడ్చుకుంది. తనకు తానుగా కొత్తపుంతలు తొక్కింది. సోషలిస్టు ప్రభుత్వం వున్నంతవరకు సమస్త ప్రజా సమూహాలకు విద్యను అందించి ప్రపంచానికే కొత్త ఆదర్శంగా నిలిచింది. కొన్ని దశాబ్ధాల పాటు మానవాళికి వెలుగుదీపమై నిలిచింది.

(వందేళ్లకు ముందు రష్యాలో అక్టోబర్ సోషలిస్టు విప్లవం విజయవంతమై 4 దశాబ్దాలకుపైగా అక్కడ సోషలిస్టు విద్యావిధానం అమలు జరిగినది. దానిని అర్థం చేసుకోవడం కోసం...) ✦

## కర్ణాటక ఎన్నికలు

# బీజేపీ, గవర్నర్ తలపెట్టిన బేరసారాలకు చెక్ చెప్పిన సుప్రీంకోర్టు

## భవిష్యత్ పట్ల అంచనానిచ్చిన కర్ణాటక పరిణామాలు

కర్ణాటక రాష్ట్రంలో మే 12న కర్ణాటక అసెంబ్లీలో 224కు గాను 222 నియోజకవర్గాలలో ఎన్నికలు జరిగి మే 15న ఫలితాలు వెలువడ్డాయి. బీజేపీ 104 సీట్లలో గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించగా కాంగ్రెస్ 78, జేడీఎస్ 38 సీట్ల గెలుచుకున్నాయి. ఈ సారి ఒక బిఎస్‌పి, స్వతంత్ర అభ్యర్థి ఎన్నికయ్యారు. రెండుచోట్ల ఎన్నికలు వాయిదాపడ్డాయి. 5 కోట్లుకు పైగా ఓటర్లున్న కర్ణాటకలో దాదాపు 3 వేల మంది అభ్యర్థులు (217 మహిళలు) పోటీ చేసారు. 70 శాతానికి (3 1/2 కోట్ల) పైగా పోలింగ్ జరిగింది. పట్టణ ప్రాంతాల కన్నా, గ్రామీణ ప్రాంతాలలోనే అధికంగా ప్రజలు ఓట్లు వేసారు. బీజేపీకి 36.2 శాతం, కాంగ్రెస్‌కు 38శాతం, జేడీఎస్‌కు 18.4 శాతం ఓట్లు వచ్చాయి. ప్రధాన పోటీ అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు, బీజేపీకి మధ్యనే నడిచింది. జేడీఎస్‌కు రెండు ప్రాంతాల్లోనే ఎక్కువ సీట్లు వచ్చాయి.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా విషయంలో బీజేపీ చేసిన మోసం కారణంగా తెలుగు ప్రజల్లో కలిగిన వ్యతిరేకత ఈ ఎన్నికల్లో స్పష్టంగా బయట పడింది. కాంగ్రెస్‌కు ఇది అనుకూలించింది. అయితే సిద్దరామయ్య లింగాయత్‌ల ఓట్లు కోసం మైనార్టీ మత స్థాయి కల్పించడం మాత్రం వ్యూహం ఫలించలేదు. కార్యకర్తలే గందరగోళ పడ్డారని, వక్కళిగ ఫ్రంట్ విషయంలోను సరిగ్గా వ్యవహరించలేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీరప్ప మొయిలీ లాంటి వారే అభిప్రాయపడినట్లుగానే ఎన్నికల ఫలితాలు కూడా రుజువుపరిచాయి. సిద్దారామయ్య ఆత్మగౌరవ నినాదం, 'నాదధ్వజ' ప్రత్యేక జెండా లాంటి వ్యూహాలు ఓటర్లపై ఏ మాత్రం ప్రభావం చూపలేదు. 5 సం॥రాల సిద్దరామయ్య పాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత గూడుకట్టుకుని ఉంది. పంటలు పండక, చేసిన అప్పులు తీర్చలేక కర్ణాటకలో 3 వేల 700 పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం ప్రభావం చూపింది.

ప్రజలు తిరస్కరించినా దొడ్డిదారిన అధికారంలోకి రావచ్చు. గతంలోను, ప్రస్తుతం, భవిష్యత్‌లోను ఇది బూర్జువా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఒక అనవాయితీగా కొనసాగడం ఈ దోపిడీ రాజకీయాల విలక్షణం. జాతీయ పార్టీలయిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండూ పదేపదే ఇలా చేస్తునే ఉన్నాయి. బీహార్‌లో నితీష్‌కుమార్, లాలూ ప్రసాద్‌ల పార్టీలు కలిసి బీజేపీని ఓడించి అధికారంలోకి వచ్చిన సందర్భంలో అప్పుడు కొంతకాలం గడిచాక నితీష్‌కుమార్‌ను బీజేపీ బలపరచడంతో లాలూప్రసాద్‌ను పక్కనబెట్టి నితీష్‌కుమార్‌తో కలిసి అధికారంలోకి వచ్చింది బీజేపీ. జనతాదళ్ నుండి 64 మందిని చీల్చుకుని వచ్చిన చంద్రశేఖర్‌కు బయటనుండి కాంగ్రెస్ మద్దతునిచ్చింది. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ దుష్పరిణామాల తర్వాత ఏర్పడిన జనతాపార్టీని చీల్చి చరణ్‌సింగ్‌కి మద్దతు ఇచ్చినది ఇందిరాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ. 1989 సార్వత్రిక ఎన్నికల్లో అధిక స్థానాలు (197) గెలుచుకున్న కాంగ్రెస్‌ను పక్కన బెట్టి తక్కువ స్థానాలున్న జనతాదళ్ (143)కు బీజేపీ వామపక్షాలు కలిసి మద్దతునిచ్చి అధికారంలోకి తెచ్చాయి. మేఘాలయ, నాగాలాండ్, గోవాలలో అధిక స్థానాలున్న కాంగ్రెస్‌ను బీజేపీ పక్కన బెట్టిన విధంగానే ఇప్పుడు కర్ణాటలో అధిక స్థానాలు (104) వచ్చిన బీజేపీని కాదని కాంగ్రెస్ అధికారం కోసం అర్రులు చాచింది. బీజేపీ అయినా కాంగ్రెస్ అయినా ఇతరులైనా అధికారంకోసం ప్రజాతీర్పుని తమ తమ పార్టీలకు అనుగుణంగా మార్చుకోవడం పార్లమెంటరీ 'ప్రజాస్వామిక స్ఫూర్తిగా,' 'నీతిగా' అమలు చేస్తున్నారు.

ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో బీజేపీ స్పష్టమైన మెజారిటీకి చేరుకోలేకపోతున్నదని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ చొరవచేసి జేడీఎస్‌తో సంప్రదింపులు చేసి బేషరతు మద్దతు తెలిపి కుమారస్వామికి ముఖ్యమంత్రి పదవి యిస్తానని, జేడీఎస్‌తో అవగాహనకు వచ్చి ఫలితాలు వెలువడిన వెంటనే 16 సాయంత్రమే కాంగ్రెసు-జేడీఎస్ కూటమిని ప్రభుత్వం ఏర్పాటుకు ప్రయత్నించ వలసిందిగా కోరింది.

చిన్నప్పటి నుండి ఆర్‌ఎస్‌ఎస్‌లో తిరిగి ముఖ్యంగా గుజరాత్ బీజేపీ శాఖకు రెండు సార్లు నేతృత్వం వహించిన వజూబాయ్‌వాలా 2014 నుండి కర్ణాటక గవర్నర్‌గా ఉంటున్నాడు. ప్రధాని మోదీకి అత్యంత సన్నిహితుడు, నమ్మకస్తుడు కాబట్టి బీజేపీకి అనుకూలంగానే ఉన్నాడు.అందరూ విశ్వసించినట్లే కర్ణాటకలో బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు, రాజ్యాంగ స్ఫూర్తిని పక్కనబెట్టి, పూర్తి మెజారిటీ లేని బీజేపీకి కష్టమని తెలిసినా, అవసరమైన సంఖ్యా బలాన్ని కాంగెస్, జేడీఎస్‌ల కూటమి సంతకాలతో సహా చూపించినా కూడా ఏక పక్షంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా బీజేపీ నాయకుడు యడ్యూరప్పకు రాత్రి 10గం॥లకు లేఖను పంపి కోర్టులు తెరవక ముందే (9.30గం॥లకు) ప్రమాణ స్వీకారం చేయించడం 80 సం॥రాల గవర్నర్ దూరదృష్టితో చేసిన కుటిల ఎత్తుగడ తప్ప మరొకటి కాదు. ఎమ్‌ఎల్‌ఏలను కొనడానికి, పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించే బేరసారాల కోసం 15 రోజులు (వాళ్లు 7రోజులు అడిగినప్పటికి) కావలసినంత సమయాన్ని ఇచ్చి స్వామి భక్తిని చాటుకున్నాడు. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే బీజేపీ సంబరాలు చేసుకుంది. దక్షిణాదిలో పాగావేసినట్లేనని, యడ్యూరప్పను గవర్నర్ ఆహ్వానించగానే అధికారం సుస్థిరం అనుకున్నది. కర్ణాటకలో బీజేపీ విజయం అసమానం, అపూర్వం అంటూ ప్రధాని మోడీ బీజేపీ ఉత్తరాది పార్టీ మాత్రమే కాదని తేలిపోయిందన్నాడు.

ఫిరాయింపులను, ప్రజా ప్రతినిధుల బేరసారాలను నిరుత్సాహ పరచాలన్న రాజ్యాంగ నైతికతను రాజ్యాంగ పదవిలో ఉన్న గవర్నర్ గౌరవించడం లేదు. దేశ ప్రధాని మోదీ కర్ణాటక ఎన్నికల ప్రచారంలో మత భావోద్వేగాలను రెచ్చగొడుతూ ఉపన్యసించడం, యూపీ ముఖ్యమంత్రిని మాత్రమే ఎన్నికల ప్రచారానికి పిలవడం, ముస్లిం వ్యతిరేక ప్రచారం చేయడం, టిప్పుసుల్తాన్‌కు వ్యతిరేకంగా ప్రసంగించడం, హిందుత్వ బృందాలు రహస్యంగా ప్రచారం ఏ నైతికతకు అద్దం పడతాయి. మోదీ కర్ణాటకను ఊద్పేసారు అని జాతీయ స్థాయిలో వార్తా చానళ్లు ఉన్మాదంతో ప్రచారం చేసాయి. అమిత్‌షా తన బూత్ మేనేజిమెంటు, సోషల్ మేనేజిమెంటు చాతుర్యాలతో, ఓట్లు పెరగకుండానే సీట్లు పెరిగేలా చేస్తున్నాడు. ఈ షార్టుకట్లు తక్కువ మెజారిటీ తో ప్రత్యర్థులు గెలిచిన చోట కూడా ప్రయోగించి ఉండాల్సిందని బీజేపీ వర్గాలు తర్వాత చర్చించాయి.

జేడీఎస్‌తో కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ తన ప్రయత్నాలలో భాగంగా కేంద్ర మంత్రి ప్రకాశ్ జావదేకర్ వెళ్లి కుమార్‌స్వామితో

మాట్లాడివిఫలమయ్యాడు. బీజేపీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రశక్తే లేదని విలేఖరుల సమావేశంలో కుమార స్వామి స్పష్టం చేసాడు. కాంగ్రెస్‌తో కలిసి వెళ్లాలని నిశ్చయించుకున్నట్లు తన నిర్ణయాన్ని చెప్పాడు. అలాగే బీజేపీ మా ఎమ్ఎల్ఏలకు వందకోట్లు ఇస్తామని, మంత్రి పదవి ఇస్తామని ఆశ చూపుతుందని, ఫోన్ కాల్స్‌తో బహిర్గతం చేయడంతో పాటు అది నల్లధనమా? తెల్లధనమా? చెప్పాలన్నాడు. ఎమ్ఎల్ఏలను కాపాడుకోవడంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ, జేడీఎస్ ఎమ్ఎల్ఏలను బెంగుళూరు శివార్లలోని ఈగిల్టన్ రిసార్ట్‌కు తరలించింది. ఆ తర్వాత హైదరాబార్‌కు తరలించింది.

ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత అందరి దృష్టి బెంగుళూరుపైనే ఉంది. ఎడ్యూరప్పను ప్రభుత్వం ఏర్పాటు చేయమని గవర్నర్ రాత్రి 10గంలకు లేఖ పంపి ఆహ్వానించిన వెంటనే ఢిల్లీలో రాత్రి 11గం॥లకు హౌస్ మోషన్ కోసం పిటీషన్ వేశారు. ఆ అభ్యర్థన తిరస్కరించబడింది. బీజేపీ వ్యూహం ఫలించి 17న ఉదయం 9.30 గం॥లకు యడ్యూరప్ప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం పూర్తయ్యింది. కానీ ఇది తాత్కాలికమే అయ్యింది. కాంగ్రెసు పార్టీ సుప్రీంకోర్టులో గవర్నర్ నిర్ణయంపై పిటీషన్ వేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు బెంచ్ గవర్నర్ నిర్ణయాన్ని ప్రశ్నించింది. యడ్యూరప్పను 18 సాయంత్రం 4 గం॥లకు బలనిరూపణకు ఆదేశించింది. పాపం బీజేపీకి బేరసారాల సమయం చిక్కలేదు. తమకు తగినన్ని సీట్లు లేవని అంగీకరించిన యడ్యూరప్ప సాయంత్రం 4గం॥లకు ముందే ఒక గంభీర ఉపన్యాసమిచ్చి రాజీనామా సమర్పించాడు. ఈ తతంగం యావత్తు కేవలం 36 గంటలల్లో (16 రాత్రి నుండి 18 సాయంత్రం వరకు) జరిగింది. ఈ కొద్ది సమయంలో జరిగిన పరిణామాలు అటు బీజేపీని దెబ్బకొట్టి, బీజేపీ యేతరశక్తులలో విశ్వాసాన్ని నింపాయి.

ఈ పరిణామాలతో కాంగ్రెస్ నాయకత్వం బీజేపీతో గల గత అనుభవాల నేపధ్యంలో వెంటనే స్పందించి జేడీఎస్‌కు మద్దతు నిచ్చి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమన్నది. ప్రస్తుత పరిస్థితుల్లోను, భవిష్యత్ పరిణామాల దృష్ట్యా కూడా ఒక ముందడుగుగా భావించవచ్చు. గవర్నర్ అనుసరించిన రాజ్యాంగ వ్యతిరేక చర్యను సుప్రీంకోర్టులో వెనువెంటనే చర్చకు వచ్చేలా బెంగుళూరు-ఢిల్లీల మధ్య సమన్వయంతో నడపడం కూడా వుపయోగపడింది. సుప్రీంకోర్టు బెంచ్ పరిస్థితిని సరిగానే విశ్లేషించుకొని గవర్నర్‌కు, బీజేపీకి షాక్ తగిలే విధంగా అదేశాలు ఇవ్వడం సర్వత్రా అభినందలకు పాత్రమయ్యింది. ఈ పరిణామాన్ని బీజేపీ ఆదిపత్య పోకడకు అడ్డుకట్టవేయడంగాను, ప్రజాస్వామిక విజయంగాను చాలామంది కీర్తించారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 36 గం॥లకు గవర్నర్ లేఖ వచ్చింది. తరువాత 36 గం॥లలో యడ్యూరప్ప ప్రమాణ స్వీకారం, సుప్రీంకోర్టు ఆదేశం, యడ్యూరప్ప రాజీనామా జరిగిపోయాయి. తరువాత గవర్నర్ ప్రభుత్వం ఏర్పాటు చేయమని కోరడంతో కాంగ్రెస్‌ను కలుపుకుని జేడీఎస్ అధ్యక్షుడు కుమారస్వామి 25వ ముఖ్యమంత్రిగా నూతన మంత్రివర్గం మే 23న ప్రమాణస్వీకారం చేసింది. మే 25న జరిగిన బల పరీక్షలో నెగ్గింది.

బీజేపీకి మెజారిటీ రాకపోవడం, సుప్రీంకోర్టు ఆదేశంతో బీజేపీకి వ్యతిరేకంగా మారిన పరిస్థితి రెండింటిని బీజేపీ యేతర రాజకీయ పార్టీలన్నీ స్వాగతించాయి. జేడీఎస్‌తో కూటమికి కాంగ్రెస్ చూపిన చొరవను ఆహ్వానించాయి. మమతాబెనర్జీ ఈ కూటమి కర్ణాటక ఎన్నికలకు ముందే ఏర్పడితే ఓట్లు చీలి ఉండేవికాదని, బీజేపీకి సీట్లు తగ్గి కూటమికి 2/3 వంతు సీట్లు వచ్చేవని కూడా అభిప్రాయపడింది. చాలా మంది విశ్లేషకులు ఇదేమాట వెలిబుచ్చారు. 2018 చివరికి రాజస్థాన్, ఛత్తీస్‌గడ్, మధ్యప్రదేశ్, మిజోరాంలలో జరిగే ఎన్నికలకు ఈ పరిణామాలు ఉపయోగపడతాయని, పెద్ద రాష్ట్రం బీజేపీ చేతిలోకి వెళ్లకుండా నిలపగలిగారని, బీజేపీ దక్షిణాదిలో ప్రభుత్వం ఏర్పాటు చేయకుండా చేయగలిగారని, 2018 చివరిలో జరిగే 4 రాష్ట్రాల ఎన్నికలకు, అలాగే 2019లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు కూడా బీజేపీని ఒంటరి చేసే వ్యూహం అవసరమని, బీజేపీ వ్యతిరేక ఓట్లు చీలిపోరాదని ప్రజాస్వామిక వాదులు, బీజేపీ యేతర పార్లమెంటరీ పార్టీల నాయకులు (చంద్రబాబుతో సహా) ఆకాంక్షిస్తున్నారు. బీజేపీకి బుద్దిచెప్పాలని కర్ణాటకకు వెళ్లి స్వచ్ఛందంగా ప్రచారం చేసిన ఉద్యమకారులు, దళిత, మైనారిటీ ప్రజాశ్రేణులు, మేధావులు సంతోషించారు. కాంగ్రెస్ లేని ఫ్రంట్ గురించి మాట్లాడుతున్న కేసీఆర్ బీజేపీ వ్యతిరేక ఓట్లు చీల్చి బీజేపీకి పరోక్షంగా సహకరించడం చేస్తాడా? అని అనుమానిస్తున్నారు.

ఇవ్వాళ పార్లమెంటరీ బూర్జువా పార్టీలు ఎన్నికల్లో గెలవడానికి ప్రజలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలు చర్చించడం లేదు. ఒకప్పుడు వినిపించిన గరీబు హటావో, ప్రజాస్వామ్య పునరుద్దరణ లాంటి నినాదాలు పార్టీలు ఇవ్వడం లేదు. ఎన్నికల్లో గెలవాలంటే అయిదేళ్ల సవ్యంగా పాలన చేయాల్సిన అవసరమేమి లేదు. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో, కేంద్రంలో అనేక వ్యవస్థల్ని ఏర్పాటు చేసి, ఎన్నికల్లో ప్రభావం చూపగల అనేక మందిని తమవైపు తిప్పుకొని, కుల, మత సమీకరణలను ఉపయోగించుకొని, ఓట్లను చీల్చగల వ్యక్తులను, పార్టీలను రంగంలోకి దించి, ప్రత్యర్థి శిబిరాలను కకావికలం చేసి, వాటి ఆర్థిక మూలాలను దెబ్బతీసి, చివరి దశలో వేలకోట్లు ఖర్చు చేసి గెలవడం అనేది ఇవాళ దేశంలో బూర్జువా పార్లమెంటరీ ఎన్నికల్లో సాధారణమైంది. రంగం సిద్ధం చేసిన తర్వాత పార్టీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రులు, ప్రముఖులు ఉధృతంగా ప్రచారం చేస్తారు. పార్టీలు ఆర్ఎస్ఎస్ సంస్థలు వేలాదిగా కార్యకర్తలను మోహరిస్తాయి. చివరగా ఆయా పార్టీల మహనాయకులు రంగ ప్రవేశం చేసి అనర్గళంగా, జనరంజకంగా ప్రసంగించి, అనేక విన్యాసాలతో, రకరకాల పదజాలంతో ప్రత్యర్థి నేతలపై దాడి చేస్తూ ప్రజల్లో ఒక మైకాన్ని ఆవరింపజేస్తారు. ఓటింగ్ రోజున ప్రజలు అయోమయానికి గురయ్యేలా చేస్తారు. వీటితో పాటు సామాజిక మాధ్యమాలను విస్తృతంగా ఉపయోగిస్తాయి. చివరకు కేంబ్రిడ్జి ఎనలిటికా లాంటి సంస్థలను ఉపయోగించుకొని ఓటర్లను ప్రభావితం చేస్తాయి. ప్రస్తుతం ఈ ఎత్తుగడల్లో బీజేపీ అందెవేసిన చేయిగా ఉంది.

దేశంలో నూతన ఆర్థిక విధానాలు అమల్లోకి వచ్చిన తర్వాత మధ్యతరగతి భావజాలం విస్తృతంగా వ్యాప్తిలోకి వచ్చింది. వ్యక్తి కేంద్రంగా ఉండే ఈ భావజాలం ఎన్నికల్లో కూడా పనిచేస్తుంది. దీనితో పాటు సామాజిక రుగ్మతలు అయిన కులం, మతం, ధనం, స్వార్థం లాంటివి జూలు విదిలిస్తాయి. దానితో ప్రజల్లో కూడ ఈ చెడు వ్యాప్తి చెందింది. అయితే నూతన ఆర్థిక విధానాలు దెబ్బతింటూ, ప్రజల్లో జాగురుకత పెరుగుతున్న స్థితి కూడా ఒక వైపు ముందుకు వస్తున్నది. రాబోయే రోజుల్లో పార్లమెంటరీ పార్టీల ఈ తంతుకు తెరపడక తప్పదు. ప్రస్తుతం ఎన్నికల గోధాలోకి కొట్టుకొని పోకుండా నిలకడ కలిగిన ప్రజా ఉద్యమాలను నిర్మించాలి. బూర్జువా పాలక పార్టీలు ఎన్నికల తంతును బహిర్గత పరచాలి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పేరిట ప్రజల్ని ముంచి అధికారం కోసం కాట్లాడుకునే రాజకీయ పార్టీలను, బూటకపు ఎన్నికలను బహిష్కరించి నూతన ప్రజాస్వామిక విప్లవ మార్గాన పోరాడుదాం.

✦

# మార్చి 2న పూజారి కాంకేర్‌లో గ్రేహౌండ్స్ బలగాలను వీరోచితంగా ప్రతిఘటించి అమరులైన 10 మంది కామ్రేడ్స్‌కు జోహార్లు!

**వాళ్లు అమరులు.** వాళ్లు మొన్ననే యుద్ధానికి బయలుదేరారు. నిన్న యుద్ధం చేసారు. వాళ్లు అమరులయ్యారు. నేడు మనం వారిని సంస్మరించుకుంటున్నాం. తెలిసి తెలిసి వాళ్లు యుద్ధాన్ని ఎంచుకున్నారు. తల్లితండ్రులకు చెప్పి వచ్చారు. ఊరు ఊరంతా (జనతన సర్కార్‌గా మారిన) వారి ప్రజారాజ్య మంతా ఆనందంగా, ఉత్సాహంతో వారిని అభినందించి పీఎల్‌జీఏలోకి భర్తీ చేసి పంపించింది.

యుద్ధం నడుమ, దాడులను ఎదుర్కొంటూ, నష్టాలను చూస్తు మరిన్ని కష్టాలు నష్టాలు ఉంటాయని తెలిసి తెలిసి తమ పిల్లల్ని పంపే కర్తవ్యాన్ని చేపట్టారు. జీవి పుట్టుక లాగే మరణం సహజం కావచ్చు. ప్రకృతి సిద్ధమైన మరణానికి కాదుగాని ప్రకృతిని కాపాడడానికి, అందులో సహజంగా జీవించాలనుకుంటున్న జన సమూహాలను కాపాడాలని ప్రకృతిని, ప్రపంచాన్ని, భవిష్యత్‌ను కాపాడాలని వాళ్లు ఆ పిల్లల్ని యుద్ధరంగానికి పంపారు. ఉద్యమాన్ని కాపాడండి అని, నాయకత్వానికి రక్షణ కల్పించండని చెప్పి పంపారు. నియమాలు పాటించాలని, క్రమశిక్షణ తప్పకూడదని, కర్తవ్యాన్ని విడవకూడదని, ప్రాణత్యాగానికి సిద్ధపడాలని ప్రజా సభలో అర్థం చేయించి పంపారు. పేగు బంధాన్ని, రక్త సంబంధాన్ని, హృదయ స్పందనను ఉద్యమ పథాన పంపారు. బిడ్డలు అమరులైతే వాళ్ల నైపుణ్యాలను, ధైర్య సాహసాలను ఎత్తిపట్టి మళ్లీ ఇప్పుడు కొత్త చిగుర్లాంటి లేలేత ప్రాయంగల తర్వాతి వరుస బిడ్డలను అన్నల, అక్కల బాటన నడవండని పంపిస్తున్నారు. నష్టాలు కొనసాగుతున్నా పంపడం ఆగలేదు. యుద్ధం జరుగుతూనే ఉంది. ఇది ఇవ్వాల్టి చరిత్ర కాదు. వేలయేండ్ల నుండి కొనసాగుతున్న, రగులుతున్న చరిత్ర.

వాళ్లు చివరి క్షణం వరకు కర్తవ్య నిర్వహణకు కట్టుబడిన వైనాన్ని కొద్దిగానన్నా చెప్పాలి. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా అమలుచేస్తున్న దాడుల్లో ఒకటి 2005-2006లలో ప్రారంభమైన సల్వాజుడుం పథకం పూర్తిగా విఫలమయ్యింది. 2009 సెప్టెంబర్‌లో ప్రారంభమై నడిచిన గ్రీన్‌హంట్ ఆపరేషన్ మొదటి దశ, రెండవ దశ, 3వ దశ కొనసాగుతూ అందులో భాగంగా "సమాధాన్-2022" గా నడుస్తుంది. దాని కోసం వేలకోట్ల రూ॥ నిధులు, లక్షకుపైగా బలగాలు, ఆధునిక ఆయుధాలు, నూతన సాంకేతికత, నాయకత్వం తలలపై లక్షలాది రూపాయల వెలతో ప్రకటనలు, ఎల్ఐసీ పాలసీ పేరిట నూతన ఎత్తుగడలు, మానసిక యుద్ధం అన్నీ యుద్ధ ప్రాతిపదికనే నడుస్తున్నాయి. అయినా ఇది ప్రజాయుద్ధం, గెరిల్లా యుద్ధం కనుక ప్రజా శత్రువులకు దీనిని అణచడానికి వీలుకావడం లేదు.

కర్రిగుట్టలపైకి వందల సంఖ్యలో వచ్చిన గ్రేహౌండ్స్ బలగాలు మార్చి 2న ఉదయం 6 గంటల 10 నిముషాలకు తడపాల, డోలీ మధ్య గల దేరాను చుట్టుముట్టారు. శత్రు బలగాల ఫైరింగ్, షెల్లింగ్ మధ్యనే వీరోచితంగా ప్రజాగెరిల్లా బలగాలు ప్రతిఘటిస్తూ పోరాడారు. శత్రువుకు ధీటుగా ఫైరింగ్ చేసారు. అమరుడు మల్లేష్ తన ఏకే 47 ఆయుధంతో నిప్పులు కక్కించి ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులను తీవ్రంగా గాయపరిచాడు. రిట్రీట్ అవుతున్న క్రమంలో ఎల్ఎమ్‌జీతో ప్రజాగెరిల్లా బలగాలు రాపిడ్ ఫైరింగ్ చేసి శత్రు బలగాలను వెనక్కి నెట్టారు. అడ్వాన్స్ అవుతున్న బ్యాచ్ మీద జోగాల్ ఫైర్ చేయడంతో ఒక పోలీసు అక్కడే ప్రాణాలు విడిచాడు. మిగిలిన వాళ్లు వెనక్కి పరిగెట్టారు. ఆ విధంగా చివరి క్షణం వరకు మిగిలిన కామ్రేడ్స్‌ను క్షేమంగా రిట్రీట్ చేయిస్తూ 10 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. పెద్ద నష్టాన్ని తప్పించి ఉద్యమాన్ని కాపాడారు.

## మైదాన ఆర్గనైజర్, క్రాంతి పత్రిక స్టాఫ్ కా॥ ప్రభాకర్ (దాడబోయినస్వామి)కు అరుణాంజలి

కా॥ దాడబోయిన స్వామి అలియస్ ప్రభాకర్‌ది వరంగల్ అర్బన్‌జిల్లా, రాంపేట గ్రామంలో ఒక పేద కుటుంబంలో 53 సం॥రాల క్రితం జన్మించాడు. కుటుంబంలో ఇద్దరన్నల తరువాత మూడో సంతానం. ఐదవ తరగతి వరకు రాంపేట గ్రామంలో, ఇంటర్ కాజీపేటలో, డిగ్రీ కాకతీయ యూనివర్శిటీలో పూర్తి చేశాడు. హన్మకొండ బిఎడ్ కాలేజీలో బిఎడ్ పూర్తి చేశాడు. కా॥ ప్రభాకర్ చదువుకొంటున్న రోజుల్లో రాడికల్ విద్యార్థి యువజనోద్యమం బలంగా ఉండడంతో విప్లవ రాజకీయాలు అప్పటి నుండి బలంగా నాటుకొన్నాయి. రాంపేట గ్రామంలో రాడికల్ విద్యార్థి, యువజనోద్యమాలను నడిపిస్తూ విస్తృతంగా నిర్మాణం చేసిన క్రాంతి రణదేవ్, శ్యాంసుందర్ రెడ్డి వంటి నాయకులు విప్లవోద్యమాలు నిర్మించారు. వీరి ప్రభావంతో కా॥ ప్రభాకర్ చిన్నవయసు నుండే విప్లవకారుడుగా తీర్చిదిద్దబడ్డాడు. రాంపేట గ్రామంలో యువజన సంఘాన్ని ఏర్పర్చి దానికి నాయకత్వం వహించాడు. అక్కడ ఒక స్టడీ సర్కిల్‌ను ఏర్పర్చి విప్లవ రాజకీయాలను ప్రోత్సహించేవాడు. గ్రామంలో విద్యా వాలంటీర్‌గా పనిచేస్తూ అందరికి స్వచ్ఛందంగా విద్య నేర్పేవాడు. పిల్లలకే కాకుండా పెద్దలకు కూడా చదువు నేర్పేవాడు.

గ్రామంలో తను ఒక్కడే విద్యావంతుడు కావడం, అందరికి చదువు చెప్పడం మూలంగా తనను గ్రామ ప్రజలంతా సారూ అని పిలుచుకొనే వారు. ప్రజలకు ఏ అవసరం వున్నా పరిష్కరించేవాడు. గ్రామంలో కూడా సౌమ్యంగా, మర్యాద పూర్వకంగా ఉండడం మూలంగా ప్రజలంతా కా॥ ప్రభాకర్‌ను చాలా గౌరవించేవారు.

ప్రభాకర్‌ది మూడు దశాబ్దాల విప్లవ జీవితం. 1885 నుండి యవ్వనంలో అనేక విప్లవ కార్యక్రమాలలో పాల్గొంటూ వచ్చాడు. 1990-93లో కొరియర్‌గా పనిచేస్తూ వచ్చాడు. పార్టీ అడవి, మైదాన, పట్టణోద్యమాలను సమన్వయంతో నడిపిస్తూ గ్రామాలల్లో జరిగే రైతాంగ పోరాటాలకు పట్టణ ప్రజల క్రియాశీల మద్దతును కూడగట్టింది. దీంట్లో కా॥ ప్రభాకర్ తనకు తెలిసిన కుటుంబాలను, వివిధ రకాల సెక్షన్ల



కా॥ ప్రభాకర్



కా॥ మల్లేష్



కా॥ జోగాల్

ప్రజలకు రాజకీయాలు చెపుతూ పార్టీ గొడుగుకిందకు తెచ్చాడు. 1998 నాటికి అర్బన్, మైదాన ప్రాంతంలో శత్రువు నిర్బంధం పెరగడంతో రాడికల్ విద్యార్థి, యువజన సంఘాల నాయకత్వాన్ని, సభ్యులను బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్యలు చేయడం మూలంగా 1998 నాటికే అర్బన్, మైదాన ప్రాంతాలలో విప్లవోద్యమం దెబ్బతింటూ వచ్చింది. దీనితో ఆర్గనైజర్లను, మైదాన ప్రాంత దళాలను రిట్రీట్ చేయడంలో అక్కడి ప్రజాసంఘాలలో వుంటూ రహస్యంగా పని చేశాడు. ప్రభాకర్ డిఎస్సీలో సెలక్టై ప్రభుత్వోద్యోగం వచ్చింది. ఇదే సమయంలో శత్రువు నిర్బంధం పెరగడంతో 2001లో పూర్తికాలం కార్యకర్తగా దళంలో చేరాడు. నిర్బంధం మూలంగా 2005లో ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాలను కలిపి (కేకేడబ్ల్యూ) డివిజన్‌గా ఏర్పాటు చేయడం జరిగింది. 2006 లాస్ట్‌లో కరీంనగర్, వరంగల్ మైదానాన్ని కలిపి ముగ్గురుతో కూడిన మైదాన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కా॥ ప్రభాకర్ సభ్యునిగా ఉంటూ ఏసీఎస్ స్థాయిలో 2007 లాస్ట్ వరకు మైదాన ఆర్గనైజేషన్ వర్క్ చేశాడు.

కా॥ ప్రభాకర్ పోకడలను పసిగట్టిన తన తల్లిదండ్రులు ప్రభాకర్‌కు పెండ్లి చేసి కళ్ళెం వేయాలని షాపెల్లి గ్రామానికి చెందిన రేణుకతో పెండ్లి చేశారు. పెండ్లి అయిన తర్వాత కూడా కా॥ ప్రభాకర్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం పెరిగింది తప్ప తగ్గలేదు.

2001లో మైదానంలో చిన్న చిన్న టీంలు (1+2) సభ్యునిగా, 2003లో తను జనగామ ఏరియా బాధ్యుడిగా నియమించబడి 2009 వరకు పనిచేశాడు. ఈ సమయంలో తనతో పనిచేసిన సహచరులు ఉద్యమం వదిలేసి పారిపోతే తను ఒక్కడే ఒంటరిగా తిరిగిన సందర్భాలు అనేకం వున్నాయి. విప్లవ రాజకీయాల నుండి ఏనాడు బలహీన పడలేదు. రాజకీయ స్థిరత్వంతో మడమ తిప్పక పోరాడాడు. మైదానంలో ఆర్గనైజేషన్‌కు ప్రతికూలతలు ఏర్పడడం, స్వీయాత్మక శక్తులు తగ్గి తను ఒక్కడే మిగిలి వుండడంతో 2009లో మైదాన ఆర్గనైజేషన్‌ను కేకేడబ్ల్యూ కమిటీ రద్దు చేసింది. దీనితో 2009లో ఎటూర్ నాగారం, మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ కార్యదర్శిగా సంవత్సర కాలం పనిచేశాడు. ఆ తర్వాత 2010 డీసీఎమ్‌గా ప్రమోట్ చేయబడి పార్టీ అవసరాల రీత్యా సీఆర్‌బీ ప్రెస్‌కు 2012లో బదిలీ అయినాడు.

2012 నుండి 2018 మార్చి వరకు కామ్రేడ్ ప్రభాకర్ సీఆర్‌బీ పరిధిలో నడుస్తున్న 'క్రాంతి' పత్రిక స్టాఫ్‌లో పనిచేసాడు. ఒక సంవత్సరం ఎడిటోరియల్ బోర్డు సభ్యుడిగా పని చేసాడు. తెలంగాణ అధికార పత్రిక 'ప్రజా విముక్తి' కోసం కూడా పనిచేసాడు. ఒక ప్రత్యేక విభాగంలో నిర్దిష్టమైన పనిలో కేంద్రీకరించి, ఆ రంగంలో అవసరమైన టెక్నికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నాడు. సమాచారం సేకరించి అందరికి వాటిని బాధ్యతగా అందించేవాడు. నాయకత్వ కామ్రేడ్స్ ఇచ్చిన అనేక రకాల టైపింగ్, ప్రింటింగ్ పనులను సకాలంలో పూర్తి చేసేవాడు. కంప్యూటర్ సమస్యలను తను స్వయంగా పరిష్కరించుకోవడంతో పాటు ఇతరులకు వచ్చే అటువంటి సమస్యలను పరిష్కరించేవాడు. సాఫ్టువేర్స్‌కు, రీడింగ్ ఫైల్స్‌ను, దృశ్య, శ్రవణ సమాచారానికి ఒక మంచి వనరుగా ఉండేవాడు. సీఆర్‌బీ పరిధిలోని అన్ని జోన్స్‌కు చెందిన కేడర్‌కు ప్రభాకర్ పరిచయం, స్నేహం సర్వ సాధారణ విషయమే. తెలంగాణ, ఏఓబీ జోన్స్‌లో క్లాసులు జరిగినపుడు పై స్థాయి కామ్రేడ్స్‌తో కూర్చుని చర్చలు చేసేవాడు. నాయకత్వంతోను, కేడర్‌తోను ఒకే విధంగా ప్రేమగా ఉండేవాడు. కా॥ ప్రభాకర్ స్వభావ రీత్యా మితభాషి. తను మాట్లాడే తక్కువ మాటల్లో కూడా ప్రేమ, అప్యాయత, అనురాగం ఉట్టి పడేది. తనకన్నా చిన్నవాళ్లను కూడా గౌరవించడం కా॥ ప్రభాకర్‌కు వెన్నతో పెట్టిన విద్య. మహిళలంటే ఎంతో ప్రేమగా ఉండేవాడు. సమాన భావాన్ని చూపుతూనే వాళ్ళకు వచ్చే అనారోగ్య సమస్యలు విన్నప్పుడు సూచనలు, సలహాలు ఇచ్చేవాడు. విప్లవ స్ఫూర్తితో చైతన్యవంతమైన కా॥ ప్రభాకర్ విజ్ఞత, ఆర్ద్రత, ఆప్యాయతలు నిండుగా మెండుగా దండిగా గల ప్రభాకర్ వినమ్రతకు, అంకితభావానికి పెట్టింది పేరు. ఎదుటి వారిలో మంచిని గ్రహించి వారిని అభిమానించే అతడు క్రమంగా అటువంటి వారంతా అభిమానించే వాడిగా మారిపోతాడు.

## ప్రజాయుద్ధ వీరుడు పొడియం బామన్ (మల్లేష్)కు విప్లవ జోహార్లు

కా॥ మల్లేష్ (పొడియం బామన్) ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, నారాయణపూర్ జిల్లా, ఓర్చా బ్లాక్, దుంగా గ్రామంలో పుట్టాడు. ఆయన వయసు సుమారు 28 సంవత్సరాలు.

కా॥ మల్లేష్ సీఆర్‌సీ–2 కంపెనీలో సెక్షన్ కమాండర్. 2 మార్చ్ 2018న శత్రువు ఇన్ఫర్మేషన్‌తో మకాంపై చేసిన చుట్టివేత దాడిని వీరోచింతంగా ప్రతిఘటిస్తూ అమరుడయ్యాడు.

కా॥ మల్లేష్ బాలల సంఘంలో కమాండరుగా పనిచేసాడు. పెద్దయ్యాక గ్రామ రక్షణ దళం (జీఆర్‌డీ)లో చేరాడు. సల్వాజుడుం దాడులను ఎదుర్కోనడానికి మిలీషియా, ప్రజల మద్దతుతో ఎందరో

సల్వాజుడుం నాయకులను టార్గేట్ చేసి ఖతం చేయడంలో కా॥ మల్లేష్ ముందుండేవాడు.

పోలీసుల పై బర్మార్లతో ఫైరింగ్ చేయడం, మైన్స్ పేల్చడం, బాణాలు వేయడం, బొందలు తవ్వి ఇనుప సువ్వలు ఏర్పాటు చేయడంతో పోలీసులకు కునుకు లేకుండా చేసేవాడు. కా॥ మల్లేష్ పీఎల్‌జీఏ బలగాలతో కూడా మిలటరీ దాడులలో పాల్గొన్నాడు.

కా॥ మల్లేష్ 2005లో పూర్తికాలం కార్యకర్తగా పార్టీలో చేరాడు. ఒక సంవత్సరం పాటు ఇంద్రావతి ఏరియాలో పనిచేసి పార్టీ అవసరాల రీత్యా 2007లో ఏఓబీలో నిర్మాణం చేసిన సీఆర్‌సీ-1 కంపెనీకి కా॥ మల్లేష్‌ను పార్టీ పంపించింది. కా॥ మల్లేష్ సీఆర్‌సీ-1 కంపెనీలో ఉండగా నయాగడ్ దాడితో పాటు ఆ కంపెనీ చేసిన అనేక మిలటరీ చర్యలలో పాల్గొన్నాడు. పీఎల్‌జీఏ విస్తరణలో భాగంగా మన పార్టీ తెలంగాణ, దండకారణ్యం సరిహద్దులలో నిర్మాణం చేయ తలపెట్టిన సీఆర్‌సీ-2 కంపెనీకి వచ్చిన పీఎల్ (ప్లాటూన్)లో కా॥ మల్లేష్ సెక్షన్ డిప్యూటీ కమాండర్‌గా బదిలీపై వచ్చాడు.

2008 బండా ఆంబుష్‌తో పాటు, 2009లో ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లా నాల్కో (దమన్ జోడి) రైడ్, తెలంగాణలోని చర్ల మండలం సత్యనారాయణపురం స్టేట్‌బ్యాంక్‌పై దాడి, 2010లో ముకరం ఆంబుష్‌లోను, ఏఓబీలో నారాయణపట్నా భూ పోరాటానికి మద్దతుగా ఉంటూ అనేక మిలటరీ చర్యలలో పాల్గొన్నాడు. అదే ప్రాంతంలో భూస్వాములపై చేసిన దాడులలో ముందున్నాడు. 2012 డిసెంబర్‌లో తెలంగాణ బార్డర్‌లో గ్రేహౌండ్స్ పోలీసులపై చేసిన అపార్చునిటీ ఆంబుష్‌లో తన ప్లాటూన్ కమాండర్ ఆదేశాలను పాటిస్తూ తన సెక్షన్‌ను సమర్థవంతంగా నడిపించాడు.

కా॥ మల్లేష్ కంపెనీలోనే పని చేస్తున్న కా॥ రత్నంతో 2010లో పెళ్లి జరిగింది.

2013 మేలో దండకారణ్యంలోని దర్భ డివిజన్‌లో సల్వాజుడుం గుండా కాంగ్రెస్ నాయకుడు మహేంద్రకర్మతో పాటు మాజీ కేంద్రమంత్రి వీసీ శుక్లాను ఖతం చేయడంలో తన సెక్షన్‌కు నాయకత్వం వహించాడు. ఈ ఆంబుష్‌లో ఎలాంటి నష్టం లేకుండా ఆంబుష్‌ను విజయవంతం చేశారు.

మార్చి 2న కా॥ మల్లేష్ తన వద్ద ఉన్న ఏకేతో శత్రువును ముందుకు రాకుండా అడ్డుకుంటూ గెరిల్లా సహచరులందరినీ సురక్షితంగా రిట్రీట్‌చేస్తూ సహచరిని కా॥ రత్నతో పాటూ అసువులుబాసాడు.

ఆయనలోని సమిష్టితత్వం అంకితభావం కమ్యూనిస్టులకు, పార్టీ క్యాడర్లకు ఒక ఆదర్శంగా నిలుస్తుంది.

## విప్లవోద్యమ చైతన్య ప్రతీక కా॥ పూనెం జోగాల్‌కు విప్లవ జోహార్లు

కామ్రేడ్ పూనెం జోగాల్ బీజాపూర్ జిల్లా, ఊసూర్ బ్లాక్, బాసగూడెం పోలీసు స్టేషన్ పరిధిలోని ఊర్‌నార్ గ్రామంలో 26 సంవత్సరాల క్రితం ఒక పేద ఆదివాసి రైతు కుటుంబంలో జన్మించాడు. కా॥ జోగాల్ చిన్న వయస్సులో తల్లిదండ్రులు చనిపోయారు. ఒక అక్క, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు.

కా॥ జోగాల్ బాలల సంఘంలో, తర్వాత సీఎన్ఎమ్ (చేతనా నాట్య మంచ్)లో పనిచేస్తూ 2006 డిసెంబర్‌లో పూర్తికాలం కార్యకర్తగా పార్టీలో చేరాడు. ఏఓబీలో నిర్మాణం చేసిన సీఆర్‌సీ-1 కంపెనీలో చేరాడు. అలాగే పీఎల్‌జీఏను విస్తరించడంలో భాగంగా 2008లో నిర్మాణం చేసిన సీఆర్‌సీ-2 కంపెనీకి పార్టీ బదిలీ చేసింది. మధ్యలో రెండు సంవత్సరాలు ఒక నాయకత్వ కామ్రేడ్ రక్షణ దళానికి కమాండర్‌గా కూడా పనిచేశాడు.

కంపెనీలో ఉండగా జరిగిన నయాగడ్ రైడ్‌లోను, 2008లో సుక్మా జిల్లా, కుంట ఏరియాలో జరిగిన బండా ఆంబుష్, 2009లో ఏఓబీ కోరాపుట్ జిల్లా నాల్కో రైడ్‌లో, 2010లో జరిగిన ముకురం (తాడిమెట్ల) ఆంబుష్‌లోను, 2012 డిసెంబర్‌లో తెలంగాణలోని చర్ల మండలం కుర్నపల్లి వద్ద చేసిన అపార్చునిటీ ఆంబుష్‌లో, 2013 మేలో సల్వాజుడుం నాయకుడు మహేంద్రకర్మను లక్ష్యంగా నిర్వహించిన జీరంఘాటి ఆంబుష్‌లో పాల్గొన్నాడు.

కంపెనీలో 2013 చివరలో 1వ ప్లాటూన్‌లో సెక్షన్ డిప్యూటీ కమాండర్ బాధ్యతను, 2016లో జరిగిన కంపెనీ రెండవ ప్లీనంలో సెక్షన్ కమాండర్ బాధ్యత తీసుకొని పనిచేసాడు.

కా॥ జోగాల్‌కు 2014లో ఆదే నిర్మాణంలో పనిచేస్తున్న కామ్రేడ్‌తో పెళ్లి జరిగింది.

కా॥ జోగాల్ రాజకీయాలు నేర్చుకోవడంలో చొరవ కనబరిచేవాడు. అట్లాగే తన రాజకీయ చైతన్యం పెంచుకోవడంలో భాగంగా అనేక రాజకీయ, మిలటరీ శిక్షణ తరగతులలో పాల్గొన్నాడు. కా॥ జోగాల్ మిలటరీ రంగంలో ఉన్నప్పటికీ ఏ ప్రాంతానికి పోయినా అక్కడ ప్రజలతో కలసిపోతూ వాళ్ల భాష నేర్చుకొని, వాళ్ల భాషలోనే రాజకీయాలు చెప్పడానికి ప్రయత్నం చేసేవాడు.

2 మార్చ్ 2018న పూజారి కాంకేర్ సమీప అడవిలో శత్రువు ఇన్ఫర్మేషన్‌తో మకాంపై చేసిన దాడిలో పోరాడుతూ అమరుడయ్యాడు.

కా॥ జోగాల్ కన్న కలలను ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకుపోవడమే మన ముందున్న తక్షణ కర్తవ్యం.

## ప్రజా గెరిల్లా డాక్టర్, సెక్షన్ కమాండర్ కా॥ సోడి పాండే (రామే)కు విప్లవ జోహార్లు!

సుక్మా జిల్లా, కుంట బ్లాక్, వీరపురం గ్రామంలో ఒక మధ్య తరగతి రైతు కుటుంబంలో కా॥ రామే పుట్టింది. కా॥ రామే చిన్న వయసు నుండి బాలల సంఘంలో, మిలీషియాలో, తర్వాత కేఏఎమ్ఎస్‌లో పనిచేసింది. 2006లో పూర్తికాలం కార్యకర్తగా గొల్లపల్లి ఎల్ఓఎస్‌లో చేరింది, తర్వాత 8వ ప్లాటూన్‌కు, 2007లో ఏఓబీలో నిర్మాణం చేసిన సీఆర్‌సీ-1 కంపెనీలో, తర్వాత 2008లో పీఎల్‌జీఏ విస్తరణలో భాగంగా నిర్మాణం అయిన సీఆర్‌సీ-2 కంపెనీకి బదిలీ అయ్యింది. 2012లో కా॥ రామేను పీపీసీ (ప్లాటూన్ పార్టీ కమిటీ)లోకి తీసుకొని కంపెనీ డాక్టర్‌గా నియమించ బడింది.

ఒడిశా రాష్ట్రంలోని నయాగడ్ దాడిలో, 2008 కుంట ఏరియాలో



కా॥ రామే



కా॥ కోసి



కా॥ సంగీత

బండా ఆంబుష్, 2009లో ఒడిశాలోని దమన్‌జోడి (నాల్కో) రైడ్‌లో, 2010లో నారాయణపట్నా భూ పోరాటానికి మద్దతుగా, 2015లో దండకారణ్యం బీజాపూర్ జిల్లా జప్పూర్ అపార్చునిటీ ఆంబుష్‌లో, ముఖ్యమైన డైగూడ ఆంబుష్‌లల్లో పాల్గొంది.

కా॥ రామే 2010లో తోటి కామ్రేడ్‌ను ఇష్టపడి పెళ్లి చేసుకుంది. అతను వేరే అమ్మాయిని తీసుకుని 2017లో రామేను మోసం చేసి పార్టీ నుండి పారిపోయాడు. 2018 జనవరిలో కంపెనీ పార్టీ కమిటీ కా॥ రామేను సెక్షన్ కమాండర్ బాధ్యతలు ఇచ్చింది.

కా॥ రామే డాక్టర్ బాధ్యతలతో పాటు మిలటరీ చర్యలలో కూడా పాల్గొనేది. ఏ ప్రాంతం వెళ్లినా అక్కడ ప్రజల భాష నేర్చుకొని వారితో మాట్లాడేది. అట్లాగే ప్రజలకు వైద్యం చేసి ప్రజల మనసును కూడా గెలుచుకుంది.

కా॥ రామే పూజార్ కాంకేర్ చుట్టివేత దాడిలో తన సహచర కామ్రేడ్స్‌తో కలిసి పోరాడుతూ తన ప్రాణాలర్పించింది.

## కామ్రేడ్ కుహ్డాం కోసి త్యాగాన్ని అంకితభావాన్ని ఎత్తిపట్టుదాం!

సుక్మాజిల్లా కుంట బ్లాక్, రంగాయి గూడెంలో నలుగురు సంతానంలో కా॥ కోసి చిన్నది. చిన్న తనంలోనే తండ్రి చనిపోయాడు. కా॥ కోసి అందరి కంటే చిన్నదైనందున తండ్రి లేని లోటు లేకుండా పెంచుకున్నారు.

కా॥ కోసి మొదట బాలల సంఘంలో, తర్వాత ప్రజా మిలీషియాలో చేరింది. కా॥ కోసి 2007లో పూర్తికాలం కార్యకర్తగా పార్టీలోకి వచ్చింది. డీవీసీ దళం నుండి పార్టీ 2008లో నిర్మాణం అయిన సీఆర్‌సీ-2 కంపెనీకి బదిలీ చేసింది. రెండు సంవత్సరాలు గార్డుగా పనిచేసింది. కా॥ కోసి 2013 మధ్య నుండి 2016 వరకు పార్టీ అప్పగించిన పనిని స్వీకరించి సీఏబీ (విస్తరణ ప్రాంతం)కి పోయి పనిచేసింది. 2018 జనవరిలో పీపీసీఎమ్ (ప్లాటూన్ పార్టీ కమిటీ మెంబర్), సెక్షన్ డిప్యూటీ కమాండర్ బాధ్యతలు నిర్వహించింది.

కా॥ కోసి 2008లో సుక్మా జిల్లా, కుంట ఏరియాలోని బండా ఆంబుష్, 2009లో ఏఓబీలోని దమన్‌జోడి (నాల్కో) రైడ్‌లో, 2010లో కోరాపుట్ జిల్లాలోని నారాయణ పట్నా భూపోరాటానికి మద్దతుగా కంపెనీలో భాగంగా పాల్గొంది. డైగూడ ఆంబుష్. అదే డివిజన్‌లో పాండ్రుతల అనే గ్రామంలో భూస్వామి ఇంటి మీద దాడిలో, అలాగే తెలంగాణ బార్డర్ కుర్నపల్లి వద్ద కంపెనీ గ్రేహౌండ్స్ పోలీసులపై చేసిన అపార్చునిటి ఆంబుష్‌లో పాల్గొంది.

అనేక మిలటరీ చర్యలలో పాల్గొనడమేకాకుండా, శత్రువు చేసిన దాడులలో కూడా పాల్గొని అత్యంత చాకచక్యంగా వాటిని తిప్పికొడుతూ తప్పించుకొనేది. మిలటరీ టెక్నిక్స్ నేర్చుకుంటూ అభివృద్ధి చేసుకునేది. ఏ ప్రాంతం పోయినా అక్కడ ప్రజల భాష నేర్చుకొని వారికి రాజకీయాలు చెప్పేది, అక్కడ భూభాగం (టెర్రయిన్)పై పట్టు సాధించేది.

2 మార్చి 2018లో పూజారి కాంకేర్ అడవిలో జరిగిన శత్రువు దాడిలో వీరోచితంగా పోరాడుతూ అమరురాలయ్యింది.

కా॥ కోసిలోని దృఢ సంకల్పం, క్రమశిక్షణ, త్యాగనిరతి మనందరికి ఆదర్శం.

## పూజారి కాంకేర్ అమరురాలు కామ్రేడ్ సంగీతకు ఎర్రెర్రని లాల్‌సలాం

కామ్రేడ్ సంగీత పశ్చిమ బస్తర్ డివిజన్, బీజాపూర్ జిల్లా, నేషనల్ పార్కు ఏరియా, సాగుమెట్ట ఆర్‌పీసీ, ముఖవెల్లి గ్రామంలో పుట్టింది. తన అమ్మానాన్నలు పెట్టిన పేరు కుమ్మ ప్రమీల. కా॥ సంగీతకు ఇద్దరు అన్నలు, ఒక్క తమ్ముడు, ఒక చెల్లెలు ఉన్నారు. సంగీత బాల్యంలో ఉండగానే తండ్రి అనారోగ్యంతో చనిపోయాడు. సంగీతకు తల్లి ఉంది.

కా॥ సంగీత ప్రజా మిలీషియాలో పనిచేస్తూ 2009 సంవత్సరంలో రిక్రూట్ అయ్యి నేషనల్ పార్కు ఏరియా దళంలో పనిచేసింది. 2010లో ఉత్తర తెలంగాణకు బదిలీ అయ్యి అప్పటి రాష్ట్ర కార్యదర్శికి గార్డుగా ఉన్నది. తర్వాత 2011లో ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి పార్టీ సభ్యురాలిగా, 2015 సం॥లో ఏసీ సభ్యురాలుగా, 2017లో ఖమ్మం ఎల్‌జీఎస్ దళంలో ఉంటూ పనిచేసింది.

కా॥ సంగీత 2012 సం॥లో కా॥ సుధీర్‌ను పెళ్లి చేసుకుంది.

2012 సం॥ సింగంలో శత్రువు చేసిన దాడిలో, 2013 సం॥లో శత్రువు తెలంగాణ-మహరాష్ట్ర సరిహద్దు అహిరి ఏరియా లంకచేను గ్రామం వద్ద జరిగిన దాడిలో, 2014 సం॥ నేషనల్ పార్కు ఏరియాలో గుండం, పెద్ద కాంకేర్ సమీప అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కూడా శత్రువుపై దాడిచేస్తూ నాయకత్వాన్ని రక్షిస్తూ చాకచక్యంగా రిట్రీట్ అయ్యింది. శత్రువు చేసిన దాడులను తిప్పికొట్టింది. ఎన్నో ఆంబుష్‌లల్లో పాల్గొన్నది. శత్రువుకు ధీటుగా సమాధానం చెప్ప ఉద్యమంలో



కా॥ రత్న



కా॥ లలిత



కా॥ జోగి

మునుముందుకు సాగిపోయింది కామ్రేడ్ సంగీత.

2018లో చర్ల మండలం పూజారి కాంకేర్ సమీప అడవుల్లో పక్కా సమాచారంతో చేరుకున్న శత్రువు దాడిలో హోరా హోరీగా పోరాడుతూ పార్టీ నాయకత్వాన్ని రక్షిస్తూ కామ్రేడ్ సంగీత వెన్నుచూపని వీర సైనికురాలిగా అమరురాలైంది.

### కామ్రేడ్ తెల్లం రామే (రత్న)కు విప్లవ జోహార్లు

కా॥ తెల్లం రామే పశ్చిమ్‌బస్తర్ డివిజన్ (బీజాపూర్ జిల్లా) గంగులూరు ఏరియా కాకె కోర్మా గ్రామంలో పుట్టింది. కా॥ రత్న పేద కుటుంబంలో పుట్టి పెరిగింది.

కా॥ రత్న బాలల సంఘంలో, గ్రామ మిలీషియాలో, కేఏఎమ్ఎస్ (క్రాంతి కారీ ఆదివాసి మహిళా సంఘం)లో పనిచేసి 2004లో పూర్తికాలం కార్యకర్తగా గంగులూర్ దళంలో పనిచేసింది. ఆ తర్వాత నాయకత్వానికి ప్రొటెక్షన్‌గా వున్న ప్లాటూన్‌లో పనిచేసింది. 2009లో సీఆర్‌సీ-2 కంపెనీకి పార్టీ బదిలీ చేసింది.

ఒడిశా రాష్ట్రంలో దమన్‌జోడి (నాల్కో) దాడిలో, 2010లో ముకురం ఆంబుష్‌లో పాల్గొన్నది.

2011లో ఒక మిలటరీ ఆపరేషన్‌లో భాగంగా ఒడిశాకు పోయిన సందర్భంలో అనారోగ్యంతో ఉన్న రత్నను పోలీసులు ఆరెస్టు చేసి, ఎన్నో చిత్రహింసలు పెట్టినప్పటికి పార్టీ రహస్యాలను కాపాడింది. తెలియని ప్రాంతం, పరిచయం లేని భాష, అనుభవం లేని జైలు జీవితం. అయినప్పటికీ ఎలాంటి భయానికి లోనవ్వకుండా ధైర్యంగా ఉంది. నాలుగున్నర సంవత్సరాల జైలు జీవితం గడిపింది. జైల్లో అవసరమైన ఖర్చులకు తను టైలరింగ్ నేర్చుకుని బట్టలు కుట్టి అవసరాలను తీర్చుకుంది. 2012లో విడుదలయ్యి, నేరుగా జైలు నుండి మళ్లీ పార్టీలోకి వచ్చింది. తర్వాత కా॥ రత్న సీఆర్‌బీ-2 కంపెనీలోనే కొనసాగింది.

కా॥ రత్న 2010లో కమిటీ అనుమతితో కా॥ మల్లేష్‌ను పెళ్లి చేసుకుంది. కా॥ రత్న నాలుగున్నర సంవత్సరాలు జైల్లో ఉన్నప్పటికీ ఒకరిపై ఒకరు విశ్వాసంతో వేచిఉండి బయటకు వచ్చిన తర్వాత మళ్లీ కలిసి అమరులయ్యే వరకు ఆదర్శ దంపతులుగా వున్నారు.

కా॥ రత్న పార్టీలోకి వచ్చిన తర్వాత చదువు నేర్చుకున్నది. మిలటరీ క్యాంపుల్లో పాల్గొని తన పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ, రాజకీయాలను శ్రద్ధగా నేర్చుకుంటూ తోటి కామ్రేడ్స్‌కు, ప్రజలకు చెప్పేది. వేరే ప్రాంతం పోయినప్పుడు అక్కడ ప్రజలతో కలిసి అనేక పనులలో పాల్గొంటూ అక్కడ భాష నేర్చుకుని వారితో మాట్లాడేది.

2 మార్చ్ 2018లో పూజార్ కాంకేర్ అటవీప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కా॥ రత్న శత్రువును ప్రతిఘటిస్తూ వీర మరణం పొందింది.

## సాహసి కామ్రేడ్ పాయికే (లలిత)

కామ్రేడ్ ఏముల పాయికే (లలిత) ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా (పశ్చిమ్‌బస్తర్, గంగులూర్ ఏరియా) ఆవునార్ గ్రామంలో జన్మించింది. ఏముల కొయ్యాలు, లచ్చి దంపతులకు మొదటి సంతానం. కా॥ పాయికేకి తమ్ముడు కూడా ఉన్నాడు. తన చిన్నతనంలోనే తల్లి అనారోగ్యంతో మరణించింది తల్లి చనిపోవడంతో ఆలనా పాలనంతా చిన్నమ్మ, చిన్నాన్నలే చూస్తూ, తల్లి లేని లోటు తీర్చారు.

కా॥ లలిత మొదట సీఎన్ఎమ్‌లో పనిచేసి 2013 డిసెంబర్‌లో పూర్తికాలం కార్యకర్తగా దళంలో చేరింది. నాయకత్వానికి రక్షణ కోసం 2014లో తనను పార్టీ బదిలీ చేసింది.

దళంలో చేరిన తర్వాతే పట్టుదలతో చదువు నేర్చుకుంది. దళంలో డాక్టర్‌గా, సెంట్రీ వంటి తనకు అప్పగించిన బాధ్యతను ఎంతో ఓర్పుతో చేసేది. తోటి కామ్రేడ్స్‌తో, ప్రజలతో మర్యాదగా మాట్లాడేది. క్రమశిక్షణ, కష్టపడే తత్వం, ఓపిక, దృఢ సంకల్పం కా॥ లలితలో బాగా ఉండేవి.

2018 మార్చి 2 తేదీన పూజారి కాంకేర్ వద్ద జరిగిన గ్రేహౌండ్స్ పోలీసులు చుట్టివేత దాడిలో కా॥ లలిత వీరోచితంగా పోరాడుతూ నాయకత్వాన్ని రక్షించి తను అమరత్వం చెందింది. కా॥ లలిత ఆశయాలను తుదికంటా కొనసాగిద్దాం.

### పాలబుగ్గల పసిడి మొగ్గ కామ్రేడ్ ఉండం జోగి (లలిత)కు లాల్‌సలాం

కా॥ ఉండం జోగి (లలిత) సుక్మా జిల్లా, కుంటా బ్లాక్, జేగురుగొండ పోలీసుస్టేషన్ పరిధిలోని బికిడం గ్రామంలో ఇద్దరు అన్నలకు తోడబుట్టిన ముద్దుల చెల్లెలుగా కా॥ లలిత 17 సంవత్సరాల క్రితం పుట్టింది. కా॥ లలిత చిన్న తనంలోనే తండ్రి అనారోగ్యంతో మరణించాడు. అప్పటి నుండి కా॥ లలితను వాళ్ల అమ్మతో పాటు

# కల్లెడ అమరులకు జోహార్లు



కా॥ అయితు



కా॥ చందు



కా॥ విమల

2017 డిసెంబర్ 6న గడిచిరోలి కల్లెడ వద్ద జరిగిన శత్రు దాడిలో అహిరి, సిరొంచ, ఆదిలాబాద్‌కు చెందిన పోరుబిడ్డలు మొత్తం 8 మంది అమరులయ్యారు. ఉదయం 6.30 గం॥లకు గుట్ట దిగి వస్తున్న దళంపై పక్కా సమాచారంతో పోలీసులు ఆంబుష్ కూర్చుని ఫైరింగ్ చేసారు. ఈ దాడిలో సీ-60 కమాండోలు 4 బ్యాచ్‌లు పాల్గొన్నారు.

భారత ప్రభుత్వం ఈ దేశసంపదను సామ్రాజ్యవాద, పెట్టుబడిదాలరు ధారాదత్తం చేయడం కోసం నేడు అధికారంలో ఉన్న హిందూ మతోన్మాద బీజేపీ మోడీ ప్రభుత్వం అనేక పథకాలనురచిస్తూ మోసపూరిత పథకాలను అమలు చేస్తుంది. మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులను, ప్రధానంగా మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో 'సమాధాన్-2022' పేరుతో పెద్ద ఎత్తున సైన్యాన్ని మోహరించి ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్ సహాయంతో బూటకపు ఎన్‌కౌంటర్లలో అనేక మంది యువతీ-యువకులను ఆదివాసీ ప్రజలను అన్యాయంగా చంపుతుంది. ప్రజల మధ్య పనిచేస్తూ పోలీసులతో వీరోచితంగా పోరాడి అమరులైన కామ్రేడ్స్‌కు వినమ్రంగా జోహార్లుచెపుద్దాం! వారి ఆశయాన్ని ముందుకు తీసుపోదామని ప్రతినబూనుదాం!

---

ఇద్దరు అన్నయ్యలు అల్లారు ముద్దుగా పెంచుకున్నారు.

కా॥ లలిత బాలల సంఘంలో, తర్వాత మిలీషియాలో చేరింది. కా॥ లలిత 2016 సెప్టెంబర్‌లో పూర్తి కాలం కార్యకర్తగా సీఆర్‌సీ-2 కంపెనీలోకి వచ్చింది.

అతి కొద్ది కాలానికే కా॥ లలిత కూడా ప్రజల కోసం పోరాడుతూ ప్రాణాన్ని త్యాగం చేసి ఎందరో కామ్రేడ్స్‌కు ఆదర్శంగా నిలిచింది. కా॥ లలిత మనకు చూపించిన త్యాగనిరతిని ఎత్తిపడుతూ, తన ఆశయాన్ని మును ముందుకు తీసుకుపోదాం అని శపథం చేద్దాం!

## కామ్రేడ్ సోనీ ఆదర్శ జీవితం

కామ్రేడ్ మాడవి శాంతిది (సోనీ) బీజాపూర్ జిల్లా, భైరాంగఢ్ బ్లాక్, బెండోడ్ గ్రామంలో ఆదివాసి కుటుంబంలో జన్మించింది. కా॥ మాడవి శాంతికి తల్లిదండ్రులు, ఒక చెల్లి వుంది. ఇంటికి పెద్దకూతురు. వీరిది పేద కుటుంబం.

కా॥ మాడవి శాంతి ఇంటి వద్ద వుండి సంఘంలో పనిచేసింది. 18 సం॥రాలు నిండిన తరువాత 2012 డిసెంబర్‌లో దళంలో చేరింది. ఏరియాలో సప్లై దళంలో పనిచేసింది.

తర్వాత సీఓబీలోని కందమహల్ ఏరియాలో పనిచేసింది. అలాగే 2014 ఆగస్టులో నాయకత్వ రక్షణ దళంలో చేరింది.

కా॥ సోని 2016 ఫిబ్రవరి 5న కందమహల్ జిల్లా ఫైర్గ్యా పంచాయితీ డోడజోడీ ఎదురుకాల్పుల్లో, 2016 మే 12న కలహండి జిల్లాలో రాంపూర్ బ్లాక్ దన్నీ పంచాయితీ బోడ్‌బెడ గ్రామం వద్ద రాజకీయ క్లాసులు జరుగుతొన్న సమయంలో శత్రువు రాత్రికి రాత్రి వచ్చి దాడి చేశాడు. ఈ దాడిని తిప్పికొట్టడంలో, 2016 డిసెంబర్ 2వ తేదీన పీఎల్‌జీఏ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయంలో ఇన్‌ఫార్మర్ ఇచ్చిన సమాచారంతో మకాంపై ఎస్ఓజీ పోలీసులు దాడిచేసారు వాటిని తిప్పికొడుతూ తప్పించుకున్నది.

ప్రజల పట్ల అత్యంత విశ్వాసంతో వుండేది. విప్లవ రాజకీయాలు చెప్పడంతో పాటు పాట, నృత్యం ద్వారా ప్రజలకు పోరాట మార్గాన్ని అర్థం చేయించేది. కొత్త ప్రాంతాలకు వెళ్లినప్పుడు గ్రామాలపై ప్రజలపై టెర్రయిన్‌పై చాలా త్వరగా పట్టును సంపాదించేది. కా॥ సోనీ నాయకత్వ కామ్రేడ్స్‌ను రక్షించడానికి ధైర్య సాహసాలతో పోరాడింది. సోని తన నులివెచ్చని నెత్తురు ప్రజలకోసం ధారపోసి గడ్డు పరిస్థితిని అధిగమించే స్ఫూర్తినిస్తుంది.

**ప్రజాయుద్ధంలో** అనుభవం గడించి, నాయకత్వ స్థాయికి ఎదిగిన ముఖ్యమైన కామ్రేడ్స్ అమరులు కావడం 2వ కంపెనీకి, మొత్తం కమాండ్‌కు తీవ్రనష్టం. అయితే ఇది తాత్కాలికమే. గాయపడిన వాళ్లు కోలుకుని వారి వారి స్థానాల్లోకి, బాధ్యతల్లోకి వచ్చారు. ప్రజాయుద్ధంలో అమరులు నిర్వహించిన కర్తవ్యాలను కొనసాగించడానికి కొత్త వాళ్లు వస్తూనే ఉన్నారు. ఈ సంఘటన జరిగిన కొన్ని రోజులకే శత్రువుకు సమాచారం ఇచ్చిన భరత్‌ను, దువ్వల్ రఘును ప్రజాగెరిల్లా దళం ఖతం చేసింది. మే 20న ప్రజాకోర్టు తీర్పు మేరకు చిన్నకోసాల్‌ను ఖతం చేసారు. ఉద్యమం ముందుకే సాగుతుంది. ప్రజలు పోరాడుతూనే ఉన్నారు. అంతిమ విజయం ప్రజలదే. ప్రజాయుద్ధ వీరులు, వీరవనితలు మృత్యుంజయులు. ✦



కా॥ అఖిల



కా॥ రాము



కా॥ సరిత



కా॥ సీత

### కా॥ అయితు (అశోక్ పెందాం) జీవిత చరిత్ర

కా॥ అయితు 35 సంవత్సరాల క్రితం అహిరి మండలం, లింగంపల్లి గ్రామంలో జన్మించాడు. కా॥ అయితుకి ముసలి తల్లిదండ్రులు, భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కా॥ అయితు గ్రామ సంఘంలో, మిలీషియాలో 2001 నుండి 2007 వరకు పనిచేసాడు. కా॥ అయితు 2001లో పార్టీ సభ్యునిగా తీసుకుంది. 2007లో పూర్తికాలం కార్యకర్తగా పార్టీలోకి వచ్చాడు. కా॥ అయితు అహిరి-సిరివంచ ఏరియా కమిటీ సెక్రెటరీగా, సిరివంచ కమాండర్‌గా పనిచేసాడు.

కా॥ అయితును పోలీసులు పట్టుకుని కొట్టినా, చంపుతామని బెదిరించినా భయపడక ఎంతో ధైర్యంగా పట్టుదలతో నిలబడి పనిచేసాడు. కా॥ అయితు మొదటి నుంచి చివరి వరకు తన ప్రాణం పోయేవరకు 20 సం॥రాల పాటు భారత విప్లవోద్యమంలో దున్నేవారికే భూమి, జల్-జంగల్-జమీన్‌పై అధికారం ప్రజలదే అన్న లక్ష్యానికి కట్టుబడి దాన్ని నెరవేర్చాడానికి కృషి చేసాడు.

కా॥ అయితు అలసటనేది లేకుండా నమ్రతతో పనిచేసేవాడు. అందరితో ఆప్యాయంగా ఎవరు ఏ పనిచెప్పిన ఓపికతో చేసేవాడు. ఆదర్శమైన ప్రజానాయకునిగా ఎదిగిన కామ్రేడ్ అయితు.

### కా॥ చందుకు జోహార్లు!

కా॥ చందు బామ్రాగడ్ మండలం, కొండే గ్రామంలో తల్లిదండ్రులకు మొదటి సంతానంగా జన్మించాడు. కా॥ చందుకు తమ్ముడు ఉన్నాడు.

కా॥ చందు చేతనా నాట్య మంచ్‌లో పనిచేసాడు. 2007లో పూర్తికాలం కార్యకర్తగా వచ్చాడు. అహిరి ఏరియా కమిటీ సభ్యుడుగా పనిచేసాడు. ఎక్కువ కాలం సిరివంచ ప్రాంతంలో పనిచేసాడు. సిరివంచ దళంకు డిప్యూటీ కమాండర్‌గా ఉన్నాడు.

కా॥ చందు శత్రువు కళ్లుగప్పి గ్రామాలకు వెళ్లి పనులు చేయడం, బరువు మోయడంలో ముందుండేవాడు. కా॥ చందు ఎక్కువ కాలం సిరివంచ ప్రాంతంలో విప్లవోద్యమ కార్యకలాపాలను విస్తరించేందుకు దృఢ సంకల్పంతో ప్రయత్నించాడు.

### కా॥ విమల (మున్ని) జీవిత చరిత్ర

బీజాపూర్ జిల్లా పశ్చిమ బస్తర్-దక్షిణ బస్తర్ బాసగూడ బ్లాక్, బార్దర్ గ్రామంలో తల్లి లక్ష్మి తండ్రి లచ్చు దంపతులకు కోర్సావారి ఇంటిలో తొలిసూరి బిడ్డగా కా॥ విమల జన్మించింది. కా॥ విమల చిన్నప్పుడు తండ్రి అనారోగ్యంతో కన్ను మూసాడు. తర్వాత కా॥ విమల తల్లితో కోర్మా గ్రామంలో తన మేన మామల వద్ద పెరిగింది. కా॥ విమలకు ఒక తమ్ముడు ఉన్నాడు.

2002 బాలల సంఘంలో, 2003లో చైతన్య నాట్యమంచ్‌లో, 2004 మిలీషియా నిర్మాణంలో, 2004 మహిళా సంఘంలో పనిచేసింది. 2005లో కా॥ మున్ని పూర్తికాలం కార్యకర్తగా గంగులూరు ఏరియా దళ సభ్యురాలుగా చేరింది. 2005 నవంబర్‌లో కా॥ మున్ని పార్టీ నిర్ణయం మేరకు విస్తర్ణ ప్రాంతం తెలంగాణకు వివిధ నిర్మాణాలలో పనిచేసింది. 2006లో అప్పటి నిర్బంధం పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ పార్టీ పీఎల్‌జీఏ బలోపేతంకై కంబార్ట్ పీఎల్ నిర్మాణం చేసింది. ఈ నిర్మాణంలో కా॥ మున్ని తీసుకోవడం జరిగింది. 2006లో పీఎల్ కేకేలో వాళ్లతో కలిసి ఉద్యమ విస్తరణపై తెలంగాణకు గోదావరి, అవతల ప్రజా సంబంధాల పునరుద్దరణకై కృషి కార్యక్రమంలో విమల పాల్గొన్నది. 2010లో ఏసీఎమ్‌గా తీసుకోవడం జరిగింది. పార్టీ కమిటీ నిర్ణయం మేరకు టైలర్ టీంలో కొద్దికాలం, 2011 కంబార్ట్ పీఎల్‌లో, 2010లో, ఇంద్రవెల్లి ఏసీఎమ్‌గా 2013 నుండి 15 వరకు మంగి ఏరియా డిప్యూటీ బాధ్యతలు చేపట్టింది. కా॥ విమల అనేక పోలీసు ఫైరింగ్‌లను, దాడులను తిప్పికొడుతూ తప్పించున్నది. 2016లో మంగి కమాండర్ బాధ్యతలు చేపట్టింది.

కా॥ మున్ని మిలీషియా కామ్రేడ్‌ను చంపి పారిపోతున్న పోలీసులపై మైన్ పేల్చి శత్రు మూకలను గాయపరిచడంలో, 2007లో సంయుక్త కమాండ్ కింద టీసీ.ఓసీ కార్యక్రమంలో శత్రువు మూకలపై మోబైల్లోనే మైన్స్ పేల్చి, శత్రువును తరిమిన ఘటనలో, కిష్టారం కంబార్ట్ పీఎల్ టీసీఓసీలో పాల్గొని మరాయి గూడెం క్యాంపుపై దాడి చేసిన ఘటనలో, పాల్గొన్నది.

కా॥ విమల పార్టీ అప్పజెప్పిన ఏ బాధ్యతనయినా ఎంతో నేర్పుతో చేసేది. కా॥ విమల ఏ ప్రాంతంలో ఉన్నా వారితో కలిసిపోయేది.కా॥ విమల దళంలో డాక్టర్‌గా కామ్రేడ్స్‌కు వైద్య సేవలు అందించడంలో, దళంలో కామ్రేడ్స్‌కు చదువు నేర్పడం, రాజకీయాలు, మిలటరీ పరిజ్ఞానాన్ని పెంచే విధంగా తన కృషి ఉండేది. తోటి కామ్రేడ్స్‌తో కలుపుగోలుగా ఉంటూ అన్ని పనుల్లో బాధ్యతాయుతంగా పాల్గొంటూ అక్కడ ప్రజల, సభ్యుల విశ్వాసాన్ని పెంపొందించుకునేది. కా॥ విమల ఏ ప్రాంతానికి పోయినా అక్కడ ప్రజల భాష నేర్చుకుని, ఆ భాషలోనే వారికి రాజకీయాలు చెప్పి, వారిని పోరాటాల్లో పాల్గొనే విధంగా చైతన్య పరిచేది. ఏ ప్రాంతానికి పోయినా అక్కడ ప్రజలతో కలిసిపోయేది.

# కార్పొరేట్ విద్య-విద్యార్థుల ఆత్మహత్యలు

శాస్త్రీయ దృక్పథం మన జీవన విధానాన్ని భవిష్యత్‌ను అభివృద్ధి వైపుకు తీసుకుపోతుంది. జీవితంలో అత్యంత విలువైంది ఓటమి. ఇది చాలా పాఠాలను నేర్పుతుంది. గెలుపు ఎలా ఉండాలో బోధిస్తుంది.

బిల్‌గేట్స్ గంటకు 4 లక్షల 68 వేల డాలర్లు సంపాదిస్తున్నాడు. ముఖేష్ అంబానీ లాంటి వాళ్లు గంటకు వేల డాలర్లు సంపాదింస్తుంటే మన దేశంలో గంటకో విద్యార్థి ఆత్మ హత్య చేసుకుంటున్నాడు. ఇది చాలా బాధాకరమైన వాస్తవం. 2016 లో మన దేశంలో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల సంఖ్య 9, 474, 2014-16 మధ్యలో ప్రాణాలు తీసుకొన్న విద్యార్థుల సంఖ్య 26, 476 మంది. 2017 అక్టోబర్ నవంబర్ ఒక్క రెండు నెలల్లోనే రెండు తెలుగు రాష్ట్రాలలో కలిపి 47 మంది విద్యార్థులు శ్రీచైతన్య, నారాయణాల్లోనే ఆత్మహత్యలు చేసుకొన్నారు. అసలు విద్యారంగమే, బాల్యం నుండి మెరుగైన భవిష్యత్‌కు బాటలు వేయాల్సిన బడి ఇవ్వాల రాజకీయంగా, సాంఘీకంగా, సాంస్కృతికంగా సంక్షోభంలో చిక్కుకుంది. ప్రైవేటీకరణ, సరళీకరణ, వస్తు వినిమయ, జల్సా సంస్కృతులు విద్యార్థుల్ని సమాజానికి తమ కన్న తల్లిదండ్రులకు దూరం చేస్తూ భవిష్యత్‌ను అంధకారం చేస్తున్నది. మానసిక వికాసానికి తోడ్పడాల్సిన విద్య వ్యాపారంగా మారిపోయి మనిషిని చంపేసే స్థాయికి వెళ్లిపోయింది.

చదువు, ఆట పాటలు తప్ప మరో లోకం లేకుండా హాయిగా గడపాల్సిన విద్యార్థులు చావును వెతుక్కోవడానికి కారణం ఏమిటి? దీనికి ప్రధాన కారణం ఒత్తిడి. మార్కులకోసం, ర్యాంకుల కోసం తల్లిదండ్రులు, అధ్యాపకులు పెట్టే ఒత్తిడే విద్యార్థుల బలవన్మరణానికి ప్రధాన కారణం అవుతోంది. పిల్లలు మనుషులేనని వాళ్లకు ఇష్టా ఇష్టాలు, భావోద్వేగాలు ఉంటాయని తల్లిదండ్రులు, అధ్యాపకులు, సమాజం గుర్తించాలి. మీడియా వార్తల ప్రకారం ప్రైవేట్ లేదా కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివిన వారే ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే వారిలో ఆత్మహత్యలు చాలా తక్కువ దీనికి ప్రధాన కారణం ఒత్తిడి లేకపోవడం, పరీక్షలు వచ్చాయంటే

---

కా॥ విమల తన పాటలతో ప్రజలను ఎంతో ఆకట్టుకునేది. కా॥ విమల ఆరోగ్య సమస్యను ఎదుర్కొంటూనే దానిని లెక్కచెయ్యకుండా అన్ని పనుల్లో పాల్గొనేది. కా॥ విమల గుండ్రని ముఖంతో చిన్నగా నవ్వుతూ చూడచక్కగా ఉండేది. నిండుగా నిదానంగా ప్రవహించే నదిలా ఉండేది.

డిసెంబర్ 6న కల్లెడ అడవుల్లో శత్రువు మాటు దాడిలో శత్రువుతో పోరాడుతూ అమరురాలయ్యింది.

### కా॥ అఖిల

కా॥ అఖిల (మహరి ఆత్రం) అహిరి మండలం, కప్పవెంచ గ్రామంలో పుట్టింది. 2008లో పూర్తి కాలం కార్యకర్తగా పార్టీలోకి వచ్చింది. ప్లాటూన్-14లో సభ్యురాలు.

కా॥ అఖిల మహిళలకు జల్-జంగల్-జమీన్‌పైన అధికారం కోసం, తమ పిల్లలపై, సంపదపై అధికారం కోసం, పితృస్వామ్య అణచివేతకు, మహిళల విముక్తి కోసం, స్వేచ్ఛా, సమానత్వం, స్వతంత్రం కోసం, పీడనలేని సమాజం కోసం దానిని మార్చడానికి గొప్ప లక్ష్యంతో కృషి చేసింది. శత్రువు దాడుల మధ్య దృఢంగా నించుని పనిచేసింది. మహిళలకు విప్లవోద్యమ రాజకీయాలను ప్రచారం చేస్తూ, వారిని చైతన్య పరిచేది. పార్టీలో అందరితో కలిసిమెలిసి ఉండేది. సమస్యలు రాకుండా క్రమశిక్షణతో ఉండేది.

### కా॥ రాము, (అ) పూణెం, సోముడు జీవిత చరిత్ర

కా॥ రాము (కరణ్) పూణెం, సోముడు 1997లో పుట్టాడు. పశ్చిమ బస్తర్ డివిజన్ బీజాపూర్ జిల్లా గంగులూర్ బ్లాక్ కావడ గ్రామంలో పేద ఆదివాసీ కుటుంబంలో జన్మించాడు. పూణెం వారి ఇంటిలో రెండవ కొడుకు. కా॥ సోముడుకు అక్కా, చెల్లెలు, అన్న ఉన్నారు. తల్లిదండ్రులు పెట్టిన పేరు సోముడు.

కా॥ రాము బాలల సంఘంలో, మిలీషియాలో పనిచేసాడు. 2013లో పార్టీలోకి పూర్తికాలం కార్యకర్తగా వచ్చాడు. జిల్లా కమిటీ నాయకత్వ రక్షణగా, 2014లో సీసీఎమ్ గార్డుగా, కెవెమ్ డివిజన్ దళ సభ్యుడిగా పనిచేసాడు.

మిలీషియాలో పనిచేసినప్పుడు పెట్రోలింగ్‌కు వచ్చిన శత్రువుని దెబ్బతీయడంలో, చికాకు పరిచి వారు పారిపోయేటట్లు చేయడంలో ముందుండేవాడు. 2011లో టీసీఓసీలో భాగంగా బెజ్జూర్‌పల్లి ఫైరింగ్‌లో పాల్గొన్నాడు. కల్లెడ అడవుల్లో జరిగిన శత్రువు దాడిలో శత్రువుతో వీరోచితంగా పోరాడి తప్పించుకున్నాడు.

### కా॥ సీడాం సీతాబాయి జీవిత చరిత్ర

1987 లో కా॥ సిడ్డాం సీతాబాయి తల్లి భూలక్ష్మి, తండ్రి దేవ్‌రావులకు సిడ్డాం వారి ఇంటిలో మూడవ కూతురుగా జన్మించిన ఆదివాసీ ముద్దుబిడ్డ. కా॥ సీతాబాయికి ఇద్దరు అన్నలు, ఒక చెల్లెలు ఉన్నారు. 1989-90లో సీడ్డాం దేవ్‌రావ్, లక్ష్మిలు భూమి పరిష్కారానికై జిడిపల్లి నుండి యపాల గూడానికి వలస పోయారు. కా॥ సీతా కుటుంబం నిరుపేద కుటుంబం.

2002లో కా॥ సీతాబాయి పార్టీలోకి పూర్తికాలం కార్యకర్తగా వచ్చింది. చిన్న వయస్సు కావడంతో తీసుకోలేదు. ఆ తర్వాత కా॥ సీతాబాయి గ్రామ పార్టీ మహిళా సంఘంలో విప్లవ ఆదివాసి మహిళా సంఘంలో, 2011 తర్వాత తుడుందెబ్బ నాయకత్వాన ఆదివాసీ మహిళా పోరాట సమితి కింద పనిచేసింది. 2013లో కా॥ సీత పార్టీని ఎలాగైనా కలవాలనే ఉద్దేశంతో గడిచిరోలి, సిరవంచా, ఆదిలాబాద్ సరిహద్దు గ్రామమైన గడిచిరోలిలోని గ్రామ పార్టీని కలిసింది.

విప్లవ దృఢ సంకల్పంతో తన జీవన పోషణ కోసం అసంఘటిత కార్మికురాలిగా పనిచేసింది. అక్కడ కార్మికుల విశ్వాసాన్ని చూరగొన్నది. అందరితో కలుపుగోలుగా ఉండేది. పోరాట కథలను చెపుతూ తోటి వారిని విప్లవ ఉత్సాహంతో ఉంచేది. ప్రజా ప్రతిఘటన భూ పోరులో కా॥ సీతా పాత్ర కూడా ఉంది. ఫారెస్టు, పోలీసుల జులుం అణచడంలో మహిళాలతో పాటు కలిసి పోరాటాలకు నాయకత్వం వహించింది.

(మిగతా 38వ పేజీలో....)

విద్యార్థులకు ఓ గండమే. ఇన్ని మార్కులు రావాలి ఇంత ర్యాంకు రావాలంటూ ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా టార్గెట్ ఫిక్స్ చేస్తుంటారు. ఈ ధోరణి ప్రైవేట్ విద్యలోనే ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే పరీక్షల్లో ఫెయిల్ కావడం కాదు అసలు పరీక్ష రాయడానికి ముందే ఆత్మహత్యలు చేసుకునే సంఘటనలు పెరుగుతున్నాయి. ఒకప్పుడు పరీక్షా ఫలితాలు వచ్చిన తర్వాత విద్యార్థుల ఆత్మహత్యల వార్తలను పత్రికల్లో చదివేవాళ్లం. ఇప్పుడు పరీక్షల భయంతో ముందే ఆత్మహత్యలు చేసుకున్న వార్తలు చదవాల్సి వస్తోంది.

పిల్లలపై ఒత్తిడి చేయకపోతే వాళ్లు అందమైన బాల్యాన్ని ఆస్వాదించగలరు. తోటి పిల్లలతో ఆట పాటలకు అవకాశం ఇస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారు. జట్టు నాయకులుగా తయారవుతారు. ఎలాంటి సమస్య సవాళ్లు ఎదురైనా ఎదుర్కొనే ధీరులుగా ఎదుగుతారు. లేకపోతే భీరువుల్లా చావును వెతుక్కునే ప్రమాదం ఉంది. ఒత్తిడిని జయించలేని విద్యార్థులు చావులో మనశ్శాంతిని వెతుక్కునే ధోరణి పెరిగితే అది మన సమాజానికి మంచిది కాదు. దేశ భవిష్యత్తుకు మేలు చేసే పరిణామం కాదు. భావి పౌరులకు బతకడమే కష్టమై ఓ పరీక్షగా మారితే ఎలా?

మెకాలే విద్యావిధానాన్ని తొలగించాలని కనీసం 70 ఏళ్లుగా నినదిస్తున్నాం. విద్య కార్పొరేటీకరణగా కాషాయీకరణ కొనసాగుతున్నది. ద్రోణాచార్యులు అందించే వైదిక విద్య కొనసాగుతున్నది. పాలకులు పీడిత ప్రజలకు విద్యను అందకుండా చేసే నూతన విద్యా విధానాన్ని ప్రవేశ పెడుతున్నారు. బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదులు శాస్త్రీయ విద్యను నిరాకరిస్తున్నారు. జ్ఞానం అంతా వేదాలు, మహాభారతం, సంస్కృతం నుండి వచ్చిందని పెద్ద ఎత్తున అబద్ధ ప్రచారం చేస్తున్నారు. ఈ అబద్ధాన్ని నూతన విద్యా విధానం సమర్థిస్తున్నది. చార్వాక, లోకాయుత చెప్పిన భౌతికవాద తాత్విక చింతనలను నిరాకరిస్తున్నది.

ఏ దేశంలోనైనా మొదట లెక్కలు, సైన్స్, సాంఘిక శాస్త్రాలు ఏవైనా మాతృభాష ద్వారా చక్కగా నేర్చుకోవచ్చు. ఆ తర్వాత ఏ భాషనైనా నేర్చుకోవచ్చు. శాస్త్రీయ విద్యావిధానం అన్న నినాదాన్ని దశాబ్దాలుగా ఇస్తున్నాము. దానిని అర్థవలస-అర్థ భూస్వామ్య వ్యవస్థలో సాధ్యం కాదు. శాస్త్రీయ విద్య కోసం, సమాజ మార్పుకోసం జరుగుతున్న పోరాటంతోనే నిరంతరం జమిలిగా పోరాడుతూనే సాధించుకోగలం. ఇప్పుడు కౌమారంలోని పిల్లలు వందల సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకునే దయనీయమైన, వికృతమైన దోపిడి విద్యావ్యవస్థ మాత్రం తయారైంది. మన భారతదేశంలో 70 సం॥రాల అనంతరం విద్యారంగం లాభాల ప్రైవేటు వ్యాపార బురదలో పొర్లాడుతున్నది. లాభార్జనే, వ్యక్తి స్వార్థమే ధ్యేయంగా కార్పొరేట్ విద్య నూతన విద్యా విధానం పేరుతో కొనసాగుతున్నది. కార్పొరేషన్లకు, సామ్రాజ్యవాదానికి ఊడిగం చేసి బ్రతకమని విద్యార్థులకు పాలకులు విద్యాబోధన చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో బాల బాలికలందరికీ కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామనే హామీతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ గాలికెగిరిపోయింది. కామన్ స్కూల్ నా కల నా మానస పుత్రిక అన్న చంద్రశేఖర్‌రావు కల మోసపూరితమైనది. వివిధ సామాజిక వర్గాలకు కొన్ని గురుకుల పాఠశాలలను స్థాపిస్తూ దాన్నే కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య భాగమని చెపుతున్నారు. ప్రజలను మభ్య పుచ్చుతూ మోసం చేస్తున్నారు. దొడ్డిదారిలో ప్రైవేటీకరణకు పెద్ద పీఠవేస్తున్నారు. చివరికి ప్రైవేట్ యూనివర్శిటీల బిల్లును కూడా కేసీఆర్ టీఆర్ఎస్ ప్రభుత్వం ఆమోదించింది.

తెలంగాణ రాష్ట్రంలో ఏటా 64 వేల కోట్ల రూపాయల విద్యా వ్యాపారం కొనసాగుతున్నది. ఈ వ్యాపారం ఎల్‌కేజీ నుంచి పీహెచ్‌డీ వరకు జరుగుతోంది. ప్రధానంగా స్కూల్ ఇంటర్ స్థాయిలో ఎక్కువగా జరుగుతోంది. పాఠశాల విద్యలో 60 లక్షల మంది చదువుతుండగా, 32 లక్షల మంది ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారు. ఇంటర్మీడియట్‌లో 9 లక్షల మంది చదువుతుండగా, 7 లక్షల మంది ప్రైవేట్ కాలేజీల్లో చదువుతున్నారు. వీరిలో 2.40 లక్షల మంది కేవలం శ్రీచైతన్య, నారాయణ కాలేజీల్లో చదువుతున్నారు. ఈ రెండు సంస్థలు రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయాలను సైతం ప్రభావితం చేస్తున్నాయి.

శ్రీచైతన్య, నారాయణ సంస్థలు విద్యావ్యాపారంలో రాజులుగా కొనసాగుతుండగా గాయత్రి (17 బ్రాంచ్‌లు), రవీంద్ర భారతి (23 బ్రాంచ్‌లు), కాకతీయ కాన్సెప్ట్ స్కూల్స్ (64 బ్రాంచ్‌లు), రావుస్ (12 బ్రాంచ్‌లు), కే.సీ.ఆర్ కుటుంబానికి చెందిన వెలాసిటి (8 బ్రాంచ్‌లు) ఎన్ఆర్ఐ (12 బ్రాంచ్‌లు) వీటితో పాటు బ్రిలియంట్, గౌతమి, శ్రీమేధ, శ్రీవైష్ణవి, గీతాంజలి, తపస్య సీఎంఎస్ మొదలైన సంస్థలు పాఠశాల, కళాశాల స్థాయిలో విద్యా వ్యాపారం చేస్తున్నాయి. ఇవి కాక ఎల్‌కేజీలోనే 3 లక్షలపైగా ఫీజు వసూలు చేసే ఫిట్‌జీల లాంటి స్కూళ్లు మరో పక్క దోచుకుంటున్నాయి. మొత్తంగా పాఠశాల, ఇంటర్మీడియెట్ విద్య కార్పొరేట్ సంస్థలకు కాసులు కురిపిస్తోంది. శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థల్లో రోజుకు 16 గంటలు చదివిస్తూంటారు. కనీస వసతులుండవు ఎలాంటి నిబంధనలు పాటించరు. సరైన గాలి, వెలుతురు ఉండని గదుల్లో వందలాది మందిని కుక్కి రాత్రింబవళ్లు చదివిస్తున్నారు. దీనితో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. దృష్టిలోపం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రతి కార్పొరేట్ కాలేజీలో 70 శాతంపైగా విద్యార్థులు కళ్లజోడుతో కనిపించడం గమనించవచ్చు. రాత్రి పడుకునే ముందు తమ తల్లిదండ్రులని గుర్తు చేసుకుంటూ ఏడుస్తూ పడుకుంటారు. ఈ విద్యాసంస్థల్లో చదవలేక వందలాది మంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇన్ని ఇబ్బందులున్నప్పటికీ శ్రీచైతన్య, నారాయణ ఇంకా ఇతర విద్యాసంస్థల పట్ల ఆసక్తి రోజురోజుకు పెరుగుతున్నది. ఇందుకు ప్రభుత్వ విద్యపట్ల పాలకుల నిర్లక్ష్యమే కారణం. విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నప్పటికి చైతన్య, నారాయణ విద్యా సంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం వాళ్లకు అండగా ఉంటున్నది. చివరికి 28న కేసీఆర్ (టీఆర్ఎస్) కేజీ నుండి పీజీ ఉచిత విద్యకు తూట్లుపొడుస్తూ ప్రైవేట్ యూనివర్శిటీల బిల్లును కూడా ఆమోదించింది. ఉచితంగా అందాల్సిన విద్య ఖరీదైన సరుకుగా తయారయింది. కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయం ఎస్సీ, ఎస్టీ దళిత, వెనుకబడిన పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నది.

# ఓపెన్ కాస్టు బొగ్గు బావులు తవ్వకాలతో గ్రామాలు మాయమై కాలనీలు కనుమరుగై బొందల గడ్డగా మారుతున్న సింగరేణిప్రాంతం

తెలంగాణలో ప్రభుత్వం పిచ్చి తుగ్లక్ పథకాలతో సింగరేణి ప్రాంతాన్ని బొందల గడ్డగా మారుస్తున్నది. ఓపెన్‌కాస్టు బొగ్గు బావులతో వందల గ్రామాలు, కాలనీలు కనుమరుగవుతున్నాయి. వాతావరణ కాలుష్యంతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. రైతులు భూములు కోల్పోయినా యువత ఉపాధిలేక నిర్వాసితులు అవుతున్నారు. లెక్క చేయకుండా సింగరేణి యాజమాన్యం ఓపెన్‌కాస్టు బొగ్గు తవ్వకాలను కొనసాగిన్తున్నా పాలకులు పట్టించుకోవడంలేదు.



ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర పాలకులు సింగరేణి ప్రాంతాన్ని బొందల గడ్డగా మార్చారని టీ.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే ఓపెన్ కాస్టులను రద్దు చేసి భూగర్భ బావులను తవ్విస్తానని హామీలు ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన వెంటనే " ఓపెన్ కాస్టు బొగ్గు బావులకు అనుమతులు ఇచ్చి అందరిలాగే నేను కూడా ఓపెన్ కాస్టులను భూతంలాగా భ్రమించానని ఓపెన్ కాస్టు బొగ్గు బావులతోనే అధిక లాభాలు వస్తున్నాయి కనుక కొంత నష్టం భరించక తప్పదంటు కే.సీ.ఆర్.మాయ మాటలతో మోసం చేస్తున్నాడు.

ఓపెన్‌కాస్టు బొగ్గు బావుల తవ్వకాలతో గ్రామాలు, కాలనీలు కనుమరుగవుతాయి. సింగరేణి ప్రాంతం బొందల గడ్డగా మారుతుంది. భూగర్భ జలాలు అడుగంటి పోతాయి. రైతులు భూములు కోల్పోయి నిర్వాసితులవుతారు. యువత ఉద్యోగాలు దొరకక నిరుద్యోగులు అవుతారు. వేలాది కుటుంబాలు రోడ్డున పడుతాయనేది జగమెరిగిన సత్యం.

ఇంతటి విధ్వంసం సృష్టిస్తున్న ఓపెన్‌కాస్టు బొగ్గు బావులను రద్దు చేయాలంటు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, హక్కుల సంఘాల వాళ్లు, ఊరేగింపులు, ధర్నాలు, జీ.ఎం కార్యాలయాలను ముట్టడించి నిరసనలు తెలుపుతు ఆందోళనలు చేస్తున్నారు. ప్రభుత్వం ఉలుకు పలుకు లేకుండా "ప్రజల గోడువద్దు ఓపెన్‌కాస్టులే ముద్దు" అంటు సింగరేణి యాజమాన్యానికి అండగా వుండి ఓపెన్‌కాస్టు బొగ్గు బావులను తవ్విస్తూ సింగరేణి ప్రాంత ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుంది.

**సింగరేణికి పోరాటాల చరిత్ర వుంది త్యాగాల వారసత్వం వుంది**

తెలంగాణలో కార్మిక పోరాటాలకు పుట్టినిల్లు సింగరేణి అంటే ఆశ్చర్యపోవలసింది ఏమి లేదు. సి.కా.స నాయకత్వంలో సింగరేణి కార్మికులు సమరశీల పోరాటాలు చేసి కంపెనీ యాజమాన్యం మెడలు వంచి హక్కులు సాధించుకున్న ఘనమైన చరిత్ర వుంది. దోపిడీ పాలక

---

కార్పొరేట్ల లాభాలకోసం ప్రభుత్వాలు తాము అందించాల్సిన విద్యాబాధ్యతల నుండి వైదొలుగుతున్నాయి.

**విప్లవ పోరాటంలో భాగంగా విద్యారంగ ఉద్యమాన్ని కొనసాగించాలి.**

కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వరంగంలోనే నిర్వహించాలి. ఆ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి. కేజీ టూ పీజీ వరకు బాలబాలికలందరికి ఉచితంగా విద్యను అందించాలి. ఇంటర్ విద్య వరకు బోధన మాతృ భాషలో జరపాలి. గ్రంథాలయ భాషగా ఆంగ్లభాషను ప్రోత్సహించాలి. పాఠ్య పుస్తకాల్లో తెలంగాణ పోరాట యోధుల చరిత్రను చేర్చాలి. రైతాంగ సాయుధ పోరాటం, ఇంద్రవెల్లి ఆదివాసుల పోరాటం, సిరిసిల్ల జగిత్యాల జైత్రయాత్ర లాంటి వాటిని పాఠ్యాంశాలుగా చేర్చాలి. పూర్వ ప్రాథమిక విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించాలి. విద్యాసంస్థల్లో జరిగే బలవన్మరణాలకు యాజమాన్యాన్ని బాధ్యులనుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. విద్యాసంస్థల్లో లౌకిక ప్రజాస్వామ్య భావజాలాన్ని పెంపొందించే విధంగా పాఠ్యాంశాలు రూపొందించాలి. సంప్రదాయకంగా వస్తున్న మనువాద బ్రాహ్మణీయ పితృస్వామిక కులాధిక్యత పాఠ్యాంశాలను విద్యా ప్రణాళిక నుండి తొలగించాలి. మహిళా, ఆదివాసీ, మైనారిటీలను ప్రాంతాల వారిగా ఐటిఐ లాంటి సాంకేతిక విద్యా సంస్థలను విస్తృతంగా ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌళిక సదుపాయాలు కల్పించి, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేస్తూ, కావాల్సిన బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలి. అన్ని స్థాయిల విద్యా సంస్థల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి. తద్వారా సామాజిక బాధ్యతగా విద్యార్థులు సమాజ నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశాలు కల్పించాలి. డా॥ కొఠారి కమిటీ చెప్పినట్లు కేంద్ర, బడ్జెట్‌లో 10 శాతం, రాష్ట్రం బడ్జెట్‌లో 30 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలి. డా॥ కొఠారి కమీషన్ సూచనప్రకారం కామన్ స్కూల్ పద్ధతతిని ప్రవేశపెట్టాలి. పాఠశాల విద్యలో వ్యాయామ విద్యను తప్పని సరిచేసి, దానిని పటిష్టం చేయాలి. ప్రైవేట్ యూనివర్శిటీలకు అనుమతి ఇవ్వకూడదు.

కార్పొరేట్ కాలేజీల రద్దును కోరుతూ తెలంగాణాలో విద్యార్థినీ విద్యార్థులు, తల్లితండ్రులు వివిధ రూపాలలో ఆందోళనలు చేస్తున్నారు. శ్రీచైతన్య, నారాయణ కార్పొరేట్ సంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగి రాష్ట్రంలో ఆందోళనకర పరిస్థితి ఏర్పడింది. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కార్పొరేట్ సంస్థలకు అండగా ప్రభుత్వం పోలీసు బలగాల్ని పంపి దాడులు, అరెస్టులు చేయిస్తుంది. విద్యార్థుల ఆందోళనకు మద్దతునిద్దాం. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల అణచివేతను ఖండిద్దాం.

✦

వర్గాలు కార్మిక వర్గానికి విప్లవ నాయకత్వం లేకుండా చేయడానికి నిషేదం విధించి, నిర్బంధం పెంచి ఎన్‌కౌంటర్ పేరుతో సి.కా.స. కార్యకర్తలను హత్యలు చేసి సింగరేణిలో రక్తపుటేరులు పారించారు. సి.కా.స. కార్యకర్తల రక్తంతో ఎరుపెక్కిన సింగరేణి అగ్నిగుండంలా నిత్యం జ్వలిస్తూనే వుంది.

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని శ్రావణపల్లి, దుబ్బపల్లె, ఎర్రగుంటపల్లె గ్రామస్తులు ఓపెన్‌కాస్టులను వ్యతిరేకిస్తూ మా గ్రామాలను వల్లకాడుగా చేయవద్దని ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా కంపెనీ యజమానుల్ని వేడుకున్నా కనికరించకుండా సింగరేణి యజమానులు శంఖు స్థాపనలు చేసి శిలాపలకాలను పెట్టడంతో ఆగ్రహించిన గ్రామస్తులు శిలపలకాలను పగలగొట్టారు. సర్వేకు వచ్చిన అధికారులను తరిమికొట్టి ఊరేగింపుగా వెళ్లి జీ.ఎం ఆఫీసును ముట్టడించి ఆందోళన చేస్తే పోలీసులు లాఠీచార్జ్, అరెస్టులు చేసి అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టినా భయపడలేదు. మా గ్రామాలను విడిచేది లేదంటు రెండు సంవత్సరాల నుండి రిలే నిరాహారదీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి ఇప్పటి వరకు ఒక్క వాగ్దానాన్ని కూడా నెరవేర్చలేదు. సింగరేణి కార్మికుల బతుకుల్లో వెలుగులు నింపుతానని మసక బారుస్తుండు. కార్మికుల పిల్లలకు బంగారు బాటలు వేస్తానని బతుకులు లేకుండా చేస్తుండు. సింగరేణి కార్మికులు వారసత్వ ఉద్యోగాల కొరకు, డిస్మిస్ కార్మికులను ఉద్యోగాలలోకి తీసుకోవాలని, ఎంప్లాయిమెంట్‌ను పునరుద్దరించాలని, వివిధ డిమాండ్లతో పోరాడుతుంటే పోలీసులతో అణిచివేస్తుండు. సింగరేణిలో ఎన్నికలు ప్రకటించడంతో సింగరేణి బొగ్గుగని కార్మిక సంఘాన్ని గెలిపించడం కోసం డిస్మిస్ కార్మికులను ఉద్యోగంలోకి తీసుకుంటామని, ఎంప్లాయిమెంట్‌ను పునరుద్దరిస్తామని వాగ్దానం చేసి ఆఘమేఘాల మీద చట్టపరంగా నిలవని వారసత్వ ఉద్యోగాల జీ.ఓ.ని తీసుకవచ్చి కార్మికులను మోసం చేసిండు. జీ.ఓ.ను కేంద్రం ఆమోదించడం లేదని, కోర్టు కొట్టివేసిందని మొసలి కన్నీరు కారుస్తూ, వారసత్వ ఉద్యోగాల ఊసెత్తడం లేదు. డిస్మిస్ కార్మికులను పట్టించుకోవడం లేదు. ఎంప్లాయిమెంట్ పునరుద్దరణ మాట మరిచిండు. ఓపెన్‌కాస్టు బొగ్గుబావులకు తెరలేపిండు.

ఓపెన్‌కాస్టు బొగ్గు బావుల తవ్వకాలతో తెలంగాణలోని సింగరేణి ప్రాంతంలో గ్రామాలు, కాలనీలు కనుమరుగై బొందల గడ్డలుగా మారుతుందని, ప్రకృతి విధ్వంసంతో పాటు మానవ విధ్వంసం జరుగుతుందని సింగరేణి ప్రాంత ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, హక్కుల సంఘాల వాళ్లు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి చెవికెక్కడం లేదు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి పట్టణాన్ని బొందల గడ్డగా మార్చే ఊళ్లకు ఊళ్లే మింగేస్తూ కాలనీలను కనుమరుగు చేసి ప్రకృతి బీభత్సం సృష్టించే ఓపెన్‌కాస్టు-2 తవ్వాకాలు మొదలైనాయి. భూనిర్వాసితులు, స్థానిక కాలనీవాసులు ఆందోళనలు చేపట్టి తవ్వకాలను అడ్డుకుంటున్నా సింగరేణి యాజమాన్యం లెక్క చేయకుండా బొగ్గు తవ్వకాలను కొసాగిస్తున్నది.

అత్యంత లాభాలతో నడుస్తున్న భూపాలపల్లిలోని కే.టి.కే. భూగర్భ బొగ్గుబావిని సింగరేణి యాజమాన్యం చేపట్టిన ఓపెన్‌కాస్టు తవ్వకాలతో పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. భారీ బ్లాస్టింగ్‌లతో ఇండ్లుకూలీ మీదపడి ఎప్పుడు చనిపోతామో అంటు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని బతుకుతున్నారు. నిత్యం బ్లాస్టింగ్‌లతో ధుమ్ము, దూళి, ఇతర భాష్పవాయువులు కలిసి వాతావరణ కాలుష్యం ఏర్పడి గుండె జబ్బులు, శ్వాసకోశవ్యాధులు, చర్మవ్యాధులతో పాటు రకరకాల జబ్బులు వచ్చే ప్రమాదం ఉన్నది. భూగర్భ జలాలు అడుగంటి తాగునీరు కూడా దొరకదని స్థానికులు ఆందోళన చేస్తున్నా సింగరేణి యాజమాన్యం పట్టించుకోకుండా తవ్వకాలు కొనసాగిస్తుంది.

భూపాలపల్లి కే.టి.కే. ఓపెన్‌కాస్టు బొగ్గుబావి తవ్వకాలతో గడ్డిగానిపల్లి, ఫిక్కర్‌గడ్డ, ఆకుదారివాడ, సెగ్గెంపల్లి, శాంతినగర్, హనుమాన్‌నగర్, కాకతీయకాలనీ, రాంనగర్, గాంధీనగర్‌తో సహా చుట్టుపక్కల గ్రామాలు కూడా కనుమరుగు అవుతున్నాయి. సింగరేణి యాజమాన్యం 98 ఎకరాల భూమిని సేకరించి మిగతా భూములను సేకరించకుండా పనులు మొదలు పెట్టడంతో భాధితులు ఆందోళన చేపట్టారు. ఓపెన్‌కాస్టు తవ్వకాలలో పోతున్న భూములన్నింటికి నష్టపరిహారం చెల్లించి భూపాలపల్లి దగ్గరలోనే ఇండ్లు కట్టుకునేలా స్థలాలు చూపించాలని డిమాండ్ చేస్తూన్నారు. గతంలో ఓపెన్‌కాస్టు-1 బొగ్గు తవ్వకాలతో కోల్పోయిన భూములకు ఇప్పటి వరకు నష్టపరిహారం చెల్లించలేదని నష్టపరిహారం కోసం రైతులు ఆందోళన చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోలేదు. భూనిర్వాసితులను దిక్కులేని వాళ్లను చేసింది. ఓపెన్‌కాస్టు-2 తవ్వకాలలో పోతున్న భూములకు నష్టపరిహారం చెల్లించి, ఇండ్ల స్థలాలను చూపించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి తవ్వకాలను చేపట్టాలని పనులను అడ్డుకుంటు నిరసనలు, ధర్నాలు, ఊరేగింపులు జీ.ఎం. ఆఫీస్ ముట్టడిలతో ఆందోళన చేపట్టారు.

**అనేక సం॥రాలుగా పరిష్కారం కాకుండా ఉన్న కార్మికుల డిమాండ్స్ ఈ విధంగా ఉన్నాయి**

వారసత్వ ఉద్యోగాలను వెంటనే ఇవ్వాలి. 10వ వేతన ఒప్పందం ఏరియర్స్ వెంటనే చెల్లించాలి. ఓపెన్‌కాస్టు బొగ్గు బావులను రద్దు చేయాలి. భూగర్భ గనుల తవ్వకాలు ప్రారంభించాలి. డిస్మిస్ కార్మికులను పనుల్లోకి వెంటనే తీసుకోవాలి. ఎంప్లాయ్ మెంటును పునరుద్దరించాలి. సింగరేణిలో ఖాళీగా ఉన్న 30 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ పద్దతులను రద్దు చేయాలి. మారు పేర్లను సవరించాలి. కార్పొరేట్ మెడికల్ బోర్డును సమావేశ పర్చాలి. కార్మికులకు కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలి. 10వ వేతన ఒప్పందం ప్రకారం ఐఐటీ, ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలలో చదువుతున్న కార్మికుల పిల్లల ఫీజు ఖర్చులు యాజమాన్యమే భరించాలి. సింగరేణి ఉద్యోగాల్లో కార్మికుల పిల్లలకు మొదటి ప్రాధాన్యత యివ్వాలి. సొంతింటి నిర్మాణం కోసం 10 లక్షల వడ్డీలేని రుణం ఇవ్వాలి. కార్మికులకు క్వార్టర్లు నిర్మిచాలి. పాత క్వార్టర్లకు రిపేరింగ్‌లు చేయాలి.

# కాళేశ్వరం ప్రాజెక్టు సొరంగాలలో కూలీల మరణ మృదంగం

**మృత్యు గృహాలుగా మారుతున్న సొరంగాలు సమాధులవుతున్న వలస కూలీలు.**

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు అధికారుల, కాంట్రాక్టర్ల, ఇంజనీరుల, పోలీసుల అవినీతి అక్రమాలతో డబ్బులు చేతులు మారుతూ మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నాయి.

పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలకు ఒరిగింది ఏమి లేదు. నీళ్లు, నిధులు, నియామకాలు మనవేనంటు అధికారంలోకి వచ్చింది. టీ.ఆర్.ఎస్ ప్రభుత్వం. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కాసులకు కక్కుర్తిపడి ప్రాజెక్టుల రీడిజైనింగ్ చేపట్టి వేల కోట్ల వ్యయాన్ని పెంచాడు. అనుయాయులకు కాంట్రాక్టులు ధారాదత్తం చేసి అవసరం లేని చోట కూడా ప్రాజెక్టులను కడుతూ కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడు.

పొరుగు రాష్ట్రాల నుండి పొట్ట చేతపట్టుకొని వచ్చిన వలస కూలీలు కాళేశ్వరం ప్రాజెక్టు సొరంగం పనుల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. కూలీలు ఇక్కడి వాళ్లు కాకపోవడంతో కాంట్రాక్టర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తున్నది. కార్మికులు స్థానికేతరులు కావడంతో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పట్టించుకోవడం లేదు. దీనితో పరాయిచోట వలస కార్మికుల ప్రాణాలకు విలువ లేకుండా పోతుంది.

కాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం ప్యాకేజి 7లో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. గత మూడేళ్లలో సొరంగ పనుల్లో మరణించిన కూలీలు పదుల సంఖ్యలో ఉన్నారు. కార్మికులు ఎందరు మరణించిన అడిగేవారు లేకపోవడంతో కాంట్రాక్టర్లు, అధికారులు సొరంగంలో బ్లాస్టింగ్ సమయంలో కనీసం భద్రత పాటించడంలేదు దీనితో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరిగిన వెంటనే విషయాన్ని బయటకు తెలియకుండా గోప్యంగా వుంచుతున్నారు. సొరంగంలో మరణించిన వారి వివరాలు తోటి కార్మికులకు తెలియనీయకుండా పోలీసు అధికారులకు పోలీసులకు లంచాలు ఇస్తున్నారు. శవాలను చికిత్స పేరుతో పెద్దపల్లి, కరీంనగర్ ప్రభుత్వ అసుపత్రులకు తరలించి అక్కడి నుండి నేరుగా శవాలను వారి గ్రామాలకు పంపిస్తున్నారు. నష్టపరిహారం ఇవ్వకుండా కుటుంబ సభ్యులను బెదిరించి విషయాన్ని బయటకు రాకుండా చేస్తున్నారు. ముఖ్యమంత్రి, అల్లుడు కలిసి వేల కోట్ల రూపాయలతో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతల పథకానికి నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే పనులు చేయిస్తున్నారు.

సొరంగాలు తవ్వుతున్నప్పుడు రక్షణ చర్యల్లో భాగంగా బరువువుండే రాళ్లు పడకుండా వుండేందుకు రాక్‌బెల్టును ఏర్పాటు చేయాలి. ఇది నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిజం పర్యవేక్షణంలో జరగాల్సి వుండగా కమీషన్లకు కక్కుర్తిపడ్డ కేసిఆర్, ఆంధ్ర పెట్టుబడిదారులు రక్షణ చర్యలను గాలికి వదిలేయడంతో కాంట్రాక్టు కంపెనీలు ఇష్టా రాజ్యంగా పనులు చేయిస్తూ కూలీల ప్రాణాలు తీస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడల్లా బయటకు రాకుండా కంపెనీ ప్రతినిధులు స్థానిక పోలీసులకు, సంబంధిత అధికారులకు లంచాలు ఇచ్చి నోళ్లు మూయిస్తున్నారు. రెండు నెలల క్రితం పెద్దపల్లి మండలానికి చెందిన యువకుడు మరణించినప్పుడు కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన చేయగా నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకున్నారు. కొన్ని సార్లు మరణించిన కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వకుండా స్థానిక నాయకులతో, పోలీసులతో బెదిరింపులు చేస్తున్నారు. సొరంగం పనులలో ప్రమాదాలకు గురై మరణించే కూలీలు ఎక్కువ మంది ఝార్ఖండ్, అస్సాం, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాలకు చెందిన వలస కూలీలు కావడంతో అడిగేవారు లేక కాంట్రాక్టర్లు ఇష్టా రాజ్యంగా పనులను నడిపిస్తున్నారు.

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో తిప్పాపూర్ వద్ద సొరంగంలో పని చేస్తున్న వలస కూలీలు ప్రమాదం జరిగి ఆరుగురు మరణించారు. ప్యాకేజి-6 వద్ద జరిగిన ప్రమాదంలో ఐదుగురు కార్మికులు గాయపడ్డారు. మల్లాపూర్ వద్ద జరిగిన ప్రమాదంలో ఒక్కరు మరణించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 7లో సొరంగంపై కప్పు కూలి అస్సాం రాష్ట్రానికి చెందిన కార్మికుడు మరణించాడు. ప్యాకేజీ 10లో సొరంగం కప్పు కూలి ఏడుగురు వలస కూలీలు మరణించారు. నందిమేడారం వద్ద సొరంగంలో ఆరుగురు కూలీలు గాయపడ్డారు. నిత్యం సొరంగంలో ప్రమాదాలు జరుగుతూ కార్మికులు గాయపడ్డా, మరణించినా అడిగే నాథుడు లేక ప్రభుత్వం పట్టించుకోక కాంట్రాక్టర్లు, అధికారులు, ఇంజనీరులు రక్షణ చర్యలను గాలికి వదిలి కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

సిరిసిల్ల జిల్లా తిప్పాపూర్ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు సొరంగం పనుల్లో బుధవారం ఉదయం 9 గంటలకు పైకప్పు కూలి ఏడుగురు కూలీలు అక్కడికక్కడే చనిపోయారు. మృతుల శరీర భాగాలు నుజ్జు నుజ్జయి

**స్థానిక ప్రజల డిమాండ్స్ ఈ విధంగా ఉన్నాయి**

ఓపెన్‌కాస్టు బావుల తవ్వకాలలో భూములు కోల్పోతున్న రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలి. ఓపెన్ కాస్టు బొగ్గు బావుల తవ్వకాలతో కనుమరుగు అవుతున్న గ్రామాల ప్రజలకు భూపాలపల్లి దగ్గరలోనే ఇండ్లు కట్టుకునేలా స్థలాలు చూపించాలి! ఓపెన్ కాస్టు బొగ్గు బావులతో భూనిర్వాసితులైన కుటుంబాలలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ఓపెన్ కాస్టు బొగ్గు తవ్వకాలలో కోల్పోయినా భూములకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి.

కార్మికులారా! అమరుల త్యాగాలను స్మరించుకుంటు పోరాటాల వారసత్వం కొనసాగిద్దాం. సింగరేణి ప్రాంతాన్ని బొందల గడ్డగా మారుస్తూ భావితరాలకు భవిష్యత్తు లేకుండా చేస్తున్న దోపిడీ పాలక వర్గాలను సమరశీల పోరాటాలతో ఎండగడదాం. సింగరేణి యాజమాన్యం మెడలు వంచి కార్మిక శక్తిని చాటి చూపుదాం. సింగరేణి ప్రాంతాన్ని కాపాడుకుందాం. సమరశీల పోరాటాలే ఏకైక మార్గం. పోరాడితే పోయేది ఏమి లేదు. సింగరేణి ప్రాంతం రక్షించుకోవడం కోసం పోరాడుదాం.

ప్రజలారా! సింగరేణి ప్రాంత ప్రజల కార్మికుల పోరాటాలకు అండగావుందాం. మన బాధ్యతను నెరవేర్చుకుందాం. దోపిడీ పాలక వర్గాలకు, సింగరేణి యాజమాన్యానికి తెలంగాణ ప్రజల పోరాట సత్తాచాటుదాం. అంతిమ విజయం మనదేనని నిరూపిద్దాం! ✦

గుర్తు పట్టడానికి వీల్లేకుండా మారిపోయాయి. సొరంగంలో బండలను తొలిగించడానికి రక్షణ చర్యలు పాటించకుండా నిర్లక్ష్యంతో జిలెటిన్లతో పేల్చిన కాంట్రాక్టర్లు, అధికారులు, ఇంజనీర్లు కలిసి ఏడుగురు ప్రాణాలను బలితీసుకున్నారు. బలైన కార్మికుల్లో ఒక్కరు తప్ప మిగతా ఆరుగురు పొరుగు రాష్ట్రాలకు చెందిన వారే. ఝార్ఖండ్‌లోని తూర్పు సింగ్భుమ్ జిల్లా జందా గ్రామానికి చెందిన హికిమ్ హడ్సా (26), సిందేగా జిల్లా రాంజోల్ గ్రామానికి చెందిన గాట్మాటొప్నా (38), ముస్సానికి చెందిన బుదాన్ సోరెన్ (36), ఒడిశాలోని గంజాం జిల్లా బగ్‌బిన్‌పూర్‌కు చెందిన రామకృష్ణన్ సాహు (35), ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా సాత్‌పూర్‌కు చెందిన హరిచథ్ నేతన్ (35), పశ్చిమ బెంగాల్‌లోని బర్ద్వాన్ జిల్లాకు చెందిన జితేందర్‌కుమార్ (25), జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగుకు చెందిన యాసం సందీప్ (25) మరణించారు.

హైదరాబాద్‌కు తాగునీరందించేందుకు తల పెట్టిన కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు బృహత్తర కార్యక్రమమని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం సొరంగాలు మృత్యు గృహాలుగా మారి వలస కూలీలను సమాధి చేస్తుంటే రక్షణ చర్యలు చేపట్టకుండా భారీ ప్రాజెక్టుల నిర్మాణంలో కూలీల ప్రాణాలు పోవడం పెద్ద విషయం కాదని, కూలీల ప్రాణాలకు విలువ లేదనే రీతిలో వ్యవహరిస్తున్నారు. బతుకు దెరువు లేక ఉపాధి కోసం పొట్టచేతపట్టుకొని ఇతర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు సొరంగాలలో పని చేస్తూ ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారు. మరణించిన కార్మికుల సమాచారాన్ని బయటి ప్రపంచానికి తెలియకుండా అధికారులు జాగ్రత్తపడుతున్నారు. గుట్టుచప్పుడు కాకుండా శవాలను దాచి, రహస్యంగా వారి కుటుంబ సభ్యులకు పంపి చేతులు దులుపుకుంటున్నారు. మరణించిన వారికి వచ్చే ఇన్సూరెన్స్ డబ్బులు నష్టపరిహారాన్ని అధికారులు, ఇంజనీరులు, పోలీసు వాటాలు పంచుకొని జలసాలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా తెలంగాణ ప్రభుత్వం ఏమి తెలియనట్టు కపటి నిద్ర నటిస్తుంది.

ఈ ఏడాది జులైలోనే కాలేశ్వరం నుండి పంటపొలాలకు నీళ్లందిస్తానని గప్పాలు పలుకుతున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఈ పనులు వేగవంతం చేసాడు. అల్లుడు నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు నిత్యం ఈ సొరంగ మార్గాలను, పైపులైనులను సందర్శించి పనులు తొందరగా కావాలని ఇంజనీర్లను, కూలీలను వత్తిడి చేస్తాడు. ఇదంతా ప్రగతిభవన్‌లో సీసీ కెమెరాల ద్వారా కేసీఆర్ నిత్యం వీక్షిస్తుంటాడు. ఈ ఆర్భాటం అంతా ఎన్నికల్లో ఓట్ల సంపాదనకు, అధికారంలో ఉన్నప్పుడే కమీషన్లు, డబ్బులు, వెనుకేసుకొనే ప్రయత్నాలే తప్ప ఇందులో ఏ మాత్రం నిజాయితీ లేదు. తెలంగాణ ప్రజలను మోసం చేయడంతో పాటు కూలీల మరణ మృదంగంకు కారణమవుతున్నారు. ఈ ప్రాజెక్టులను దేశంలోని బూర్జువా నాయకులు, రాష్ట్రంలో టీఆర్ఎస్ బంట్లు, గవర్నర్ నరసింహన్ నుండి విద్యా సాగర్‌ల వరకు పొగుడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటున్నారు. నీళ్లుకు బదులు..., ప్రజల నోట్లో మన్నుపడక తప్పదు. చంద్రశేఖర్‌రావు బీరాలు బహిర్గతమై తెలంగాణ ప్రజల కోపాగ్నికి గురికాక తప్పదు.

ప్రజాలారా! బతుకుదెరువు కోసం పొట్ట చేత పట్టుకొని కాళేశ్వరం ప్రాజెక్టు సొరంగాలలో పని చేస్తున్న వలస కూలీలకు అండగావుందాం. ప్రాణాలు కాపాడుదాం. ప్రభుత్వాన్ని ఎండగడుదాం. కాంట్రాక్టర్ల మెడలు వంచుదాం.

కాళేశ్వరం ప్రాజెక్టు సొరంగాలలో రక్షణ చర్యలు చేపట్టడంలో భాగంగా టన్నుల బరువుండే రాళ్లు పడకుండా రాక్ బెల్టులను ఏర్పాటు చేయాలి. నేషల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిజం పర్యవేక్షణలో సొరంగం పనులు జరిగేలా చూడాలి. డైరెక్టర్ ఆఫ్ మైన్ సేఫ్టీ అధికారి పర్యవేక్షణలో పనులు నిర్వహించాలి. రక్షణ చర్యలు పాటించని కాంట్రాక్టు కంపెనీల లైసెన్స్‌లు రద్దు చేయాలి. విధి నిర్వహణలో ప్రమాదం జరిగిన వెంటనే కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలి. గాయపడ్డ కార్మికులు కోలుకునేంత వరకు కాంట్రాక్టు కంపెనీలే బాధ్యత వహించాలి. మరణించిన కార్మికులకు ఇన్సూరెన్స్ వెంటనే చెల్లించాలి. నష్టపరిహారం 25 లక్షలు ఇవ్వాలి. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి వలస కార్మికుల హక్కులకై వుద్యమిద్దాం! ✦

---

(....33వ పేజీ తరువాయి)

తన 30 ఏళ్ల జీవితంలో నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంలో భూమి, భుక్తి విముక్తి పోరాటాలను వింటూ పాల్గొంటూ రాటుదేలిన కా॥ సీతాబాయి ఆదర్శజీవితం గడుపుతూ తన విప్లవ ప్రయాణంలో 2017, డిసెంబర్ 6న కల్లెడ అడవిలో జరిగిన శత్రువు దాడిలో వీరమరణం పొందింది.

కా॥ సీతాబాయి అమర హై!

అమరుల ఆశయాలను కొనసాగిద్దాం!

## కా॥ కమల

కా॥ కమల వద్దే (సరిత) బీజాపూర్ మండలం, కొండేలో వద్దే కుటుంబంలో జన్మించింది. 2009లో పూర్తికాలం కార్యకర్తగా వచ్చి 2011-2016 వరకు కంపెనీ-9లో సభ్యురాలుగా పనిచేసింది. తరువాత విప్లవోద్యమం అవసరాల కోసం గడిచిరోలి జిల్లా వెళ్లింది. 2016లో ప్లాటూన్-7, 2017లో అహిరి పిఎల్-14 సభ్యురాలుగా పనిచేసింది.

సరిత అన్ని పనుల్లో బాధ్యతగా చేసేది. పురుషులతో పోటీగా బరువులు మోసేది. ఏ ప్రాంతానికైనా వెళ్లి (పార్టీ ఆదేశం) పని చేయాలనే దృఢ సంకల్పం వున్న కామ్రేడ్.

## కా॥ శైల కోవాసీ

కా॥ శైల బాస్రాగడ్ మండలం, పొక్కూర్ గ్రామంలో కోవాసీ కుటుంబంలో జన్మించింది. 2015లో పూర్తికాలం కార్యకర్తగా పార్టీలోకి వచ్చింది. కొన్ని రోజులు పెరిమిలి దళంలో, తరువాత కంపెనీ-10లో, ప్లాటూన్-14లో సభ్యురాలుగా పనిచేసింది.

కా॥ శైల చిన్నప్పటి నుండి విప్లవోద్యమ రాజకీయాలతో పెరిగి పెద్దదయ్యింది. కా॥శైల తన చివరి శ్వాసవరకు విప్లవోద్యమంలో ఉండి పనిచేసింది. కా॥ శైల చాలా ఉత్సాహంతో పనుల్లో బాధ్యతగానే చేసేది. నేర్చుకోవాలనే తపన నవ్వుతూనే అందరితో మంచిగా ఉండేది. ✦

(....51వ పేజీ తరువాయి)
కొనసాగిస్తున్నాయి తప్పా పరిష్కారం చూపించడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం మాత్రం న్యాయం కోసం పోరాడుతున్న ఆదివాసులను మావోయిస్టుల బూచి చూపి అణచివేయచూస్తున్నది. ఇంత పెద్ద ఎత్తున ఉద్యమం కొనసాగుతున్న ఏమీ మాట్లాడకుండా ఇక చివరికి కేసీఆర్ ప్రభుత్వం నవంబరు 18వ తేదీన అసెంబ్లీలో గిరిజనులకు ముఖ్యమంత్రి వరం పేరిట మాయ చేస్తూ ప్రజల మౌలిక సమస్యలను, న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా చూస్తున్నాడు.

జనాభా రీత్యా ఓట్ల కోసం పాలకవర్గ పార్టీలు లంబాడీలను విపరీతంగా ప్రోత్సహించడంతో సమస్య మరి జఠిలమవుతున్నది. లంబాడీల్లోనే భూస్వామ్య, బ్యూరాక్రటిక్ వర్గం పాలకవర్గ పార్టీల్లో క్రియాశీలకంగా పాల్గొంటూ మూల ఆదివాసులపై అణచివేత కొనసాగిస్తున్నది. వీరి దౌర్జన్యాలకు పేద లంబాడీలు కూడా గురవుతున్నారు. అయితే ఇవి బయటకు ప్రచారం కావడం లేదు. రిజర్వేషన్ల వలన లబ్ది పొందిన, మూల ఆదివాసుల భూములు లాక్కొన్న లంబాడీలకు కలిగే ప్రయోజనాలను వారు వదులుకోవడానికి ఏ మాత్రం సిద్ధంగా లేక మూల ఆదివాసులపై ఆధిపత్యాన్ని చెలాయించే విధానాలను అనుసరించడంతో సమస్య మరింత క్లిష్టంగా మారుతున్నది. లంబాడీ జాతి, మూల ఆదివాసీలుగా సమస్య ఫోకస్ అవుతుంది.

లంబాడాల్లోని పేద ప్రజానీకం ఎలాంటి దురహంకారానికి గురికాకుండా వాస్తవాలను ఆలోచించాలి. లంబాడాల్లో బ్రతుకు దెరువు కోసం చిన్న పిల్లలను అమ్ముకొనే దుస్థితి ఉంది. అటవీ సేకరణ ద్వారా జీవనం వెళ్ల దీసుకోవడమే గాక ప్రభుత్వ విధానాల వలన భూములు కూడా కోల్పోతున్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో కూడ లంబాడీల పేదరికపు బ్రతుకుల దుర్భరత్వం ముందుకు వచ్చింది. కాబట్టి లంబాడీలు, మూల ఆదివాసులతో కలిసి మెలిసి ఉండాలి. సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలి. పాలకవర్గాల ప్రయోజనాల కోసం బలికావద్దు.

రిజర్వేషన్లలో మూల ఆదివాసులకు జరుగుతున్న అన్యాయాన్ని వెంటనే ప్రభుత్వం సరిదిద్దాలి. లంబాడీలను ఎస్.టీ.లో కలపడం వలన ఉత్పన్నమైన ఈ విపత్కర పరిస్థితిని ప్రభుత్వం ముందుగా గుర్తించాలి. ఏ ప్రాతిపదికపై మూల ఆదివాసీలుగా 9 తెగలను గుర్తించడానికి గల కారణాలను దృష్టిలో ఉంచుకొని, సామాజిక, ఆర్థిక, రంగాల్లో గల అసమానతలను దృష్టిలో ఉంచుకొని మూల ఆదివాసుల రిజర్వేషన్లు వారికి న్యాయంగా అందేలా చర్యలు తీసికోవాలి. ఏబీసీడీ లుగా వర్గీకరణ చేపట్టి, అందులో జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్లు కల్పించాలనే అవగాహనను పక్కకు పెట్టి, సామాజిక, ఆర్థిక ప్రమాణాలను ప్రాతిపదిక చేసుకోవాలి. రెండవ అంశంగా రాష్ట్రంలో 1976 తర్వాత 20 రెట్లు పెరిగిన లంబాడా జనాభాను దృష్టిలో ఉంచుకోవాలి. రిజర్వేషన్ల ప్రాతిపదికకు 1976 సంవత్సరంను కటాఫ్ సంవత్సరంగా గుర్తించాలి. ఈ ప్రాతిపదికన విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి. ఒకే జాతికి కటాఫ్ ప్రకటించడం వలన రిజర్వేషన్లలో ద్వంద్వ ప్రమాణాలుగా ముందుకొస్తాయనే వాదనకు ఎలాంటి బేసిస్‌గా ఉండకుండ వీరిని అక్రమ వలసదారులుగా గుర్తించడం వలన ఈ సమస్యను నివారించాలి. అయితే వీరు రాష్ట్రంలో సగర్వంగా బ్రతికే అవకాశం ఉంటుంది. ఈ అక్రమ వలసదారుల్లో, ఇక్కడ పాత కాలం నుండి నివసిస్తున్న లంబాడీల్లో భూస్వామ్య కుటుంబాలను గుర్తించాలి. కటాఫ్ ఇయర్ కంటే ముందు వారి పరిస్థితులను అధ్యయనం చేస్తే చాల వరకు గతంలో కూడ ఉన్నత స్థితిలో ఉన్నవారే అయి ఉండి రిజర్వేషన్లను తమకు అనుకూలంగా వినియోగించుకొన్నవారుగా తేలక తప్పదు. అప్పుడు అక్రమ వలసదారుల్లో పేదలను గుర్తించి వారికి ఏ విధంగా సహాయపడవచ్చో ఆలోచన చేయవచ్చు.

1976 ఓటరు లిస్టు ప్రకారం అక్రమ వలస దారులను గుర్తించి భూముల పంపిణి కూడ చేపట్టవచ్చు. ఈ క్రమంలో మూల ఆదివాసీల భూములు అన్యక్రాంతమైన విషయాన్ని తేల్చి భూములు తిరిగి మూల ఆదివాసులకు దక్కేలా చర్యలు తీసికోవాలి. ఇందుకోసం మూల ఆదివాసులకు యావత్తు ప్రజానీకం మద్దతునివ్వాలి.

**ప్రియతమ ప్రజలారా!**

ప్రభుత్వాలు ప్రజల మధ్య విభజనలను సృష్టించి తమ పబ్బం గడుపుకుంటున్నాయి. లంబాడా, మూల ఆదివాసుల మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వం చిచ్చు పెట్టి మంటల్లో చలి కాచుకుంటున్నది. ప్రజల మధ్య చెలరేగిన ఈ సమస్యకు పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చొరవ తీసికోలేదు. ప్రగతి భవన్ ఇందుకు ఉపయోగపడడం లేదు. దినదినం ప్రజల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ఏర్పడుతున్న అసంతృప్తిని ప్రక్కదారి పట్టించడానికి ఈ రకమైన అమానుష క్రీడను టీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నది. రిజర్వేషన్లు పేద ప్రజల మొత్తం సమస్యలను పరిష్కరించలేవు. వాటి ఉపయోగం కొంతమేరకు ఉంటుంది. ప్రభుత్వాలు అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల వలన ఉద్యోగాలే కరువైన కాలంలో మనం ఉన్నాం. పేదలు సర్వ సమగ్రమైన వికాసానికి, ఆర్థికంగా స్వయం సంపూర్ణం కావడానికి, సామాజికంగా గౌరవం పొందడానికి, మనుషులందరూ సమానవే అనే భావన పెంపొందడానికి, రాజకీయంగా సాంస్కృతికంగా ఎదగడానికి అవసరమైన వ్యవస్థ నిర్మాణం కోసం పేద ప్రజలంతా ఐక్యం కావాలి. జల్, జంగల్, జమీన్‌పై ఆత్మగౌరవం, అధికారం కోసం ఐక్యంగా పోరాడాలి. సర్వహక్కుల కోసం మూల ఆదివాసులు, లంబాడాలు, ఇతర ప్రజలంతా ఐక్యమై ఈ ప్రభుత్వాల దోపిడి విధానాలకు వ్యతిరేకంగా పోరాడడం వలన పేదలకందరికీ సుందర భవిష్యత్తు దొరుకుతుంది. దోపిడీకి, అసమానతలకు వ్యతిరేకంగా బిగించి నిలిచిన తెలంగాణ ప్రజల పోరాట సంప్రదాయాన్ని ఎత్తిపట్టి మన మధ్య సమస్యలు పరిష్కరించుకుంటూ ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలకు ఐక్యంగా సిద్ధం కావడం ద్వారానే మనం అన్ని వర్గాల, సెక్షన్లకు అందాల్సిన హక్కులను పొందగలం.

ఆదివాసీ ప్రజలారా! మీ సమస్యలు పరిష్కరించేవరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మిలిటెంట్‌గా పోరాటాలు కొనసాగించాలి. అంతిమంగా నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం ద్వారానే ఆదివాసుల సమస్యలు పరిష్కారమవుతాయి. ✦

# ప్రభుత్వ అండదండలతో ఇసుక దందా ఇసుక మాఫియాకు రక్షణగా పోలీసు బాసులు

రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలలో ప్రభుత్వ అండదండలతో ఇసుక దందా యథేచ్ఛగా కొనసాగుతుంది. ఇసుక మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. తెలంగాణలోని గోదావరి, మానేరు, మంజీర, కృష్ణ వాగులు వంకలు చెరువులలోని ఇసుక తవ్వకాలతో వేలకోట్ల రూ॥ కనక వర్షం కురుస్తున్న సంగతి జగమెరిగిన సత్యం.

తెలంగాణ రాష్ట్ర ఖనిజా అభివృద్ధి సంస్థ (టీ.ఎస్.ఎం.డీసి.) ముసుగులో సాగుతున్న క్వారీల వెనుక పేరు మోసిన మాఫియా నేతలు వుండడంతో నియంత్రించాల్సిన మైనింగ్, రెవెన్యూ, పోలీసు, రవాణాశాఖలు పట్టించుకోవడం లేదు. ఆయా శాఖాలకు చెందిన అధికారుల అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.



ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలు అడుగంటి పోయి సాగునీరు లేక పంట భూములు ఎడారిగా మారినా, తాగునీరు దొరకక ప్రజలు విలవిలల్లాడినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

ఉమ్మడి జిల్లాల నుండి రోజుకు వేలాది లారీలు, ట్రాక్టర్లు ఇసుకను అక్రమంగా మండల సెంటర్లకు, జిల్లా కేంద్రాలకు, హైదరాబాద్ నగరానికి తరలిస్తున్నా అధికారులు అడ్డుకోకుండా చోద్యం చూస్తున్నారు. లారీల, ట్రాక్టర్ల సంఖ్యను బట్టి నెల నెలకు రెవెన్యూ, పోలీసు శాఖలకు పెద్ద మొత్తంలో మామూళ్లు అందడంతో కళ్ల ముందే ఇసుక అక్రమ దందా జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇసుక తవ్వకాలతో భూగర్భజలాలు అడుగంటి పంటలకు నష్టం కలుగుతుందని ప్రజలు, పర్యావరణ వేత్తలు ప్రభుత్వానికి మొరపెట్టుకునన్నా స్పందించకపోవడంతో ప్రజలు ఎక్కడికక్కడ ఇసుక తవ్వకాలను బందుపెట్టేందుకు లారీలను ట్రాక్టర్లను అడ్డుకోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ప్రజలపైన లాఠీచార్జీ చేసి లారీలకు, ట్రాక్టర్లకు లైన్ క్లియర్ చేసి స్వామి భక్తిని చాటుకుంటున్నారు.

మంచిర్యాల జిల్లా గోదావరి నుండి తరలిస్తున్న ఇసుక లారీలను, ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులపై పోలీసులు అక్రమ కేసులు పెట్టి వేదిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకుంటూ జిల్లా కలెక్టర్, పోలీసు బాసుకు ఫిర్యాదు చేసినా ఎస్పీ ఖాతర్ చేయడం లేదు. ఏటూరు నాగారం, తుపాకులగూడెం వద్ద గోదావరి నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న కాంట్రాక్టర్లను అడ్డుకున్న ఆదివాసులపై దాడులు చేసింద్రు.

సిరిసిల్లా రాజన్న జిల్లా నేరెళ్లలో ఇసుక లారీలను, ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులపై పైశాచికంగా దాడులు చేసి, చిత్రహింసలు పెట్టి, అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టినారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏజెన్సీ ప్రాంతం వెంకటాపురం మండలంలో ఇసుక సొసైటీలతో పాటు పంట పొలాలలో ఇసుక మేటలు వేసిందని దరఖాస్తు చేసుకున్న వారికి అనుమతులు మంజూరు చేసి ఆన్‌లైన్ ద్వారా ఇసుక అమ్మకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఇదే అదునుగా భావించిన ఇసుక మాఫియా అమాయకులైన ఆదివాసులకు డబ్బులు ఆశ చూపి ఆదివాసీ రైతుల పేరుతో అనుమతులు తీసుకొని అక్రమంగా ఇసుకను లారీలతో, ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. ఒక లారీ కానీ ట్రాక్టరు కానీ ఇసుకను తరలించాలంటే వేబిల్లు ఉండాలి. 48 గంటలకు ఒకసారి వేబిల్లులు ఇస్తారు. మాఫియాలకు మాత్రం ఇది వర్తించదు. నకిలి వేబిల్లులతో వందల లారీలు, ట్రాక్టర్ల ఇసుక తరలిపోతున్నా అధికారగణం చూసి చూడనట్లు నటిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు.

సాధారణ ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే ఇంటికి అవసరమైన ఇసుక కోసం గ్రామ పంచాయితీ లేదా ఇంజినీర్ల ద్వారా ముందుగానే అనుమతి పత్రం తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం ఒక్కో క్యూబిక్ మీటర్ ఇసుకకు 40 రూ॥ డీ.డీ. చెల్లించి స్థానిక ఆర్డీవో నుంచి అనుమతి తీసుకోవాలి. దీనికోసం నాలుగు రోజుల ముందే దరఖాస్తూ చేసుకోవాలనే నిబంధనలు ఉన్నా ఇసుక మాఫియాకు వర్తించదు ప్రభుత్వ అండదండలతో ఇసుక అక్రమ వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతుంది.

ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలు అడుగంటి, పర్యావరణం దెబ్బతిని, పంటపొలాలు ఎండిపోయి, భూములు ఎడారిగా మారడంతో ప్రజలు కళ్లెర్రజేసి ఇసుక తవ్వకాలను బందు పెట్టించి లారీలను, ట్రాక్టర్లను అడ్డుకొని కాంట్రాక్టర్లను నిలదీయడంతో భరించలేని కే.సీ.ఆర్. పోలీసు పశుబలాన్ని ఉసిగొల్పి ప్రజలపై దాడులు చేయిస్తూ, అక్రమ కేసులు బనాయించి జైల్లో బందించడం తెలంగాణ జిల్లాలో నిత్యకృత్యంగా మారాయి.

పోరాడి సాధించుకున్న తెలంగాణలో పోలీసు రాజ్యం నడుస్తున్నది. పోలీసులు ప్రజలపైన తమ సత్తా చూపిస్తున్నారు. రాజన్న సిరిసిల్లా జిల్లా ఎస్.పి. దళితులు రోడ్ల మీదకు వస్తే నల్లుల్లా నలిపేస్తా తలెత్తుకొని తిరగొద్దంటు హెచ్చరికలు జారీ చేసిండంటే పోలీసుల జులూం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

**నేరెళ్ల బాధితులకు అండగా నిలబడదాం.**

నేరెళ్లలో ఇసుక మాఫియా ఆగడాలను ప్రశ్నించినందుకు మాఫియా

దొరల ఎంగిలి మెతుకులకు ఆశపడి పాదసేవ చేస్తున్న పోలీసు అధికారులకు కోపం నశాలానికి ఎక్కి "ధిక్కారమును సైతునా..."అంటు అర్థ రాత్రి ఇండ్లపై దాడులు చేసి, అరెస్టులు చేసి, చిత్రహింసలు పెట్టారు. నాలుగు రోజులయిన రాకపోయే సరికి తమ భర్తలను చూపించమని రోదిస్తూ కాళ్ళ మీద పడితే ఎస్.పీ. పకపక నవ్వుతూ మీ మీద వ్యభిచారం కేసులు పెడతానంటు బెదిరించాడంటే తెలంగాణలో ఆడ బిడ్డలకు ఎంతటి గౌరవం లభిస్తుందో ఊహించవచ్చు.

నేరెళ్ల ఇసుక మాఫియా మరెవరో కాదు స్వయాన ముఖ్యమంత్రి బంధువు సంతోష్ రావు కావడంతో రోజుకు వందల లారీలు వందల ట్రాక్టర్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా ఏ అధికారులు పట్టించుకోవడం లేదు. రోజు వందల లారీల, ట్రాక్టర్ల రణగొణ చప్పుల్లతో నేరెళ్ల ప్రజలు ఆందోళన పడుతున్నారు. స్త్రీలు, పిల్లలు బయటకు వెళ్లడానికి భయపడుతున్నారు. రోజు యాక్సిడెంట్లతో గాయాలు కావడం, మరణాలు సంభవించడం జరుగుతునే వున్నాయి. ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టాలని ప్రజలు ప్రభుత్వానికి, పోలీసులకు, అధికారులకు మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదు.

ఇసుక మాఫియా ఆగడాలతో రగిలిపోతున్న ప్రజలు లారీ ఢీకొని భూమయ్య మరణించడంతో కోపోద్రిక్తులై లారీలపై దాడులు చేసారు. ప్రజల మొర ఆలకించని చంద్రశేఖర్ రావు బంధువు లారీలపై దాడి జరగగానే ఉలిక్కిపడి పోలీసు పశు బలాన్ని ఉసిగొలిపాడు. 4 తేదీన ఎస్.పీ. విశ్వజిత్ మందీ మార్బలంతో తోడేళ్ల గుంపులా అర్థ రాత్రి గ్రామంపై దాడి చేసి 8 మంది దళితులను అరెస్టు చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించి జీవితంలో పనులు చేసుకోని విధంగా చిత్రహింసలు పెట్టి అక్రమ కేసులు బనాయించి జైల్లో బందించారు. ఆడవారిని కులం పేరుతో తిడుతూ వ్యభిచారం కేసులు పెడుతామని బెదిరించారు.

నేరెళ్ల ఘటన బైటి సమాజానికి తెలియకుండా ఉండడం కోసం 144 సెక్షన్ పెట్టి ప్రజా సంఘాలను, హక్కుల నేతలను, ప్రజాస్వామిక వాదులను గ్రామానికి వెళ్లకుండా నిషేదాజ్ఞలు విధించారు.

చిన్న జిల్లాలుంటే గ్రామాలు అభివృద్ధి అవుతాయని జిల్లా కేంద్రం దగ్గరవుతుందని కలలు కన్నారు. ప్రజల వద్దకు పాలన అంటే ప్రభుత్వ యంత్రాంగం గ్రామాలకు వచ్చి సమస్యలను వెంటనే పరిష్కరిస్తుందని ఆశపడ్డారు. చిన్న జిల్లాల మాట అంటుంచి ప్రజల వద్దకు పాలన ఏమో కాని పోలీసు పశుబలం దగ్గరయింది. బంగారు తెలంగాణ అంటే బతుకులు బాగుపడుతాయనుకున్న ప్రజలకు పోలీసులు చుక్కలు చూపిస్తున్నారు. ప్రజలు తమ సమస్యల కొరకు నోరు విప్పినా, రోడ్ల వద్దకు వచ్చినా, నిరసనలు తెలియజేసినా, ధర్నాలు చేపట్టినా, ఊరేగింపులు తీసినా, బందులు పాటించినా, కలెక్టరేట్లు ముట్టడించిన తెలంగాణ ప్రభుత్వం భరించలేకపోతుంది. నిముషాల్లో పోలీసు అధికారులు మందీ, మార్బలంతో గద్దల్లా వాలి పీనుగులను పీక్కతిన్నట్టు పీక్కతింటు ఇసుక మాఫియా పాదసేవలో తరించిపోతూ ప్రజలపై విశ్వరూపాన్నీ ప్రదర్శిస్తున్నారు.

తెలంగాణలో ఇసుక అవసరాలు పెరిగి ధరలు చుక్కలనంటాయి. ఇసుక తవ్వకాలతో కనక వర్షం కురుస్తుందని ముఖ్యమంత్రి బంధువులు ఇసుక మాఫియాగా మారి ప్రభుత్వ అండదండలతో రోజుకు వేల లారీల, ట్రాక్టర్లల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. అడ్డుకున్న వారిపై దాడులు, చిత్రహింసలు, కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఇసుక దందాతో అధికార పార్టీ నేతలకు, అధికారులకు అక్రమ ఆదాయం పెరిగింది. టీ.ఆర్.ఎస్.లోకి పిరాయించిన దగుల్బాజి రాజకీయ నాయకులకు సంపాదన మార్గంగా మారింది. దీనిని ప్రశ్నించడం సహించలేని ముఖ్యమంత్రి ప్రజలపై పోలీసు మార్క్ ప్రజాస్వామ్యంతో నీతి సూత్రాలు వల్లిస్తూ నిరంకుశంగా పరిపాలిస్తున్నాడు.

**డిమాండ్స్**

నేరెళ్ల బాధితులకు అండగా వుండి ఇసుక మాఫియాను అడ్డుకుందాం ఇసుక తవ్వకాలను బంద్ చేద్దాం. భూగర్భ నీటిని కాపాడుకుని పర్యావరణం రక్షించుకుందాం. నేరెళ్ల గ్రామంపై దాడి చేసి దళితులను పట్టుకొని చిత్రహింసలు పెట్టిన ఎస్.పీ., ఎస్.ఐ. 18 మంది కానిస్టేబూలను ఉద్యోగాల నుండి తొలిగించి కేసులు పెట్టి శిక్షించాలని డిమాండ్ చేస్తూ, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుదాం. ప్రభుత్వం మెడలు వంచుదాం. హక్కులను సాధించుకుందాం. నిరంకుశ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పోరాట సత్తాను చాటిచూపుదాం. ✦

## "తమ వేళ్ళతో తమ కళ్లు పొడుచుకునే"
## కుట్రతో నిర్మించిన బస్తారియా బెటాలియన్‌ను వ్యతిరేకించండి

**మే 20న రాయపూర్‌లో కేంద్ర హోం మంత్రి ప్రారంభించిన బస్తారియా బెటాలియన్‌ను నిరసిద్దాం. సీపీఐ (మావోయిస్టు) నాయకత్వంలో ఆదివాసీ ప్రజలు చేస్తున్న జల్, జంగల్, జమీన్, ఇజ్జత్ కోసం పోరాటాన్ని అణచివేయడానికి ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తెలంగాణాల సరిహద్దు, దక్షిణ ఛత్తీస్‌గడ్ ప్రాంతంలో సుక్మా, దంతెవాడ, బీజాపూర్ జిల్లాలలో పని చేసేందుకు సీఆర్‌పీఎఫ్‌లో భాగంగా 534 మంది (33 శాతం అంటే 189 మంది మహిళలు) స్థానిక ఆదివాసులతో ఏర్పాటు చేసిన నక్సల్ వ్యతిరేక ప్రత్యేక బస్తారియా బెటాలియన్‌ను ప్రజలు, ప్రజాస్వామికవాదులు వ్యతిరేకించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక అణచివేత విధానాలను ఖండించాల్సిందిగా కోరుతున్నాం.**

# ఆదివాసులపై అటవీ అధికారుల దాడులతో మరోసారి రణరంగంగా మారిన లవ్వాల అడవి

ఆదివాసులు నివసిస్తున్న ప్రాంతాలలో ప్రకృతి సిద్ధమైన అపార ఖనిజ సంపదలు ఉన్నాయి. ఈ ఖనిజాలను వెలికి తీయాలంటే అడవి బిడ్డలను తరిమి కొట్టకుండా సాధ్యం కాదు. ఖనిజాలను వెలికి తీసి విదేశాలకు తరలిస్తే వేలకోట్ల రూపాయల ఆస్తులను సంపాదించవచ్చుననే దుర్బుద్ధితో దోపిడీ పాలక వర్గాలు సామ్రాజ్యవాదులు, దళారీ నిరంకుశ బడా బూర్జువా భూస్వాముల అండదండలతో ఆదివాసులను అడవి నుండి తరిమివేయడానికి కుట్రలు చేస్తున్నారు. అందులో భాగంగా జరిగిందే జలగలంచ ఆదివాసులపై దాడి.!

జయశంకర్ జిల్లా తాడ్వాయి మండలం లవ్వాల దగ్గరలోని జలగలంచ వద్ద ఆదివాసీలు గూడెం ఏర్పాటు చేసుకొని దశాబ్ద కాలంగా జీవిస్తున్నారు. అడవిని నరికి భూమిని చదును చేసి పోడు వ్యవసాయం చేసుకుంటూ బ్రతుకులు వెల్లదీస్తున్నారు. సహజంగా కష్టజీవులైన ఆదివాసులు కూలీ పనులకు వెళ్లి ఒక పూట తిని మరోపూట కడుపు





మాడ్చుకొని కూడ బెట్టిన కూలీ డబ్బులను పెట్టుబడిగా పెట్టి తమ పోడు భూముల్లో పంటలు పండించుకుంటూ జీవిస్తున్నారు. వారు నివసిస్తున్న భూముల్లో లాట్రేట్ ఖనిజం ఉండడంతో స్థానిక పెత్తందార్లు ఆ భూములను స్వంతం చేసుకోవడానికి ఫారెస్టు అధికారులకు లంచాలు ఇచ్చి ఆదివాసుల గూడెంపైకి ఉసిగొలిపారు.

జలగలంచ వద్ద వున్న ఆదివాసీ గూడాల వారు పదేళ్ల క్రితం ఛత్తీస్‌గఢ్ నుండి వలస వచ్చి స్థిరపడడంతో బయటి వారిగానే చూసి అడిగేవారు లేరనే ధీమాతో ఫారెస్టు అధికారులు విచక్షణారహితంగా దాడులు చేసి, ఆదివాసులను కొట్టి, మహిళలను చెట్టుకు కట్టివేసి, పంట పొలాలను ధ్వంసం, చేసి ఇండ్లను కూలగొట్టి, సాగునీటి కుంటలకు గండ్లు పెట్టినారు.

జలగలంచలో నివసిస్తున్న ఆదివాసులకు రేషన్ కార్డులు, ఓటు హక్కు, ఆధార్ కార్డులు ఉన్నాయి. అడవిని నమ్ముకొని జీవించే ఆదివాసులకు బతుకుతెరువు కోసం వలస వచ్చినా రాజ్యాంగంలోని పీసా చట్టం, షెడ్యూల్ యాక్ట్ ప్రకారం జీవించే హక్కు వుంది. అయినప్పటికి ఫారెస్టు అధికారులు పెత్తందార్ల ఆదేశాలతో అతి ఉత్సాహంగా 2016 అటవీ హక్కుల చట్టాలను కాలరాస్తూ ఆదివాసుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ చట్టం తుంగలో తొక్కి పంట చేల్లను ధ్వంసం చేస్తూ, ఆదివాసుల ఇండ్లను కూలగొడుతూ, పోడు భూములను ఆక్రమించడానికి విధ్వంసం సృష్టించారు.

జలగలంచ గూడెంపై దాడి చేయడానికి తాడ్వాయి, ఏటూరు నాగారం, పస్రా, పలిమెల, కాటారం, వెంకటాపురం రేంజ్‌ల నుండి 200 మంది అటవీ సిబ్బంది, అధికారులు మూడు జే.సీ.బీ.లు ఏడు ట్రాక్టర్లతో వెళ్లి గుడిసెలను కూల్చివేసి, చేతికి వచ్చిన మొక్కజొన్న పంటలను ట్రాక్టర్లతో దున్నించి, అడ్డం వచ్చిన మహిళలను పురుషులను లాఠీలతో ఇష్టం వచ్చినట్లు కొట్టారు. ఆదివాసీ మహిళలు తమ ఇల్లును కూల్చవద్దని పంట పొలాలను ధ్వంసం చేయవద్దని జే.సీ.బీ.లు, ట్రాక్టర్లకు అడ్డం పడుకున్నా ఫారెస్టు అధికారులు ఈడ్చి పారేసిన మహిళలు తీవ్రంగా ప్రతి ఘటించడంతో చెట్లకు కట్టివేసి, ఇండ్లలోని సామాగ్రిని, దుస్తులను, ఇతర వస్తువులను రోడ్డు పక్కన పడేశారు.

### అడవి బిడ్డలు ఆదివాసులు మన మూలవాసులు

గత కొంత కాలంగా గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరు నాగారం మండలాలలోని ఆదివాసీ గూడేలపై ఫారెస్టు అధికారులు దాడులు చేస్తూ ఇండ్లను కూలగొడుతూ, పంటలను ధ్వంసం చేస్తూ వస్తువులను, బట్టలను, తిండి సామాగ్రిని బయట పడవేస్తున్నారు. అడ్డం వచ్చిన ఆదివాసులను, మహిళలు, పురుషులను, పిల్లలను వదలకుండా కట్టెలతో విచక్షణారహితంగా కొడుతున్నారు. తమ కళ్లముందే ఇండ్లను కూలగొడుతూ పంటలను నాశనం చేస్తుంటే కడుపు మండిన అడవి బిడ్డలు ప్రతిఘటించడంతో పారిపోయిన ఫారెస్టు అధికారులు తిరిగివచ్చి పోలీసు పశు బలంతో ఆదివాసులపై సభ్య సమాజం తలదించుకునేలా దాడులు చేస్తున్నారు. మూడు మండలాలలో ఆదివాసులు నివసిస్తున్న ప్రాంతాలలో ప్రకృతి సిద్ధంగా నిక్షిప్తమై ఉన్న లాట్రేట్ ఖనిజాలను వెలికి తీసి వేల కోట్ల ఆస్తులను సంపాదించాలనే కుట్రతో దాడులు చేస్తున్నారు.

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నోటితో చెప్పి నొసటితో వెక్కిరించినట్లు ఫారెస్టు అధికారులను, పోలీసులను ఉసిగొల్పుతూ మరో వైపు "ఎవరి ఆదేశాలతో ఆదివాసులపై దాడులు చేస్తున్నారని" మొసలి కన్నీరు కారుస్తూ మాయ మాటలతో మభ్యపెడుతూ ఓటు బ్యాంకును సుస్థిరం చేసుకోవడానికి జిత్తుల మారి నక్కలా మాటకారితనంతో మోసం చేస్తున్నాడు.

తెలంగాణ వస్తే బతుకులు మారుతాయి అనుకున్న ఆదివాసులకు నిరాశే మిగిలింది. ఎన్నికలలో కే.సీ.ఆర్. ఆకుకు అందని పోకకు పొసగని వాగ్దానాలు ఎన్నో చేసిండు. అధికారంలోకి వచ్చి 4సం॥రాలు అవుతున్నా ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదు. ఆదివాసి ప్రాంతాలలో వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని విషజ్వరాలతో మరణిస్తున్న పట్టించుకోవడం లేదు. పేదరికం లేకుండా చేస్తానని పేదరికంతో

# తెలంగాణ రైతాంగంలో వివిధ సెక్షన్ల ప్రజల ఆందోళనలు

### ఆగ్రహించిన పెసర రైతులు

తుంగ తుర్తి మండలంలో రైతులు పండించిన పెసర్లకు మద్దతు ధర ఇవ్వాలని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌ను దిగ్బంధించి సూర్యపేట- జనగామ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వ్యాపారులు, అధికారులు కుమ్మక్కై పెసర్లకు 1100 నుంచి 2 వేల వరకు ధరకోడ్ చేయడంతో ఆగ్రహించిన రైతులు వ్యవసాయ మార్కెట్‌లోని పర్నిచర్‌ను, కంప్యూటర్‌ను, కాటాలను ధ్వంసం చేసి ధర్నా నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ మార్కెట్ యార్డ్ ద్వారా కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు.

### మొక్కజొన్న రైతుల ఆందోళన

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని రైతులు అరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంటకు మద్దతు ధర కోసం ఆందోళన చేపట్టారు. కష్టపడి పండించిన మొక్కజొన్నల అమ్మకానికి అచ్చంపేట మార్కెట్ యార్డుకు తీసుకు వెళ్లగా దళారులతో కుమ్మకైన అధికారులు మొక్కజొన్నలు క్వింటాల్‌కు 780రూ॥ నుండి 800 వరకు ధర నిర్ణయించడంతో కోపోద్రిక్తులైన రైతులు వ్యవసాయ మార్కెట్ గేటు ముందే మొక్కజొన్నలను దహనం చేసి నిరసన తెలియజేస్తూ తెలంగాణ ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ పొట్టలు కొడుతుందంటూనినాదాలు చేస్తూ మొక్క జొన్నలకు మద్దతు ధర నిర్ణయించాలని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ధర్నా నిర్వహించారు.

### కలెక్టరేట్‌ను ముట్టడించిన కౌలు రైతులు

అరుగాలం కష్టపడి అప్పులు తెచ్చి పంటలు పండిస్తే కనీసం గుర్తింపులేదు. పండించిన పంటలకు మద్దతు ధర కల్పించకుండా మార్కెట్ యార్డ్ అధికారులు, దళారులు కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. 10 లక్షలకు పైగా వున్న కౌలు రైతులకు అధికారులు గుర్తింపు కార్డులు ఇవ్వడంలేదు. వడ్డీ వ్యాపారుల వేధింపులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నా పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యహరించడంతో ఆగ్రహించిన కౌలు రైతులు ఏకశిలా పార్క్ నుండి ఊరేగింపుగా వెళ్లి కలెక్టరేట్‌ను ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కౌలు రైతులకు వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉచితంగా ఎరువులు పంపిణి చేయాలని, ఇన్సూరెన్స్‌ను వర్తింప చేయాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, రుణాలను మంజూర్ చేయాలని డిమాండ్ చేస్తూ డిమాండ్ల పత్రం కలెక్టర్‌కు అందించారు.

### గ్రామంలో మద్యం దుకాణాలు వద్దంటూ కదం తొక్కిన మహిళలు

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్ మహిళలు, గ్రామస్తులు మా గ్రామాలలో మద్యం దుకాణాలు, వైన్ షాప్‌లు వద్దంటు కదం తొక్కుతూ ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కార్యాలయంలోని సిబ్బందిని నిర్బంధించారు. ఇళ్లమధ్యలో, కళాశాల, మసీదు. చర్చి అసుపత్రులతో పాటు పలు కార్యాలయాల దగ్గర, చౌరస్తాలో మద్యం వైన్ షాప్‌లకు లైసెన్స్‌లు ఇవ్వడం సిగ్గుచేటని ఆందోళన చేపట్టారు. పలుమార్లు మద్యం దుకాణాలు, వైన్ షాప్‌లు మా గ్రామంలో వద్దంటు జిల్లా ఇన్‌చార్జికి, కలెక్టర్‌కు, ఎక్సైజ్ అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడం శోచనీయమంటు ఇప్పటికైన మద్యం, వైన్ షాప్‌ల లైసెన్స్‌లు రద్దు చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

---

ఆడ పిల్లలను అమ్ముకుంటుంటే ఆదుకోవడంలేదు. పోలవరం నిర్మాణంలో ఏడు మండలాల్లో వేలాది మంది ఆదివాసులు నీట మునిగినా పట్టించుకోలేదు. కోయ, గోండు భాషలలో పాఠ్యాపుస్తకాలను ముద్రిస్తానన్నా మాటే మరిచిండు. ఆదివాసుల సంస్కృతి రక్షణ కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయం కట్టిస్తానని ఉన్న బదులును ఊడబెరుకుతుండు. ఆదివాసీ కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తానని హరితహారం పేరుతో పోడు భూములను అక్రమించుకుంటూ 1/70 చట్టాన్ని కాలరాసి ఆదివాసీ ప్రాంతాలలో నిక్షిప్తమై ఉన్న ఖనిజ పంపదలను దోచుకోవడానికి దాడులు చేయిస్తూ మరో వైపు "ఎవరి ఆదేశాలతో దాడులు చేస్తున్నారని" కపట ప్రేమ ఒలకబోస్తూ కుట్రలు చేస్తున్నాడు.

ఆదివాసులు అడవీలో పుట్టి అడవీలో పెరిగి అడవీలో జీవిస్తూ అడవితో సహజీవనం సాగిస్తున్నారు. కొండ కోనల్లో సెల యేరుల దగ్గర అడవిని నరికి పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ ప్రకృతి మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. కపటం, కుట్రలు, కుతంత్రాలు, అక్రమాలు తెలియని అడవి బిడ్డలపై ప్రభుత్వాలు కండ్లెర్ర చేస్తూ అడవీ నుండి తరిమివేయడానికి కుట్రలు చేస్తున్నారు. ఇది ఇప్పుడు మొదలైన చరిత్రకాదు. తరతరాల నుండి జరుగుతున్న చరిత్ర. ఆదివాసులు తమ అస్తిత్వం కోసం, అడవీపై అధికారం కోసం తరతరాల నుండి నేటి వరకు పోరాడుతున్న చరిత్ర నిరంతరం ఇంకా కొనసాగుతునే వుంది. సభ్య సమాజంలో (నేటి) ఎవరైన పనికి, కూలీకి, ఉద్యోగానికి వెళ్లినా తిరిగి తమ గ్రామానికి, ఇంటికి చేరుకుంటారు. అడవిని నమ్ముకున్న ఆదివాసులు కూలీకి వెళ్లినా ఇతర ప్రాంతాలకు పనులకు వెళ్లినా తిరిగి తల్లి లాంటి అటవిలోకి చేరుకుంటారు. అడవితో పెనవేసుకున్న ఆదివాసులను తరిమివేయడమంటే కన్నతల్లి నుండి బిడ్డను వేరు చేయడమే. ఇలాంటి పని నీచ, నికృష్ట దుర్మార్గులు తప్ప మరెవ్వరు చేయలేరు.

తెలంగాణలో ఆదివాసులు హక్కుల కొరకు రాజులతో, సామ్రాజ్యాలతో, సర్కార్లతో పోరాడి ప్రాణాలు ఇచ్చిన చరిత్ర వుంది. ఆదివాసుల ఆత్మాభిమానం కోసం కాకతీయుల దుష్ట పరిపాలనను ధిక్కరించి కథన రంగంలో కనుమూసిన సమ్మక్క, సారలమ్మ, పైడిదరాజు, జంపన్నలు. గోండు జాతిని కాపాడడానికి బ్రిటీష్ సామ్రాజ్య సైన్యాలతో వీరోచితంగా పోరాడి ఉరితాడును వీర మాలగా ధరించిన రాంజీగోండు. ఆదివాసుల స్వయం పరిపాలనకై మళ్లీ లడాయి అంటూ జోడేన్‌ఘాట్ గుట్టల్లో నైజాం సర్కార్ సైన్యాలతో పోరాడుతూ నేలకొరిగిన కొమురం భీమ్‌ల పోరాట వారసత్వం నేటికి కొనసాగుతునే వుంది.

జల్, జగల్, జమీన్ ఇజ్జత్ అధికారం కోసం పోరాడుతున్న మన మూలవాసులైన ఆదివాసులకు అండగా వుండి అడవిని రక్షించుకుందాం. ఖనిజ సంపదలను కాపాడుకుందాం. ✦

## మద్యం షాప్‌ను వ్యతిరేకించిన గ్రామస్తులు

ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొత్తలింగాల గ్రామంలో మద్యం దుకాణం వద్దంటు గ్రామస్తులు పట్టు పట్టడంతో గ్రామస్తుల మాటలను పెడచెవిన పెట్టి గ్రామ పంచాయితీ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించిన గ్రామస్తులు కొద్దిమంది వచ్చి మా ఊళ్లో మద్యం దుకాణం పెట్టవద్దని చెప్పడంతో వారి మాటలను లెక్క చేయ్యక ఎక్సైజ్ శాఖ అధికారులు సంతకాల కోసం ఇంటింటికి వెళ్లినా వ్యతిరేకత రావడంతో చేసేది ఏమీలేక తలలు దించుకొని గ్రామం విడిచి వెళ్లినారు.

## ఫీజు బకాయిలను వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్లను ముట్టడించిన కళాశాల విద్యార్థులు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 1600 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వివిధ జిల్లాలలోని వేలాది మంది కళాశాల విద్యార్థులు కలెక్టరేట్లను ముట్టడించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసనలు తెలియజేసారు.

కాలేజీ యాజమాన్యాలు గత సంవత్సర ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చెయ్యక పోవడంతో విద్యార్థులను వేధిస్తూ, బలవంతంగా ఫీజులు వసూలు చేస్తూ, కోర్సులు పూర్తయినా ఫీజులు కట్టేవరకు సర్టిఫికేట్ ఇవ్వకుండా వేధించడంతో కోపోద్రిక్తులైన ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎం.బీ.ఏ., ఎం.సీ.ఏ, మెడిసిన్ కళాశాల విద్యార్థులు ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి ట్యూషన్ ఫీజులు, స్పెషల్ ఫీజులు, పరీక్షా ఫీజులతో అన్నింటిని మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని జిల్లాలలో కలెక్టరేట్లను ముట్టడించారు.

## సెర్ఫ్ ఉద్యోగుల ఆందోళన

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్)లో పని చేస్తున్న ఉద్యోగులు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆమరణ నిరాహారదీక్ష చేపట్టగా పోలీసులు అర్థ రాత్రి దీక్ష శిబిరంపై దాడి చేసి 300 మంది ఉద్యోగులను బలవంతంగా వ్యానుల్లోకి ఎక్కించి బొల్లారం పోలీసు స్టేషన్‌కు తరలించి నిర్బంధించడంతో, అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించిన ఉద్యోగస్థులను వెంటనే విడుదల చేయాలని, ఐదేళ్లకోసారి ఉద్యోగాల రెన్యూవల్ అంశం తొలిగించాలని సెర్ఫ్‌లోనే క్రమబద్దీకరించి పేస్కేల్, డీ.ఏ. అమలు చేయాలని, మూడేళ్లకొసారి పదోన్నతులు ఇవ్వాలని, ఆరేళ్లు దాటిన వారందరికి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి 30 జిల్లాలలో, 554 మండలాలలో, 21 వేల గ్రామాలలో సేవలను స్తంబింప చేసారు.

## ప్రాజెక్టు కార్యాలయాన్ని ముట్టడించిన భూనిర్వాసితులు

భూపాలపల్లి ఓపెన్ కాస్టు ప్రాజెక్టులో భూములు కోల్పోయిన ఫక్కీగడ్, ఆకుదారివాడ, సెగ్గంపల్లి, కాకతీయ కాలని, గాంధీనగర్, శాంతినగర్, హనుమాన్‌నగర్ తదితర గ్రామాల రైతులు ప్రాజెక్టు కార్యాలయాన్ని ముట్టడించి ప్రాజెక్టులో కోల్పోయిన భూములకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ఉపాధి కోల్పోయిన యువతకు సింగరేణి యాజమాన్యం ఉపాధిని కల్పించాలని ఆందోళన చేయడంతో ఓపెన్ కాస్ట్ అధికారులు ఏరియా జీఎం భూనిర్వాసిత రైతులతో చర్చించి భూమలకు నష్టపరిహారం ఇస్తామని, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామి ఇవ్వడంతో రైతులు వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## పోలీసుల వేధింపులకు నిరసనగా పడవలను బంద్ చేసిన జాలారులు

నదుల మీద ఆధారపడి బ్రతుకుతున్న జాలారులకు సైతం పోలీసుల వేధింపులు తప్పడంలేదు. గోదావరి, ప్రాణహిత నదులలో చేపలు పట్టుకుంటూ ప్రజలను నదులను దాటిస్తున్న జాలారులను పోలీసులు బలవంతంగా తీసుకు వెళ్లి వేధింపులకు గురిచేస్తున్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి మావోయిస్టులు గోదావరి, ప్రాణహిత నదులను దాటి తెలంగాణలోకి వస్తారని భయంతో పోలీసులు స్పెషల్, సివిల్, గ్రేహౌండ్స్ బలగాలు. మంగపేట, చుంచుపల్లి, వాడగూడెం, కత్తిగూడెం, ఆకెనపల్లి, మల్లారం, చందుర్తి, తుపాకులగూడెం, మెడిగడ్డ, అన్నారం, కన్నెపల్లి, నీలరామ్, వేమనపల్లి, ముకిడిగూడెం, కర్నెల్లి జాజులపేట, రావులపల్లి, జిల్లాడ, మెర్లిగూడెం, అన్నారం జాలర్లను బలవంతంగా పట్టుకుపోయి కొత్త వ్యక్తులు కనిపించిన మావోయిస్టులు దాటిన వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని లేకుంటే కేసులు పెట్టి జైలుకు పంపుతామని బెదిరించడంతో పోలీసుల వేధింపులకు వ్యతిరేకంగా జాలరులు పడవలు బంద్ చేసి నిరసన తెలిపారు.

## దేవుని గుట్ట క్వారీని రద్దు చేయాలని ఆందోళన చేపట్టిన గ్రామస్తులు

పాలకుర్తి మండలం గుయ్యారం గ్రామంలోని అంకమెట్ట దేవునిగుట్ట బండరాయి క్వారీ లీజును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గుయ్యారం గ్రామస్తులు క్వారీ పనులను, బోరు బ్లాస్టింగ్‌లను క్రషర్లను నిలిపి వేసి బండక్వారీలో ధర్నా నిర్వహించారు. బ్లాస్టింగ్ కారణంగా భూగర్భ జలాలు అడుగంటి సాగునీరు, తాగునీరు కరువు అవుతుందని సంబంధిత శాఖ అధికారులు దేవుడిగుట్ట క్వారీ లీజును రద్దు చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పీఎల్‌జీఏ ఆధ్వర్యంలో బంద్‌లు, నిరసన కార్యక్రమాలు, మిలిటెంట్ చర్యలు

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై, మావోయిస్టు పార్టీపై కొనసాగిస్తున్న దాడిని నిరసిస్తూ 2018 ఫిబ్రవరి 5న సీ.పీ.ఐ. (మావోయిస్టు ) దండకారణ్యం-తెలంగాణ రాష్ట్ర కమిటీలు ఇచ్చిన బంద్ నేపథ్యంలో ఫిబ్రవరి 4వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం మణుగూర్ ఏరియాలో భూపతిరావుపేట గ్రామం వద్ద గోదావరి నదిపై టి.ఆర్.ఎస్. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపును కాల్చివేయడం జరిగింది. దీనితో 8 వాహానాలు కాలిపోగా, 2 కోట్ల ఆస్తి నష్టం జరిగింది. ఇదే సందర్భంగా వెదర గ్రామం వద్ద ఫిబ్రవరి 4వ తేదీన బి.ఎస్.ఎన్.ఎల్. టవర్‌ను పేల్చివేయడం జరిగింది.

భద్రాద్రి కొత్తగూడెం-తూర్పుగోదావరి డివిజన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని నీరుగార్చే సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ ఏప్రిల్‌లో కల్వేరు వద్ద బ్రిడ్జిని పీఎల్‌జీఏ బలగాలు పేల్చి వేశాయి. తుమ్మిరిగుండ అడవిలో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ మే 4వ తేదీన తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన బంద్ పిలుపు సందర్భంగా మే 3వ తేదీన చర్ల ప్రధాన రోడ్డు కల్వర్టును పేల్చివేయడం జరిగింది. చర్ల నుంచి పామేడ్‌కు వచ్చే రోడ్డుపై చెట్లు నరికి వేయడం జరిగింది. చర్ల మండలంలో విస్తృతంగా ప్రచారం జరిగింది. ఏటూరు నాగారం,

చిన్నబోయినపల్లిలో కూడా ఎన్‌కౌంటర్‌కు నిరసిస్తూ పోస్టర్లు పడ్డాయి. ఫిబ్రవరిలో గ్రీన్‌హంట్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా బంద్ సందర్భంగా వాల్ పోస్టర్లు వేయడం, మరియు భద్రాచలం కుంటకు పోయే రోడ్డు బ్రిడ్జిని పేల్చివేయడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ చట్టం రద్దు చేయడాన్ని వ్యతిరేకంగా బంద్ సందర్భంగా శబరి–చర్ల ఏరియా కమిటీ పేరుతోని పేపర్ స్టేట్‌మెంట్, వాల్ పోస్టర్లు వేయడం జరిగింది. గడిచిరోలి జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌కు నిరసనగా బంద్ సందర్భంగా శబరి–చర్ల ఏరియా కమిటీ పేరుతో వాల్ పోస్టర్లు వేయడం జరిగింది. శబరి–భద్రాచలం–కుంటలో గ్రీన్‌హంట్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా బంద్ సందర్భంగా బ్రిడ్జిని పేల్చడం జరిగింది. జనవరి 29న గడిచిరోలి, ఆయిపేంట ఎన్‌కౌంటర్స్ నిరసనగా 4వ తేదీన బంద్ సందర్భంగా కలివేరు సత్యనారాయణపురం దగ్గర బ్రిడ్జిని పేల్చడం జరిగింది. ఇందులో దళం, మిలీషియా, ప్రజలు పాల్గొన్నారు. వెదురేలో గ్రీన్‌హంట్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ఫిబ్రవరి 5న బంద్ సందర్భంగా జయశంకర్ జిల్లా వెంకటాపురం మండలం వెదురులో సెల్ టవర్‌ను పేల్చివేయడం జరిగింది.

### ఇన్‌ఫార్మర్లలను శిక్షించిన పీఎల్‌జీఏ

బొట్టెం ఎన్‌కౌంటరుకు కారకుడైన జోగాల్‌ను పీఎల్‌జీఏ ఖతం చేసింది. జోగాల్ ఇచ్చిన సమాచారంపై ఆధారపడి గ్రేహౌండ్స్ పోలీసులు మార్చి 1వ తేదీన బొట్టెం గ్రామం వద్ద దాడి చేశారు. ఈ దాడిలో 9 మంది విప్లవకారులు అమరత్వం చెందారు. ఈ దాడికి కారకుడైనందుకే మడకం జోగాలును జనవరి 29 తేదీన ఖతం చేసింది.

మార్చి 2న పూజారి కాంకేర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌కు కారకులైన ఇర్ప లక్ష్మణ్, కస్తుర్‌పాడుకు చెందిన నందాల్‌ను, దోలి–సింగమ్‌కు చెందిన చిన్న కోసాల్‌ను ఇన్‌ఫార్మర్లగా వ్యవహరించడంతో పీఎల్‌జీఏ ముగ్గురిని ఖతం చేసింది. పోలీసుల ముందు లొంగిపోయిన ఇర్ప లక్ష్మణ్ సమాచారం చేరవేయడానికి పోలీసుల నుండి ఒక సెల్‌ఫోన్ తీసుకున్నాడు. సంతలో సరుకులు అమ్మడానికి అనుకూలంగా వ్యాపారిగా చేరాడు. ఆ తర్వాత బట్టలు అమ్మడానికి బట్టలు కొనిచ్చారు. వీటిని అమ్ముకోవడానికి కేవలం సంతలకే కాకుండా గ్రామాల వెంట తిరిగేవాడు. వ్యాపారం పేరుతో గ్రామాలు తిరుగుతూ దళాల సమాచారం సేకరించేవాడు. ఈ విధంగా రోజు సమాచారం పోలీసులకు చేరవేయడంతో ఇర్ప లక్ష్మణ్‌ను ప్రజల్లో పెట్టి ప్రజల తీర్పు మేరకే పిఎల్‌జీఏ ఖతం చేసింది. సోడి నందాల్‌ది బీజాపూర్ జిల్లా చిన్న ఊట్ల గ్రామం. ఇతను 2016లో మిలీషియాలో పనిచేసి దళంలో చేరాడు. 2017 జూన్‌లో పారిపోయి చర్ల పోలీసుల ముందు లొంగిపోయాడు. ఇన్ఫార్మర్‌గా మారి పోలీసులతో వుంటున్నాడు. సంతలోకి వెళ్ళిన ప్రజలను సంఘ నాయకులను పట్టించడం. నెట్‌వర్క్‌ను తయారు చేయడం వీడి పనిగా పెట్టుకున్నాడు. ఇతనిని గ్రామ మిలీషియా పట్టుకొచ్చింది. సోడి నందాల్‌ను కూడా ప్రజల్లో పెట్టి శిక్షించడం జరిగింది. చిన్న కోసాల్‌ను 10 గ్రామాల ప్రజల మధ్యన విచారించి ప్రజల తీర్పుతో ఖతం చేసారు.

చర్ల మండలం గీసులేరు గ్రామంలో వెంకటేశ్వరావు అనే ఇన్‌ఫార్మర్‌ను ఫిబ్రవరిలో ఖతం చేయడం జరిగింది. చర్ల మండలం ముసిలేరు గ్రామానికి చెందిన సోడి ప్రసాద్ తన పద్ధతులు మార్చుకోకపోవడంతో పీఎల్‌జీఏ ఖతం చేసింది.

### ఇన్‌ఫార్మార్లకు దేహశుద్ధి

చర్ల మండలం తిప్పాపురానికి చెందిన మాడవి రాజీ తన భర్త రాజులు వీరిని సోడి నందాల్ (రఘు) ఆర్థిక ఆశలు చూపించి గ్రామంలో సంఘం, కమిటీ, దళాలు గ్రామంలోకి వచ్చిపోయే వారి పేర్లు సేకరించి చెప్పాలని ఇన్‌ఫార్మర్‌గా తయారు చేసాడు. గ్రామంలో ఉన్న యువతి, యువకులను కూడా ఇన్‌ఫార్మర్లుగా తయారు చేసేవారు. ఇది గమనించిన దళం ఈ ఇద్దరిని పట్టుకొచ్చి ఇంటరాగేషన్ చేసి ప్రజా కోర్టులో ప్రజల ఆమోదం మేరకు దేహశుద్ధి చేసి సంవత్సర కాలం గ్రామం నుండి బయటకు వెళ్లరాదని నిషేదం విధించి వదిలి వేయడం జరిగింది. చర్ల మండలం చెలిమేల గ్రామానికి చెందిన సోడి సన్నాల్ పోలీసుల అదుపులో ఉంటు గ్రామంలో ప్రజలపై పెత్తనం చేస్తూ యువతి, యువకులను బెదిరిస్తూ మహిళలపై అరాచకత్వం చేసేవాడు. దీనితో మన పీఎల్‌జీఏ సన్నాల్‌ను తీసుకవచ్చి ప్రజా కోర్టు పెట్టి ప్రజల మధ్యలో దేహశుద్ధి చేయడం జరిగింది. దీనితో ప్రజలలో మంచి ప్రభావం పడింది.

### భద్రాద్రి, తూర్పుగోదావరి డివిజన్‌లలో జరిగిన వివిధ కార్యక్రమాలు

జులై 28 అమరుల సంస్మరణ దినం, సెప్టెంబర్ 21 సీపీఐ ఆవిర్భావ దినం, రష్యా అక్టోబర్ విప్లవ శతవార్షికోత్సవం సందర్భం, పీఎల్‌జీఏ ఆవిర్భావ దినం, మార్చి 23 భగత్‌సింగ్ వర్ధంతి, సెప్టెంబర్ 13న రాజకీయ ఖైదీ సంఘీభావ పోరాట దినం, మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళల పోరాట దినం సందర్భాలలో పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్లు ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి అనేక గ్రామాల ప్రజల్ని సమీకరించి వందల సంఖ్యలో, కొన్ని చోట్ల వేల సంఖ్యంలో ప్రజలతో బహిరంగ సభలు జరిపి విప్లవ రాజకీయ చైతన్యాన్ని అందించి, పోరాట కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

అలాగే గ్రీన్‌హంట్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగాను, వివిధ బారీ ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగాను ప్రచారం చేయడంతో పాటు, సభలను కూడా నిర్వహించడం జరిగింది. ఆగస్టు 15 బూటకపు స్వాతంత్ర్యాన్ని నిరసిస్తూ ప్రచారం, సభలు జరిగాయి. ✦

---

(....13 పేజీ తరువాయి)

ఏర్పర్చడం, సిద్ధాంతంలో నిర్మాణంలో మనం సాధించిన ఒక ముందడుగని చెప్పాలి. దీని ప్రకారం మనం కులాన్ని పునాదిలోను, ఉపరితలంలోను ఎదుర్కొంటూనే ఉండాలి. పునాదిలో భూస్వామ్య, పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడడం ద్వారానే కులాన్ని పునాదిలో దెబ్బతీయగలుగుతాము. ఉపరితలంలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూనే ఉండాలి. ఈ విధానం ద్వారా కులాన్ని నిర్మూలించడం కొరకు దగ్గర దారి దొరుకుతుంది.

నీల్–లాల్ జెండా ఐక్యత దేశంలో సామాజిక న్యాయం కోసం మాత్రమే పోరాడుతుంది. కాని లాల్ జెండా ఈ భూ ప్రపంచంపై సకల దోపిడి, పీడన అంతం చేసి దేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా సోషలిజం తన అంతిమ లక్ష్యమైన కమ్యూనిజం స్థాపన కోసం పోరాడుతోంది. ✦

పత్రికా ప్రకటన

# దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, తెలంగాణ స్టేట్ కమిటీల సంయుక్త ప్రకటన
# ఎస్సీ, ఎస్టీ వేధింపుల చట్టంపై సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా

## ఏప్రిల్ 25న నిరసన దినం పాటించండి

'ఎస్సీ, ఎస్టీ వేధింపుల చట్టం-1989' నిరోధిక కేసుల్లో తక్షణ అరెస్టులు వద్దని మార్చి 20న సుప్రీంకోర్టు ఆదేశాలకు నిరసనగా...

'ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం' కేసుల్లో తక్షణ అరెస్టులు వద్దని, మార్చి 20న సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. అలాంటి కేసుల్లో వారంలోగా ప్రాథమిక విచారణ నిర్వహించి ఫిర్యాదు సరైందేనని నిర్ధారించుకోవాలని, ప్రాథమిక సాక్ష్యాధారాలు లేకపోతే ముందస్తు బెయిల్ కూడా ఇవ్వవచ్చని కోర్టు పేర్కొంది. ఎఫ్ఐఆర్ నమోదైనా, అరెస్టు తప్పనిసరి కాదని స్పష్టం చేసింది.

ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఫిర్యాదు దాఖలైతే ఏ విధంగా ముందుకెళ్లాలన్న అంశంపై కూడా సుప్రీం ఆదేశాలిచ్చింది. ప్రభుత్వోద్యోగిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మేరకు ఫిర్యాదు చేస్తే... ఆ ఉద్యోగికి అరెస్టుకు సంబంధిత నియామక అధికారి అనుమతి తప్పనిసరి అని చెప్పింది. ఇతరులపై ఫిర్యాదుల విషయంలో సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లేదా డీఎస్పీ అనుమతి అవసరమంది.

ఎస్సీ, ఎస్టీలపై అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ, దళిత సంఘాలు ఏప్రిల్ 2న భారత్ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఉత్తర, తూర్పు భారతదేశంపై తీవ్ర ప్రభావం చూపి, దేశవ్యాప్తంగా బంద్ విజయవంతమైంది. మధ్య ప్రదేశ్, రాజస్తాన్, ఉత్తర ప్రదేశ్, బిహార్, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో పోలీసు కాల్పులు, అరెస్టులు జరిగాయి. 9 మంది పౌరులు మరణించగా, వందల మంది గాయపడ్డారు. వేలాది మందిని అరెస్టు చేసారు. కొన్ని రాష్ట్రాల్లో విద్యాసంస్థలు బంద్ అయ్యాయి. విద్యాసంస్థలకు శెలవులు ప్రకటించారు. ఇంటర్‌నెట్, మొబైల్ సేవలు నిలిపివేసారు. ఒడిశా, జార్ఖండ్, గుజరాత్‌లోని ప్రధాన పట్టణాలలో జనజీవనానికి అంతరాయం కలిగింది.

పార్లమెంటు శాసన విధానానికి సుప్రీంకోర్టు ఉత్తర్వులు విరుద్ధంగా ఉన్నాయని ఎస్సీ, ఎస్టీలపై ఈ తీర్పు తీవ్ర ప్రభావం చూపుతుందని, కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానంలో ఏప్రిల్ 1న తీర్పును సమీక్షించాలంటూ, రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. ఎస్సీ, ఎస్టీల భద్రత విషయంలో అనుకూలంగా ఉన్నానని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రకటించుకుంటుంది. 2014లో ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలో దళితులు, మైనార్టీలపై అత్యాచారాల ఘటనలు పెరిగిపోయాయని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. ఏదో మొక్కుబడిగా నిరసనలు ప్రకటిస్తున్నది. కాంగ్రెస్ పాలనలోనే ఎక్కువ జరిగాయని బీజేపీ ప్రత్యారోపణ చేస్తున్నది.

దేశానికి స్వతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా, అధికారంలో ఏ పాలక పార్టీ ఉన్నా, దళితుల, ఆదివాసీ జీవితంలో ఎటువంటి మార్పును తేలేదు. చట్టాలు ఎన్ని చేసినా వాటిని చిత్తశుద్ధితో అమలు చేయలేదు. ఇప్పుడు వారిచే నియంత్రించ బడుతున్న న్యాయవ్యవస్థ దళితుల రక్షణకు అనుకూలంగా ఉన్న ఆ ఒక్క చట్టాన్ని నీరుగార్చడానికి ఉద్దేశించినదే. దళితులు, ఆదివాసులపై ఆదిపత్య వర్గాల దాడులు యధేచ్చగా జరగడం వాటికి దాతు ఫిర్యాదు లేకుండా ఉండేది. ఈ చట్టం కొంచెం వారు అవమానాలకు, దాడులకు, గురైనప్పుడు అండగా ఉంటుంది. కానీ సుప్రీంకోర్టు తీర్పు మళ్ళీ ఆదిపత్య వర్గాలకు వరంగా మారబోతున్నది. పాలక వర్గాల పాలనా విధానాలు, ఉన్నత న్యాయస్థానాల ప్రజావ్యతిరేక తీర్పులు ముఖ్యంగా దళితులను మరింత సమస్యల్లోకి నెడుతున్నాయి.

కంచికచర్ల కోటేశ్ నుండి మొదలుపెట్టి కారం చేడు దళితులపై దాడులు, కెల్వెన్‌మణి లాంటి ఘటనలకు వ్యతిరేకంగా పెల్లుబుకిన ఆందోళనలు, మహారాష్ట్రలోని దళిత పాంథర్స్ చేసిన ఆందోళనలు లాంటి చరిత్ర మనకు తెలుసు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశవ్యాప్తంగా దళితులకు వ్యతిరేకంగా ఒక ట్రెండ్‌గానే యూనివర్శిటీల్లోను, మహల్లాలోను దళితులపై దాడి ఎక్కుపెట్టబడింది. అందులో భాగంగానే గుజరాత్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, మహారాష్ట్రలలో జరిగిన వివిధ రకాలైన దళితులపై దాడులను చెప్పవచ్చు. ఆర్ఎస్ఎస్ రిజర్వేషన్ విధానాన్ని నీరుగార్చుతుంది. ఒక పథకం ప్రకారం సోషల్ మీడియాలో రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ ఏప్రిల్ 10న బంద్‌ను ఆర్గనైజ్ చేసింది. గ్లోబలైజేషన్ వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలు కుదించి వేయబడ్డాయి. విద్యాసంస్థలు మూసివేయబడ్డాయి. ఆ మిగిలిన కొద్దిపాటి రిజర్వేషన్లు కూడా అందకుండా కుట్రలు చేస్తుంది. ఒక పక్క అంబేద్కర్‌ను పొగుడుతూ, అంబేద్కర్ పేరు చాటున ఓట్ల రాజకీయం చేస్తూ, ప్రజలను దగా చేస్తుంది. దేశంలో ఊనా నుండి నిన్న మొన్నటి ఘటనలు దాకా దళిత వ్యతిరేక సంఘపరివార్ ఉన్మాదం పెట్రేగిపోతూనే ఉంది. దళితుల ఓట్ల కోసం సవర్ణులందరూ (బీజేపీ, కాంగ్రెస్ మొదలగు) దళితుల గురించి మాట్లాడుతున్నారే తప్ప వారికి చిత్తశుద్ధి లేదు. దళితుల్లోంచి ఒక కొత్త యువతరం ముందుకొచ్చి గొప్పగా సంఘటితమవుతున్న సందర్భాన్ని ఆహ్వానిద్దాం. కొరైగావ్ లాంటి ఘటనలకు వెంటనే ప్రతిస్పందన చూపిన చైతన్యాన్ని, దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్న ప్రజాస్వామ్య గళాన్ని, నిరసన ప్రదర్శనలో భాగమవుతున్న వివిధ సెక్షన్ల ప్రజలను ఆహ్వానిద్దాం.

సుప్రీంకోర్టు ఇటువంటి ప్రకటన చేస్తుందని తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వం కలుగజేసుకోలేదు. ప్రజలు, అన్ని సెక్షన్లు ఆంధోళనకు దిగడం బంద్‌లు నిర్వహించడం, అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించడం, బీజేపీ పార్టీలోనే కొంత మంది నాయకులు దీన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడడంతో కేంద్ర ప్రభుత్వం ఆత్మ రక్షణలో పడి రివ్యూ పిటిషన్ వేసింది తప్ప దానికి చిత్తశుద్ధిలేదు. ప్రతిపక్ష రాజకీయ పార్టీలుపైకి వ్యతిరేకిస్తున్నాయే తప్ప ఇంత పెద్ద, ముఖ్యమైన సమస్య పట్ల సరైన విధానాన్ని అనుసరించి పోరాటానికి ప్రజలను సిద్ధం చేయడానికి పూనుకోవడం లేదు.

విప్లవోద్యమ ప్రాంతాల్లో దళితులు, ఆదివాసులపై ప్రభుత్వ సాయుధ

# ప్రభుత్వ ఎన్‌కౌంటర్ల పాశవిక హత్యాకాండను ఖండించాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులకు విజ్ఞప్తి

గడిచిరోలి జిల్లాలోని తుమ్మిరిగుండా-బోరియా-కసనోర్ అడవిలో, బీజాపూర్ జిల్లా ఆయిపేంట-లోదేడ్ గ్రామాల మధ్య అడవిలో, దక్షిణ బస్తర్‌లోని చింతగుప్ప, మడ్కన్‌గుడలలో జరిగిన ఘటనల్లో అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తూర్పుకనుమల్లో, ఒడిశాలోని కందమాల్, బొలంగిర్‌లలో జరిగిన వివిధ ఘటనల్లో ఎన్‌కౌంటర్ల పేర జరిపిన మావోయిస్టు కార్యకర్తల పాశవిక హత్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ముక్త కంఠంతో ఖండించండి! నిజ నిర్ధారణ కమిటీలతో వాస్తవాలను ప్రజల ముందుకొచ్చేలా పోరాడండి!

ఏప్రిల్ 22న మహారాష్ట్ర గడిచిరోలి జిల్లా తుమ్మిరిగుండా-బోరియా కసనోర్ అడవిలో ఉదయం 8 గం॥ సమయంలో సీ-60 కమాండోలు, సీఆర్‌పీఎఫ్ బలగాలు మూడు వైపులా చుట్టుముట్టి మరో వైపు ఇంద్రావతి నది విశాలమైన మడుగు వైపు ఖాళీగా వుంచి అత్యంత క్రూరమైన పద్ధతిలో మా పీఎల్‌జీఏ బలగాలపై దాడి చేసారు. మా బలగాలు తమ ఆత్మరక్షణకు ఎలాంటి అవకాశం లేకుండ పకడ్బంది పథకంతో సమాచార ఆధారంగా ఈ దాడి రూపకల్పన చేసుకున్నారు. మూడువైపుల ఆవరించి ఉన్న గుట్టలపై 5 కంపెనీల సీఆర్‌పీఎఫ్ బలగాలను మోహరించారు. పీఎల్‌జీఏ బలగాలు అత్యంత వీరోచితంగా రెండున్నర గంటలు శత్రుమూకలతో పోరాడుతూ కామ్రేడ్స్ యుద్ధ భూమిలో వీరమరణం పొందారు. మరికొందరు రిట్రీట్ అవడం కోసం వేరే మార్గం లేక ఇంద్రావతి నదిలోకి దూకిన వారి మీద విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ మొత్తం దాడిలో పీఎల్‌జీఏకు చెందిన కామ్రేడ్స్ వివిధ గ్రామాల ప్రజాసంఘాల, మిలీషియా సభ్యులు కలిపి మొత్తం 40 మంది చనిపోయినట్లు పోలీసులు ప్రకటించారు. ఇందులో దక్షిణ్ గడిచిరోలి డివిజన్ కార్యదర్శి కా॥ శ్రీను, డివిజన్ కమిటీ సభ్యులు నందూ, సాయినాథ్‌లు ఉన్నారు.

తుమ్మిరిగుండ దాడి నుండి వీరోచితంగా పోరాడుతూ ఇంద్రావతిని ఈదుతూ కామ్రేడ్స్ క్షేమంగా రిట్రీట్ అయినారు. శత్రువు 4 రోజుల పాటు ఆ ఏరియాను తన కంట్రోల్‌లో ఉంచుకొని అక్కడ జరిగిన అసలు విషయాన్ని దాచడానికి మూడు ప్రాంతాల్లో ఎన్‌కౌంటర్లు జరిగినట్లుగా నాటకం ఆడాడు. మా ప్రతిఘటనలో పోలీసులు కూడ గాయపడే అవకావం ఉంది. ఈ విషయాన్ని దాచడానికి పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకొని ఎక్కడా విలేఖర్లను అనుమతించలేదు. పోలీసులు విడుదల చేసిన ప్రకటననే పత్రికలు, ప్రసారమాధ్యమాల్లో వచ్చేలా చేసి ప్రజల్లో గందరగోళం సృష్టించారు.

ఏప్రిల్ 27న బీజాపూర్ జిల్లా ఆయిపేంట-లోదేడ్ గ్రామాల అడవిలో అంటే కర్రెగుట్టల ప్రాంతంలో మా పీఎల్‌జీఏ బలగాల రోజువారి కార్యక్రమంలో భాగంగా ప్రయాణం చేస్తున్న క్రమంలో మా సమాచారం ముందే అందుకున్న పోలీసులు అటు తెలంగాణ గ్రేహౌండ్స్, ఇటు ఛత్తీస్‌గడ్ పోలీసులు (డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్) సీఆర్‌పీఎఫ్ బలగాలు నాల్గువైపుల ఆంబుష్ వుండి దగ్గరకి రాగానే అత్యంత క్రూరంగా ఆటో, సెమి ఆటో ఆయుధాలతో పాటు యూబీజీఎల్, రాకెట్ లాంచర్లతో దాడి చేసి 8 మంది (ఆరుగురు

---

బలగాలు యధేచ్ఛగా అత్యాచారాలు, హత్యాకాండ చేస్తున్నాయి. వీటిపై అసలు కేసులు నమోదు చేయడం లేదు. ప్రభుత్వ కమీషన్లు ఈ అత్యాచారాల పట్ల ఉదాసీనంగాను, నిర్లక్ష్యంగాను ఉన్నాయి. అత్యాచారాలు చేసిన పోలీసులకు అవుటాప్ టర్న్ ప్రమోషన్లు కూడా ఇస్తున్నారు. రాజ్య స్వభావాన్ని వ్యక్తీకరించే ఈ ఘటనల పట్ల సమాజం సిగ్గుతో తల వంచుకుంటుంది.

దళితులు, ఆదివాసులు తాము పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని రక్షించుకోవడానికి ఉద్యమించాలి. దళితుల ఆదివాసుల మౌలిక సమస్యల పరిష్కారానికి భూమి కేంద్రంగా ఉద్యమించాలి. దళితులకు, ఆదివాసులకు ఆత్మగౌరవం కావాలన్నా, స్వావలంభన ఒనగూరాలన్నా భూమి, అధికారం దక్కాలి. భూమి, భుక్తి, విముక్తి లక్ష్యంగా సాగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవం ఒక్కటే దళితులతో సహా అన్ని సెక్షన్ల ప్రజల మౌలిక సమస్యలకు పరిష్కారం తప్ప మరొకటి కాదు. 70 సం॥రాల భారత పార్లమెంటరీ రాజకీయాలు పరిష్కారం చూపవని తేటతెల్లమైంది. దళితులపై దాడులు జరగకుండ ఉండాలన్నా, దళితులకు రిజర్వేషన్లు అమలు కావాలన్నా, అభివృద్ధి పథంలో పోవాలన్నా దళితులు పోరాడక తప్పదు. బీజేపీ ప్రభుత్వ విధానాలకు, సుప్రీంకోర్టు దళిత, ఆదివాసీ వ్యతిరేక ఆదేశాలకు నిరసనగా ఈ నెల 25న జరిగే నిరసన దినాన్ని పాటించాలని అన్ని సెక్షన్ల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

ఉన్నత న్యాయస్థానం తాత్కాలికంగా మార్చి 20 నాటి ఆదేశాన్ని ఉపసంహరించుకున్నా, ఈ ప్రమాదం భవిష్యత్‌లో మరోసారి కూడా వచ్చేందుకు అవకాశం ఉంది కాబట్టి ప్రజాస్వామిక శక్తులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

విప్లవోద్యమం మొదటి నుండి దళితుల పక్షాన నిలిచి దళితులకు అన్ని విధాల రక్షణ కల్పిస్తూ, వారి మౌళిక హక్కుల రక్షణకు చిత్తశుద్ధితో పనిచేస్తుంది. సుప్రీంకోర్టు మార్చి 20న వెలువరించిన తీర్పుకు నిరసనగా ఏప్రిల్ 25వ తేదీన నిరసన దినాన్ని పాటించాలని అన్ని సెక్షన్ల ప్రజలను కోరుతున్నాము.

| | | |
|---|---|---|
| | వికల్ప్ | జగన్ |
| | అధికార ప్రతినిధి | అధికార ప్రతినిధి |
| 12 ఏప్రిల్, 2018 | దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ | తెలంగాణ రాష్ట్ర కమిటీ |
| | సి.పి.ఐ (మావోయిస్టు) | సి.పి.ఐ (మావోయిస్టు) |

# కేంద్ర కమిటీ నాయకుడు కా॥ అరవింద్‌జీకి జోహార్లు

బీహార్ జహనాబాద్‌లోని సకవ్ చక్ గ్రామంలో మధ్య తరగతి రైతు కుటుంబంలో కా॥ దేవ్‌కుమార్ సింగ్ పుట్టాడు. పాట్నా యూనివర్సిటీలో డిగ్రీ చేసాడు. మగధ ప్రాంత పీడిత తాడిత ప్రజలకే కాక భారత దేశ పీడిత ప్రజలకు ప్రేమ పాత్రుడయ్యాడు. బ్రహ్మర్షిసేన, భూమిసేన, రణవీర్‌సేన లాంటి భూస్వామ్య ప్రైవేట్ సేనలకు సింహస్వప్నం అయ్యాడు. సీ.పీ.ఐ. (ఎం.ఎల్) పార్టీ యూనిట్‌కు, 1998 నుండి సీ.పీ.ఐ. (ఎం.ఎల్) పీపుల్స్‌వార్‌కు ఆ తర్వాత 2004 నుండి సీ.పీ.ఐ. (మావోయిస్టు)కు నాయకుడిగా ఎదిగాడు. గెరిల్లా యుద్ధ తంత్రాన్ని ఆచరణలో అభివృద్ధి చేసిన యోధుడు కా॥ దేవ్‌కుమార్‌సింగ్ సెంట్రల్ మిలటరీ కమిషన్ సభ్యుడు, పోలిట్‌బ్యూరో సభ్యుడు.



1970లలో విద్యార్థి ఉద్యమంలో క్రీయాశీలంగా పాల్గొని తర్వాత సోషలిస్టు రాజకీయాల వైపు ఆకర్షితుడయ్యాడు. నక్సల్‌బరీ తరం నాయకత్వం సీ.పీ.ఐ. (ఎం.ఎల్.) పార్టీ యూనిట్ ప్రభావంతో నక్సలైట్ రాజకీయాల్లో చేరాడు. మజ్దూర్ కిసాన్ సంగ్రామ సమితి నాయకత్వంలో జహనాబాద్, గయా జిల్లాల్లో రైతాంగ ప్రభంజనం లేపాడు. ఆయన నాయకత్వంలో మసహార్, చమక్ లాంటి దళిత కూలీలు విప్లవ బాట పట్టారు. భూఆక్రమణలు జరిగాయి. భూస్వామ్య ప్రైవేటు సేనల దాడులను తిప్పకొట్టడమే కాక ప్రజల్ని సాయుధం చేసి ఆ సేనలనే మట్టు బెట్టారు.

కా॥ అరవింద్‌జీ మార్చి 21న అనారోగ్యంతో మరణించాడు. 10 సం॥లుగా అనారోగ్యంతో ఉంటూ, గత 2 సం॥లుగా కదలలేకున్నా గాని క్షేత్ర స్థాయిలో నిర్దిష్ట నాయకత్వాన్ని అందించాడు. ఝార్ఖండ్‌లోని లతేహార్ జిల్లాలోని బుధా పహాడ్‌పై అసువులు బాసాడు.

సీ.పీ.ఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ నాయకుడు కా॥ అరవింద్‌జీకి ప్రజా విముక్తి పత్రిక వినమ్రంగా జోహార్లు అర్పిస్తుంది.

మహిళలు, ఇద్దరు పురుషులు) పీఎల్‌జీఏ యోధులను పొట్టనపెట్టుకున్నారు. గంటన్నరపైగా కామ్రేడ్స్ పోరాడుతూ కొద్ది మంది కామ్రేడ్స్ పోలీసు వలయాన్ని ఛేధించుకొని క్షేమంగా బయటపడినారు. పై రెండు ఘటనలలో పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండుతో పాటు ఇతర సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అమరులైన మహిళా కామ్రేడ్స్ బట్టలను విప్పదీసి అవమానకరంగా పోలీసుల పైచాచికత్వాన్ని ప్రదర్శించారు. దక్షిణ బస్తర్ డివిజన్‌లో చింతగుప్ప, కుంట గ్రామంలో కామాల్ (ఏసీఎమ్, ఏరియా రక్షణశాఖ అధ్యక్షుడు, మిలీషియా కమాండర్ ఇన్ ఛీఫ్)ను పట్టుకొని కాల్చి చంపారు. ఇతర పనుల మీద వెళ్లిన కామ్రేడ్స్ డంపు చేసిన తుపాకులు స్వాధీనం చేసుకుని వెర్రుంలో ఇద్దరు సాధారణ ప్రజల్ని కాల్చిచంపి ఏకే, ఎస్ఎల్ఆర్ ఆయుధాలు వారి వద్ద ఉంచి బెటాలియన్‌కు చెందినవారు కాల్పుల్లో చనిపోయినట్లు ప్రకటించాడు. మద్కన్‌గుడలో ఇద్దరు మిలీషియా సభ్యులను చంపారు. మే 21న ఉదయం కర్రెగుట్టలపై సీఆర్‌సీ 2వ కంపెనికి చెందిన కా॥ విజ్జెను కాల్చిచంపి ఎన్‌కౌంటర్ అని చెప్పాడు.

ఝార్ఖండ్‌లోని లతేహార్ జిల్లాలో కెడూ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు కామ్రేడ్స్ అమరులయ్యారు. ఆంధ్ర, ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్‌కు చెందిన గాలికొండ ఏరియాలో జరిగి ఒక ఘటనలో ఇద్దరు కామ్రేడ్స్‌ను, ఒడిశాలో కందమాల్ ఏరియాలో ఐదుగురిని బొలంగిర్ ఏరియాలో ఇద్దరి కామ్రేడ్స్‌ను హత్యచేసి ఎన్‌కౌంటర్‌గా పోలీసులు ప్రచారం చేసారు. మార్చి 2 పూజారి కాంకేర్ ఎన్‌కౌంటర్‌లో అమరులైన 10 మందితో కలుపుకుని మొత్తం 78 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు.

దండకారణ్య, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా ఇతర రాష్ట్రాలలోని అడవి ప్రాంతాలలోని ఖనిజ సంపదలను ముఖ్యంగా ఇనుము, బాక్సైట్‌ను తరలించడానికి, దేశ-విదేశాల కార్పొరేట్ వర్గాల దోపిడికి భారత ప్రభుత్వం అనుమతించింది. దీన్ని వ్యతిరేకిస్తూ సాగుతోన్న నిర్వాసిత ఉద్యమాలు, ప్రజాస్వామిక, ప్రగతిశీల, మానవహక్కుల ఉద్యమాలను నిర్మూలించడంకై బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు ముఠా నాయకత్వంలోని కేంద్ర, రాష్ట్ర భాజపా ప్రభుత్వాలు ప్రతిఘాతుక శక్తులు 'సమాధాన్' (2017-2022) పేరుతో దాడులను తీవ్రతరం చేస్తున్నాయి. ఇందులో భాగంగానే బూటకపు ఎన్‌కౌంటర్లు, అరెస్టులు, సరెండర్లు, గ్రామాలను కాల్చడం, సామూహిక అత్యాచారాలు, నరసంహారాలు కొనసాగుతున్నాయి.

విప్లవోద్యమ ప్రాంతాలంతటా లక్షలాది సంఖ్యలో పోలీసులను, అర్ధసైనిక బలగాలను, వివిధ రకాల కమాండో బలగాలను మోహరిస్తూ ప్రభుత్వం కార్పెట్ సెక్యూరిటీని బలోపేతం చేస్తుంది. ఆదివాసీల పోరాటాలను, అణచివేసి భూముల నుండి, అడవుల నుండి బేదకల్ చేస్తూ బోద్‌ఘాట్, పోలవరం లాంటి బారీ ప్రాజెక్టుల, ఖదాన్లను ప్రారంభిస్తుంది. వీటిని వ్యతిరేకిస్తున్న ప్రజలను, ప్రజా ఉద్యమాలను అలాగే వీరికి అండగా ఉన్న మా పీఎల్‌జీఏ, విప్లవ ప్రజా ప్రభుత్వాలను, పార్టీని లక్ష్యంగా చేసుకొని దాడులను ముమ్మరం చేస్తుంది. మరోపక్క నిరంకుశ బ్రాహ్మణీయ మోది 'నయా భారత్' అంటూ ఉన్నత వర్గాల అధిపత్యంను నెలకొల్పడం ద్వారా దుష్ట శక్తుల పెత్తనానికి, సామ్రాజ్యవాద దోపిడికి ఎలాంటి ఆటంకాలు లేని కేంద్రాన్ని నిర్మించ తలపెట్టుకున్నాడు. దీన్ని వ్యతిరేకిస్తున్న మా పార్టీని లక్ష్యంగా చేసుకొని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఛత్తీస్‌గడ్, మహరాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, ఝార్ఖండ్ ప్రభుత్వాలు, కేంద్రం దాడులను ముమ్మరం గావిస్తున్నాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాశవిక దాడులను, బూటకపు ఎన్‌కౌంటర్లను ఖండించవలసిందిగా కోరుతున్నాం. ✦

## మూల ఆదివాసులకు యావత్తు ప్రజానీకం మద్దతునివ్వాలి
## సామాజిక ఆర్థిక ప్రమాణాల ప్రాతిపదికగా రిజర్వేషన్లు అమలు కావాలి
### వలస లంబాడాల్లో 1976 కటాఫ్ ఇయర్‌గా గుర్తించి రిజర్వేషన్ల నుండి వారిని మినహాంచాలి

భారత దేశ జనాభాలో ఆదివాసులు 8.2 శాతం వరకు ఉన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లో వారు విస్తరించి ఉన్నారు. సాధారణ జనావాసాలకు ఎంతో దూరం ఉంటున్నారు. వెనుకబాటు తనం ఏ స్థాయిలో ఉంది-సంస్కృతి, భాష, మత పరమైన విశేషాలు, విశిష్టతలు ఏమిటి? జనంతో కలవడానికి ఎంతవరకు వెనకాడుతున్నారు. వంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకొని ఆదివాసులను గుర్తించారు. ప్రభుత్వం దేశవ్యాప్తంగా 573 సమూహాలను ఆదివాసులుగా గుర్తించింది. వాళ్ళు రిజర్వేషన్లకు అర్హులు. వీరిలో అతిపెద్ద జన సమూహం గోండులు లేదా కోయలు. వీరు దాదాపు కోటి 60లక్షల (రాజ్‌గోండి) (దొరల కోయ) కోయ, మాడియా కోయ) మంది ఉంటారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లలో వీరు విస్తరించి ఉన్నారు. తర్వాత సంతాల్ లో కోటి 40 లక్షల మంది ఉన్నారు. దేశంలోని అతిపెద్ద ఆదివాసీ తెగలన్నీ మధ్య భారతంలోనే ఉన్నాయి. మొత్తం ఆదివాసుల్లో 75శాతం దాకా ఈ ప్రాంతంలోనే ఉన్నారు. ఆదివాసులంటే మూలవాసులనీ అర్థం. రాజ్యాంగం ప్రకారం అసలు షెడ్యూల్డ్ తెగ అనే మాట షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నివసించే ఆదిమ తెగలను మాత్రమే సూచించేది. ఆ అర్థం ధ్వనించాలనే ఉద్దేశ్యంతోనే 1930 నుంచి ఈ పదాన్ని వాడుతున్నారు. ఒక తెలంగాణ, దేశంలోనే అనే కాదు ప్రపంచ వ్యాప్తంగానే అడవిలో ఉన్న వారిని మాత్రమే మూల ఆదివాసులుగా (aboriginals) చరిత్ర గుర్తించింది. ఆదివాసీ అనే మాటగానే ఇంగ్లీష్‌లో కూడా అది అడవిలో ఉండే మూల ఆదివాసులకు పర్యాయ పదమైంది. భారత రాజ్యాంగం కూడా అంటరానితనం ప్రాతిపదికగా ఎస్.సీ.లను గుర్తించినట్లే అడవిలో నివసించేవారు అనే ప్రాతిపదికపై ఎస్.టీ.లను గుర్తించింది. సామ్రాజ్యవాదులు, దళారీ పెట్టుబడిదారులు, భూస్వాముల దోపిడీ కారణంగా భూములు కోల్పోయి జల్, జంగల్, జమీన్, ఖనిజాలు అదృశ్యమై ఆదివాసులు తమ జీవనాధారాన్ని కోల్పోతున్నారు. ఇంకా అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉన్నారు. ఆదివాసేతరుల వలసలు పెరిగి లంబాడీ తెగ ప్రజలను ఎస్.టీ. జాబితాలో కలుపడంతో ఉన్న కొద్దిపాటి భూములు, రిజర్వేషన్లు దక్కని పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆదివాసీ ప్రాంతాల్లో ఆగ్రహం రాజుకుంటున్నాయి.

ఆదివాసుల ప్రతిఘటనా పోరాటాల ఫలితంగా బ్రిటీష్ పాలకుల నుంచి నేటి పాలకుల వరకు ఆదివాసుల రక్షణ కోసం అనేక చట్టాలు చేశారు. కానీ అవి పేరుకు మాత్రమే చేశారు. వాటిని అమలు చేయడం లేదు. ఐ.టీ.డీ.ఏ. లాంటి సంస్థల ద్వారా కుహనా సంస్కరణలు చేస్తూ మౌలిక సమస్యలు పరిష్కరించకుండా ఆదివాసులను పోరాడకుండా చేయాలని చూస్తున్నారు.

నీళ్ళు-నిధులు-నియామకాలు లక్ష్యంతో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసుల సమస్యలు పరిష్కారమవుతాయని ఎన్నో ఆశలతో ఆదివాసులు ఉద్యమంలో భాగస్వాములయ్యారు. కానీ అధికారానికి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడున్నరేళ్ళ పాలనలో ఆదివాసుల హక్కులను కాలరాస్తున్నది. అణచివేస్తున్నది. ఎన్నో వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలందర్నీ మోసం చేస్తూనే, మాది చేతల ప్రభుత్వమని గప్పాలు కొట్టుకుంటున్నది. నయా నిజాంగా మారిన కేసీఆర్, తెలంగాణ ప్రజల మాన, ధన, ప్రాణాలను దోసిన, తీసిన నైజాం రాజును 'తెలంగాణను అభివృద్ధి చేసిన గొప్ప రాజు' అని పొగుడుతూ, ముస్లిం ఓట్లను కొల్లగొట్టడానికి 12శాతం రిజర్వేషన్ కల్పిస్తామని భ్రమలు కల్పిస్తున్నాడు.

ఓటు బ్యాంకు కోసమే బీసీ లు గా ఉన్న కాయితా లంబాడీలను, వాల్మీకి బోయలను ఎస్.టీ. జాబితాలో చేర్చి వాళ్ల ఓట్లను పొందడానికి పథకం వేశాడు. కుట్రతో 1/70 చట్టాన్నీ, అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ హరితహారం పేరుతో ఆదివాసులను 40 సం॥ల నుండి సాగు చేసుకుంటున్న పోడు భూముల నుండి గెంటి వేస్తున్నాడు. గ్రామాలను తగులబెడుతూ, ఆదివాసులను పోలీసులు ఫారెస్టు బలగాలతో చిత్రహింసలకు గురిచేస్తూ జైళ్లలో బంధిస్తున్నారు. ఓపెన్‌కాస్టులు, టైగర్‌జోన్‌లు, ప్రాజెక్టుల నిర్మాణాల ద్వారా ఆదివాసులను తమ భూముల నుండి గెంటివేస్తూ నిర్వాసితులను చేస్తూ సమాధి చేయబోతున్నారు. అనేక వేల ఎకరాల భూములు పరాయికరణ చెందుతున్నాయి.

ఆదివాసీ జిల్లాలైన ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలను ముక్కలు, ముక్కలుగా చేసి 5వ షెడ్యూల్డ్ అమలు కాకుండా ఆదివాసులను మైనారిటీలుగా మార్చివేశారు. హిందూ సంప్రదాయాలను చొప్పిస్తూ ఆదివాసుల సంస్కృతి, సంప్రదాయాలను ధ్వంసం చేస్తున్నారు.

ఈ దోపిడీ పాలకులే ఇప్పుడు మూల ఆదివాసుల-లంబాడీల మధ్య ఘర్షణలను సృష్టించారు. జోడెన్‌ఘాట్ లోని ఆదివాసీ మ్యూజియంలో పాలకులు తమ రాజకీయ లబ్ధి కోసం ఆదివాసుల ఆత్మ గౌరవాన్ని అగౌరపరిచే విధంగా లంబాడీల సాంస్కృతిక ప్రతీకైన సూంకీ మాత విగ్రహాన్ని ప్రతిష్టించారు. అందుకు లంబాడీ కలెక్టర్, రాజకీయ నాయకులు సహకరించారు. జల్, జంగల్, జమీన్ కోసం నిజాం రాజును, బ్రిటీష్ ప్రభుత్వాన్ని ఎదిరించి పోరాడి ప్రాణాలర్పించిన ధీరుడు కుమురం భీం విగ్రహం పక్కన, లంబాడీ తెగల సూంకి మాతను ప్రతిష్టించటంతో ఆగ్రహానికి గురైన మూల ఆదివాసులు 2017 అక్టోబర్ 6న సూంకి మాత విగ్రహాన్ని ధ్వంసం చేశారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనితో రెండు తెగల మధ్య ఘర్షణ మొదలైంది. ఇప్పటికీ గత కొంత కాలంగా రాష్ట్రంలో, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో లంబాడీల- మూల ఆదివాసుల మధ్య ఘర్షణలు ఆరిపోని చిచ్చులా రగులుతూనే ఉన్నాయి.

ఈ ఘర్షణలకు మూలం 1976లో కాంగ్రెస్ ఓటు బ్యాంకు కోసం

లంబాడాలను షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో చేర్చడం దీనితో మహారాష్ట్ర ప్రభుత్వం బీసీ-ఏగా, కర్ణాటకలో ఎస్.సీ.లుగా, రాజస్థాన్‌లో ఓ.సీ.లుగా ప్రభుత్వాలచే గుర్తించబడుతున్న, లంబాడీలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ తెగగా ప్రకటించడంతో దీన్ని అవకాశంగా తీసుకొని మహారాష్ట్ర, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల నుండి ఆదిలాబాద్ జిల్లాకు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లకు లంబాడాల వలసలు పెద్ద ఎత్తున వెల్లువలాసాగాయి. ఈ వలసల ఉధృతివల్ల తెలంగాణలో లంబాడాల జనాభా 1961లో 81,366, 1981లో -9,80,242లు, 2011లో-20,99,524లుగా పెరిగి పోయింది. మూల ఆదివాసుల జనాభా 9లక్షలు మాత్రమే ఉంది. లంబాడాలను ఎస్.టీ. జాబితాలో కలపడాన్ని మూల ఆదివాసులు అప్పుడే వ్యతిరేకించారు. ఆనాటి నుండి ఈ విషయంపై ఆదివాసీలు అసంతృప్తితో అనేక సార్లు బహిరంగంగా వ్యతిరేకిస్తూ ప్రకటిస్తూనే వస్తున్నారు. ఆ అసంతృప్తి కట్టలు తెంచుకొన్న ఆందోళన అలజడిగా ఇప్పుడు తీవ్రస్థాయికి చేరింది.

**అసలు లంబాడీల గురించి వివరాల్లోకి వెడితే:**

లంబాడాలు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వారు. వీరి ప్రధానమైన వృత్తి పశు పోషణగా ఉండేది. వీరు 15వ శతాబ్దంలో మొగలులు వింధ్యా పర్వతాలను దాటి దక్షిణ భారతదేశంపై దండయాత్రలు చేసినప్పుడు వారికి సరుకుల సప్లై దారులుగా పర్వతాలను దాటి దక్షిణానికి వచ్చారు. 1850 వరకు ఈ ప్రాంతాల్లో సాగిన అనేక యుద్ధాల్లో ఆయా రాజులకు సరుకుల సప్లై దారులుగా ఉండి జీవనం వెళ్ళదీసారు. 1850 చివరిల్లో జరిగిన మారాట- బ్రిటిష్ యుద్ధం తర్వాత ఈ ప్రాంతంలో బ్రిటిష్ పరిపాలన బలపడి యుద్ధాలు లేకుండా పోయాయి. దీనితో వీరు జీవనోపాధి కోల్పోయారు. వీరు తదుపరి వ్యవసాయం, పశుపోషణతో ఆ యా ప్రాంతాల్లో స్థిరపడిపోయారు. ప్రధానంగా అటవీ ప్రాంతాలకు ప్రక్కగా ఉన్న మైదాన ప్రాంతాల్లో వీరంతా సెటిల్ అయినారు. ఇదంతా పూర్వం జరిగిన వలసగా మనం చూడవచ్చు. తెలంగాణ నైజాం పరిపాలనలో 1920-40ల మధ్య ఆదివాసీ ప్రాంతాల్లోకి మరో మారు వలస కొనసాగింది. నైజాం పరిపాలనలో అడవులకు, ఆదివాసీలకు ఎలాంటి ప్రొటెక్షన్ చట్టాలు లేక ఫ్రీ జోన్‌గా ఉండేది. అంతేగాక నైజాం రాజు అటవీ ప్రాంతాల్లోకి వలసలను ప్రొత్సహించాడు. ఎవరైనా మోతుబరి రైతు చేతి వృత్తుల వారిని తీసికొని వచ్చి అటవీ ప్రాంతాల్లో గ్రామం పొందిస్తే వారికి ఆ గ్రామంపై వతన్ ఇచ్చాడు. దీనితో దక్షిణాన గల మైదాన ప్రాంతాల నుండి వివిధ వ్యవసాయ కులాల నుండి ఈ ఆదివాసీ ప్రాంతాలకు వలస పెరిగింది. దీనిలో భాగంగానే వెలమ, రెడ్డి, కాపు ఇతర శూద్ర కులాలు ఈ ప్రాంతాలకు వలస వచ్చారు. మరోవైపు ఉత్తరం నుండి లంబాడాలు, మరాట బ్రాహ్మణులు, ఠాకురులు ఇతర జాతుల ప్రజలు కూడా ఈ ప్రాంతాల్లోకి వలస వచ్చారు.

60వ దశకంలో లంబాడాలను ఓటు బ్యాంకుగా వినియోగించుకోవడానికి పాలకవర్గాలు ఎప్పుడైతే సిద్ధమైనాయో అప్పుడు వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీ జాబితాలో 1978లో చేర్చింది. దీని తర్వాత వలసలు చాల తీవ్రస్థాయిలో జరిగాయి. దీని ఫలితంగానే 1961లో 81,366 జనాభా 2011లో 20,99,524లకు పెరిగింది. ఇలా 20 రేట్లకు పైగా జనాభా పెరుగుతూ ఉంది. ఈ వలసలు ఆదివాసీ ప్రజల జీవనాన్ని చిన్నాభిన్నం చేసింది. 19వ శతాబ్దంలో జరిగిన ఈ వలసల వల్ల వారి జీవనాధారం అయిన అడవులను నరకడం, భూములు లాక్కోవడం వలన ఆదివాసులు లోతట్టు ప్రాంతాల్లోకి వెళ్లిపోవడం జరిగింది. నిరంతరం సాగే వలసలతో ముఖ్యంగా 70వ దశకం నుండి వలస వలన ఆదివాసీ భూములను చాల చౌకగా కొనివేయడం, ఒక్క రకంగా ఉప్పు, మిరపకాయలకు స్వంతం చేసుకోవడం, వడ్డీ వ్యాపారంతో లాగి వేసుకోవడం, బలవంతంగా లాక్కోవడం ఇలా అనేర రకాల పద్ధతుల్లో ఆదివాసీ రైతాంగం భూములు కోల్పోయి వ్యవసాయ కూలీలుగా మారిపోయిన పరిస్థితి ఏర్పడింది. హైమన్ డార్ఫ్ 1980 దశకంలో తెలంగాణను ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాను పునఃసందర్శించి, చేసిన పరిశోధనలో ఈ పరిస్థితిపై వ్యాఖ్యానిస్తూ-చరిత్రలో భారతదేశంలోకి ఆర్యుల వలస లాగా మూలవాసులు జీవిస్తున్న ఈ అటవీ ప్రాంతాలకు వలసలు సాగాయని తన రచనలో రాసాడు. గతంలో వెలమ, రెడ్డి, బ్రాహ్మణ, ముస్లిం భూస్వాములతో పాటు 80వ దశకం తర్వాత లంబాడాల్లో కూడా భూస్వాములుగా, రాజకీయ నాయకులుగా బ్యూరాక్రాట్లుగా, పోలీసు అధికారులుగా ఎదగడం ప్రారంభమైంది. ఇక్కడ లంబాడాల విషయం పేర్కొనాలంటే వీరు ఆర్థికంగా, సాంస్కృతికంగా, సామాజికంగా మూల ఆదివాసుల కంటే కొంత అభివృద్ధి చెందిన జాతిగా రిజర్వేషన్లలో అధిక భాగం కొల్లగొట్టడం కూడా ఈ 4 దశాబ్దాల్లో ముందుకు వచ్చింది. అయితే లంబాడాల్లో ఇప్పటికీ పేద ప్రజానీకం అధికశాతంగా ఉన్నారు.

గోదావరి పరివాహక ప్రాంతలో ముఖ్యంగా తెలంగాణలో 9 తెగలను (ఆదిలాబాద్ గోండు, కోలామ్, నాయకపోడ్, థోయిటీ, పరధానులు -ఖమ్మం, కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్ లలో కోయ, కోయ కమ్మరి, చెంచు వగైరా మూల ఆదివాసులు) మూల ఆదివాసులుగా హైమన్‌డార్ఫ్ 1940 దశకంలో ప్రభుత్వానికి రెకమెండ్ చేసాడు. భారత ప్రభుత్వం కూడ ఈ 9తెగలనే గుర్తించింది. ఆంధ్ర రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రాలు కలిసి ఆంధ్రప్రదేశ్‌గా అవతరించడంలో 1956లో ఆంధ్ర రాష్ట్రంలోని సుగాలీలు ఎస్టీ జాబితాలో ఉండడంతో, ఇక్కడ తెలంగాణ లంబాడీలను కూడా ఎస్టీలు గానే పరిగణించారు. ఆ తర్వాత 1978 మే 3న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన G.O.No 149 (S.W) ప్రకారం డీనోట్‌పై ట్రైబ్స్‌గా పేర్కొంది. ఈ జి.వో. ద్వారా విద్యా రంగంలో మాత్రమే రిజర్వేషన్లు కల్పించారు.

ఇక్కడ అడవులు, భూములు, సహజ వనరులపై మూల ఆదివాసులకే హక్కు ఉంటుంది. ఈ హక్కును ఏ ప్రభుత్వాలు, వారి చట్టాలు గాని అతిక్రమించజాలవు. కాని బ్రిటీష్ కాలం నాటి నుండి ఇప్పటి ప్రభుత్వాల వరకు ఈ అతిక్రమణలు ప్రభుత్వాలు కొనసాగిస్తూనే ఉన్నాయి. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మూల ఆదివాసులు తర తరాలుగా పోరాడుతూనే ఉన్నారు. ఈ కోణంలో చూసినపుడు వలస వచ్చిన లంబాడీలకు కూడ ఇక్కడ అడవులు, భూములు, సహజ వనరులపై ఎలాంటి హక్కు లేదు. వారు అక్రమంగా ఆక్రమించుకొన్న భూములపై వారికి ఎలాంటి అధికారం లేదు. మావోయిస్టు పార్టీకీ గల ఈ పాలసీపై ఆధారపడి మూలవాసులకు, లంబాడాలకు మధ్య తలెత్తిన వివాదాలను పరిష్కరించడానికి కృషి చేసింది.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసులపై ఇంద్రవెల్లి మారణకాండ సమయంలో కూడా ఆదివాసీ, గైరాదివాసీ సమస్యలను వర్గ ప్రాతిపదికన పరిష్కరించింది. భూస్వాములకు అన్యాక్రాంతమైన ఆదివాసీ భూములను పార్టీ జప్తు చేసుకొని ఆదివాసులకు ఇచ్చింది. లంబాడీల్లో కూడ ఇదే ప్రాతిపదికపై భూస్వాముల నుండి భూములు తీసికొని ఆదివాసులకు ఇచ్చింది. అయితే ఆ రోజు లంబాడీల్లో భూస్వాములు వేళ్ల మీద లెక్క పెట్టదగిన వారుగానే ఉన్నారు. లంబాడీల్లోని మధ్య, పేద రైతాంగం చేతిలోకి అన్యాక్రాంతమయిన భూములను ప్రజా పంచాయితీల ద్వారా మూల ఆదివాసులకు న్యాయం కలిగేలా పునఃపంపిణి చేసింది. ఈ విధానం వలన ఆ రోజు కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు అనుసరించిన విభజించు పాలించు అనే విధానాలను తిప్పికొట్టి మావోయిస్టు పార్టీ ప్రజల మధ్య ఐక్యతను నెలకొల్పింది. ఈ విధానం వలన లంబాడీల్లో అత్యధిక ప్రజానీకం మావోయిస్టు విధానాలను అంగీకరించి పార్టీలో ప్రజాసంఘాల్లో పని చేసారు.

90వ దశకం నుండి పరిస్థితులు పూర్తిగా మార్పు చెందాయి. రాష్ట్రంలో లంబాడీల్లో ఒక సెక్షన్ బాగా అభివృద్ధి చెంది ఆర్థికంగా, రాజకీయ, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో ముందుకు వచ్చారు. ఇందుకు ఎస్.టీ. రిజర్వేషన్లు వారికి ఎంతగానో ఉపయోగపడినాయి. ఈ రోజు సమస్య రిజర్వేషన్ల చుట్టూ చర్చనీయంశంగా ముందుకు వచ్చినప్పటికీ, అసలు సమస్య భూమి, అటవీ, సహజ వనరుల సమస్య తీవ్రమైనదిగా ఉంటుంది.

మైదాన ప్రాంతాలలో నివసిస్తున్న లంబాడీ తెగ ప్రజలలో పేదవాళ్ళు ఉన్నప్పటికీ మూల ఆదివాసులకన్నా, సామాజికంగా, నాగరికంగా అభివృద్ధి చెందినవాళ్లు కావడంతో తమ తెలివి తేటలతో 60-70 శాతం ఎస్.టీ. రిజర్వేషన్లను ఉపయోగించుకుంటున్నారు. 1970లో (1793 (ఎస్.డబ్ల్యూ) జీ.వో. ప్రకారం బీ.సీ.-ఏ లుగా రిజర్వేషన్ పొందుతున్న లంబాడాలను జీ.వో.నెం. 149 (యస్.డబ్ల్యూ) 1978 మే 3న తెలంగాణలో డీ.ఎన్.టీ. (డీ నోటిఫైడ్ ట్రైబ్స్)గా 5'వ షెడ్యూల్డ్ ఆదివాసీ భూభాగంలో కాకుండా మైదాన ప్రాంతంలో అది కూడా విద్యా రంగంలో ఎస్.టీ. జాబితాలో కలిపారు తప్పా, ట్రైబల్ అఫైర్స్, న్యూఢిల్లీ వారు కూడా ట్రైబ్స్‌గా గుర్తించలేదు. గత పాలకులైన కాంగ్రెస్ పార్టీ నుండి మొదలు టీ.డీ.పీ, టీ.ఆర్.ఎస్. ప్రభుత్వాల వరకు రాజకీయ లబ్ధి కోసం, ఓటు బ్యాంకు కోసం లంబాడీలను ఎస్.టీ.లుగా గుర్తిస్తూ మూల ఆదివాసులకు తీరని అన్యాయం చేస్తున్నారు. పాలకులు ఇచ్చిన అవకాశాన్ని లంబాడాలోని ధనిక వర్గం సద్వినియోగం చేసుకుంటూ మూల ఆదివాసుల రిజర్వేషన్లను, భూములను దోచుకుంటున్నారు. గత 70 ఏళ్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ఇదే జరుగుతున్నది.

**సమస్య తీవ్రతను అర్థం చేసుకునేందుకు గణాంకాలలోకి వెడితే-**

2010లో ఉద్యోగాల గణాంకాలు చూస్తే 100శాతం ఉద్యోగాలలో 57శాతం లంబాడా, 26శాతం ఎరుకల, 7శాతం యానాది మొత్తం 90శాతం పొందగా 10శాతం ఉద్యోగాలు మాత్రమే 30 ఆదిమ తెగలు పొందాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క ఆదివాసీ కూడా ఇంతవరకు ఐ.పీ.ఎస్., ఐ.ఎ.ఎస్.గాని లేదు. తెలంగాణలో 70 మందికి పైగా లంబాడా ఐ.ఏ.ఎస్.లు ఉంటే నిర్మల్ జిల్లా ఒక్క ఖానాపూర్ మండలంలోనే 27 మంది ఐ.ఎ.ఎస్.లు ఉన్నారు.

లంబాడీలు గ్రూప్-1, గ్రూప్-2 లలో 95శాతం ఉన్నారు. విద్యారంగంలో చూస్తే తెలంగాణ రాష్ట్రంలో మెడికల్ కాలేజీల్లో 60.84శాతం; ఇంజనీరింగ్‌లో 66.54శాతం; బీ ఎస్సీ అగ్రికల్చరల్‌లో 64.85శాతం; పాలిటెక్నిక్‌లో 55.71శాతం; ఎల్.ఎల్.బీ., ఎల్.ఎల్.ఎం.లలో 80శాతం; ఎం.సీ.ఏ.లో 67శాతం; పీ.జీ.లో 83శాతం లంబాడీలే పొందినారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో, గిరిజన గురుకులాలలో, కళాశాలలో 80శాతం వారే నిండి ఉన్నారు. ఇటీవల కాలంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 15 గిరిజన డిగ్రీ గురుకులాలను లంబాడా ప్రాంతంలోనే ఏర్పాటు చేసింది. రాజకీయ కుట్రలతో కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయాన్ని కూడా 5వ షెడ్యూల్డ్ ఆదివాసీ ప్రాంతంలో కాకుండా లంబాడాలు ఉండే మైదాన ప్రాంతమైన ములుగులో ఏర్పాటు చేస్తున్నారు. రాజకీయంగా చూస్తే సర్పంచు స్థాయి నుండి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, గిరిజన శాఖ మంత్రి, పార్లమెంటు సభ్యులుగా, టీ.ఎస్.పీ.ఎస్సీ. లో ఎక్కువ మంది సభ్యులుగా లంబాడాలనే కేసీఆర్ ప్రభుత్వం నియమించింది.

భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్డ్ ఆర్టికల్ 244 పేరా (1) ప్రకారం 1950లో గుర్తించబడిన తెగలకు మాత్రమే షెడ్యూల్డ్ ప్రాంతాలలో 29శాఖలలో ఉద్యోగాలు కల్పించాలి. కానీ అక్రమంగా షెడ్యూల్డ్ ఏరియాలోకి వలస వచ్చిన లంబాడాలు అధికారుల దగ్గర తమ అంగ, ఆర్థిక, రాజకీయ బలంతో ఏజెన్సీ సర్టిఫికెట్స్ పొంది ఆదివాసీ ప్రాంతంలో వేల ఉద్యోగాలు పొందారు. ఉదాహరణకు ఖమ్మం జిల్లా ఆదివాసుల అధికంగా ఉన్న భద్రాచలం ఐ.టీ.డీ.ఏ. ప్రాంత పరిధిలో 2012 డి.ఎస్.సీ. లో 405 పోస్టులలో 400 లంబాడా, 5 ఆదివాసీలు పొందారు. ఈ పరిస్థితుల్లో కేసీఆర్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం లంబాడాలనే నిజమైన ఆదివాసీలుగా గుర్తిస్తూ వలసలను ప్రోత్సహిస్తున్నది. ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించకుండా మాయ చేస్తూ పాలకులే చీలికలు, కొట్లాటలు సృష్టిస్తున్నారు.

సామ్రాజ్యవాదుల, దళారీ పెట్టుబడిదారుల, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతున్న ఈ తరుణంలో పాలకులు తమకు వ్యతిరేకంగా కొనసాగిస్తున్న పోరాటాన్ని ప్రక్కదారి పట్టించడానికి ప్రజల మధ్య తగాదాలు సృష్టించారు. భౌతిక దాడులు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ ఘర్షణ కారు చిచ్చుగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించింది. దీని వెనుక మావోయిస్టులు ఉన్నారని బూచి చూపుతూ ఇదే శాంతి భద్రతల సమస్యగా పరిగణిస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లా, మండల, గ్రామ స్థాయిలో కూడా 144 సెక్షన్ విధించింది. ఆదిలాబాద్ మరియు ఇతర జిల్లాలలో న్యాయం కోసం పోరాడుతున్న వందలాది మంది ఆదివాసులపై అక్రమ కేసులు పెట్టింది. టీఆర్ఎస్, కాంగ్రెస్, బిజేపీ, టీడీపీ, సీపీఐ, సీపీఎమ్ లాంటి బూర్జువా పార్టీలన్నీ ఈ ఘర్షణలను తమకు అనుకూలంగా మలుచుకోవడానికి ఆదివాసీ, లంబాడి తెగలలోని ప్రతినిధులను ముందుపెట్టి లబ్ధి పొందడానికి ప్రయత్నాలు

(మిగతా 39వ పేజీలో....)

సంస్మరణ

# విప్లవంలో అమ్మ గజ్జెల లక్ష్మికి జోహార్లు

అమ్మ కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ ప్రాంతంకు చెందిన గ్రామీణ కుటుంబానికి చెందినది. అమ్మ పేరు లక్ష్మి. అమ్మ ఒక సారా దుకాణం నడిపేది. కొడుకు విప్లవ రాజకీయాల్లో చురుకుగా ఉండడంతో పోలీసులు నిరంతరం ఇంటిపై దాడులు చేసేవారు. అమ్మ గంగన్నను, రాజకీయాలను సమర్థిస్తూ అత్యంత ధైర్యంగా తన ప్రయాణాన్ని కొనసాగించింది. కొద్ది రోజుల్లోనే నాన్న చనిపోయాడు. అలా కామ్రేడ్ గంగన్న మందమర్రి, రామక్రిష్ణాపురం కార్మికులను సంఘటితం చేసేవాడు. కార్మిక పోరాటాలు పెద్ద ఎత్తున కొనసాగడం వాటికి తిరుగు లేని నాయకుడిగా కా. గంగన్న ముందుకు రావడంతో 'అమ్మ'లో తన కొడుకు, తాను అనుసరిస్తున్న మార్గం సరియైనదే అనే విశ్వాసం రెట్టించింది. క్రమంగా అమ్మ ఇల్లు విప్లవ రాజకీయాలకు కేంద్రం అయింది. గంగన్న రాడికల్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా వరవరరావుతో పాటు ఉపన్యాసకుడిగా వెళ్ళేవాడు. అనేక మంది కార్యకర్తలు అమ్మ దగ్గరకు వచ్చేవారు. బెల్లంపల్లి, మందమర్రి, మొదలు అనేక మంది కార్యకర్తలు కలుసుకోవడానికి ఆ ఇల్లు కేంద్రంగా ఉండేది. కార్యకర్తలందరితో అమ్మ గౌరవంగా ఉండేది. వారిని చాల ఉత్సాహపరిచేది. కార్మికులు తమ పిల్లలు రాడికల్స్‌లో చేరి ఉద్యమం చేయడంతో వారంతా ఆందోళనకు గురయ్యేవారు. అలాంటి సమయంలో అమ్మ రాడికల్స్ తల్లులతో "మన పిల్లలు తప్పు చేయడం లేదు కదా! సమాజం ఇలా ఉంది. దీన్ని మార్చవలసి ఉంది. మీరంతా ఆందోళన చెందకండి. మంచి రోజులు వస్తాయి" అని వారికి నచ్చ చెప్పేది. రాడికల్స్ మాట చెల్లుబాటు కావడంతో అనేక మంది మహిళలు అమ్మ దగ్గరకు వచ్చి తమ సమస్యలు చెప్పుకునేవారు. ఆమె వాటికి పరిష్కారాలు చెప్పేది. ఇలా ఆమె ఎప్పుడూ చురుకుగా అన్ని వ్యవహారాలు చక్క దిద్దుతూ ఉండేది.



కా॥ గజ్జెల లక్ష్మి

అదే సమయంలో ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు అప్పటికే వయస్సులోకి వస్తున్నారు. వారి సంరక్షణ చూసుకునేది. అందులో పెద్ద అమ్మాయి పద్మ కొద్దిగా విప్లవ కార్యకలాపాల్లో పాల్గొంటున్నది. చిన్న అమ్మాయి సరోజ పూర్తిగా చదువు మీద కేంద్రీకరించేది. కమలాకర్ విప్లవ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేవాడు. ఈ కాలంలో అమ్మకు కుటుంబం కంటే విప్లవమే ప్రధానమైంది. కామ్రేడ్ శ్యాం అమ్మ అభిమానాన్ని చూరగొన్నాడు. శ్యాంను కూడా బిడ్డా అని పిలిచేది. ఆ ఇంటిలో కా.శ్యాం చెప్పే మాటపైన అమ్మతో పాటు అందరికి విశ్వాసం ఉండేది. అంత లోతుల్లో శ్యాం ఆ ఇంటితో మమేకమైనాడు. బెల్లంపల్లిలో రాజేశ్వరీ హత్యకు నిరసనగా పెల్లుబికిన ఆందోళన స్త్రీలలో రాడికల్స్ పట్ల విశ్వాసాన్ని పెంచింది. కార్మిక వర్గంలో పోరాటాలు ఉధృతమై రివిజనిస్టు ట్రేడ్ యూనియన్లను బద్దలు కొట్టింది. అనేక మంది యువకులతో పాటు కార్మికవర్గంలో పార్టీ బలపడడం ప్రారంభమైంది. నూతనంగా అనేక మంది కార్మికులు పిట్ కమిటీల్లో సమీకరింపబడినారు. రాడికల్స్ మాట చెల్లుబాటు అయ్యేది. అయితే కార్మికుల తరపున మాట్లాడడానికి కార్మికులకు ఒక ట్రేడ్ యూనియన్, దాని నాయకత్వం అవసరం ఏర్పడింది. ఈ గ్యాప్‌ను నింపడానికి ఆ తర్వాత సింగరేణి కార్మిక సమాఖ్య ఏర్పాటు జరిగింది. అటవీ దళాల అవసరాలకు కూడ గంగన్న ఇల్లు కేంద్రమైంది. పోలీసులు ఇంటిపై నిఘా పెంచి అనేక దాడులు చేసేవారు. పెద్ద కూతురు పద్మ విప్లవ కార్యకలాపాల్లో పాల్గొంటూ కార్మిక వర్గంలో కార్యకర్త అయిన ఒక ముస్లిం యువకుడిని ప్రేమించి నిఖా చేసుకుంది. కొద్ది కాలంలోనే పద్మ అంతు పట్టని కారణాలతో చనిపోయింది. ఈ విషాదాన్ని అమ్మ సరిగానే విశ్లేషించుకొని ధైర్యంగా స్వీకరించింది. తన అల్లుడితో ఆ తర్వాత కూడా స్నేహంగానే ఉండేది.

అమ్మ జీవితంలో అత్యంత విషాదకరమైన ఘడియలు సమీపించాయి. కా. గంగారం అమరత్వపు వార్త కా. శ్యాం అమ్మకు చెప్పాడు. కొడుకును కోల్పోయిన దుఃఖాన్ని కూడా దిగమింగింది. కా. గంగన్న మార్గంలో పయనించే వాళ్ళందరిని తన కొడుకులుగానే మరింత గాఢంగా స్వీకరించింది. నా ఒక్క కొడుకును కోల్పోయినప్పటికీ, "మీరంతా ఉన్నారు కదా బిడ్డా" అని అంది. చివరి వరకు అందరిలో ఆమె తన కొడుకును చూసుకునే అవకాశం కల్గింది. తర్వాత కా. సరోజ విప్లవోద్యమంలో పని చేయడానికి గట్టి నిర్ణయం తీసికొంది. ఆమె చివరి వరకు గంగన్న, శ్యాంల ఆశయాన్ని కొనసాగించడానికి ఎంతో త్యాగం చేసింది. కమలాకర్ కూడ తరచుగా పోలీసుల అరెస్టులకు గురవుతూ టార్చరింగ్‌కు గురవుతూ ఉండేవాడు. దానితో చిన్న వయస్సులోనే గుండె పోటుతో చనిపోయినాడు. విప్లవ నాయకుడు, తనకు ప్రియమైన కామ్రేడ్ శ్యాం అమరత్వం ఆమె మనసుకు ఎంత గాయం చేసిందో చెప్పలేం. ఆయన అమరత్వం తర్వాత అమ్మ, సరోజ అదే మార్గంలో గట్టిగా నడవాలని మరింత దృఢ నిశ్చయానికొచ్చారు. అమ్మ తన మార్గంలో సంక్షుభిత కాలాల్లో అత్యంత ధైర్యంగా ప్రయాణించింది. తన కుటుంబ త్యాగాలన్నీ విప్లవోద్యమంలో అనివార్యంగా జరిగాయని భావించింది. తరాల అంతరాలు లేని అమ్మ ప్రేమ అన్ని కాలాల్లోను దొరకుతూనే ఉంది. అమ్మ ఇచ్చిన స్ఫూర్తి మాలో నిరంతరం జ్వాలగా వెలుగొందుతుంది. కార్మికవర్గ తత్వంతో సింగరేణిలో అమ్మ బిడ్డల్ని ఉద్యమానికిచ్చి ఉద్యమంతో పాటు నడిచి, నూతనంగా రూపొందుతున్న చరిత్రలో భాగమయ్యింది. కామ్రేడ్ గజ్జెల లక్ష్మి 2018 జనవరిలో వృద్ధాప్యంతో అనారోగ్యంతో చనిపోయింది. అమ్మకు వినమ్రంగా జోహార్లర్పిద్దాం.